

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

రాజమహేంద్రవరం : fb.com/vaartha Digital

Published from Rajahmundry, Vijayawada, Hyderabad, Visakhapatnam, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

31-3-2026 మంగళవారం సంపుటి: 32 సంచిక: 59 పేజీలు: 8+4 వెల: 8.00


రాజధాని అమరావతిలో హై అలర్ట్

రాష్ట్రంలో ఏకీకృత పెన్షన్ పథకం అమలు

2లో

# 17 లక్షల ఇళ్లు లక్ష్యం

## రాష్ట్రంలో ఇళ్లులేని పేదలు ఇక కనిపించరు

## ప్రతి ఇంటికి పైప్‌లైన్‌ద్వారా గ్యాస్

## రేపటి నుంచి ఆకస్మిక తనిఖీలు

## నాయుడు పేటలో టిడ్కో ఇళ్లు

## ప్రారంభోత్సవంలో సిఎం చంద్రబాబు




సోమవారం నాయుడు పేటలో లబ్ధిదారులకు ఇళ్ల తాళాలు అందజేస్తున్న సిఎం చంద్ర బాబు

**నాయుడుపేట, మార్చి 30 ప్రభాతవార్త:** 2029 నాటికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఇళ్లు లేని పేదలు ఉండకూడదన్న లక్ష్యంతో ప్రజా ప్రభుత్వం పని చేస్తోందని ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు అన్నారు. మొత్తం 17 లక్షల ఇళ్ల నిర్మాణం లక్ష్యంగా పెట్టుకున్నట్టు వివరించారు. 2014-19లో 8.19 లక్షల ఇళ్లకు శ్రీకారం చుట్టి పేదలకు అప్పగించామని వివరించారు.. గత పాలకులు అన్ని వ్యవస్థల్నీ అస్తవ్యస్తం చేశారని, వాటన్నిటినీ గాడిలో పెడుతున్నామన్నారు. తిరుపతి జిల్లా నాయుడుపేటలో టిడ్కో ఇళ్ల ప్రారంభోత్సవ కార్యక్రమంలో సోమవారం ఉదయం సీఎం చంద్రబాబు నాయుడు ,మంత్రులు, ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులతో కలసి పాల్గొన్నారు .లబ్దిదారులతో కలిసి గృహ ప్రవేశ కార్యక్రమానికి ముఖ్యమంత్రి హాజరై స్వయంగా తాళాలు అందించారు. గత పాలకులు పేదవాళ్ల పొట్టకొట్టారని.. వారికి తీరని అన్యాయం చేశార్చని అన్నారు. గత ప్రభుత్వం ఐదేళ్లలో కేవలం 6.5 లక్షల ఇళ్లు మాత్రమే కడితే 21 నెలల్లోనే తాము 5.5 లక్షల ఇళ్లను కట్టి పేదవాళ్లకు అప్పగించామన్నారు. గత పాలకులు ప్రజావేదికతో విధ్వంసాన్ని మొదలు పెట్టి >>2

# పి-4 పథకం సక్సెస్

## 2.1 లక్షల కుటుంబాలకు మేలు.. మార్గదర్శులకు అవార్డులు: సిఎం చంద్రబాబు

**తిరుపతి,మార్చి 30ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో పేదరికం లేని సమాజం నిర్మాణమే తన ఆశయమని, ఆందుకోసం మొదలు పెట్టిన మహాయజ్ఞానికి ఏడాది కావచ్చిందని ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు ఉద్వేగభరితంగా తెలిపారు. పేదరికం నిర్మూలన తన ముందున్న లక్ష్యమన్నారు. పీ4 సేవకులకు పాదాభివందనం చేస్తున్నానని, పేదలను ఆదుకునే పీ4 విజయవంతం చేయండ వెనుక అకుంఠిత దీక్ష ఉందన్నారు. ఆరోగ్యకరమైన, సంపన్నమైన, >>2



# ఖర్గ్ ద్వీపాన్ని ధ్వంసం చేస్తాం

## ఇరాన్‌ను హెచ్చరించిన ట్రంప్

## అణు ఒప్పందం నుంచి వైదొలగే దిశగా ఇరాన్

## కువైట్ విద్యుత్, జలశుద్ధి కేంద్రాలపై ఇరాన్ దాడులు

2లో

## చింతకుంట హత్యల కేసు: 12 మందికి జీవితఖైదు

**ఆళ్లగడ్డ, మార్చి30 ప్రభాత వార్త:** 14 ఏళ్ళక్రితం సంచలనం సృష్టించిన చింతకుంటలో 4 హత్యల కేసులో కోర్టు కీలక తీర్పు వెలువరించింది. 2012 ఫిబ్రవరిలో ఆళ్లగడ్డ మండలం చింతకుంట గ్రామంలో ఇంజేటి కృష్ణారెడ్డి ఇంటిపై ప్రత్యర్థులు దాడి చేసి నలుగురిని కత్తులతో దారుణంగా హత్య చేశారు. ఈ ఘటనలో ఇంజేటి కృష్ణారెడ్డితో పాటు ఆయన భార్య గోవిందమ్మ, కుమారుడు మలికార్జున రెడ్డి, ముఖ్యనుచరుడు నడిపి మాబు (దుబ్బి) మృతి చెందారు. ఈ కేసులో ఆళ్లగడ్డ పోలీసులు మొత్తం 19 మంది పై కేసు నమోదు చేశారు.

విచారణ సమయానికి 7 మంది నిందితులు మృతి చెందగా, మిగిలిన 12 మంది పై అభియోగాలు రుజువయ్యాయి. దీనిపై నంద్యాల మూడవ అదనపు జిల్లా జడ్జి అమ్మన్న రాజు సంచలన తీర్పు ఇస్తూ 12 మంది నిందితులకు జీవిత ఖైదు శిక్ష విధించారు. ఈ తీర్పుతో దీర్ఘకాలంగా కొనసాగిన కేసుకు ముగింపు లభించింది.

# రాష్ట్రంలో ఇక మావోయిస్టుల్లేరు

## డిజిపి హరీష్‌కుమార్ గుప్తా వెల్లడి

## లొంగిపోయిన మావోయిస్టు అగ్రనేత సురేష్, మరో 8 మంది

## భారీగా ఆయుధాలు స్వాధీనం



లొంగిపోయిన మావోయిస్టు చెల్లూరి నారాయణరావు అలియాస్ సురేష్‌కు రూ. 25 లక్షలు అందజేస్తున్న డిజిపి హరీష్‌కుమార్ గుప్తా

**విజయవాడ,మార్చి 30 ప్రభాతవార్త ప్రతినిధి:** మావోయిస్టు పార్టీ కీలక నేతల్లో ఒకరైన సురేష్ పోలీసులకు అనుహ్యంగా లొంగిపోయారు. మావోయిస్టు పార్టీ ఇది ఊహించని పరిణామం. పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు, ఏవోబీ స్పెషల్ జోనల్ కమిటీ కార్యదర్శిగా పనిచేస్తున్న చెల్లూరి నారాయణరావు అలియాస్ సోమన్న అలియాస్ సురేష్ విజయవాడ పోలీసుల ఎదుట లొంగిపోయారు. చెల్లూరితో సహా ఏవోబీ స్పెషల్ జోనల్, డివిజనల్, ఏరియా కమిటీలకు చెందిన మరికొందరు మావోయిస్టులు సైతం ఈరోజు పోలీసులకు లొంగిపోయారు. కరతం లచ్చు, కంపెనీ పార్టట కమాండర్ పోడియం అలియాస్ రామే. కరతం ఆడమే.. ముచ్చుక మాస అలియాస్ ఆజిత్, మడవి జోగి అలియాస్ రుకిని, ముచ్చుక లక్ష్మణ్ అలియాస్ లకమ, మడవి ఆడమ, కడితి హుర్రే అలియాస్ ఉగ్ర లొంగిన వారిలో ఉన్నారు. ఇందుకు సంబంధించిన వివరాలను డీజీపీ హరీష్ కుమార్ గుప్తా అధికారికంగా వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్ లోని శ్రీకాకుళం జిల్లాలో వజ్రపుకొత్తూరు మండలం బాతుపురం ప్రాంతానికి చెందినటువంటి మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు చెల్లూరి నారాయణరావు గత 35 ఏళ్లుగా అజ్ఞాతంలో ఉన్నారు. 1989వ సంవత్సరంలో పీపుల్స్ వార్‌లో చేరిన క్రమంగా నారా యణరావు అంచెలంచెలుగా ఎదిగారు. దాంతో అచిరకాలంలోనే మిలటరీ ఆపరేషన్స్‌లో దిట్టగా గుర్తింపు పొందారు. ముఖ్యంగా ఏవోబీ స్పెషల్ జోనల్ కమిటీలో చెల్లూరి నారాయణరావు కీలకంగా వ్యవహరిస్తూ ఆ ప్రాంతంలో మావోయిస్టు పార్టీ ఎదుగుదలకు పనిచేశారు. గత సంవత్సరం జూన్‌లో అల్లూరి జిల్లాలో జరిగినటు వంటి ఎన్‌కౌంటర్‌లో ఏవోబీ స్పెషల్ జోనల్ కమిటీ కార్యదర్శిగా ఉన్న గాజర్ల రవి ఎలియాస్ ఉదయ్ ప్రాణాలను కోల్పోయారు. దాంతో ఉదయ్ స్థానంలో చెల్లూరి నారాయణరావు బాధ్యతలను తీసుకున్నారు. ఎన్నో మావోయిస్టు ఆపరేషన్లను నిర్వహించారు.ఇక లొంగిపోయిన మావోయిస్ట్ క్యాడర్‌లకు ఆంధ్రప్రదేశ్ సరెండర్, పునరావాస పాలసీ ప్రకారం, చెల్లూరి నారాయణరావు అలియాస్ సురేష్‌కు రూ. 25 లక్షలు, కరతం >>2



## లొంగుబాట్లకు నేటితో గడువు పూర్తి

### మావోయిస్టులు జనజీవన స్రవంతిలోకి రావాలి: అమిత్‌షా

**న్యూఢిల్లీ, మార్చి 30:** నక్సలిజం నిర్మూలనపై లోక్‌సభలో జరిగిన చర్చలో హోంమంత్రి అమిత్‌షా ఘాటైన వ్యాఖ్యలుచేసారు. మావోయిస్టులపై కేంద్రం వైఖరిలో ఎలాంటి మార్పు ఉండదన్నారు. మావోయిస్టుల ఏరివేతకు మార్చి 31 డెడ్ లైన్ అని తెలిపారు. బస్తర్‌లో ప్రస్తుతం మావోలు లేరని మావోయిస్టు రహిత ప్రాంతంగా మారిందని వెల్లడించారు. బస్తర్‌లో ఆదివాసీలకు ప్రస్తుతం అన్ని ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నాయని చెప్పారు.

అభివృద్ధి దిశగా బస్తర్ >>2

## రేపటి నుంచి ఆకస్మిక తనిఖీలు

**విజయవాడ, మార్చి 30 ప్రభాతవార్త ప్రతినిధి:** అధికారులకు సీఎం చంద్రబాబు నాయుడు బిగ్ అలర్ట్ ప్రకటించారు. ఏప్రిల్ నుంచి ఆకస్మిక తనిఖీలు ఉంటాయని హెచ్చరించారు. బాగా పని చేయని అధికారులను ప్రజల ముందే నిలదీస్తామని చెప్పారు. అధికారులు, ప్రజా ప్రతినిధులు కలిసి ప్రజలు మెచ్చే పాలన చేయాలని సూచించారు. ఎమ్మెల్యేలు బాగా పని చేయాలని, లేనిపక్షంలో మొహమాటం లేకుండా నిలదీస్తానని వార్నింగ్ ఇచ్చారు. ఆ మేరకు ఆయన "ఎక్స్" పోస్ట్ చేసారు.సంక్షేమ పథకాల అమలుకు టెక్నాలజీని ఉపయోగించుకోవాలని ఈ పోస్టులో అధికారులకు సూచించారు. పెన్షన్ పంపిణీని రియల్ టైమ్ మానిటర్ చేస్తున్నామని తెలిపారు. కొంతమంది అధికారులకు సమర్థవంతంగా పని చేస్తున్నారని చెప్పారు. బాగా పని చేస్తున్న అధికారులను తాను అబినందిస్తున్నానని చంద్రబాబు పేర్కొన్నారు. వర్క్ చేయని అధికారులతో పని చేయిస్తానని, అది తన బాధ్యత అని చంద్రబాబు చెప్పారు.

## మాజీ ఎంఎల్ఎ ఆళ్ల రామకృష్ణారెడ్డి పిటిషన్లు కొట్టివేత

**విజయవాడ, మార్చి30 ప్రభాతవార్త ప్రతినిధి:** ఎపి హైకోర్టులో సీఎం చంద్రబాబు గతంలో అధికారంలో ఉన్నప్పుడు అవినీతి పాల్పడ్డారంటూ తీవ్ర అభియోగాలతో మంగళగిరా మాజీ ఎంఎల్ఎ ఆళ్ల రామకృష్ణారెడ్డి దాఖలు చేసిన మూడు వ్యాజ్యాలను హైకోర్టు కొట్టివేసింది. ఇన్నర్ రింగ్ రోడ్డు కేసు దర్యాప్తును సీబీఐకి అప్పగించాలని ఆళ్ల రామకృష్ణారెడ్డి దాఖలు చేసిన పిటిషన్లను హైకోర్టు కొట్టేసింది. ఇన్నర్ రింగ్ రోడ్డు కేసులో చంద్రబాబుకు ఇచ్చిన బెయిల్ రద్దుచేయాలన్న పిటిషన్ కోర్టు కొట్టివేసింది, ఏసీబీ కోర్టులో విచారణను.. ఎంపి, ఎమ్మెల్యేల ప్రత్యేక కోర్టుకు బదిలీ చేయాలన్న పిటిషన్ కోర్టు.కొట్టివేసింది. ఆళ్ల రామకృష్ణారెడ్డి దాఖలు చేసిన మూడు వ్యాజ్యాలను హైకోర్టు కొట్టివేసింది. ఆళ్ల దాఖలు చేసిన 3 పిటిషన్లకు విచారణ అర్హత లేదని హైకోర్టు స్పష్టం చేసింది.

# 'పోర్టుకు పోదాం'

## మూలపేట పోర్టు పనులకోసం వైఎస్సార్సీ ఉద్యమ బాట

**సంతబొమ్మాళి (శ్రీకాకుళం జిల్లా), మార్చి 30 ప్రభాతవార్త:** రాష్ట్రంలో వెనుకబడిన ఉత్తరాంధ్ర అభివృద్ధికి కీలకంగా భావిస్తున్న మూలపేట పోర్టు పనులను కూటమి ప్రభుత్వం అడ్డుకోవడంతో వైయస్ఆర్‌సీపీ ఉద్యమబాట పట్టింది. ఈ మేరకు సోమవారం వైయస్ఆర్‌సీపీ అధినేత వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు చేపట్టిన మన మూలపేటకు పోదాం కార్యక్రమానికి ఉత్తరాంధ్ర ప్రజలు, వైయస్ఆర్‌సీపీ శ్రేణులు కదం తొక్కి పోర్టు వద్దకు తరలి వచ్చారు. ప్రభుత్వ ఆంక్షలు, పోలీసుల అడ్డంకులు ఉన్నప్పటికీ పార్టీ శ్రేణులు పెద్దఎత్తున తరలివచ్చి తమ నిరసనను తెలియజేశాయి. వైయస్ఆర్‌సీపీ ప్రభుత్వం హయాంలోనే పోర్టు పనుల్లో సుమారు 70 శాతం పూర్తి అయ్యాయి. అయితే తరువాత వచ్చిన కూటమి ప్రభుత్వంలో మిగిలిన పనులు నిలిచిపోయాయి. క్రెడిట్ కోసం టీడీపీ నేతలు ప్రయత్నిస్తున్నారు. మరోవైపు మళ్లీ భూములు అవసరమంటూ అధికారుల ప్రకటనలతో రైతుల్లో ఆందోళన నెలకొంది. ఈ నేపథ్యంలో కూటమి నాయకులు తీరుకు నిరసనగా వైయస్సార్సీపీ మూలపేటకు పోదాం కార్యక్రమం పిలుపునిచ్చింది.

**భారీ పోలీస్ బందోబస్తు.. అడ్డంకులు**

మన మూలపేటకు పోదాం కార్యక్రమాన్ని అడ్డుకునేందుకు నౌపాడ జంక్షన్ వద్ద భారీగా పోలీసులు మోహరించారు. ముల్లకంచెలతో గేట్లు ఏర్పాటు చేసి, మూలపేటకు వచ్చే ప్రధాన రహదారులను బ్లాక్ చేశారు. పోర్టు రోడ్డును టిప్పర్లతో మూసివేసి నాయకులు, కార్యకర్తలు వెళ్లకుండా అడ్డుకునే ప్రయత్నం చేశారు. అరెస్టులకు సిద్ధమయ్యారు. అయినప్పటికీ వైయస్ఆర్‌సీపీ శ్రేణులు వెనుకడుగు వేయకుండా పెద్దఎత్తున >>2

# ఇక జనాభా స్థిరీకరణ

## రాష్ట్రంలో సంతానోత్పత్తి రేటు పెంచేందుకు చర్యలు ● కొత్త విధానం రూపురేఖలు వివరించిన మంత్రి సత్యకుమార్




**విజయవాడ, మార్చి30 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆందోళనకర రీతిలో రాష్ట్రంలో సంతానోత్పత్తి రేటు క్షీణించడంతో కొత్త రకం పాపులేషన్ టైమ్ బాంబుకి విస్ఫోటనం జరిగి అనర్థకరమైన పరిణామాలేర్పడే అవకాశంపై రాష్ట్ర ప్రజల్ని వైద్యారోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ హెచ్చరించారు. సోమవారం విడుదల చేసిన ఒక వివరణాత్మక ప్రకటనలో రాష్ట్రంలో సంతానోత్పత్తి రేటు (జీవితకాలంలో మహిళలు జన్మనిచ్చే పిల్లల సంఖ్య) క్రమేణా అతి తక్కువగా 1.50కు పడిపోవడం, దాని పరిణామాలపై మంత్రి తీవ్ర ఆందోళనను వెలిబుచ్చారు. ఈ సమస్యను సమిష్టిగా ఎదుర్కోడానికి ప్రజలు, మీడియా, ఇతర భాగస్వాములు ఒక ప్రజా ఉద్యమాన్ని నిర్మించడానికి నడుం బిగించాలని ఆయన పిలుపునిచ్చారు. జనాభా స్థిరీకరణకు సంతానోత్పత్తి రేటు 2.10 అవసరం కాగా...పలు దశాబ్దాలుగా అనుసరించబడిన జనాభా నియంత్రణ విధానంతో ఈ రేటు నేటికి 1.50 శాతానికి పడిపోయిందని, ఇకనైనా దిద్దుబాటు చర్యల్ని చేపట్టకుంటే ప్రజలు మరియు రాష్ట్ర ఆర్థిక ప్రగతికి తీవ్ర విఘాతం ఏర్పడనుందని మంత్రి హెచ్చరించారు. తీరు మారకుంటే అధిక యువశక్తితో కూడిన జనాభాతో లభించే ప్రయోజనం (పాపులేషన్ డివిడెండ్) 2040 నాటికి కనుమరుగై అధిక శాతం వృద్ధులతో కూడిన జనాభా భారంగా (పాపులేషన్ డెట్) మారనుందని మంత్రి స్పష్టం చేశారు. సంతానోత్పత్తి క్షీణతతో ఆర్థిక ప్రగతికి ఊతమిచ్చే కార్మిక శక్తి (వర్క్‌ఫోర్స్) తగ్గిపోయి భారీగా పెరగనున్న వయో వృద్ధుల భారాన్ని మోయాల్సి ఉంటుందని మంత్రి వెల్లడించారు. ఈ నేపథ్యంలో...2035 నాటికి రాష్ట్రంలో జనాభా స్థిరీకరణ లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ఒక నూతన ప్రణాళికను (ఫ్రేంవర్క్) రూపొందించిందన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన కుటుంబ నియంత్రణ లక్ష్యాల సాధనంగా అమలైన జనాభా నియంత్రణ విధానానికి స్వస్తి >>2

# ప్రతి ధాన్యం గింజపై రైతు పేరు



## దేశంలోనే ఏపి రోల్ మోడల్

### విద్యార్థులకు సరఫరాచేసే సన్న బియ్యం బ్యాగ్‌లపై రైతు వివరాలతో క్యూఆర్ కోడ్

### మంత్రి నాదెండ్ల మనోహర్

**నెల్లూరు కలెక్టరేట్, మార్చి 30, ప్రభాతవార్త:** దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వని విధంగా రైతులకు అత్యంత గౌరవం ఇచ్చిన ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం. రైతులు పండించిన ప్రతి ధాన్యం గింజ మీద వారి పేరు ఉండేలా, ఎక్కడ పండించిందో తెలిసేలా ప్రత్యేకంగా క్యూఆర్ కోడ్‌ను ముద్రించి రైతుల శ్రమను భావితరాలకు తెలిసేలా చేసిన ఘనత కూటమి ప్రభుత్వానికి దక్కుతుంది అని రాష్ట్ర ఆహార, పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ చెప్పారు. రాష్ట్రంలోని 41 వేల పాఠశాలల్లో, 400 కు పైగా సంక్షేమ వసతి గృహాల్లో రైతుల పండించిన సన్నబియ్యాన్ని పిల్లలకు అందించడం ద్వారా, వారు తింటున్న భోజనం తాలూకా ధాన్యం ఎవరు పండించారో తెలిసేలా బియ్యం సరఫరా బ్యాగులపై ప్రత్యేక క్యూఆర్ కోడ్ ఏర్పాట్లు చేశామని చెప్పారు. ఈ మోడల్‌ను దేశంలోనే మొదట అమలు చేస్తున్న రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ చరిత్రలో నిలిచిపోతుంది చెప్పారు. ఈ పద్ధతి దేశానికి రోల్ మోడల్ కానుందని అన్నారు. ఖరీఫ్ ధాన్యం ఆలస్యంగా కొనుగోలు చేస్తున్న నెల్లూరు జిల్లా పై ప్రత్యేక దృష్టి సారించి, సోమవారం ఆయన శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలోని కోవూరు, సర్వేపల్లి నియోజకవర్గాల్లో ధాన్యం కొనుగోలు తీరును పరిశీలించారు. స్వయంగా రైతులతో మాట్లాడి వారి ఇబ్బందులను, సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం జిల్లా కలెక్టరేట్లో రైస్ మిల్లర్లు, రైతులు, జిల్లా అధికారులతో మనోహర్ 3 గంటల పాటు సమీక్షా సమావేశం నిర్వహించారు. మిల్లర్లు ప్రభుత్వానికి సహకరించాలని, రైతులను ఇబ్బంది పెట్టవద్దని కోరారు. జిల్లాలో ధాన్యం సేకరణకు ఉపయోగించే వాహనాల సమస్య, గోనె సంచుల సమస్య ఉందని దీని >>2



## మోనిక హత్య కేసు

# పోలీసుల అదుపులో నిందితుడు



## ప్రేమపేరుతో పాశవికం

## ముందస్తు పథకంతో హత్య

## విశాఖ గాజువాకలోని నేవీ ఉద్యోగి దారుణం

## మృతదేహాన్ని ముక్కలు చేసి ఫ్రిడ్జ్, సూట్ కేసులో దాచిన వైనం

## హత్యకు ముందే కత్తి ఆర్డర్.. తర్వాత అమానుషం

7లో

# 17 లక్షల ఇళ్లు లక్ష్యం

>> రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారన్నారు. అవినీతి, అక్రమాలు అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారని సీఎం ఆరోపించారు. ఇళ్ల కోసం లబ్ధిదారులకు కట్టిన 174 కోట్లను కూడా వాడేసుకున్నారని దుయ్యబట్టారు. 22 వేల మంది లబ్ధిదారులకు ఆ డబ్బులను తక్షణమే చెల్లిస్తున్నామని ముఖ్యమంత్రి వివరించారు. 300 చదరపు అడుగుల ఇల్లు ఉచితంగా, 350,400 చదరపు అడుగుల ఇళ్ల రాయితీపై ఇస్తామని ప్రగల్భాలు పలికి మోసం చేశారన్నారు. నివాస యోగ్యం కాని స్థలాలను ఇచ్చి ఇళ్లు కట్టించే ప్రయత్నం చేసి 3,109 కోట్ల రూపాయలు ప్రజాధనం దుర్వినియోగం చేశారని సీఎం విమర్శించారు. శ్మశానాల్లో, వాగుల్లో, బురద నేలల్లో స్థలాలు ఇచ్చి ఎవరికీ ఉపయోగపడకుండా చేశారన్నారు. ఈ పరిస్థితిని మారుస్తూ పేదలు మురికివాడలు కాకుండా పరిశుభ్రమైన ప్రాంతాల్లో ఉండాలన్న లక్ష్యంతో అన్ని సదుపాయాలతో ఇళ్లను నిర్మిస్తున్నట్టు వివరించారు.

**ఏప్రిల్ నుండి ఆకస్మిక తనిఖీలు:**
అందరికీ ఇళ్లు కార్యక్రమం కింద రాష్ట్రంలో పేదలకు ఉచితంగా ఇళ్లస్థలాలు ఇస్తామని ముఖ్యమంత్రి వివరించారు. భవిష్యత్తులో ప్రతీ ఇంటికీ పైపు ద్వారా గ్యాస్ సరఫరా చేస్తామని సిఎం చంద్రబాబు తెలిపారు. ఉచిత సిలెండర్ కు ఇచ్చే డబ్బులు ప్రతీ రెండు నెలలకూ వినియోగదారులకు చెల్లిస్తామన్నారు. జల్ జీవన్ మిషన్ కార్యక్రమాన్ని కూడా గత పాలకులు నిర్వీర్యం చేశారన్నారు. కేంద్రాన్ని ఒప్పించి 2028 వరకూ ఈ పథకం కొనసాగించేలా చేశామన్నారు. 2029 నాటికి నియోజకవర్గాల పునర్విభజన కూడా జరుగుతుందని.. మహిళలకూ చట్టసభల్లో ప్రాతినిధ్యం పెరుగుతుందన్నారు. ప్రజలకు ప్రాతినిధ్యం వహించే మహిళలకు టీడీపీ, ఎన్డీఏలు స్వాగతం పలుకుతాయన్నారు. రాష్ట్రంలో సుపరిపాలన అందించాలన్న లక్ష్యంతోనే అనునిత్యం పనిచేస్తున్నామని సీఎం వివరించారు. ఉద్యోగులకు మొదటి తేదీనే జీతాలు వచ్చేలా వ్యవస్థను గాడిలో పెట్టామన్నారు. పెన్షన్ సహా వివిధ సంక్షేమ కార్యక్రమాలు, పౌర సేవల అమలులో ఉద్యోగులు వ్యవహరిస్తున్న తీరును ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పురపాలక , పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ, గృహనిర్మాణ, సమాచార పౌర సంబంధాల మంత్రి కొలుసు పార్థసారథి, ,జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి అనగాని సత్య ప్రసాద్, సూళ్లూరుపేట శాసనసభ్యురాలు నెలవల విజయశ్రీ, ఎపీ స్టేట్ హౌసింగ్ కార్పొరేషన్ ఛైర్మన్ బి.తాతయ్య బాబు, ఛైర్మన్ వేములపాటి అజయ్ కుమార్, గృహనిర్మాణ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్ జైన్, పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ ప్రధాన కార్యదర్శి సురేష్ కుమార్, జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్, ఎస్పీ సుబ్బరాయుడు, తదితరులు పాల్గొన్నారు.

# పి-4 పథకం సక్సెస్



తిరుపతిలో జరిగిన సభలో లబ్ధిదారులతో మాట్లాడుతున్న సిఎం చంద్రబాబు

>> సంతోషకరమైన సమాజం నిర్మాణం కావాలని పిలుపునిచ్చారు. పేద,ధనిక తారతమ్మం లేకుండా అందరూ ఆనందంగా ఉండే సమాజాన్ని నిర్మించాలన్నది నా లక్ష్యమని సిఎం ఉద్ఘాటించారు. రాష్ట్రంలో మనం తీసుకొచ్చి అమలుచేసిన పీ4 మోడల్ దేశానికే ఆదర్శంగా నిలవాలన్నారు. తిరుపతి పద్మావతీ మహిళా విశ్వవిద్యాలయం ఆడిటోరియంలో సోమవారం సాయంత్రం నిర్వహించిన పీ4 వార్షికోత్సవంలో ముఖ్యంమత్రి చంద్రబాబు పాల్గొన్నారు. ఇదొక పవిత్రమైన కార్యక్రమం అని,మొదటి ఏడాది పూర్తి చేసుకున్నామని అన్నారు. పేదరిక నిర్మాలన ఆశయంగా పెట్టుకుని పీ4 ప్రారంభించామన్నారు. పీ4 సేవకులకు పాదాభివందనం చేస్తున్నానని, పేదలను ఆదుకునే పీ4 విజయవంతం చేశారన్నారు. ఇప్పటికే తాను అనేకకార్యక్రమాలు చేపట్టానని,అయితే పీ4 పథకంలో ఉన్న సంతృప్తి మరేదేనిలోనూ కలగలేదన్నారు. ప్రజల భాగస్వామ్యంతో 2.1 లక్షల కుటుంబాలకు మేలు జరిగిందని, ఇది మొదటి అడుగు మాత్రమేనని అన్నారు.ఈ పథకం ద్వారా మొత్తం మార్పు జరిగిందని చెప్పడం లేదని, ఇది మార్పునకు నాంది మాత్రమేనని సిఎం అభిప్రాయపడ్డారు. ప్రభుత్వం ఇచ్చిన పిలుపు అందుకుని స్పందించి ఎందరో వారిలోని ఉదారతను చాటుకుని నిరూపించారని సంతృప్తి చెందారు.12 నెలల్లో 1.06 లక్షల మంది మార్గదర్శులు ముందుకొచ్చి,10.30 లక్షల కుటుంబాలను దత్తత తీసుకోవడం సంతోషనీయమన్నారు. ప్రభుత్వం బాధ్యతగా ఎన్నో కార్యక్రమాలు అమలు చేస్తోందని,

ప్రభుత్వానికి కూడా ఆర్థిక ఇబ్బందులు ఉన్నా, సూపర్ సిక్స్ అమలుచేసి ఏడాదికి 33 వేల కోట్లు రూపాయలు ఖర్చు చేస్తున్నామన్నారు.ఆరు పథకాలు గురించి వివరించారు. సమాజంలో సంపద పెరిగిందని, అలాగే ఆర్థిక అసమానతలు పెరిగాయని సిఎం వివరించారు. మార్గదర్శుల సేవలను ప్రజాప్రభుత్వం గుర్తించి, ప్రత్యేక అవార్డులతో సమాజంలో గౌరవం పెంచుతామన్నారు. రాష్ట్ర స్థాయిలో ఆదర్శ మార్గదర్శి, జ్ఞాన మార్గదర్శి, సామాజిక సహకార మార్గదర్శి పేరుతో అవార్డులు ఇస్తున్నామన్నారు.

జిల్లా స్థాయిలో విశిష్ట మార్గదర్శ పేరుతో ఒక అవార్డు, మరో ముగ్గురికి ప్రశంసా పత్రాలు, నియోజకవర్గ స్థాయిలో ముగ్గరు మార్గదర్శులకు ప్రశంసా పత్రాలు అందిస్తామని చంద్రబాబు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి కార్యదర్శి పిఎస్ ప్రద్యుమ్న, రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, ముఖ్యమంత్రి కార్యక్రమాల కోఆర్డినేటర్ పెందుర్తి వెంకటేష్, చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తినాని, తుడా ఛైర్మన్ సి దివాకర్ రెడ్డి, తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్, డి ఐ జీ షిమోజి బాయ్, జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు, సంయుక్త కలెక్టర్ ఆర్ గోవిందరావు, ట్రైనీ కలెక్టర్ సందీప్ రఘువాన్షి, తిరుపతి నగరపాలక కమిషనర్ ఎన్.మౌర్య ,పి4లబ్దిదారులు పాల్గొన్నారు.

# పేదరికం లేని సమాజమే లక్ష్యం

## పి4తో మారనున్న 'బంగారు కుటుంబాల' తలరాతలు: మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు



**పార్వతీపురం (మన్యం జిల్లా), మార్చి 30, ప్రభాతవార్త:** పేదరికం లేని సమాజమే లక్ష్యం, పి4తో మారనున్న బంగారు కుటుంబాల తలరాతలు అని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. సోమవారం స్థానిక పి4 మొదటి వార్షికోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పి4 కార్యక్రమం రాష్ట్రంలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టిందన్నారు. సమాజంలో ఆర్థిక అసమానతలను తొలగించడమే ధ్యేయంగా సాగుతున్న ఈ పి4 కార్యక్రమంలో, ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 9.5 లక్షల మంది సహాయం కోసం తమ పేర్లను నమోదు చేసుకున్నారు. విద్య, వైద్యం, ఉపాధి వంటి రంగాల్లో సహాయం కోరిన వీరిని ప్రభుత్వం బంగారు కుటుంబాలుగా గుర్తించింది. ప్రభుత్వ చొరవతో, దాతలను (మార్గదర్శకులు) ఈ కుటుంబాలతో అనుసంధానం చేయడం ద్వారా కేవలం ఏడాది కాలంలోనే 5 లక్షల మందికి లబ్ధి చేకూరిందన్నారు. పి3 నుంచి పి4 వరకు ఒక ప్రస్థానం. గతంలో ప్రభుత్వం మరియు ప్రైవేటు భాగస్వామ్యం ద్వారా రోడ్లు, ఎయిర్‌పోర్టులు, పోర్టులు వంటి మౌలిక సదుపాయాలు అభివృద్ధి చెందాయని, అయితే ఇప్పుడు ముఖ్యమంత్రి దీనికి ప్రజలను కూడా జోడించి పీ4 గా మార్చారని అన్నారు.

**వెనుకబడిన జిల్లాలపై ప్రత్యేక దృష్టి**
పార్వతీపురం వంటి గిరిజన మరియు వెనుకబడిన జిల్లాల్లో పారిశ్రామికవేత్తల కొరత ఉన్న విషయాన్ని ప్రభుత్వం గుర్తించింది. అందులో భాగంగా ఈ రోజు రాష్ట్రంలో మొత్తం 175 నియోజకవర్గాలలో ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇక్కడ స్థానిక మార్గదర్శకులు తక్కువగా ఉన్నందున విశాఖపట్నం వంటి నగరాల నుండి లేదా రాష్ట్ర స్థాయి నుండి పెద్ద ఎత్తున దాతలను ఈ జిల్లాలోని బంగారు కుటుంబాలకు అటాచ్ చేస్తాం అని అన్నారు. ఇది కేవలం ఒక ప్రభుత్వ పథకం మాత్రమే కాదని, ఒక సామాజిక బాధ్యత అని నేతలు స్పష్టం చేశారు. 'డబ్బు ఉన్నవాడు మరింత సంపాదిస్తున్నాడు, పేదవాడు పేదవాడిగానే మిగిలిపోతున్నాడు. ఈ వ్యత్యాసాన్ని తగ్గించడమే పి4 లక్ష్యమని వారు పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమంలో భాగస్వాములై, కనీసం 10 కుటుంబాలను దత్తత తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో పలువురు మార్గదర్శకులు పి4 పై పలు అంశాలు వివరించారు. మార్గదర్శకులు ముఖ్య అతిధి దుశ్శాలువలతో సన్మానించారు. పాఠశాల విద్యార్థులు నృత్యాలు ప్రదర్శించారు.

# 'పోర్టుకు పోదాం'

>> తరలివచ్చాయి. ఈ కార్యక్రమంలో ఉత్తరాంధ్ర జిల్లాల నుంచి పలువురు నాయకులు పాల్గొన్నారు. వైయస్ఆర్‌సీపీ శ్రీకాకుళం జిల్లా అధ్యక్షుడు ధర్మాన కృష్ణదాస్, మాజీ మంత్రి ధర్మాన ప్రసాదరావు, తమ్మినేని సీతారాం, వైయస్ఆర్‌సీపీ రీజనల్ కోఆర్డినేటర్ బూడి ముత్యాల నాయుడు, మాజీ డిప్యూటీ సీఎం పాముల పుష్పశ్రీవాణి, మాజీ మంత్రి సీదిరి అప్పలరాజు, ఎమ్మెల్సీలు కుంభ రవిబాబు, వరుదు కళ్యాణి, పేరాడ తిలక్, కేకే రాజు తదితరులు హాజరయ్యారు. సంతబొమ్మాళి మండలం నౌపడ మూడు రోడ్ల జంక్షన్ వద్ద సోమవారం నిర్వహించిన భారీ సభలో రాష్ట్రంలో ఉన్న కూటం ప్రభుత్వంపై రాష్ట్ర మాజీ మత్రులు, మాజీ స్పీకర్ దుమ్మెత్తి పోసారు. ఈ సందర్భంగా మాజీ మంత్రులు బొత్స సత్యనారాయణ, ధర్మాన కృష్ణ దాస్, ధర్మాన ప్రసాదరావు, సీదిరి అప్పలరాజు, పుష్పవాణిలు మాట్లాడుతూ ఈ ప్రభుత్వం హయాంలో ఎక్కడ ఎటువంటి అభివృద్ధి జరగలేదని రాజధానిపైనే అందరి దృష్టి ఉందని, ఇసుక నుంచి ఊక, చివరకు పేడ సైతం దోచుకునేందుకు అవధులు లేవని అన్నారు. మూలపేట పోర్టు ఈ జిల్లాకి కాకుండా రాష్ట్రానికి తలమానికమని అటువంటి పోర్టును మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నిర్మాణానికి కంకణం కట్టుకొని 70 శాతం పనులు పూర్తి చేశారన్నారు.

# ఎపిలో ఏకీకృత పెన్షన్ పథకం

**విజయవాడ,మార్చి 30 ప్రభాతవార్త ప్రతినిధి:** ఎపిలో జాతీయ పెన్షన్ పథకం (ఎన్పీఎస్) ఆధారంగా అఖిల భారత సర్వీసు అధికారులకు, సీసీఎస్ అధికారులకు ఏకీకృత పెన్షన్ పథకం అమలుకు వీలుగా ప్రభుత్వం ఇవాళ మార్గదర్శకాలు జారీ చేసింది. 2025 ఏప్రిల్ 1 నుండి అమలులోకి వచ్చేలా ఆయా అధికారుల కోసం జాతీయ పింఛను వ్యవస్థ క్రింద ఏకీకృత పింఛను పథకం ను అమలు చేయడానికి సంబంధించిన కార్యాచరణ మార్గదర్శకాలపై ఉత్తర్వులు జారీ చేసింది. కేంద్ర ప్రభుత్వం ఎన్పీఎస్ పరిధిలోకి వచ్చే ఉద్యోగుల కోసం యూపీఎస్ ను ఒక ఐచ్ఛిక పింఛను పథకంగా ప్రవేశపెట్టింది. దీని ముఖ్య ఉద్దేశ్యం ఒక నిర్దిష్ట కాంట్రిబ్యూషన్ ఫ్రేమ్‌వర్క్ ద్వారా స్థిరమైన, ఊహించదగిన పదవీ విరమణ ఆదాయాన్ని అందించడం, పదవీ విరమణ తర్వాత క్రమబద్ధమైన చెల్లింపు ఆప్షన్స్ ఇవ్వడం. యూపీఎస్ ను ఎంచుకునే ఏఐఎస్, సీసీఎస్ అధికారుల కోసం ఏపీ ప్రభుత్వం ఇవాళ మార్గదర్శకాలను విడుదల చేసింది.దీని అమలు, పెన్షన్ పథకం చందాదారుల డేటా నిర్వహణ, నిధుల బదిలీలకు బాధ్యత వహించే రాష్ట్ర నోడల్ అధికారిగా మంగళగిరి పే అండ్ అకౌంట్స్ ఆఫీసర్‌ను నియమించారు. కాబట్టి ఇకపై కొత్తగా నియమితులైన అధికారులు తమ యూపీఎస్ ఆప్షన్ ను తమ డీడీవోకు తెలియజేయాలి. వారు ఆ డేటాను ఆన్‌లైన్‌లో ఫార్వార్డ్ చేసి యుపిఎస్ ప్రాన్ (శాశ్వత పదవీ విరమణ ఖాతా సంఖ్య)ను రూపొందిస్తారు. ఉద్యోగుల నుండి వచ్చే నెలవారీ చెల్లింపులు, ప్రభుత్వ సహ చెల్లింపులు, సీఎంఎఫ్ఎస్ సర్వర్, సీఆర్ఏ (సెంట్రల్ రికార్డ్ కీపింగ్ ఏజెన్సీ పే అండ్ అకౌంట్స్ ఆఫీసర్) స్ట్రీమ్ నుంచి యుపిఎస్ పూల్డ్ ఖాతాకు బదిలీ చేస్తారు.సాధారణ ప్రభుత్వ విభాగాలలోని అధికారుల విషయంలో, చెల్లింపులు జీతాల నుండి తీసేసి, సీఎంఎఫ్ఎస్ ద్వారా నమోదు చేసి, ఎన్పిఎస్ ట్రస్ట్ ద్వారా తయారైన, ధృవీకరించబడిన ట్రాన్సాక్షన్ ఐడీలతో ఆటోమేటెడ్ లావాదేవీల ద్వారా బదిలీ చేస్తారు. విదేశీ సేవలోని అధికారుల విషయంలో, చెల్లింపులు చలాన్‌ల ద్వారా పంపుతారు. నిధుల బదిలీ కోసం డేటా కూడా ఇదే విధంగా నమోదు చేసి ప్రాసెస్ చేస్తారు. బిల్లులను రూపొందించడం, చెల్లింపులను ఆమోదించడం, బదిలీ అయిన అధికారులకు సంబంధించిన పెండింగ్‌లో ఉన్న లేదా అందని చెల్లింపులను నిర్వహించడంతో సహా, చెల్లింపులు నిర్దేశిత యుపిఎస్ ఖాతాలకు జమ అయ్యాయని పీఏవోలు నిర్ధారించుకోవాల్సి ఉంటుంది.

# అణు ఒప్పందం వద్దంటున్న ఇరాన్?

**టెహ్రాన్, మార్చి 30:** పశ్చిమ ఆసియాలో యుద్ధ మేఘాలు కమ్ముకుంటున్న వేళ ఇరాన్ కీలక నిర్ణయం తీసుకునే యోచనచేస్తోంది. అంతర్జాతీయ అణు వ్యాప్తి నిరోధక ఒప్పందం ఎన్పీటీనుంచి వైదొలగాలని ఇరాన్ పార్లమెంట్ తీవ్రంగా ఆలోచిస్తోంది. ఈ నిర్ణయం అమల్లోకి వస్తే, ఇరాన్ అణు కార్యక్రమాలపై ఉన్న అంతర్జాతీయ ఆంక్షలు, పర్యవేక్షణ పూర్తిగా తొలగిపోయే ప్రమాదం ఉందని నిపుణులు చెబుతున్నారు. అంతర్జాతీయ సమాజం నుంచి ఎదురవుతున్న ఒత్తిడి, ఆంక్షలు, బెదిరింపుల కారణంగానే తాము ఈ నిర్ణయం తీసుకోవాల్సి వస్తోందని ఇరాన్ విదేశాంగ శాఖ ప్రతినిధి ఇస్మాయిల్ బఘాయ్ కుండబద్ధలు కొట్టారు. మా అణు హక్కులను అనుభవించనివ్వకుండా అడ్డుకోవడమే కాకుండా, మా అణు కేంద్రాలపై దాడులు చేస్తున్నప్పుడు ఇలాంటి ఒప్పందాల్లో కొనసాగడం వల్ల ప్రయోజనం ఏంటని ఆయన ప్రశ్నించారు. తమ వద్ద అణు ఆయుధాలు లేవని, భవిష్యత్తులో కూడా వాటిని తయారు చేసే ఉద్దేశం లేదని ఆయన స్పష్టం చేశారు.

# 10న కేబినెట్ భేటీ

**విజయవాడ, మార్చి30 ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీ మంత్రివర్గ సమావేశం ఏప్రిల్ 10వ తేదీ ఉదయం 10.30కు వెలగపూడిలోని రాష్ట్ర సచివాలయంలో జరుగుతుంది.ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జి.సాయిప్రసాద్ ఉత్తర్వులు జారీ చేసారు.సచివాలయంలోని కేబినెట్ మీటింగ్ హాలులో ఈ సమావేశం జరుగుతుంది.అనేక కీలకంశాలు ఈ సమావేశంలో చర్చించి ఆమోది స్తారు,ఇక మంత్రి మండలి నేపథ్యంలో ఆయా కీలకశాఖాధిపతులు తమ విభాగాలకు సంబంధించి సమగ్ర సమాచార పంపవలసిందిగా న ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జి.సాయిప్రసాద్. ఉత్తర్వులో స్పష్టం చేసారు.

# లొంగుబాట్లకు నేటితో గడువు పూర్తి

>> ప్రాంతం ముందుకెళ్తోందని తెలిపారు. మావోల లొంగుబాటుకు రేపే (మంగళవారం) ఆఖరి తేదీ అని అభివృద్ధి లేదంటూ ఆయుధాలు పట్టుకోవడం సరికాదని హితవుపలికారు అమిత్ షా. ఆయుధాలు వీడని వారి అంతు చూస్తామని ఈ సందర్భంగా హెచ్చరించారు. కాంగ్రెస్ హయాంలో విలీన ప్రాంతాలను నిర్లక్ష్యం చేశారని కాంగ్రెస్ పాలనలోనే గిరిజన ప్రాంతాలు ఎందుకు అభివృద్ధి చెందలేదని ప్రశ్నించారు. వారి పాలనలో బస్తర్ ప్రాంతం అభివృద్ధికి నోచుకోలేదని గిరిజనులను 60 ఏళ్లపాటు కాంగ్రెస్ విస్మరించిందని మండిపడ్డారు. కాంగ్రెస్ నిర్వాకం వల్లే దేశంలో మావోయిజం పెరిగిందని కేంద్ర హోంమంత్రి ఆరోపించారు. మావోయిజం వల్ల 12 రాష్ట్రాల్లో అభివృద్ధి కుంటుపడిందని అమిత్ షా ధ్వజమెత్తారు. గిరిజన ప్రాంతాల అభివృద్ధికి ఎన్డీయే ప్రభుత్వం కట్టుబడి ఉందని.. తమ వల్లే నక్సల్స్ విముక్త భారత్ సాధ్యమవుతోందని లోక్‌సభ వేదికగా కేంద్ర మంత్రి ప్రకటించారు.

# రాజధాని అమరావతిలో హై అలర్ట్

## ఎస్పీ కీలక ప్రకటన

**విజయవాడ మార్చి 30 ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీ రాజధాని అమరావతి లో పోలీసులు హై అలెర్ట్ జారీ చేశారు. ఇటీవల రాజధానిలో జరుగుతున్న ఘటనుల, అలాగే అమరావతి చట్టత నేపథ్యంలో అప్రమత్తమయ్యారు. ఈ మేరకు ఎస్పీ వకుల్ జిందాల్ కీలక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్ర రాజధాని అమరావతలో విద్రోహక చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అంతేకాదు అమరావతిలో 6 చెక్ పోస్టులు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. రాత్రి సమయంలో డ్రోన్లతో నిఘా పెట్టినట్లు ప్రకటించారు.

అలాగే ప్రతినిత్యం పోలీస్ పెట్రోలింగ్ ఉంటుందని తెలిపారు. ఇక నిర్మాణ సంస్థలు కెమెరాలతో పాటు సెక్యూరిటీ సిబ్బందిని పెట్టుకోవాలని సూచించారు. ఫైర్ సేఫ్టీ నిబంధనలు కచ్చితంగా పాటించాలని ఎస్పీ వకుల్ జిందాల్ పేర్కొన్నారు.

# అమరావతిలో రూ.300 కోట్లతో క్రౌన్ ప్లాజా

**విజయవాడ మార్చి 30 ప్రభాతవార్త ప్రతినిధి:** అమరావతిలో అత్యాధినిక 5స్టార్ హోటల్ నిర్మాణానికి ముందడుగు పడింది. రాజధాని గ్రామం శాఖమూరు వద్ద ఇండ్‌రాయల్ హోట ల్స్ ప్రైవేట్ లిమిటెడ్ కన్సా ర్షియం ఆధ్వర్యం లో క్రౌన్ ప్లాజా హోటల్‌ను నిర్మించ నున్నా రు. గుత్తేదారు సంస్థ ప్రతినిధులు నిర్మాణ పనులు ప్రారంభించారు. ఈ ప్రాజెక్టు కోసం సీఆర్డీఏ నాలుగు ఎకరాల భూమిని కేటాయిం చింది. మొత్తం 200 గదులతో కట్టనున్న ఈ అధునాతన హోటల్ నిర్మాణానికి ఆ సంస్థ రూ.300 కోట్ల పెట్టుబడి పెట్టనుంది. తద్వా రా 500 మందికి ఉద్యోగాలు కల్పిస్తామని సంస్థ ప్రతినిధులు తెలిపారు. అమరావతిలో అభివృద్ధిని సమానంగా విస్తరించే క్రమంలో వివిధ ప్రాంతాల్లో సంస్థలకు భూములు కేటా యించి, వాటి కార్యకలాపాలకు సీఆర్డీఏ కృషి చేస్తోందని కమిషనర్ ఆఫీస్ వెల్లడించింది.

## వారం - వర్జ్యం

31-03-2026, మంగళవారం
శ్రీ పరాభవ నామ సంవత్సరం,
చైత్రమాసం, ఉత్తరాయణం
వసంత ఋతువు, శుక్లపక్షం, రేవతి కార్తె
త్రయోదశి ఉ.6.56
పూర్వఫల్గుణి మ.3.23
వర్జ్యం : రా.10.52-రా.12.32
దు.ఉ.8.30-ఉ.9.19, 2) రా.11.15-రా.12.04
శుభసమయం: ఉ.5.30-ఉ.6.00
రాహుకాలం - మ.3.00-4.30

## వార్తాఫలం

**మేషం:** మీరు నిర్వహిస్తున్నా బాధ్యతలు పదవులపై న్యాయపరమైన వివాదాలు చెలరేగుతాయి. జీవిత భాగస్వామి సలహాలు పాటిస్తారు.

**వృషభం:** విదేశీ వ్యవహారాలు అనుకూలిస్తాయి. జీవితభాగస్వామి సహాయ సహకారాలు అందుకుంటారు.వస్త్రలాభం.

**మిథునం:** ఇంతవరకు మీరు సాధించిన స్థాయిని నిలబెట్టుకోవడానికి మరింత శ్రమిస్తారు. స్థిరాస్తులు కొనుగోలు.

**కర్కాటకం :** తల్లివైపు బంధువులు స్థితిని చక్కదిద్దవలసి వస్తుంది. రావలసిన ఋణాలు వాయిదాపడతాయి.

**సింహం:** సామాజిక కార్యక్రమాలకు ఆర్థిక సహాయం అందజేస్తారు. వృత్తి వ్యాపారాలు అనుకూలంగా వుంటాయి.

**కన్య :** కారణం లేని చికాకులు అప్రశాంతతకు గురిచేస్తాయి. స్త్రీలతో విభేదాలు రాకుండా జాగ్రత్తలు అవసరం.

**తుల :** ప్రతి చిన్నపని స్వయంగా నిర్వహించవలసి రావడం ఇబ్బందికరవౌతుంది. వ్యాపారస్థులకు మధ్యస్తంగా ఉంటుంది.

**వృశ్చికం:** ప్రభుత్వ పరమైన ఉత్తర్వులు, కాంట్రాక్టులు, మీ అంచనాలమేరకు కాకపోయినా కొంత వరకు ఫలిస్తాయి.

**ధనుస్సు:** మీరు కొన్న స్థిరాస్తుల విలువ అనూహ్యంగా పెరుగుతుంది. కోర్టుతీర్పులు అనుకూలంగా ఉంటాయి.

**మకరం:** మీ సంస్థలలోని భాగస్వాములు, కార్యాలయములోని సహోద్యోగులు, ఓర్పు లేనివారై ఉంటారు. ఇది మీకు ఇబ్బంది కలిగిస్తుంది.

**కుంభం:** ప్రజా సంబంధాలను పెంచుకోవడానికి చేసే ప్రయత్నాలు సూత్రప్రాయంగా ఉంటాయి.

**మీనం :** జీవితాశయం సాధించుకోవడానికి సమాజంలో ప్రతిష్ఠ నిలబెట్టు కోవడానికి ఎక్కువగా శ్రమిస్తారు.వాహనసౌఖ్యం.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# ప్రతి ధాన్యం గింజపై రైతు పేరు

>>పరిష్కరించేలా సమష్టిగా పని చేయాలని సూచించారు. సమీక్ష అనంతరం మీడియాతో మనోహర్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రైతు ప్రభుత్వం. గత ప్రభుత్వం శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలో మూడు సంవత్సరాల కాలంలో కనీసం ఒక్క ధాన్యపు గింజ కొనలేదు. కూటమి ప్రభుత్వం వచ్చిన వెంటనే 75 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కేవలం శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలోనే సేకరించాం. ఈ ఏడాది రెండు లక్షల మెట్రిక్ టన్నుల లక్ష్యాన్ని శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలో పెట్టుకున్నాం. దానికి అనుగుణంగా ఇప్పటివరకు 60 వేల మెట్రిక్ టన్నులకు పైగా ధాన్యం సేకరించాం. మరి కొద్ది రోజుల్లో అనుకున్న లక్ష్యం చేరుకుంటాం. చరిత్రలో ఎన్నడూ లేనట్లుగా ఈ ఖరీఫ్‌లో రాష్ట్రం మొత్తం మీద 51 లక్షల మెట్రిక్ టన్నులను కూటమి ప్రభుత్వం సేకరించింది. ధాన్యం సేకరించడమే కాదు 24 గంటల్లో రైతు ఖాతాలకు ధాన్యం డబ్బులు జమ చేసి రైతులకు అండగా ఉన్నామని చాటాం.

**సమస్యలు అన్ని పరిష్కరిస్తాం:** ధాన్యం సేకరణను క్షేత్రస్థాయిలో పర్యటించినప్పుడు కొన్ని సమస్యలు నా దృష్టికి వచ్చాయి. ధాన్యం సేకరణకు ఉపయోగించే వాహనాలు విషయంలో రైతులు ఇబ్బందులు పడుతున్నట్లు తెలిసింది. దీనిపై జిల్లా కలెక్టర్‌తో మాట్లాడాం. రవాణా శాఖ ఉప కమిషనర్‌తో చర్చించుకుని అదనపు వాహనాలు ఏర్పాటు చేసి, సమస్యను తీరుస్తాం. రైస్ మిల్లర్లు బ్యాంకు గ్యారంటీల విషయంలో ఇబ్బందులు పడుతున్నట్లు సమీక్ష సమావేశంలో తెలిపారు. వారి సౌలభ్యాన్ని, రైతులకు వారు మరింతగా ఉపయోగపడాలనే ఉద్దేశంతో ఇప్పటి వరకు ఉన్న 1:2 బ్యాంకు గ్యారంటీ ను సవరించి, ఇక నుంచి జిల్లా వ్యాప్తంగా 1:3 రేషియోలో బ్యాంకు గ్యారంటీలు తీసుకునే ఏర్పాటు చేస్తాం. దీనివల్ల ధాన్యం సేకరణలో వేగం మరింత పెరుగుతుంది. ఇప్పటివరకు రోజుకు కేవలం 5వేల మెట్రిక్ టన్నులు మాత్రమే సగటున సేకరిస్తున్నట్లు తెలిసింది. ఇప్పుడు లోపాలను సవరిస్తే రోజుకు 10 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ సాధ్యం అవుతుందని భావిస్తున్నాం.

# ఇక జనాభా స్థిరీకరణ

>> పలికి, జనాభా సంరక్షణతో కూడిన సానుకూల వాతావరణంలో ఇద్దరు కంటే ఎక్కువ మంది పిల్లల్ని కనేలా కుటుంబాలు స్వచ్ఛంద నిర్ణయాలు తీసుకునే అనుకూల పరిస్థితుల్ని కల్పించడం ఈ నూతన విధానం లక్ష్యమని మంత్రి సత్యకుమార్ యాదవ్ వివరించారు. తల్లికి పూర్తి ఆరోగ్య భద్రత కల్పించి ఆరోగ్యకరమైన శిశువులకు జన్మనివ్వడం, వారి పోషణ మరియు పెంపు, పూర్తి ఆరోగ్యంతో కూడిన సమర్థులైన కౌమార మరియు యువశక్తికి దారులు వేయడం,సాంఘిక భద్రతతో కూడిన, గౌరవ ప్రదమైన మరియు ఉత్పాదక అవకాశాలతో కూడిన వార్ధక్య జీవితానికి గట్టి పునాదులు వేయడం ఈ నూతన ప్రణాళిక లక్ష్యమని మంత్రి విపులీకరించారు. సంతానోత్పత్తి క్షీణత కారణంగా రాష్ట్రంలో 14 ఏళ్ల లోపు జనాభా 2011లో మొత్తం జనాభాలో 25 శాతం ఉండగా ఇది 2036 నాటికి 15 శాతానికి తగ్గనుందని, దీనికి సమాంతరంగా 60 ఏళ్లు దాటిన వారి జనాభా 10 శాతం నుండి దాదాపు రెట్టింపై 2036 నాటికి 19 శాతానికి, 2047 నాటికి 23 శాతానికి పెరిగి స్వర్ణాంధ్ర సాధన లక్ష్యానికి తీవ్ర విఘాతమేర్పడనుందని మంత్రి ఆందోళన వెలిబుచ్చారు. ..ఈ నేపథ్యంలో...స్వర్ణాంధ్ర లక్ష్య సాధనకు రానున్న 10 సంవత్సరాలు అత్యంత కీలకమని, 2035 నాటికి 2.10 సంతానోత్పత్తి రేటును సాధించి జనాభా స్థిరీకరణకు బాటులు వేయాల్సిన అవసరముందని మంత్రి స్పష్టం చేశారు...

**మహిళా సాధికారత అత్యంత కీలకం**
జనాభా స్థిరీకరణ సాధనకు మహిళల సాధికారత అత్యంత కీలకమని, ఈ దిశగా నూతన ప్రణాళిక రూపొందించబడిందని మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ స్పష్టం చేశారు. మాతృత్వ మరియు నవజాత శిశువుల ఆరోగ్య భద్రత, కౌమారుల ఆరోగ్య రక్షణ, నైపుణ్య సామర్థ్యాల పెంపు, గౌరవప్రదమైన వృద్ధాప్య దశల వరకు మహిళలకు పూర్తిగా అండగా ఉండే విధంగా నూతన ప్రణాళిక అమలు చేయబడుతుందని మంత్రి తెలిపారు.

# మావోయిస్టుల్లేరు



>> లచ్చుకు రూ. 5 లక్షలు, పోడియం రాజే, ముచ్చుక మాస, మడవి జోగి, కరతం అడ్డమేలకు ఒక్కొక్కరికి రూ. 4 లక్షలు, మాదివి అడ్డమా, ముచ్చుక లక్ష్మణ్ . కడితి హుర్రేలకు ఒక్క్కికి రూ. 1 లక్ష చొప్పున రివారు లభిస్తతంది మరియు తక్షణ సహాయంగా ఒక్క్కికి రూ.20,000/ చొప్పున డైరెకటర్ జనరల్ ఆఫ్ పోలీస్ గారు అందజేశారు.

**సైద్ధాంతికంగా మావోయిస్టు పార్టీ ప్రజా మద్దతు కోల్పోంది: చెల్లూరి నారాయణరావు**
సైద్ధాంతికంగా మావోయిస్టు పార్టీ ప్రజా మద్దతు కోల్పోయించిన ఆ పార్టీ అగ్రనేత చెల్లూరి నారాయణరావు విజయవాడలోని పోలీసుల సమక్షంలో డీజీపీ హరీశ్ కుమార్ గుప్తా ఎదుట లొంగిపోయిన మావోయిస్టు అగ్రనేత చెల్లూరి నారాయణరావు లొంగుబాటుపై స్పందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారిన కాలంతో పాటు మావోయిస్టు పార్టీ తమ సిద్ధాంతాలను మార్చుకోలేదని అందుకే ప్రజల మద్దతు కోల్పోయి దెబ్బతిందని డీజీపీ ఎదుట లొంగిపోయిన కేంద్ర కమిటీ సభ్యుడు, మావోయిస్టు సీనియర్ నాయకుడు చెల్లూరి నారాయణరావు తెలిపారు. లొంగిపోయిన అనంతరం మీడియాతో తన స్పందనను తెలియజేశారు. ఎవరిపైనా నాకు వ్యక్తిగత శత్రుత్వం లేదు. నేను పాల్గొన్న హింసాత్మక ఘటనల పట్ల విచారం వ్యక్తం చేస్తున్నా. హిడ్మా ఎన్‌కౌంటర్ ఘటన ఒక్కటే పార్టీ దెబ్బతినడానికి కారణం కాబోదు. సరైన సమయంలో సరైన రాజకీయ నిర్ణయాలు తీసుకోకపోవడమే అసలు లోపంగా తెలిపారు.

**రాష్ట్రంలో మావోస్టులు లేరు: డిజిపి హరీష్‌కుమార్**
జనజీవన స్రవంతిలో కలవాలని ఇప్పటికే మావోయిస్టులకు పిలుపునిచ్చామని, పలువురు మావోయిస్టు కీలక నేతలు లొంగిపోయారని డీజీపీ తెలిపారు. మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు, ఏవోబీ స్పెషల్ జోనల్ కమిటీ కార్యదర్శి సోమన్న లొంగిపోయారని, ఆయనతో పాటు ఏవోబీ స్పెషల్ జోనల్ కమిటీ, డివిజనల్, ఏరియా కమిటీలకు చెందిన పలువురు మావోయిస్టులు లొంగిపోయారని డీజీపీ తెలిపారు. లొంగిపోయిన మావోయిస్టుల నుంచి భారీగా డంప్ స్వాధీనం చేసుకున్నామని అన్నారు. ఏడాది కాలంగా పెద్దఎత్తున ఆయుధాలు స్వాధీనం చేసుకున్నామని, మార్చి 31 లక్ష్యంగా పెట్టుకున్నామని, కానీ ఒకరోజు ముందే ఆ లక్ష్యం నెరవేర్చామని డీజీపీ అన్నారు. ఏపీలో అజ్ఞాతంలో ఎవరూ లేరని, ఏపీకి చెందినవారు ఒకరిద్దరు ఇతర రాష్ట్రాల్లో ఉండవచ్చని అన్నారు. ఈ ప్రయత్నంలో పలు చోట్ల ఎదురుకాల్పులు, లొంగుబాట్లు జరిగాయని ఇంక అరెస్టులు కూడా చేశామని విజయవాడలో నిర్వహించిన మీడియా సమావేశంలో తెలిపారు. నేటితో వామపక్ష తీవ్రవాదం రాష్ట్రంలో ముగింపు దశకు వచ్చిందని పేర్కొన్నారు.

# ఖర్గ్ ద్వీపాన్ని నాశనం చేస్తాం!

**టెహ్రాన్, టెల్‌అవీవ్, వాషింగ్టన్ మార్చి 30:** మధ్యప్రాచ్యంలో యుద్ధకాండ సమీపభవిష్యత్తులో ఆగేటట్లు కనిపించడంలేదు. రోజుకోరకంగా కొత్త హెచ్చరికలు, కొత్తతరహా దాడులతో మొండిగా ముందుకుపోతున్నాయి. ఇరాన్‌ను ధ్వంసంచేయాలన్న లక్ష్యంతో ఇజ్రాయెల్, అమెరికాలు సంయుక్త దాడులుచేస్తుంటే ఇరాన్ సైతం అమెరికా బేస్‌లనే లక్ష్యంగాచేసుకుని దాడులు చేస్తున్నది. అలాగే మిత్రదేశాల మౌలికవనరులను కూడా టార్గెట్‌చేయడంతో ఇపుడు ఇవన్నీ అమెరికావైపు చూస్తున్నాయి. నెలరోజులు దాటినా ఎక్కడా సంధి సంప్రదింపులు కనిపించడంలేదు. ఎవరికివారు షరతులు విధించుకున్నప్పటికీ చర్చలు ప్రారంభం అనేది ఇప్పటికీ లేదు. ఇదిలా ఉంటే సోమవారం కూడా కువైట్ ఇంధన ప్లాంట్‌పై ఇరాన్ క్షిపణి దాడితో పెద్ద విఘాతం కలిగింది.విద్యుత్, జలశుద్ధి ప్లాంట్లపై దాడితో అక్కడ పనిచేస్తున్న భారతీయుడు మృతిచెందాడు. ఇపుడు ఇరాన్ రహస్యంగా అణుబాంబు తయారుచేస్తోందని, అందుకే నిల్వలు పెంచుకుంటున్నదని ముందు నుంచీ ఆరోపిస్తున్న అమెరికా ఇపుడు ఇరాన్‌వదనద ఉన్న 400 కిలోల యురేనియం స్వాధీనం చేసుకోవాలన్న లక్ష్యంతో భూతల దాడులకు సన్నాహాలుచేస్తోంది. అందుకు ట్రంప్ మైండ్ గేమ్ మళ్లీప్రారంభించారు. అలాగే ఇరాన్‌లోని భారజల ఉత్పతినత కేంద్రంపై క్షిపణులు దాడితో ఆ కేంద్రం పూర్తిగా ధ్వంసం అయింది. ఇదిలా ఉంటే హార్ముజ్ జలసంధిపై ట్రంప్ హెచ్చరికలు ప్రారంభించారు. హార్ముజ్‌ను ప్రారంభించకపోతే ఖర్గ్ ద్వీపాన్ని నాశనం చేసేస్తామని హెచ్చరించారు. సత్వరమే చర్చలకు రావాలని వ్యవధి తగ్గుతున్నకొద్దీ ఉద్రిక్తతలు మరింతపె రుగుతాయన్న హెచ్చరికలు చేయడంతో రెండుదేశాల మధ్య మళ్లీ ఉద్రిక్తతలు పెరిగే అవకాశం ఉంది.

AU SMALL FINANCE BANK
A SCHEDULED COMMERCIAL BANK

# AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ ఒక షెడ్యూల్డ్ వాణిజ్య బ్యాంకు

నమోదిత కార్యాలయం: 19-A, ధూలేశ్వర్ గార్డెన్, అజ్మీర్ రోడ్, జైపూర్-302001 (CIN: L36911RJ1996PLC011381)

## అనుబంధం-IV (8 (1) నిబంధన చూడండి) స్వాధీనతా ప్రకటన

"ఫిన్‌కేర్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్", "AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్"తో ఏప్రిల్ 01, 2024 నుండి విలీనం అయిందని రుణగ్రహీతలందరికీ మరియు ప్రజలకు తెలియజేయడానికి ఇది. అయితే, కింద సంతకందారు "సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (యాక్ట్, 2002 (54 ఆఫ్ 2002) కింద AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ (షెడ్యూల్డ్ కమర్షియల్ బ్యాంక్) యొక్క అధీకృత అధికారి మరియు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదువబడిన సెక్షన్ 13 (12) కింద ఇవ్వబడిన అధికారాలను వినియోగించుకుంటూ క్రింద పేర్కొన్న తేదీన డిమాండ్ నోటీసు జారీ చేశారు. దిగువ పేర్కొన్న తేదీకి రుణగ్రహీతలు నోటీసు అందిన తేదీ నుండి 60 రోజులలోపు నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించాలని పిలుపునిచ్చారు:-

| రుణగ్రహీత/సహ-రుణగ్రహీత/తనఖాదారు/ హామీదారు పేరు/రుణ ఖాతా నం. | 13(2) నోటీసు తేది మరియు మొత్తం | స్వాధీనం చేసుకున్న తేది |
|---|---|---|
| (లోన్ ఎ/సి నెం.), 23630000010381, అమన ముత్యాలమ్మ, అమన చెంగయ్య | 25-నవంబర్-25 రూ. 8,34,988/- రూపాయలు ఎనిమిది లక్షల ముప్పై నాలుగు వేల తొమ్మిది వందల ఎనభై ఎనిమిది మాత్రమే 24-నవంబర్-25 నాటికి | 25-మార్చి-26 |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
తేదీ 25-01-2023 నాటి, రిజిస్టర్ చేయబడిన పరిష్కార దస్తావేజు సంఖ్య 229/2023 ప్రకారం; చెంగయ్య భార్య అయిన అమన ముత్యాలమ్మకు చెందినది. తిరుపతి జిల్లా, తిరుపతి జిల్లా రిజిస్ట్రేషన్, కోట సబ్-రిజిస్ట్రేషన్, చిట్టమూరు మండలం, అరూరు గ్రామ పంచాయతీ, అరూరు మజరా రాఘవరిపాలెం గ్రామంలోని సర్వే నం. 330-1లో గల ఆస్తి వివరాలు: 21 అంకణములు లేదా 168 చదరపు గజాల విస్తీర్ణం కలిగిన ఇంటి స్థలం; మరియు అసెస్మెంట్ నం. 107 కలిగిన, 504 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉన్న ప్రస్తుత RCC దాబా భవనం. విద్యుత్ సర్వీస్ నంబరు కూడా ఈ ఆస్తికి వర్తిస్తుంది. ఈ ఆస్తి క్రింది సరిహద్దుల మధ్య ఉంది: తూర్పు: దేగల వెంకటస్వామి ఇల్లు, పడమర: కలవరి ముత్యాలయ్య ఇల్లు, ఉత్తరం: యానమాల శ్రీనివాసులు ఇల్లు, దక్షిణం: R&B రోడ్డు.

| | | |
|---|---|---|
| (లోన్ ఎ/సి నెం.), 22660001209932, పాపారెడ్డి రమేష్, పాపారెడ్డి మాధురి | 23-డిసెంబర్-25 రూ. 6,78,037/- ఆరు లక్షల డెబ్బై ఎనిమిది వేల ముప్పై ఏడు రూపాయలు మాత్రమే తేది: 22-డిసెంబర్-25 నాటికి | 25-మార్చి-26 |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
తిరుపతి జిల్లా, తిరుపతి జిల్లా రిజిస్ట్రేషన్, నాయుడుపేట ఉప-రిజిస్ట్రేషన్, నాయుడుపేట మండలం, పుదూరు గ్రామ పంచాయతీ, అథపాలెం గ్రామం. గ్రామ నత్తం సర్వే నం. 30-1లో 25 అంకణములు లేదా 200 చదరపు గజాల విస్తీర్ణం గల ఇంటి స్థలం; మరియు అసెస్మెంట్ నం. 529 కలిగిన, 432 చదరపు అడుగుల విస్తీర్ణం గల ప్రస్తుతం ఉన్న టెర్రస్ భవనం. ఈ క్రింది సరిహద్దుల మధ్య ఉన్న ఆస్తి: గ్రామ నత్తం సర్వే నం. 30-1లో 25 అంకణములు లేదా 200 చదరపు గజాల ఇంటి స్థలం మరియు అసెస్మెంట్ నం. 529 కలిగిన, 432 చదరపు అడుగుల విస్తీర్ణం గల ప్రస్తుతం ఉన్న టెర్రస్ భవనం. చట్టపరమైన భద్రతా హక్కు టైటిల్ నివేదికలో ఆస్తి వివరణలో చూపిన విధంగా. ఇది స్వార్జిత ఆస్తి. తూర్పు: పంచాయతీ వీధి, పడమర: నెలువాయి గిరిధర్ రెడ్డి స్థలం, ఉత్తరం: కాకు ప్రభావతం ఇల్లు, దక్షిణం: నెలువాయి గిరిధర్ రెడ్డి ఇల్లు.

| | | |
|---|---|---|
| (లోన్ ఎ/సి నెం.), 23630000069339, దేగాల దుర్గమ్మ, దేగాల సుబ్రహ్మణ్యం | 23-డిసెంబర్-25 రూ. 6,77,546/- ఆరు లక్షల డెబ్బై ఏడు వేల ఐదు వందల నలభై ఆరు రూపాయలు మాత్రమే తేది: 22-డిసెంబర్-25 నాటికి | 25-మార్చి-26 |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
తిరుపతి జిల్లా, తిరుపతి జిల్లా రిజిస్ట్రేషన్, కోట ఉప-రిజిస్ట్రేషన్, చిట్టమూరు మండలం, అరూరు గ్రామ పంచాయతీ, అరూరు గ్రామం. 18 అంకణములు లేదా 144 చదరపు గజాల విస్తీర్ణం గల ఇంటి స్థలం; మరియు అసెస్మెంట్ నం. 216 కలిగిన, 259.2 చదరపు అడుగుల విస్తీర్ణం గల ప్రస్తుతం ఉన్న RCC టెర్రస్ భవనం; మరియు 244.8 చదరపు అడుగుల విస్తీర్ణం గల RCC టెర్రస్ భవనం; మరియు 36 చదరపు అడుగుల విస్తీర్ణం గల ACC బాత్‌రూమ్. గ్రామ నత్తం సర్వే నం. 330-1లో, ఈ క్రింది సరిహద్దుల లోపల ఉన్న 18 అంకణాలు లేదా 144 చదరపు గజాల విస్తీర్ణం గల ఇంటి స్థలం; మరియు అసెస్మెంట్ నం. 216 కలిగిన, 259.2 చదరపు అడుగుల విస్తీర్ణం గల ప్రస్తుత RCC దాబా భవనం; అలాగే 244.8 చదరపు అడుగుల విస్తీర్ణం గల మరొక RCC దాబా భవనం మరియు 36 చదరపు అడుగుల విస్తీర్ణం గల ACC బాత్‌రూమ్. గ్రామ నత్తం సర్వే నం. 330-1 సరిహద్దులు: తూర్పు: రహదారి, పడమర: కొండ మణి ఇల్లు, ఉత్తరం: బత్తిన ముత్యాలయ్య ఇల్లు, దక్షిణం: యద్దమల్లి భాస్కర్ ఇల్లు.

| | | |
|---|---|---|
| (లోన్ ఎ/సి నెం.), 23660000595198, సుంకరి దిల్లప్పయ్య, సుంకర భూలోక రావు, సుంకర లక్ష్మి | 31-జనవరి-25 రూ. 8,37,606/- ఎనిమిది లక్షల ముప్పై ఏడు వేల ఆరు వందల ఆరు రూపాయలు మాత్రమే 16-జనవరి-25 నాటికి | 25-మార్చి-26 |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
సర్వే నం. 42-4 భాగం, ఇంటి నం. 1-91, అసెస్మెంట్ నం. 228లో ఉన్న ఖాళీ స్థలంతో కూడిన RCC స్లాబ్ భవనం. గ్రామం: నరవ మరియు గ్రామ పంచాయతీ: గంట్యాడ, మండలం: జిల్లా: విజయనగరం, ఉప-రిజిస్ట్రేషన్ జిల్లా: విజయనగరం, మొత్తం విస్తీర్ణం: 55.55 చదరపు గజాలు. RCC స్లాబ్ ప్లింత్ విస్తీర్ణం: 500 చదరపు అడుగులు. సరిహద్దులు: తూర్పు: సుంకరి సింహాచలం గారి ఖాళీ స్థలం, పడమర: సుంకరి దిబ్బప్పయ్య గారి ఖాళీ స్థలం, ఉత్తరం: సుంకరి బొక్కు నాయుడు గారి ఖాళీ స్థలం, దక్షిణం: CC రహదారి.

| | | |
|---|---|---|
| (లోన్ ఎ/సి నెం.), 23630000074469, ఇసుకలపల్లి భానుమూర్తి రాజు, ఇసుకలపల్లి దివ్య రాణి | 18-ఆగస్టు-25 రూ. 14,55,368/- పద్నాలుగు లక్షల యాభై ఐదు వేల మూడు వందల అరవై ఎనిమిది మాత్రమే 16-ఆగస్టు-25 నాటికి | 25-మార్చి-26 |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ** విజయనగరం ఫస్ట్ బిట్, P.S.R. కాలనీ, విజయనగరం పట్టణం మరియు పురపాలక సంఘం, విజయనగరం జిల్లా పరిధిలో గల 266.66 చదరపు గజాల ఖాళీ స్థలం. సర్వే నం. 143/2, ప్లాట్ నం. 1లో కలసి ఉన్నది; ఇందులో 20 చదరపు గజాల అవిభక్త వాటా ఉంది. విజయనగరం R.O. సబ్-రిజిస్ట్రార్ కార్యాలయ పరిధిలో, విజయనగరం జిల్లాలో ఉన్నది. మొత్తం విస్తీర్ణం: 266.66 చదరపు గజాలు; ఇందులో అవిభక్త మరియు నిర్దిష్టంగా కేటాయించబడని వాటా 20 చదరపు గజాలు. పైన పేర్కొన్న షెడ్యూల్ స్థలంలో నిర్మించిన R.C.C. స్లాబ్ భవనంలో, మూడవ అంతస్తులో గల నివాస ఫ్లాట్ నం. T-3. ఈ ఫ్లాట్ యొక్క ప్లింత్ విస్తీర్ణం 1175 చదరపు అడుగులు. ఇందులో అవిభక్త మరియు నిర్దిష్టంగా కేటాయించబడని వాటా 20 చదరపు గజాలు. "శ్రీనివాస నిలయం" అనే పేరు గల ఈ భవనంలోని అన్ని ఉమ్మడి ప్రాంతాలు మరియు బాల్కనీలతో సహా ఈ ఆస్తి వర్తిస్తుంది. ఫ్లాట్ యొక్క సరిహద్దులు: తూర్పు: 1) ఫ్లాట్ నం. 2 2) ఫ్లాట్ నం. T-2; పడమర: 1) మున్సిపల్ డ్రైనేజీ 2) ఖాళీ సెట్‌బ్యాక్ స్థలం; ఉత్తరం: 1) ఫ్లాట్ నం. 20 2) ఉమ్మడి కారిడార్; దక్షిణం: 1) 40 అడుగుల లేఅవుట్ రోడ్డు 2) బహిరంగ సెట్‌బ్యాక్ స్థలం.

| | | |
|---|---|---|
| (లోన్ ఎ/సి నెం.), 22630000064330, రెగన రామబాబు, రెగన విజయలక్ష్మి | 6-ఆగస్టు-25 రూ. 13,93,637/- పదమూడు లక్షల తొంభై మూడు వేల ఆరు వందల ముప్పై ఏడు రూపాయలు మాత్రమే 5-ఆగస్టు-25 నాటికి | 25-మార్చి-26 |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
15-11-2022 తేదీ గల, 4677/2022 రిజిస్ట్రేషన్ నం. కలిగిన సమోదిత దస్తావేజు ప్రకారం విజయనగరం జిల్లా, చీపురుపల్లి సంయుక్త ఉప-రిజిస్ట్రార్ కార్యాలయంలో సమోదు చేయబడింది, దస్తావేజు షెడ్యూల్ ప్రకారం వివరించబడిన ఖాళీ స్థలం. సర్వే నం. 24-1లో ఉన్న ఈ స్థలం, విజయనగరం జిల్లా, గరివిడి మండలం, M. దుగ్గివలస పంచాయతీ, అప్పనవలస గ్రామంలో ఉంది. గ్రౌండ్ ఫ్లోర్ ప్లింత్ విస్తీర్ణం: 650 చదరపు అడుగులు. మొదటి అంతస్తు ప్లింత్ విస్తీర్ణం: 650 చదరపు అడుగులు. సరిహద్దులు: తూర్పు: రెగన అసిరయ్య గారి RCC స్లాబ్ ఇల్లు; పడమర: కొవ్వు మహాలక్ష్మి గారి RCC స్లాబ్ ఇల్లు; ఉత్తరం: పంచాయతీ CC రోడ్డు; దక్షిణం: పంచాయతీ CC రోడ్డు.

| | | |
|---|---|---|
| (లోన్ ఎ/సి నెం.), 24660001604384, వంద్రాసి దుర్గా భవాని, వంద్రాసి రాము | 1-సెప్టెంబర్-25 రూ. 9,63,603/- తొమ్మిది లక్షల అరవై మూడు వేల ఆరు వందల మూడు రూపాయలు మాత్రమే 1-సెప్టెంబర్-25 నాటికి | 25-మార్చి-26 |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
స్థిరాస్తి ఖాళీ స్థలం వివరణ: ఈ స్థలం విజయనగరం మున్సిపల్ కార్పొరేషన్ మరియు జిల్లా, విజయనగరం ఉప-రిజిస్ట్రేషన్ జిల్లా పరిధిలోని మహారాజుపేట ఉత్తర వార్డులో, గోషా ఆసుపత్రి రోడ్డులో గల ఇ.నం. 22-2-260 నంబరు గల సందులో, టౌన్ సర్వే నం. 390 భాగంలో ఉంది. కొలతలు: తూర్పు నుండి పడమర: 25 అడుగులు; ఉత్తరం నుండి దక్షిణం: 17 అడుగులు. మొత్తం విస్తీర్ణం: 425 చదరపు అడుగులు 47 చదరపు గజాలు. సరిహద్దులు: తూర్పు: కొప్పు కన్నమ్మ గారి RCC స్లాబ్ ఇల్లు; పడమర: CC రోడ్డు, ఉత్తరం: అంబోతుల సత్యవతి గారి RCC స్లాబ్ ఇల్లు, దక్షిణం: 3 అడుగుల దారి

| | | |
|---|---|---|
| (లోన్ ఎ/సి నెం.), 24630000076364, గొర్ల అప్పలనాయుడు, గొర్ల రాము | 10-డిసెంబర్-25 రూ. 6,07,761/- ఆరు లక్షల ఏడు వేల ఏడు వందల అరవై ఒక్క రూపాయలు మాత్రమే తేదీ 10-డిసెంబర్-25 నాటికి | 25-మార్చి-26 |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
నిర్మాణంలో ఉన్న ఖాళీ స్థలం, సర్వే నం. 64-10లో భాగంగా 120 చదరపు గజాల విస్తీర్ణంలో ఉంది. ఇది ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, విజయనగరం జిల్లా, నెల్లిమర్ల ఉప-రిజిస్ట్రేషన్ కార్యాలయ పరిధి, గుర్ల మండలం, సోలిపి సోమరాజుపేట గ్రామం మరియు గ్రామ పంచాయతీలో నెలకొని ఉంది. ఈ ఖాళీ స్థలం కింది కొలతలు మరియు సరిహద్దులను కలిగి ఉంది: తూర్పు నుండి పడమర 24 అడుగులు (7.31 మీటర్లు), ఉత్తరం నుండి దక్షిణం 45 అడుగులు (13.71 మీటర్లు). మొత్తం విస్తీర్ణం 120 చదరపు గజాలు (100.33 చదరపు మీటర్లు). తూర్పు: తోలపు అప్పారావు గారి ఇల్లు, పడమర: పావడ మహాలక్ష్మి గారి ఖాళీ స్థలం, ఉత్తరం: అలుగులు వీరస్వామి గారి ఇల్లు, దక్షిణం: CC రోడ్డు.

| | | |
|---|---|---|
| (లోన్ ఎ/సి నెం.), 24660000503962, గిడిజాల నరసప్పాడు, గిడిజాల లక్ష్మి | 31-అక్టోబర్-25 రూ. 5,46,987/- ఐదు లక్షల నలభై ఆరు వేల తొమ్మిది వందల ఎనభై ఏడు రూపాయలు మాత్రమే తేదీ 31-అక్టోబర్-25 నాటికి | 25-మార్చి-26 |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ** ఖాళీ స్థలంతో కూడిన RCC స్లాబ్ భవనం, సర్వే నం. 66 భాగం, ఇంటి నం. 2-13, అసెస్మెంట్ నం. 21లో నెలకొని ఉంది. ఇది విజయనగరం జిల్లా, నెల్లిమర్ల ఉప-రిజిస్ట్రేషన్ జిల్లా పరిధి, గుర్ల మండలం, సోలిపి సోమరాజుపేట గ్రామం మరియు గ్రామ పంచాయతీలో ఉంది. ఈ ఆస్తి కింది కొలతలు మరియు సరిహద్దులను కలిగి ఉంది. కొలతలు - ఖాళీ స్థలం; తూర్పు నుండి పడమర: 13 అడుగులు (3.96 మీటర్లు), ఉత్తరం నుండి దక్షిణం: 54 అడుగులు (16.45 మీటర్లు), మొత్తం విస్తీర్ణం: 78 చదరపు గజాలు (65.21 చదరపు మీటర్లు). RCC స్లాబ్ గల ఇంటి ప్లింత్ విస్తీర్ణం: తూర్పు నుండి పడమర: 11.5 అడుగులు (3.50 మీటర్లు), ఉత్తరం నుండి దక్షిణం: 34 అడుగులు (10.36 మీటర్లు), మొత్తం విస్తీర్ణం: 391 చదరపు అడుగులు (35.19 చదరపు మీటర్లు). RCC స్లాబ్ గల బాత్‌రూమ్ ప్లింత్ విస్తీర్ణం: తూర్పు నుండి పడమర: 5.25 అడుగులు (3.50 మీటర్లు), ఉత్తరం నుండి దక్షిణం: 8.3 అడుగులు (10.36 మీటర్లు), మొత్తం విస్తీర్ణం: 43.16 చదరపు అడుగులు (35.19 చదరపు మీటర్లు). సరిహద్దులు: తూర్పు: గొర్ల పైడప్పడు గారి ఇల్లు, పడమర: గిడిజాల నరసప్పడు గారి ఖాళీ స్థలం, ఉత్తరం: రోడ్డు, దక్షిణం: CC రోడ్డు.

| | | |
|---|---|---|
| (లోన్ ఎ/సి నెం.), 23630000106101, బొండాపల్లి రోహిణి, బొండాపల్లి చిన్నారావు. | 8-అక్టోబర్-25 రూ. 4,60,305/- రూపాయలు నాలుగు లక్షల అరవై వేల మూడు వందల ఐదు మాత్రమే 8-అక్టోబర్-25 నాటికి | 25-మార్చి-26 |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
తాకట్టుదారు ఈ స్థిరాస్తికి సంపూర్ణ యజమానిగా ఉండి, దానిని స్వాధీనంలో కలిగి, దానిపై పూర్తి హక్కులను కలిగి ఉన్నారు. గజపతి నగరం సబ్-రిజిస్ట్రార్ కార్యాలయంలో, తేదీ 06-11-2023న, డాక్యుమెంట్ సమోదు నం. 5389/2023తో సమోదు చేయబడిన ఒక 'సెటిల్మెంట్ దస్తావేజు' ద్వారా ఈ హక్కులు సంక్రమించాయి. సర్వే నంబర్ 520-2 పరిధిలో ఉన్న, 146.22 చదరపు గజాల (122.82 చదరపు మీటర్లు) విస్తీర్ణం గల ఒక స్థలం; గ్రామం: బొండాపల్లి రెవెన్యూ మరియు గ్రామ పంచాయతీ, మండలం: బొండాపల్లి, జిల్లా: విజయనగరం. (ఇకపై 'సదరు ఆస్తి'గా పేర్కొనబడును) మరియు దిగువన మొదటి షెడ్యూల్‌లో మరింత వివరంగా వివరించబడినది: తూర్పు: దోల పైడితల్లికి చెందిన ఖాళీ స్థలం, పడమర: బొండాపల్లి పోలీసులకు చెందిన ఖాళీ స్థలం, ఉత్తరం: సి.సి. రోడ్డు, దక్షిణం: దోసర్ బొండాపల్లి పోలీసులకు చెందిన ఖాళీ స్థలం.

| | | |
|---|---|---|
| (లోన్ ఎ/సి నెం.), 24630000034464, తోలపు ఈశ్వరరావు, తోలపు లక్ష్మి | 8-అక్టోబర్-25 రూ. 697,596/- ఆరు లక్షల తొంభై ఏడు వేల ఐదు వందల తొంభై ఆరు రూపాయలు మాత్రమే 8-అక్టోబర్-25 నాటికి. | 25-మార్చి-26 |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
తేదీ 18-03-2024 నాటి రిజిస్టర్ విరాళపు దస్తావేజు నం. 3914/2024 ప్రకారం, ఈ షెడ్యూల్‌లో పేర్కొన్న ఆస్తి ఒక ఖాళీ స్థలం. ఇది విజయనగరం జిల్లా, విజయనగరం పశ్చిమ ఉప విభాగం, గంట్యాడ మండలం, గోడియాడ గ్రామం మరియు గ్రామ పంచాయతీ పరిధిలో, సర్వే నం. 81 భాగం, అసెస్మెంట్ నం. 125 కింద విస్తర్ణం 166.66 చ.గజాలు లేదా 139.99 చ.మీటర్లు. దీని కొలతలు ఈ క్రింది విధంగా ఉన్నాయి: తూర్పు నుండి పడమర 30 అడుగులు (9.15 మీటర్లు), ఉత్తరం నుండి దక్షిణం 50 అడుగులు (15.25 మీటర్లు); మొత్తం విస్తీర్ణం 166.66 చదరపు గజాలు లేదా 139.99 చదరపు మీటర్ల ఖాళీ స్థలం. సరిహద్దులు: తూర్పు: కప్పారెడ్డి రాముకు చెందిన ఖాళీ స్థలం, పడమర: సి.సి. రోడ్డు, ఉత్తరం: సి.సి. రోడ్డు, దక్షిణం: రెగటి సూర్యనారాయణ ఇల్లు.

| | | |
|---|---|---|
| (లోన్ ఎ/సి నెం.), 22660000082125, కెల్లా తావుడు, బంటు తౌడమ్మ | 27-మే-25 రూ. 4,20,168/- రూ. నాలుగు లక్షల ఇరవై వేల నూట అరవై ఎనిమిది మాత్రమే 26-మే-25 నాటికి | 25-మార్చి-26 |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
59.11 చదరపు గజాల విస్తీర్ణంలో RCC బిల్డింగ్ కలిగిన D.No 8-77, Asst No. 1025 ద్వారా కవర్ చేయబడింది S.No: 229-2, గుర్ల మండలం, నెల్లిమర్ల సబ్ రిజిస్టర్, విజయనగరం జిల్లా. తూర్పు: బొత్స అప్పారావు ఇల్లు, పశ్చిమం: సిసి రోడ్, ఉత్తరం: పంచాయతీ రోడ్డు, దక్షిణం: కొంకి బంగారమ్మ ఇల్లు

| | | |
|---|---|---|
| (లోన్ ఎ/సి నెం.), 23660002235963, యజ్జల భాస్కరరావు, యజ్జల పైడమ్మ, యజ్జల కిరణ్‌కుమార్ | 11-జూన్-25 రూ. 7,89,171/- రూ. ఏడు లక్షల ఎనభై తొమ్మిది వేల నూట డెబ్బై ఒకటి మాత్రమే 4-జూన్-25 నాటికి | 25-మార్చి-26 |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
ఖాళీ స్థలం గ్రామకటం నెం. 132-1, పెదమానపురం గ్రామం మరియు గ్రామ పంచాయతీ, దత్తి రాజేరు మండలం, విజయనగరం జిల్లా, గజపతినగరం సబ్ రిజిస్ట్రేషన్ జిల్లా, మొత్తం విస్తీర్ణం: 67.22 చ. గజాల ప్లింత్ ఏరియా: 460 చ. అడుగులు. తూర్పు: RCC స్లాబ్ హౌస్ ఆఫ్ కిలాడ చార్లెస్, వెస్ట్: RCC స్లాబ్ హౌస్ ఆఫ్ జిలాడ సుందరరావు, ఉత్తరం: పంచాయతీ C.C రోడ్, దక్షిణం: పంచాయతీ C.C రోడ్

| | | |
|---|---|---|
| (లోన్ ఎ/సి నెం.), 22660000957100, సుంకరి మన్మధరావు, సుంకరి గౌరి, సుంకరి వరాలమ్మ, సుంకరి ఆదినారాయణ | 8-మే-25 రూ. 8,59,822/- రూ. ఎనిమిది లక్షల యాభై తొమ్మిది వేల ఎనిమిది వందల ఇరవై రెండు మాత్రమే 8-మే-25 నాటికి | 25-మార్చి-26 |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
166.66 చదరపు గజాల విస్తీర్ణంలో RCC స్లాబ్ ఇల్లు, D.No. 1-585, అసెస్మెంట్ నం. 585, ఎలక్ట్రిలక్ సర్వీస్ నెం. 0161, గ్రామ కంఠం S.No. 177/4 OF పాలవలస గ్రామం మరియు గ్రామ పంచాయతీ, గుర్ల మండలం, విజయనగరం జిల్లా. మొత్తం 1008 చదరపు అడుగుల మంత్రి సూర్యనారాయణకు చెందిన RCC స్లాబ్ ఇల్లు, సరిహద్దులు: తూర్పు: మంత్రి సూర్యనారాయణ గారి RCC స్లాబ్ ఇల్లు, పడమర: సుంకరి పైడి నాయుడు గారి RCC స్లాబ్ ఇల్లు, ఉత్తరం: దారి, దక్షిణం: CC రోడ్డు

| | | |
|---|---|---|
| (లోన్ ఎ/సి నెం.), 23660000583641, గడిదేసి భాస్కర రావు, గడిదేసి సూరప్పయ్యమ్మ | 8-మే-25 రూ. 9,62,548/- రూపాయలు తొమ్మిది లక్షల అరవై రెండు వేల ఐదు వందల నలభై ఎనిమిది మాత్రమే తేదీ 8-మే-25 నాటికి | 25-మార్చి-26 |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
టౌన్ సర్వే నం. 542 భాగం, ఇంటి నం. 2140-39/A, E.W.S. కాలనీ, మహారాజుపేట, ఉత్తర వార్డు, మంగళ వీధి, పూల్‌బాగ్ కాలనీ, వార్డు నం. 21, విజయనగరం మున్సిపల్ కార్పొరేషన్ మరియు జిల్లా, విజయనగరం ఉప-రిజిస్ట్రేషన్ జిల్లా పరిధిలో ఖాళీ స్థలంతో కూడిన RCC స్లాబ్ భవనం నెలకొని ఉంది. మొత్తం విస్తీర్ణం 74.30 చదరపు గజాలు, RCC స్లాబ్ ప్లింత్ విస్తీర్ణం 552 చదరపు అడుగులు. తూర్పు: CC రోడ్డు, పడమర: లేఅవుట్ రోడ్డు, ఉత్తరం: కట్టిశెట్టి రమణమ్మ గారికి చెందిన RCC స్లాబ్ భవనం, దక్షిణం: CC రోడ్డు

| | | |
|---|---|---|
| (లోన్ ఎ/సి నెం.), 24660000114504, కిలారి శంకర రావు, కిలారి అచ్చయ్యమ్మ | 11-జూన్-25 రూ. 10,46,207/- రూపాయలు పది లక్షల నలభై ఆరు వేల రెండు వందల ఏడు మాత్రమే తేదీ 4-జూన్-25 నాటికి | 25-మార్చి-26 |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
సర్వే నం. 102 భాగం, అసెస్మెంట్ నం. 395, కిలారి వీధి, కొండకరకం గ్రామం మరియు గ్రామ పంచాయతీ, విజయనగరం మండలం మరియు జిల్లా, విజయనగరం ఉప-రిజిస్ట్రేషన్ జిల్లా పరిధిలో ఒక ఖాళీ స్థలం నెలకొని ఉంది; దీని కొలతలు మరియు సరిహద్దులు ఈ క్రింది విధంగా ఉన్నాయి. కొలతలు: తూర్పు నుండి పడమర: 12 అడుగులు (3.36 మీటర్లు), ఉత్తరం నుండి దక్షిణం: 90 అడుగులు (27.45 చ.మీటర్లు). మొత్తం విస్తీర్ణం: 120 చదరపు గజాలు (49.98 చ.మీటర్లు). తూర్పు: బొడ్డాల రమణ గారి RCC స్లాబ్ భవనం, పడమర: గడిపల్లి నారాయణ గారి RCC స్లాబ్ భవనం, ఉత్తరం: C.C. రోడ్డు, దక్షిణం: యొండ్ల అప్పారావు గారి RCC స్లాబ్ భవనం.

| | | |
|---|---|---|
| (లోన్ ఎ/సి నెం.), 23630000048009, తల్లపుడి శంకరరావు, తల్లపుడి సత్యవతి, తల్లపుడి పార్వతమ్మ. | 26-సెప్టెంబర్-25 రూ. 9,39,125/- రూపాయలు తొమ్మిది లక్షల ముప్పై తొమ్మిది వేల నూట ఇరవై ఐదు మాత్రమే తేదీ 25-సెప్టెంబర్-25 నాటికి. | 25-మార్చి-26 |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ** : తాకట్టుదారు ఈ స్థిరాస్తికి సంపూర్ణ యజమానిగా, స్వాధీనదారుగా మరియు తగినంత హక్కుదారుగా ఉన్నారు. విజయనగరం (పడమర) సబ్-రిజిస్ట్రార్ కార్యాలయంలో, తేదీ 02-05-2023 నాటి, డాక్యుమెంట్ సమోదు నం. 3064/2023 కలిగిన ఒక రిజిస్టర్డ్ పరిష్కార పత్రం ద్వారా; సర్వే నం. 69/5 భాగం, అసెస్మెంట్ నం. 235 పరిధిలో ఉన్న, 76 చదరపు గజాల (63.84 చ.మీటర్లు) స్థల విస్తీర్ణం మరియు 684 చదరపు అడుగుల (208.62 చ.మీటర్లు) RCC స్లాబ్ భవన విస్తీర్ణం కలిగిన ఆస్తి. గ్రామం మరియు గ్రామ పంచాయతీ: గోట్లం, మండలం: బొండపల్లి, జిల్లా: విజయనగరం. సరిహద్దులు ఇకపై 'సదరు ఆస్తి'గా పేర్కొనబడును మరియు మరింత వివరంగా ఈ విధంగా : తూర్పున: బొట్ట పాపాయమ్మ గారి ఇల్లు, పడమరన: సనపతి శ్రీరాములు గారి ఇల్లు, ఉత్తరాన: రహదారి, దక్షిణాన: గొట్టపు చిన్నం నాయుడు గారి మెట్ట భూమి.

| | | |
|---|---|---|
| (లోన్ ఎ/సి నెం.), 21660000759134, రాళ్లపూడి అప్పారావు, రాళ్లపూడి జయశ్రీ | 1-సెప్టెంబర్-25 రూ. 8,54,139/- రూపాయలు ఎనిమిది లక్షల యాభై నాలుగు వేల నూట ముప్పై తొమ్మిది మాత్రమే తేదీ 1-సెప్టెంబర్-25 నాటికి. | 25-మార్చి-26 |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ** 288 చదరపు గజాల విస్తీర్ణం కలిగిన ఒక స్థలం, దానితో పాటు అసెస్మెంట్ నం. 1093064607 గల RCC భవనం; విజయనగరం తహశీల్దార్ వారు తేదీ 24-11-2021న జారీ చేసిన 527/2021 నం. గల ధృవీకరణ పత్రం ప్రకారం సర్వే సంఖ్య 82/1 పరిధిలోకి వచ్చును. గ్రామం మరియు గ్రామ పంచాయతీ: గాజులరేగ, మండలం: విజయనగరం, సబ్-రిజిస్ట్రార్ కార్యాలయం: విజయనగరం, జిల్లా: విజయనగరం. RCC ప్లింత్ విస్తీర్ణం: 2590 చదరపు అడుగులు. సరిహద్దులు: తూర్పున: రహదారి, పడమరన: 10 అడుగుల వెడల్పు గల సందు, ఉత్తరాన: నెల్లిమర్ల సత్యరావు గారి స్థలం, దక్షిణాన: ఈ పత్రం అమలుదారులు విక్రయించిన స్థలం.

| | | |
|---|---|---|
| (లోన్ ఎ/సి నెం.), 23660001786932, చెల్లూరి ధనంజయ రావు, చెల్లూరి రమణి | 3-అక్టోబర్-25 రూ. 24,10,004/- రూపాయలు ఇరవై నాలుగు లక్షల పది వేల నాలుగు మాత్రమే తేదీ 26-సెప్టెంబర్-25 నాటికి | 25-మార్చి-26 |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
152 చదరపు గజాల విస్తీర్ణం కలిగిన ఒక స్థలం కలిసి 925 Sft RCC ఇల్లు కలిగిన D. నం: 13-248, అసెస్మెంట్ సంబర్ 2841, 13వ బ్లాక్, కొత్తగవీధి, చీపురుపల్లి రెవెన్యూ గ్రామం యొక్క కవర్ సర్వే నెం. 112-1, చీపురుపల్లి మండలం, చీపురుపల్లి సబ్ రిజిస్ట్రేషన్, విజయనగరం జిల్లా, రైల్వే ఆదినారాయణ RCC ఇల్లు, పశ్చిమం: మరోతు చక్రధరరావు RCC ఇల్లు, ఉత్తరం: పంచాయతీ కెనాల్, దక్షిణం: పంచాయతీ రోడ్

| | | |
|---|---|---|
| (లోన్ ఎ/సి నెం), 21630000004486, సొంటి వెంకటేశ్వరరావు, సొంటి సౌజన్య | 18-జూలై-24 రూ. 13,11,703/- పదమూడు లక్షల పదకొండు వేల ఏడు వందల మూడు రూపాయలు మాత్రమే 17-జూలై-24 నాటికి | 25-మార్చి-26 |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
గుంటూరు జిల్లా, రేపల్లె ఉప-జిల్లా, అదవులదీవి గ్రామ పంచాయతీ పరిధి, అదవులదీవి గ్రామం, ఇంటి నెం. 9-207 గల ఆస్తి. విస్తీర్ణం: 0-03 సెంట్లు (145.2 చదరపు గజాలు) గల స్థలం; ఇందులో 600 చదరపు అడుగుల ప్లింత్ విస్తీర్ణంతో నిర్మించిన, 5 సంవత్సరాల పాత RCC ఇల్లు ఉంది. అసెస్మెంట్ నెం. 1251, విద్యుత్ సర్వీస్ కనెక్షన్ నెం. 0053, మరియు ఇంటికి సంబంధించిన అన్ని అమరికలు (fixtures and fittings) దీనిలో చేర్చబడ్డాయి. సరిహద్దులు: తూర్పు - సొంటి మస్తాన్ స్థలం, పడమర - డొంక, ఉత్తరం - R&B రహదారి, దక్షిణం - సొంటి వెంకటరాఘవయ్య స్థలం.

| | | |
|---|---|---|
| (లోన్ ఎ/సి నెం.), 23660000073551, గుండాల సామ్రాజ్యం, గుండాల యేసోబు | 29-అక్టోబర్-25 రూ. 6,35,785/- ఆరు లక్షల ముప్పై ఐదు వేల ఏడు వందల ఎనభై ఐదు రూపాయలు మాత్రమే 28-అక్టోబర్-25 నాటికి | 25-మార్చి-26 |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
నరసరావుపేట రెవెన్యూ డివిజన్, చిలకలూరిపేట ఉప-జిల్లా, చిలకలూరిపేట మండలం, దండముడి గ్రామ పంచాయతీ, మనుకొండవారిపాలెం గ్రామం. సర్వే/D.No. 116, అసెస్మెంట్ నెం. 181, ఇంటి నెం. 6-11. విస్తీర్ణం: 110.81 చదరపు గజాలు గల స్థలం, ఇందులో 550 చదరపు అడుగుల విస్తీర్ణంతో నిర్మించిన RCC దాబా ఇల్లు ఉంది. ఎసిసి షీట్ 208 చదరపు అడుగులు దీనికి సరిహద్దులు: తూర్పు: పంచాయతీ బజార్ 29-4 అడుగులు, పడమర: అల్లాడ గాబ్రియేలు ఇల్లు 29-4 అడుగులు, ఉత్తరం: పంచాయతీ బజార్ 34 అడుగులు, దక్షిణం: కొడిరెక్క మేరీ స్థలం 34 అడుగులు.

| | | |
|---|---|---|
| (లోన్ ఎ/సి నెం.), 24660001558210, సుంకర పాపయ్య, అయుధం మేరమ్మ | 22-ఆగస్టు-25 రూ. 12,60,596/- పన్నెండు లక్షల అరవై వేల ఐదు వందల తొంభై ఆరు రూపాయలు మాత్రమే తేదీ 20-ఆగస్టు-25 నాటికి. | 25-మార్చి-26 |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ:** గుంటూరు జిల్లా, గుంటూరు రిజిస్ట్రేషన్ జిల్లా, ప్రత్తిపాడు సబ్-రిజిస్ట్రేషన్ జిల్లా, ప్రత్తిపాడు మండలం, గణికపూడి గ్రామ పంచాయతీ, గణికపూడి గ్రామం, సర్వే నం. 48-1A, అసెస్మెంట్ నం. 368, ఇంటి నం. 2-170 లో గల స్థలము. ఈ స్థలం విస్తీర్ణం 121 చదరపు గజాలు లేదా 101.17 చదరపు మీటర్లు. ఇందులో 700 చదరపు అడుగుల విస్తీర్ణంలో RCC పైకప్పుతో కూడిన నివాస గృహం గ్రౌండ్ ఫ్లోర్, మరియు పైన మొదటి అంతస్తులో 700 చదరపు అడుగుల విస్తీర్ణంలో RCC పైకప్పుతో కూడిన నివాస గృహం నిర్మించబడి ఉన్నాయి. ఆస్తి యొక్క మొత్తం అదంతా. విద్యుత్ మీటరు, విద్యుత్ అమరికలు, నీటి కనెక్షన్ మరియు ఇంటికి సంబంధించిన ఇతర అనుబంధ వస్తువులతో సహా ఈ ఆస్తికి సరిహద్దులు ఈ విధంగా ఉన్నాయి:- తూర్పు: పంచాయతీ రోడ్డు, పడమర: పంచాయతీ రోడ్డు, ఉత్తరం: పంచాయతీ రోడ్డు, దక్షిణం: ఆయుధం వెంకటేశ్వరులు ఆస్తి.

| | | |
|---|---|---|
| (లోన్ ఎ/సి నెం.), 22660001101414, పుల్లగుర రాజేశ్వరి, పులగారి రవి. | 6-ఆగస్టు-25 రూ. 4,62,543/- రూ. నాలుగు లక్షల అరవై రెండు వేల ఐదు వందల నలభై మూడు మాత్రమే 5-ఆగస్టు-25 నాటికి | 25-మార్చి-26 |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
గుంటూరు ఆర్.డి., ఫిరంగిపురం ఉపజిల్లా, ఫిరంగిపురం గ్రామపంచాయతీ, ఫిరంగిపురం గ్రామం, సర్వే డి.నం. 393/A/A1, డోర్ నంబర్: 16-197, అసెస్మెంట్ నంబర్: 3911, విస్తీర్ణం: 193.6 చ.గ: 300 RCC ధాబాలో గజాలు మరియు 190 Sq అడుగుల ACC ప్రస్తుతం పిలగారి రవి S/OP యేసోబు చెందినవి సరిహద్దులో ఉంది: తూర్పు: జొన్నకుట్టి ఆరోగ్యమ్మ ఇల్లు 41 అడుగులు, పశ్చిమం: పంచాయతీ బజార్ 41 అడుగులు, ఉత్తరం: పంచాయతీ బజార్ 41 అడుగులు, దక్షిణం: దర్శాసి సీతారామయ్య ఇల్లు 41 అడుగులు

| | | |
|---|---|---|
| (లోన్ ఎ/సి నెం.), 23630000006709, నరస లావణ్య, నరస శ్రీనివాసులు | 3-అక్టోబర్-25 రూ. 10,30,553/- రూ. రూపాయలు పది లక్షల ముప్పై వేల ఐదు వందల యాభై మూడు మాత్రమే తేదీ 26-సెప్టెంబర్-25 నాటికి | 25-మార్చి-26 |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
తిరుపతి జిల్లా, రిజిస్ట్రేషన్ జిల్లా కోట, సబ్ రిజిస్ట్రార్ చిట్టమూరు, మండలం చిట్టమూరు, పంచాయతీ అరూరు, రెవెన్యూ గ్రామం రాఘవారి పాలెం, సర్వే నెం. 325. ఇందులో 25 అంకణాల విస్తీర్ణం గల స్థలం మరియు ఆ స్థలంలో నిర్మించిన భవనం (అసెస్మెంట్ నెం. 735). హద్దులు: 25 అంకణాలు లేదా 200 చదరపు గజాల విస్తీర్ణం గల స్థలం; ఆ స్థలంలో నిర్మించిన 576 చదరపు అడుగుల భవనం; 108 చదరపు అడుగుల షీట్ వరండా; 36 చదరపు అడుగుల షీట్ బాత్రూమ్; ఆ స్థలానికి అమర్చిన గృహోపకరణాలు; రాకపోకల మార్గాలు; ఇతర హక్కులు (Easement Rights) మరియు ఆ భవనంలోని అన్ని స్థిర అమరికలు (Fixtures & Fittings). తూర్పు: నసార శ్రీనివాసులు గారి దారి మరియు ధ్రువాయే మునిరత్నం గారి స్థలం ఈ వైపు కొలత 40 అడుగులు; పడమర: పెల్లూరు లోకనాథ్ రెడ్డి గారి ఇల్లు ఈ వైపు కొలత 40 అడుగులు; ఉత్తరం: వ్యవసాయ భూమి ఈ వైపు కొలత 45 అడుగులు; దక్షిణం: మునికురు హరిచంద్ర రెడ్డి గారి ఇల్లు ఈ వైపు కొలత 45 అడుగులు.

| | | |
|---|---|---|
| (లోన్ ఎ/సి నెం.), 23660001961843, బాండిలి కస్తూరయ్య, వేముల కస్తూరమ్మ | 8-మే-25 రూ. 11,47,886/- పదకొండు లక్షల నలభై ఏడు వేల ఎనిమిది వందల ఎనభై ఆరు రూపాయలు మాత్రమే తేది: 8-మే-25 నాటికి | 25-మార్చి-26 |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
తిరుపతి జిల్లా, తిరుపతి రిజిస్ట్రేషన్ జిల్లా, నాయుడుపేట ఉప జిల్లా, నాయుడుపేట మండలం, గొట్టిప్రోలు గ్రామ పంచాయతీ, గొట్టిప్రోలు గ్రామం, సర్వే నం. 132-1A, అసెస్మెంట్ నం. 275. 25 అంకణములు లేదా 200 చదరపు గజాల విస్తీర్ణం కలిగిన ఖాళీ స్థలం; సదరు స్థలంలో 9 అంకణములు లేదా 648 చదరపు అడుగుల విస్తీర్ణంలో నిర్మించిన RCC గృహం; ఈ గృహంతో పాటు అందులోని ఇతర నిర్మాణాలు, అమరికలు మరియు విద్యుత్ సర్వీస్ కనెక్షన్ నం. 361111200037 మొదలైనవి. సరిహద్దులు: తూర్పు-రహదారి, పడమర-కటిం సాయిబు గారి ఇంటి స్థలం, ఉత్తరం-A సన్యాసి గారి ఇల్లు, దక్షిణం-రహదారి.

| | | |
|---|---|---|
| (లోన్ ఎ/సి నెం.), 23660000450162, షేక్ ఇర్ఫాన్ బాషా, షేక్ అఫ్రీన్ | 23-డిసెంబర్-25 రూ. 46,99,648/- రూపాయలు నలభై ఆరు లక్షల తొంభై తొమ్మిది వేల ఆరు వందల నలభై ఎనిమిది మాత్రమే 22-డిసెంబర్-25 నాటికి | 25-మార్చి-26 |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
నివాస గృహం (పత్రం ప్రకారం వివరాలు): పూర్వం కడప జిల్లా, ప్రస్తుతం అన్నమయ్య జిల్లా; పుల్లంపేట ఉప-జిల్లా, పుల్లంపేట ఉప-రిజిస్ట్రార్ పరిధి; కోడూరు మండలం, కోడూరు గ్రామ పంచాయతీ, కోడూరు రెవెన్యూ గ్రామం పొలాలు సర్వే నం. 42లో గల Ac.0-01 Cent 936 Links / 93.75 చదరపు గజాల స్థలంలో నిర్మించబడిన, D.No. 10/591, 10/591-1 కలిగిన గ్రౌండ్ ఫ్లోర్ గృహం. మొత్తం విస్తీర్ణం: 93.75 చదరపు గజాలు. స్థల కొలతలు: తూర్పు నుండి పడమర: 75 అడుగులు / 22.86 మీటర్లు; ఉత్తరం నుండి దక్షిణం: 11 1/4 అడుగులు / 3.42 మీటర్లు. స్థల వైశాల్యం: Ac.0-01 Cent 936 Links / 93.75 చదరపు గజాలు. RCC గృహ కొలతలు: తూర్పు నుండి పడమర: 75 అడుగులు / 22.86 మీటర్లు; ఉత్తరం నుండి దక్షిణం: 11 1/4 అడుగులు / 3.42 మీటర్లు. నిర్మించిన విస్తీర్ణం: 843.75 అడుగులు. సరిహద్దులు: తూర్పు: సందు దారి; పడమర: కడప-తిరుపతి జాతీయ రహదారి; ఉత్తరం: పర్వెంట జబీరుల్లా గారి RCC గృహం; దక్షిణం: K.V. సుబ్బారావు గారి RCC గృహం.

| | | |
|---|---|---|
| (లోన్ ఎ/సి నెం.), 22660000370993, M. గజేంద్ర వర్మ, మెడిద యోగేశ్వర రాజు, A. నళిని | 23-డిసెంబర్-25 రూ. 4,95,191/- నాలుగు లక్షల తొంభై ఐదు వేల నూట తొంభై ఒకటి మాత్రమే తేది 22-డిసెంబర్-25 నాటికి | 25-మార్చి-26 |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
స్థిరాస్తి: ఆంధ్రప్రదేశ్, చిత్తూరు జిల్లా, శ్రీ బాలాజీ రిజిస్ట్రేషన్ జిల్లా, నగరి ఉప-జిల్లా, విజయపురం మండలం, నెం. 38 ఇల్లత్తూరు గ్రామ ఖాతాల పరిధిలోని మెట్ట భూమి. పాత సర్వే నెం. 96/5 (R.O.R ప్రకారం), కొత్త సర్వే నెం. 96/5A/1. దీని విస్తీర్ణం 1636.5 చదరపు అడుగులు లేదా 181.83 చదరపు గజాల స్థలం; ఈ స్థలంలో నిర్మించిన భవనం యొక్క కొలతలు: తూర్పు నుండి పడమర 18.4 అడుగులు, ఉత్తరం నుండి దక్షిణం 23 అడుగులు. భవన నిర్మాణం యొక్క విస్తీర్ణం 423.2 చదరపు అడుగులు లేదా 47.02 చదరపు గజాలు. ప్రస్తుతం ఇల్లత్తూరు గ్రామ పంచాయతీ పరిధిలో D.No. 3-102, అసెస్మెంట్ నెం. 467 గా సమోదై ఉంది. ఈ భవనం, అందులోని అన్ని అమరికలు నిర్మించిన RCC ఇల్లు, ఇతర నిర్మాణాలు, విద్యుత్ సర్వీస్ కనెక్షన్ మొదలైనవన్నీ ఈ తాకట్టు పరిధిలోకి వస్తాయి. సరిహద్దులు: తూర్పు - సర్వే నెం. 96/5A/1 లోని M. మురగయ్య గారి భూమి విస్తీర్ణం Ac. 0.03 3/4 సెంట్లు; పడమర - విజయపురం గ్రామానికి వెళ్ళే దారి (బాట); ఉత్తరం - S. కన్నమ్మరాజు గారి భూమి; దక్షిణం - S. కావేరి రాజు గారి భూమి.

| | | |
|---|---|---|
| (లోన్ ఎ/సి నెం.), 23660000982280, గొగుల సుబ్బరాయుడు, గొగుల లక్ష్మి | 24-సెప్టెంబర్-24 రూ. 10,49,384/- పది లక్షల నలభై తొమ్మిది వేల మూడు వందల ఎనభై నాలుగు మాత్రమే తేది 13-సెప్టెంబర్-24 నాటికి | 25-మార్చి-26 |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
స్థిరాస్తి: సర్వే నెం. 165/3, ఇంటి నెం. 7-159-A-1, 7వ వార్డు, అసెస్మెంట్ నెం. 2596, పాలకూరు గ్రామ పంచాయతీ & గ్రామం, బనగానపల్లె మండలం, నంద్యాల జిల్లా. H.No. 7-15-9-A 1, Sy.No. 165/3 పరిధిలో ఉన్నది; విస్తీర్ణం: 98.88 చదరపు గజాలు. నిర్మిత విస్తీర్ణం: 700 చదరపు అడుగులు. కొలతలు: తూర్పు నుండి పడమర 29 అడుగులు లేదా 8.84 మీటర్లు, మరియు ఉత్తరం నుండి దక్షిణం 31 అడుగులు లేదా 9.45 మీటర్లు; మొత్తం విస్తీర్ణం 98.88 చదరపు గజాలు. తూర్పు: గొగుల హుస్సేనయ్య గారి ఇల్లు, పడమర: రహదారి, ఉత్తరం: మద్దిలేటి గారి స్థలం, దక్షిణం: ఉప్పరి రాజు గారి ఇల్లు.

| | | |
|---|---|---|
| (లోన్ ఎ/సి నెం.), 22630000040105, మాణిక్యం గీతాంజలి, ఈనరి సుధాకర్. | 27-ఆగస్టు-25 రూ. 8,81,882/- రూపాయలు ఎనిమిది లక్షల ఎనభై ఒక్క వేల ఎనిమిది వందల ఎనభై రెండు మాత్రమే 26-ఆగస్టు-25 నాటికి | 25-మార్చి-26 |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
భూ విస్తీర్ణం చదరపు గజాలు: 71.94 గజాలు. సర్వే నం. 72/1B, ఇంటి నం. 19-14-1A, వార్డు నం. 19, భానుముక్కల గ్రామం, బనగానపల్లె గ్రామ పంచాయతీ మరియు మండలం, నంద్యాల జిల్లా, బనగానపల్లె ఉప-రిజిస్ట్రేషన్ జిల్లా, నంద్యాల రిజిస్ట్రేషన్ జిల్లా. సర్వే నం. 72/1B లో నిర్మాణంలో ఉన్న ఆస్తికి సంబంధించిన వివరాలు క్రింది విధంగా ఉన్నాయి: విస్తీర్ణం 71.94 చదరపు గజాలు; నిర్మిత విస్తీర్ణం (Ground Floor) 600 చదరపు అడుగులు; కొలతలు: తూర్పు నుండి పడమర 23 అడుగులు, ఉత్తరం నుండి దక్షిణం 18 1/2 అడుగులు; మొత్తం విస్తీర్ణం 71.94 చదరపు గజాలు. తూర్పు: R&B రహదారి, పడమర: B. శేషు గారి ఇల్లు, ఉత్తరం: E. సుంకన్న గారి ఇల్లు, దక్షిణం: ఈనరి సుంకన్న గారి ఇంటి నం. 19/14-1.

| | | |
|---|---|---|
| (లోన్ ఎ/సి నెం.), 23660000521469, ఎరపోగు మధు, ఎరపోగు సోమన్న. | 24-సెప్టెంబర్-24 రూ. 7,67,056/- ఏడు లక్షల అరవై ఏడు వేల యాభై ఆరు రూపాయలు మాత్రమే తేది: 13-సెప్టెంబర్-24 నాటికి | 26-మార్చి-26 |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
ఇంటి నెం. 5-62; 5వ వార్డులో, సర్వే నెం. 345లో, విస్తీర్ణం 96.88 చదరపు గజాలు కలిగి ఉంది. ఈ ఆస్తి పోలకల్ గ్రామ పంచాయతీ, పోలకల్ గ్రామం, C. బెళగల్ మండలం, గూడూరు ఉప-రిజిస్ట్రేషన్ జిల్లా, కర్నూలు రిజిస్ట్రేషన్ జిల్లా (AP) పరిధిలో ఉంది. ఇంటి నెం. 5-62, సర్వే నెం. 345, మొత్తం విస్తీర్ణం 96.88 చదరపు గజాలు. కొలతలు: తూర్పు-పడమర వైపు 21.8 అడుగులు, ఉత్తరం-దక్షిణం వైపు 40 అడుగులు. సరిహద్దులు: తూర్పు - ఎరపోగు సోమన్న ఆస్తి, పడమర - ఎరపోగు చిన్న సోమన్న ఇల్లు, ఉత్తరం - C.C రోడ్డు, దక్షిణం - C.C రోడ్డు.

| | | |
|---|---|---|
| (లోన్ ఎ/సి నెం.), 22660001205949, గుత్తి మారెప్ప, గుత్తి శిరీష | 18-జూలై-24 రూ. 6,87,875/- ఆరు లక్షల ఎనభై ఏడు వేల ఎనిమిది వందల డెబ్బై ఐదు రూపాయలు మాత్రమే తేది: 17-జూలై-24 నాటికి | 26-మార్చి-26 |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
ఇంటి ఆస్తి ఇ. నెం. 2-71-1. సర్వే నెం. 254 Pykiలో, 146.66 చదరపు గజాల విస్తీర్ణంలో నిర్మించబడింది. ఈ ఆస్తి పాలుకుదొడ్డి మజరా (సంగాల గ్రామం), C. బెళగల్ మండలం, గూడూరు ఉప-రిజిస్ట్రేషన్ జిల్లా, కర్నూలు రిజిస్ట్రేషన్ జిల్లా పరిధిలో ఉంది. మొత్తం విస్తీర్ణం 146.66 చదరపు గజాలు. కొలతలు: తూర్పు-పడమర వైపు 60 అడుగులు, ఉత్తరం-దక్షిణం వైపు 22 అడుగులు. మొత్తం విస్తీర్ణం 146.66 చదరపు గజాలు. నిర్మాణ విస్తీర్ణం - 1319.94 చదరపు అడుగులు. తూర్పు: లాజర్ మరియు యెబు ప్లేస్, పశ్చిమం: రోడ్డు, ఉత్తరం: పెద్ద మార్యు లక్షమన్న, దక్షిణం: రోడ్డు

| | | |
|---|---|---|
| (లోన్ ఎ/సి నెం.), 22660001439708, మండ్ల జయరాం నాయుడు, మండ్ల ఉషారాణి | 22-ఆగస్టు-24 రూ. 8,95,144/- ఎనిమిది లక్షల తొంభై ఐదు వేల ఒక వంద నలభై నాలుగు రూపాయలు మాత్రమే తేది: 13-ఆగస్టు-24 నాటికి | 26-మార్చి-26 |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
ఇంటి నెం 3-1, 3వ వార్డు, సర్వే నెం 342-2A, విస్తీర్ణం 116.59 చదరపు గజాలు, స్థానం: యుఎన్ బురందొడ్డి గ్రామ పంచాయతీ, బురందొడ్డి గ్రామం సి: బెళగల్ గూడూరు, ఉప రిజిస్ట్రేషన్ జిల్లా కర్నూలు, రిజిస్ట్రేషన్ జిల్లా ఆంధ్రప్రదేశ్-518462, తూర్పు నుండి పడమర వైపు 39.3 అడుగులు, ఉత్తరం నుండి దక్షిణం వైపు 26.7 అడుగులు, తూర్పు: రాస్తా, పడమర: సర్వే నెం 342-2A, అమలు మిగిలి ఉంది ఆస్తి, ఉత్తరం: అదే సర్వే సంఖ్య అమలులో ఉన్న మిగిలిన ఆస్తి, దక్షిణం: అదే సర్వే సంఖ్య అమలులో ఉన్న మిగిలిన ఆస్తి

| | | |
|---|---|---|
| (లోన్ ఎ/సి నెం.), 23660002025828, గురిజాల ఆశీర్వాదం, గురిజాల సౌజన్య | 8-మే-25 రూ. 7,08,797/- ఏడు లక్షల ఎనిమిది వేల ఏడు వందల తొంభై ఏడు రూపాయలు మాత్రమే 8-మే-25 నాటికి | 26-మార్చి-26 |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
ప్రకాశం జిల్లా, ఒంగోలు రోడ్డు, పొదిలి (SD), మార్రిపూడి మండలం, వేమవరం గ్రామ పంచాయతీ, వేమవరం గ్రామకంఠం, సర్వే నం. 430. 240 చదరపు గజాల స్థల విస్తీర్ణం. సరిహద్దుల లోపల, అన్ని రాకపోకల మరియు సుఖభోగపు హక్కులతో కూడిన 240 చదరపు గజాల స్థలం. అన్ని దారులలో ఈజ్‌మెంట్ హక్కులతో: తూర్పు: గురిజాల ప్రభుదాసు స్థలం, పడమర: గురిజాల ఆదాము ఇల్లు, ఉత్తరం: కొమ్ము చిన్న అంకయ్య స్థలం, దక్షిణం: రహదారి.

| | | |
|---|---|---|
| (లోన్ ఎ/సి నెం.), 23660000763933 & 24660001097116, షేక్ మౌలాలి, షేక్ మల్లిక | 28-నవంబర్-25 రూ. 9,04,826/- తొమ్మిది లక్షల నాలుగు వేల ఎనిమిది వందల ఇరవై ఆరు రూపాయలు మాత్రమే & రూ. 259,198/- రూ. 2,59,198/- రెండు లక్షల యాభై తొమ్మిది వేల నూట తొంభై ఎనిమిది రూపాయలు మాత్రమే తేదీ 28-నవంబర్-25 నాటికి | 26-మార్చి-26 |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, నెల్లూరు రిజిస్ట్రేషన్ జిల్లా, బుచ్చిరెడ్డిపాలెం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం, బుచ్చిరెడ్డిపాలెం రెవెన్యూ మండలం, చల్లాయపాలెం గ్రామ పంచాయతీ పరిధి, చల్లాయపాలెం మజరా చింతోపు గ్రామం, సర్వే నం. 142/5, అసెస్మెంట్ నం. 296 గృహం మరియు స్థలం. ఈ సరిహద్దుల లోపల 17 అంకణములు లేదా 136 చదరపు గజముల స్థలం, అందులో 468 చదరపు అడుగుల విస్తీర్ణం గల RCC స్లాబ్ గృహం కలదు. ప్రస్తుత సర్వీస్ మీటర్ నం. 3241312000256. ఇందులో ఉన్న అన్ని అమరికలు మరియు ఫిట్టింగ్‌లతో పాటు, అన్ని సుఖభోగపు హక్కులు కూడా దీనికి వర్తిస్తాయి. తూర్పు: మల్లిబాక పెంచలయ్య గారి ఖాళీ స్థలం, పడమర: ప్రధాన రహదారి, ఉత్తరం: సిమెంట్ రోడ్డు, దక్షిణం: పఠాన్ అమీర్ సాహెబ్ గారి ఖాళీ స్థలం.

| | | |
|---|---|---|
| (లోన్ ఎ/సి నెం.), 24660000480783, బుదురు ప్రమీల, బుదురు పోలయ్య | 1-ఫిబ్రవరి-25 రూ. 7,90,058/- ఏడు లక్షల తొంభై వేల యాభై ఎనిమిది రూపాయలు మాత్రమే తేదీ 16-జనవరి-25 నాటికి | 26-మార్చి-26 |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ:** (శ్రీ బుదురు పోలయ్య, చిన్నయ్య గారి కుమారుడు, వీరి పేరిట తేదీ 13.02.2024న సమోదు చేయబడిన సెటిల్మెంట్ దస్తావేజు సంఖ్య 2922/2024 ప్రకారం) S.P.S.R నెల్లూరు జిల్లా, నెల్లూరు రిజిస్ట్రేషన్ జిల్లా, బుజబుజ నెల్లూరు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం, నెల్లూరు గ్రామీణ మండలం, కొండ్లపూడి గ్రామ పంచాయతీ, దేవరపాలెం గ్రామం, సర్వే నం. 253, 6వ వార్డు, N.T. కాలనీ, ఇంటి నం. 6-40. RCC స్లాబ్ గృహానికి సంబంధించిన అసెస్మెంట్ నం. 331. స్లాబ్ ఇల్లు - సరిహద్దులు:- ఆస్తి పన్ను రసీదు ప్రకారం ఇంటి నెం. 1-137 తూర్పు: రహదారి, పడమర: బుదురు వెంకయ్య ఇల్లు, ఉత్తరం: బుదురు శేఖర్ ఇల్లు, దక్షిణం: బుదురు గోపాలయ్య ఇల్లు.

| | | |
|---|---|---|
| (లోన్ ఎ/సి నెం.), 24660000369203, బందారు సురేష్, బందారు కామాక్షమ్మ. | 8-మే-25 రూ. 7,46,841/- ఏడు లక్షల నలభై ఆరు వేల ఎనిమిది వందల నలభై ఒక్క రూపాయలు మాత్రమే 8-మే-25 నాటికి. | 26-మార్చి-26 |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
(శ్రీమతి బందారు కామాక్షమ్మ, భర్త: సురేష్ గారికి అనుకూలంగా, తేదీ 25.01.2024న సమోదు చేయబడిన సెటిల్మెంట్ దస్తావేజు సంఖ్య 216/2024 ప్రకారం) S.P.S.R. నెల్లూరు జిల్లా, నెల్లూరు రిజిస్ట్రేషన్ జిల్లా, బుజబుజ నెల్లూరు ఉప జిల్లా, నెల్లూరు గ్రామీణ మండలం, ములుముడి గ్రామ పంచాయతీ, ములుముడి మజరా, కొమ్మరపూడి గ్రామం, సర్వే నెం. 458లో; అందులో 21 అంకణములు లేదా 168 చదరపు గజాల స్థలం; అసెస్మెంట్ నెం. 147; అందులో 3 అంకణములు లేదా 216 చదరపు అడుగుల RCC పైకప్పు గల ఇల్లు; 4.5 అంకణములు లేదా 324 చదరపు అడుగుల ACC షీట్ల పైకప్పు గల ఇల్లు, స్థలం మొదలైనవి. సరిహద్దులు:- ఆస్తి పన్ను రసీదు ప్రకారం ఇంటి నెం. 1-46. ఈ సరిహద్దుల లోపల, 21 అంకణములు లేదా 168 చదరపు గజాల స్థలం; అందులో 3 అంకణములు లేదా 216 చదరపు అడుగుల RCC పైకప్పు గల ఇల్లు; 4.5 అంకణములు లేదా 324 చదరపు అడుగుల ACC షీట్ల పైకప్పు గల ఇల్లు. షీట్ల ఇల్లు; ఈ ఇంటికి అమర్చిన తలుపులు, ద్వారబంధాలు, కిటికీలు, సీలింగ్ సామగ్రి, ఒక అడుగు స్థలం, ప్రస్తుత సర్వీస్ నెం. 3511337000660 మొదలైనవి, మరియు అందులోని అన్ని సుఖభోగపు హక్కులతో సహా. తూర్పు: బందారు గురవయ్య ఇల్లు, పడమర: రోడ్డు, ఉత్తరం: బందారు వజ్రమ్మ ఇల్లు, దక్షిణం: వంగపాటి పేరయ్య ఇల్లు.

| | | |
|---|---|---|
| (లోన్ ఎ/సి నెం.), 24660001947068, కొండ రాధమ్మ, కొండ లచ్చారెడ్డి | 7-నవంబర్-25 రూ. 8,01,185/- రూపాయలు ఎనిమిది లక్షల ఒక వెయ్యి నూట ఎనభై ఐదు మాత్రమే తేదీ 6-నవంబర్-25 నాటికి | 26-మార్చి-26 |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
స్థిరాస్తి వివరాలు: S.P.S.R. నెల్లూరు జిల్లా, నెల్లూరు రిజిస్ట్రేషన్ జిల్లా, బుచ్చిరెడ్డిపాలెం ఉప-జిల్లా, బుచ్చిరెడ్డిపాలెం మండలం, కలయకాగొల్లు గ్రామ పంచాయతీ పరిధి, శ్రీరంగరాజపురం గ్రామం, L.P. సంఖ్య 191, స్థలం యొక్క సర్వే నెం. 43-2, అందులో ఇంటి స్థలానికి సంబంధించిన అసెస్మెంట్ నెం. 733. సరిహద్దులు: ఈ సరిహద్దుల లోపల 25 అంకణాల లేదా 200 చదరపు గజాల స్థలం ఉంది. అందులో, గ్రౌండ్ ఫ్లోర్‌లో 504 చదరపు అడుగుల R.C.C. స్లాబ్ ఇల్లు ఉంది. ఈ ఇంటికి అమర్చిన తలుపులు, ద్వారబంధాలు, కిటికీలు, సీలింగ్ సామగ్రి, ఒక అడుగు స్థలం, కరెంటు సర్వీస్, డిపాజిట్ మొదలైనవి, మరియు అందులోని అన్ని సుఖభోగపు హక్కులతో సహా. తూర్పు: దస్తావేజుదారుని ఖాళీ స్థలం, (కొండ రాధమ్మ స్థలం), పడమర: సిమెంట్ రోడ్డు, ఉత్తరం: పుత్తేటి తిరుపాల్ రెడ్డి ఇల్లు, దక్షిణం: మొలకల మధుసూధన్ రెడ్డి ఇల్లు.

| | | |
|---|---|---|
| (లోన్ ఎ/సి నెం.), 23660000397191, మట్టం బ్రహ్మయ్య, మట్టం కమలమ్మ | 15-మే-25 రూ. రూ. 6,77,897/- ఆరు లక్షల డెబ్బై ఏడు వేల ఎనిమిది వందల తొంభై ఏడు రూపాయలు మాత్రమే తేది: 15-మే-25 నాటికి | 26-మార్చి-26 |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
ప్రకాశం జిల్లా - ఒంగోలు R.D. - పొదిలి S.R. - మార్రిపూడి మండలం - వేమావరం గ్రామ పంచాయతీ - వేమావరం గ్రామం, సర్వే నం. 430 - 203 చదరపు గజాల స్థలం. దీనికి సరిహద్దులు: తూర్పు: రహదారి ఈ వైపు 61 అడుగులు; పడమర: ఉచురి పెద దావీదు గారి ఇల్లు ఈ వైపు 61 అడుగులు; ఉత్తరం: మట్టెం ఆదాము గారి ఇల్లు ఈ వైపు 30 అడుగులు; దక్షిణం: గురిజాల పెద దావీదు గారి ఇల్లు ఈ వైపు 61 అడుగులు.

| | | |
|---|---|---|
| (లోన్ ఎ/సి నెం.), 22630000068762, మేఘవత్ శ్రీను, మేఘవత్ తులసి, మేఘవత్ సాయి గోపి, మేఘవత్ లాలూ నాయక్ | 25-నవంబర్-25 రూ. 9,47,304/- రూ. తొమ్మిది లక్షల నలభై ఏడు వేల మూడు వందల నాలుగు మాత్రమే 24-నవంబర్-25 నాటికి | 25-మార్చి-26 |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
గుంటూరు జిల్లా గుంటూరు రోడ్ తుళ్లూరు ఉప జిల్లా తుళ్లూరు మండలం తుళ్లూరు గ్రామపంచాయతీ తుళ్లూరు గ్రామ సర్వే ఇ నం 76/నా2 డోర్ నెం 13-287 అసెస్మెంట్ నెం 2294 విస్తీర్ణం 96.8 చదరపు గజాలు 480 చదరపు అడుగులు, తూర్పుగోడలో ప్రసాద్ ఇల్లు: తూర్పుగోదావరి ఎ బి ప్రసాద్ ఇల్లు బజార్, ఉత్తరం: పంచాయత్ బజార్, దక్షిణం: మేఘవత్ బాలాజీ సైట్

రుణగ్రహీత మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున, పైన పేర్కొన్న పట్టికలో పేర్కొన్న తేదీలో పేర్కొన్న నియమంలోని సెక్షన్ 13(4)తో పాటు [చట్టం 2002లి సెక్షన్ 13(4) కింద అతనికి/ఆమెకు ఇవ్వబడిన అధికారాలను ఉపయోగించి, పైన పేర్కొన్న పట్టికలో వివరించిన ఆస్తిని క్రింద సంతకందారు స్వాధీనం చేసుకున్నాడని రుణగ్రహీతకు మరియు ప్రజలకు నోటీసు ఇవ్వబడింది. "సెక్యూర్డ్ ఆస్తులను రీడీమ్ చేయడానికి అందుబాటులో ఉన్న సమయానికి సంబంధించి, అంటే ఈ సమాచారం నుండి 30 రోజులలోపు, నియమం 8 (6)తో పాటు చట్టంలోని సెక్షన్ 13లోని సబ్ సెక్షన్ (8)లోని నిబంధనలకు రుణగ్రహీత దృష్టికి తీసుకురావడమైనది" ముఖ్యంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలు ఆస్తితో వ్యవహరించవద్దని ఇందుమూలంగా హెచ్చరిస్తున్నారు మరియు ఆస్తితో ఏవైనా లావాదేవీలు పైన పేర్కొన్న మొత్తం మరియు దానిపై వడ్డీకి AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ (ఒక షెడ్యూల్డ్ కమర్షియల్ బ్యాంక్) ఛార్జీకి లోబడి ఉంటాయి.

తేదీ : 28.03.2026 స్థలం : ఆంధ్రప్రదేశ్

సం/- అధీకృత అధికారి, AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్

వార్త

నీ అంతరాత్మ ప్రబోధం నీవు పాటిస్తే
నీకు స్వయం క్రమశిక్షణ ఉన్నట్టు లెక్క

- రోజర్

# వార్ధక్యానికి వరమౌనా?


భక్తితో కానీ భయంతో గానీ తమ బిడ్డలు వార్ధక్యంలో తమను చూసుకుంటారని ఎదురు చూసే తల్లిదండ్రులకు ఇప్పుడు నిరాశే మిగులుతోంది. వారి జీవన పరిస్థితులు భయంకర స్వప్నంలా మిగిలిపోతున్నాయి. అవసాన దశ అతి దుర్భరంగా మారుతోంది.ఇదేదో 'తరం మార్పు' తకరారుగా సరిపెట్టుకోలేము. అడ్డాల నాడు బిడ్డలు కానీ గెడ్డాలొచ్చాక బిడ్డలా? అనే లోకోక్తి ఆధునిక కాలానికి తగినట్లుగానే ఉంది. కొడుకులు తన బాధ్యతకు వదులుకుని వెళ్ళిపోతున్నారు. సమాజానికి వెరవడం లేదు. ఎవరెలా పోతే నాకేం? అనే ధోరణికి మారిపోతున్నారు.మానవ సంబంధాలు మృగ్యమైపోతున్నాయి. మళ్ళీ ఏదో ఒక నాటికి మనమూ వార్ధక్యాన్ని ఎదుర్కొంటామన్న ధ్యాసే లేదు. ఇలాంటి పరిస్థితుల్లో వృద్ధాప్యాన్ని జయించడమెలాగో చెబుతూనే కేంద్ర ప్రభుత్వం వృద్ధుల కోసం 2007లో కొన్ని చట్టాలు చేసింది. ఇప్పుడు తెలంగాణ ప్రభుత్వం ఒక విన్నూత్నఆలోచనతో వృద్ధుల్ని రోడ్ మీద పడకుండా చేయగలిగే ఒక చట్టాన్ని ప్రతిపాదించడం విశేషం.మధ్య వయసులోనే తమకున్న ఆస్తుల్ని బిడ్డలకు బదిలీ చేసి వార్ధక్యం మీదపడి కాళ్ళ లాగే సమయానికి చేయూతనిచ్చే కొడుకులు కనీస ఇంగితం మరచిపోయి తల్లితండ్రులను ఏ వృద్ధాశ్రమాల బయటో వదిలి వెళ్ళిపోతున్న ఉదంతాలు ఎన్నో వింటున్నాము. ఇలాంటి తరుణంలో కనీసం కొందరు తల్లితండ్రులకైనా ఈ చట్టం ఉపశమనం కలిగిస్తుంది.చట్టాలు చేయగానే సరికాదు. వాటిని అమలులో ఆచరణలో చిత్తశుద్ధితో వ్యవహరించగల యంత్రాంగాన్ని కూడా ఏర్పరచడం మేలు. అందులో భాగంగానే ప్రభుత్వం 'వృద్ధుల సంక్షేమ కమిషన్' ఏర్పాటు చేస్తోంది. కేవలం కుటుంబ విలువల పరిరక్షణకే ఈ బిల్లును ప్రవేశపెట్టినట్లు నిండు సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సగర్వంగా ప్రకటించారు. తల్లిదండ్రుల సంరక్షణకు ఒక మంత్రదండాన్ని ఇస్తున్నట్లు ముఖ్యమంత్రి సభాముఖంగా స్పష్టం చేశారు. సంపాదన ఉన్నా లేకున్నా కలో గంజో తాగిన ప్రతివ్యక్తి తమ తల్లిదండ్రులను బాధ్యతగా చూసుకోవాలని ఆయన ఆకాంక్ష. ఇలాంటి బిల్లు ప్రవేశపెట్టిన తొలిరాష్ట్రంబహుశా ఇదేనేమో తల్లితండ్రుల సంరక్షణ, పోషణ, పర్యవేక్షణ బిల్లు పేరిట ఈ చట్టం రూపుదిద్దుకుంటోంది. సభా సదులంతా అసెంబ్లీలో ఏకగ్రీవంగా తీర్మానించారు. కేంద్ర ప్రభుత్వ చట్టాల మేరకు తల్లిదండ్రులకు రూ.10 వేలకు మించి ఇచ్చే అవకాశం లేదు. ఈ కారణంతో తెలంగాణలో మరికొన్ని అదనపు ప్రతిపాదనలు చేశారు. పదివేల రూపాయలు లేదా నెలవారీ వేతనం 15శాతం తల్లితండ్రుల పోషణార్థం ఇవ్వాలన్న షరతులు విధించారు. తల్లిదండ్రుల అవసరాలు చూడని వ్యక్తిని సామాజికంగా బహిష్కరించినప్పుడే సమాజంలో మార్పు తీసుకు రాగలమన్నది సభ ఏకాభిప్రాయం. ప్రైవేట్ ఉద్యోగులకు ప్రజాప్రతినిధులకు కూడావర్తిస్తుంది. అన్ని రాష్ట్రాలకు ఆదర్శంగా వయోవృద్ధులకు ఆసరాగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఓ ప్రత్యేక చట్టం తీసుకు వచ్చింది. 'తెలంగాణ ఉద్యోగుల తల్లిదండ్రుల పోషణ, జవాబుదారీ తనం, పర్యవేక్షణ చట్టం2026'లోభాగంగా 'వయోవృద్ధుల కమిషన్'ను ప్రభుత్వం ఏర్పాటు చేయనుంది. ఇందులో ఒక ప్రధాన కమిషనర్, ఇద్దరు కమిషనర్లు ఉంటారు.ఈమేరకు టీఈ ఏఎంపీఎస్ బిల్లు2026 ను శనివారం ప్రభుత్వం అసెంబ్లీలో ప్రవేశపెట్టింది. తల్లిదండ్రులను పట్టించుకోకుండా వదిలేసే ఉద్యోగుల వేతనాల నుంచి గరిష్ఠంగా రూ.10 వేల మేర కోత విధించి, తల్లిదండ్రుల పోషణ నిమిత్తం వారి బ్యాంకు ఖాతాల్లోకి జమ చేస్తారు. తల్లిదండ్రుల యోగక్షేమాలను చూడడం, వారికి సేవలు చేయడం పిల్లల బాధ్యత అని, ఇది భారతీయ కుటుంబ వ్యవస్థలో ప్రధానమైన అంశమని ప్రభుత్వం పేర్కొంది. ప్రస్తుత ఆధునిక సమాజంలో ఉమ్మడి కుటుంబ వ్యవస్థ బల హీనమైపోతోందని, పిల్లలు తమ తల్లిదండ్రులను పట్టించుకోకుండా నిర్లక్ష్యం చూపుతున్న ఘటనలు పెరిగిపోతున్నాయని ఆందోళన వ్యక్తంచేసింది. ఈ నేపథ్యంలోనే కుటుంబ విలువల సంరక్షణకు అవసరమైన ప్రమాణాలను రూపొందించాల్సిన ఆవశ్యకతఏర్పడింది. తల్లిదండ్రుల యోగక్షేమాలను నిర్లక్ష్యం చేస్తున్న ఉద్యోగుల్లో నైతిక బాధ్యతను చట్టాన్ని తీసుకొస్తున్నట్లు స్పష్టం చేసింది. తల్లిదండ్రుల పోషణ కోసం ఉద్యోగి నెల వారి జీతం నుంచి 15 శాతం లేదా రూ.10 వేలు ఏది తక్కువైతే దానిని మినహాయించి తల్లిదండ్రులకు చెల్లించే ఏర్పాట్లు చేయనున్న ప్రభుత్వ జవాబుదారీకిది నిదర్శనం. ఇది కేవలం ప్రభుత్వ ఉద్యోగులకే కాకుండా ప్రభుత్వ రంగ కార్పొరేషన్లు, పంచాయతీరాజ్ చట్టం, మునిసిపల్ చట్టం కింద పని చేసే సిబ్బంది, ప్రైవేటు సంస్థల్లో పని చేసే ఉద్యోగులు, సిబ్బందికి కూడా వర్తిస్తుందని స్పష్టం చేసింది. ఈ చట్టం అమల్లోకి వచ్చిన తేదీ నుంచి ఆరునెలల్లోపు ఆయా శాఖలు, సంస్థలుతమ ఉద్యోగులకు సంబంధించిన నియమాలను సవరించుకోవాలని సూచించింది. తమ బాగోగులను పట్టించుకోని పిల్లలపై తల్లిదండ్రులు ఇద్దరు గానీ ఒక్కరు గానీ వారి పిల్లలు పనిచేసే శాఖ విభాగాధిపతికి ఫిర్యాదు చేయాల్సి ఉంటుంది. ఆ అధికారి 60 రోజుల్లోగా ఫిర్యాదును పరిష్కరించాలి. అక్కడ పరిష్కారం కాకపోతే తల్లిదండ్రులు 'వయోవృద్ధుల కమిషన్‌ను ఆశ్రయించాలి.ఆస్తిలో సమాన వాటాదారుగా గుర్తింపబడిన కూతుర్ల బాధ్యతలు కూడా నిర్వచించడం అవసరం. ఏదిఏమైనా ప్రస్తుత సామాజిక కట్టుబాట్లు, వాటి ఉల్లంఘన వంటి విషయాల్లో తొలి అడుగులోనే కొడుకుల బాధ్యతను గుర్తింపచేయడం విశేషం. భక్తిలేని కన్నబిడ్డలకు భయం కలిగించినా, బాధ్యత నేర్పినా ముసలి తల్లిదండ్రులకిది శ్రీరామరక్షే.

చీకటిలో ఉన్నప్పుడు తచ్చాడి
వెలుగు కోసం ప్రయత్నించాలి గాని,
ఎవరో వెలుగును ప్రసాదిస్తారని
ఉన్న చోటనే ఉండకూడదు.




జె.ముర్రే

భయం వలన పొందే
ఆధిపత్యం కన్నా అభిమానంతో
పొందే బానిసత్వం మిన్న.



మహాత్మా గాంధీ

## ప్రజావాక్కు



### సీట్లు మారితే దేశ దిశ మారుతుందా?

**భారత**రాజకీయాల్లో ఇటీవల మళ్లీ ప్రాధాన్యం పొందుతున్న అంశం లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజన. జనాభా మార్పులు, ప్రాతినిధ్య సమతుల్యత, ప్రాంతీయ అసమానతల వంటి అంశాల నేపథ్యంలో ఈ చర్చ వేడెక్కుతోంది. ముఖ్యంగా దక్షిణ భారతదేశం, ఉత్తర భారతదేశం మధ్య దీనివల్ల కలిగే లాభనష్టాలపై విస్తృతమైన చర్చ జరుగుతోంది. ఈ నేపథ్యంలో పునర్విభజన వల్ల ఎవరికి లాభం?" అనే ప్రశ్నకు సమగ్రంగా సమాధానం ఇవ్వడంఅవసరం. భారతదేశంలో చివరిసారిగా పెద్దస్థాయిలో పునర్విభజన 1971జనాభా గణన ఆధారంగా జరిగింది. తరువాత కుటుంబనియంత్రణవిధానాలను ప్రోత్సహించేందుకు, జనాభా ఆధారంగా స్థానాల పెంపు లేదా తగ్గింపును నిలిపివేశారు. ఈ ఫ్రీజ్ వ్యవస్థను 2026 వరకు కొనసాగించారు. ఇప్పుడు ఆగడువు ముగియబోతున్న నేపథ్యంలో, తాజా జనాభా గణాంకాల ఆధారంగా సీట్ల పునర్విభజన తప్పనిసరి అవుతోంది.

- తిప్పర్తి శ్రీనివాస్, చొప్పదండి

### కల్తీ పురుగు మందులు

**వ్యవసాయ** రంగంలో కల్తీపురుగుమందుల వాడకం రైతులకు పెనుశాపంగామారింది. దేశవ్యాప్తంగా సాగు వ్యయం పెరుగుతున్న తరుణంలో, నాణ్యత లేని మరియు నకిలీ మందుల వల్లరైతులు ఆర్థికంగాభారీగా నష్టపోతున్నారు. పంటలను తెగుళ్ల నుండి రకించుకోవడానికి అధిక ధరలు వెచ్చించి మందులు కొనుగోలు చేస్తున్నప్పటికీ, అవి ఆశించిన ఫలితాలను ఇవ్వకపోగా, పంటను మరింత దెబ్బతీస్తున్నాయి. కల్తీ మందుల ప్రభావం వల్ల పంట దిగుబడి తగ్గడమే కాకుండా, భూసారం కూడా దెబ్బతింటోంది. కల్తీ పురుగు మందుల వెనుక ఉన్న అక్రమ వ్యాపారాలు రైతుల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుంటున్నాయి.

- కె.రామారావు, నల్గొండ జిల్లా

### నిబంధనలను పాటించాలి

వైద్యుల ప్రిస్క్రిప్షన్ చీటీ లేకుండా మందులు కొనడం, అమ్మడం రెండూ నేరమే కానీ, తెలంగాణలో అన్ని జిలాల్లో మెడికల్ షాప్స్ ఈనిబంధనలను యధేచ్ఛగా ఉల్లంఘిస్తున్నాయి. ధనార్జనే ధ్యేయంగా ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడుతున్నాయి. వైద్యుడి ప్రిస్క్రిప్షన్ లేకుండానే మందులు అమ్మి సొమ్ము చేసుకొంటున్నారు. ఒక్కొక్క మందుల షాప్‌లో ఫార్మాసిస్ట్ లేదు. పర్యవేక్షణ లేదు.

- పి. జగదీశ్వర్, కరీంనగర్ జిల్లా

### తగ్గుతున్న విద్యార్థుల సంఖ్య

**ప్రభుత్వ**పాఠశాలల్లో గ్రామీణప్రాంతాల్లో విద్యార్థిని విద్యార్థుల సంఖ్య తగ్గడానికి ముఖ్య కారణాలు. బడి ఈడు పిల్లలు కలిగిన యువతరం గ్రామాల్లో ఉండడంలేదు.ఎందుకంటే గ్రామాల్లో వారికిఉపాధి లభించడంలేదు.గుజరాత్ మోడల్ గ్రామాలని స్మార్ట్ గ్రామాలని పేరుతో గ్రామాల్లో సిమెంట్ పరుపులు పరిచేస్తూ ఉన్నారు. స్మార్ట్‌కిచెన్లు కూడా అలాంటివే అవుతాయి. అవి కన్‌స్ట్రక్ట్ చేయడానికి కొన్ని కోట్ల ఖర్చు అవుతాయి. ప్రైవేట్ రంగంవారికి కార్పొరేటు రంగంవారికి అది లాభదాయకమవుతుంది. నిజానికి ఏ గ్రామంలో ఉన్న పిల్లలకు ఆ గ్రామంలో ఉన్న తల్లిదండ్రులు కమిటీగా ఏర్పడి మధ్యాహ్న భోజనాన్ని నిర్వహించడం జరుగుతోంది. దానివల్ల ఎలాంటి ఇబ్బంది లేదు. ఖచ్చితంగా మధ్యాహ్నం పన్నెండు గంటలకు వేడివేడి భోజనం పిల్లలకు అందుతూ ఉంది. ఎక్కడో నోటి కోటికో ఒకటి అలా అయిందని, వారి పొట్ట కొట్టడం వారి ఉపాధిని లాక్కోవడం బాధాకరం.

- వీరగంట భాస్కర్ రావు, బొబ్బిలి

### అగ్రస్థానంలో యువ జనాభా

ప్రపంచంలోనే అత్యధిక యువ జనాభా కలిగిన దేశంగా భారతదేశం నేడు అగ్రస్థానంలోఉంది. ఐక్యరాజ్యసమితి గణాంకాల ప్రకారం భారత జనాభాలో సుమారు 66 శాతం మంది 35 ఏళ్లలోపు వారే. ఈ యువశక్తి దేశ ఆర్థిక వ్యవస్థకు కీలకమైన ఇంజిన్‌లా మారనుంది. అయితే రాష్ట్రాలవారీగా జనాభా మార్పులు వేర్వేరుగాఉన్నాయి. కేరళ, తమిళనాడువంటి రాష్ట్రాలు 2036 నాటికి వృద్ధాప్య రాష్ట్రాలుగా మారనున్నాయని, మరోవైపు ఉత్తరప్రదేశ్, బీహార్‌వంటి రాష్ట్రాల్లో పనిచేసే వయస్సు గల జనాభా పెరుగుతూనే ఉంటుందని రిజర్వ్ బ్యాంక్ నివేదికలు చెబుతున్నాయి. ఈజనాభా మార్పులవల్ల దక్షిణాది రాష్ట్రాలుఆర్థికంగా, రాజకీయంగాసవాళ్లనుఎదుర్కొంటున్నాయి.

- పి.సాయికుమార్, వరంగల్‌జిల్లా

### మితిమీరుతున్న సాంకేతికత

**భారతదేశ** ఆర్థిక ముఖచిత్రం గతకొన్ని ఏళ్ళలో గణనీయమైన మార్పులకు లోనైంది. గతంలో వాటామార్కెట్ పరిమిత వర్గాలకే సాధ్యమనే భావన ఉండేది. నేడు సాంకేతిక విప్లవం వల్ల స్మార్ట్‌ఫోన్ ఉన్న ప్రతిఒక్కరూ పెట్టుబడిదారులుగా మారుతున్నారు. ముఖ్యంగా యువత రికార్డు స్థాయిలో మార్కెట్లోకి ప్రవేశిస్తున్నారు. సాంకేతికత అందుబాటులోకి రావడం సానుకూలఅంశమేఅయినప్పటికీ, యువతలోవిశ్లేషణాత్మక ఆలోచన తగ్గి, తక్షణ లాభాల పట్ల వ్యామోహం పెరుగుతోంది.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళంజిల్లా

గమనిక: ఎడిటోరియల్ పేజీలో ప్రచురితమయ్యే వ్యాసాలలోని అంశాలు, విశ్లేషణలు వ్యాసకర్త సొంత అభిప్రాయాలు. వాటితో పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. -ఎడిటర్

మనవి ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్ (e-mail: editpage@vaartha.com)

# ప్రపంచాన్ని పట్టిపీడిస్తున్న డిజిటల్ డ్రగ్!

***సోషల్ మీడియాను పూర్తిగా నిరాకరించడం సాధ్యం కాదు, అవసరమూ కాదు. అది ఆధునిక జీవితంలో ఒక భాగంగా మారిపోయింది. కానీ దాన్ని నియంత్రణలో ఉంచే సామాజిక బాధ్యతను మాత్రం విస్మరించలేం. టెక్నాలజీ మనిషి జీవితాన్ని మెరుగుపరచాలిగానీ, మనిషిని తన ఆధీనంలోకి తీసుకోవడానికి కాదు. ఈ సత్యాన్ని గుర్తించే సమాజమే ఆరోగ్యకరమైన డిజిటల్ సంస్కృతిని నిర్మించగలదు. కాలిఫోర్నియా కోర్టు తీర్పు ఒక కేసుకు మాత్రమే సంబంధించినది కాదు. అది డిజిటల్ యుగానికి ఇచ్చిన ఒక హెచ్చరిక. ఇప్పటికైనా మనం జాగ్రత్త పడకపోతే డిజిటల్ డ్రగ్ అనే పదం ఒక ఉపమానం కాదు, ఒక కఠిన వాస్తవంగా మారే ప్రమాదం ఉంది. ఈ హెచ్చరికను సమాజం, ప్రభుత్వం, టెక్‌సంస్థలు సమానంగా పరిగణించినప్పుడే భవిష్యత్తు తరాలకు సురక్షితమైన డిజిటల్ ప్రపంచాన్ని అందించగలం.కాలిఫోర్నియా కోర్టు ఇచ్చిన ఈతీర్పు కేవలం ఒక న్యాయపరమైన తీర్పు మాత్రమే కాదు,ఇది డిజిటల్ యుగపు అంతరాత్మకు వినిపించిన హెచ్చరిక. టెక్నాలజీ అనేది మన జీవితాలను సులభతరం చేసే'సాధనం' కావాలి తప్ప,మన జీవితాలను శాసించే విధంగా ఉండకూడదు.***

మేకల క్రిష్ణ

టెక్నాలజీ.. మానవ నాగరికతను కొత్త పుంతలు తొక్కించిన అద్భుత ఆయుధం. సమాచార సముద్రాన్ని అరచేతిలోకి తెచ్చి, అనంతమైన అవకాశాలకు ద్వారాలు తెరిచింది. ఖండాల మధ్య దూరాన్ని తుడిచివేసి, ప్రపంచాన్ని ఒక చిన్న గ్రామంగా మార్చిన ఘనత దీనిదే. కానీ, ఇదే సాంకేతికత మానవ మేధస్సును వికసింపజేయాల్సింది పోయి మనిషిని తన గుప్పిట్లోకి తీసుకుంటే? అది అభివృద్ధి కాదు, ఒక అదృశ్య విపత్తుకు సంకేతం. నేడు మనం అనుభవిస్తున్న డిజిటల్ స్వేచ్ఛ వెనుక 'వ్యసనం' అనే భయంకరమైన నీడదాగి ఉంది. ఇటీవల కాలిఫోర్నియా కోర్టుమెటా, యూట్యూబ్ వంటి టెక్ దిగ్గజాలకు 6మిలియన్ డాలర్లభారీ జరిమానా విధించడం ప్రపంచవ్యాప్తంగా చర్చకు దారి తీసింది. ఇది కేవలం ఒక పరిహారపు తీర్పు మాత్రమే కాదు. లాభాల వేటలో మానసిక ఆరోగ్యాన్ని బలిపీఠం ఎక్కిస్తున్న డిజిటల్ యుగంలో మనిషి తన నియంత్రణను కోల్పోతున్నాడనే చేదు నిజానికి ఇది ఒక అధికారిక ధ్రువీకరణ. మనం టెక్నాలజీని వాడుతున్నామా? లేక టెక్నాలజీయే మనల్ని వాడుకుంటోందా? అన్న ఒక గంభీరమైన ప్రశ్నను ఈ తీర్పు ప్రపంచం ముందు నిలిపింది. సోషల్ మీడియా అనేది మొదట్లో సమాచార మార్పిడి వేదికగా ప్రారంభమైంది. మనుషుల మధ్య సంబంధాలను బలోపేతం చేయడం, అభిప్రాయాలను పంచుకోవడం, ప్రపంచ పరిణామాలను వేగంగా తెలుసుకోవడం వంటి ప్రయోజనాలతో అది ప్రజాదరణ పొందింది.కానీ కాలక్రమేణా అది వినోదం, గుర్తింపు, ఆకర్షణ, పోటీ, ప్రభావం వంటి అంశాలను కలిపిన ఒక మానసిక వ్యవస్థగా మారిపోయింది. వినియోగదారుడు యాప్‌ను ఎంతసేపు ఉపయోగిస్తాడో అదే కంపెనీల లాభాలను నిర్ణయించే ప్రమాణంగా మారడంతో, వినియోగదారుల దృష్టిని బంధించేలా ప్రత్యేకంగా రూపొందించిన ఆల్గారిథమ్‌లు సోషల్ మీడియా నిర్మాణంలో కీలక పాత్ర పోషించాయి. ఇన్ఫినిట్ స్క్రోలింగ్, ఆటోప్లే వీడియోలు, నిరంతర నోటిఫికేషన్లు వంటి ఫీచర్లు వినియోగదారుడి సౌకర్యం కోసం కాదు, అతడిని యాప్‌లో ఎక్కువసేపు నిలుపుకోవడానికే రూపుదిద్దుకున్నాయని నిపుణులు చెబుతున్నారు. ఇది సాధారణ అలవాటు కాదని, ఒక రకమైన డిజిటల్ సైకాలజీ అని ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా చర్చ జరుగుతోంది. మన మెదడులో డోపమైన్ విడుదలను ప్రేరేపించే విధంగా రూపొందించిన ఈ డిజైన్ మనలో తక్షణ సంతృప్తి భావనను కలిగిస్తుంది. ఆ సంతృప్తి తాత్కాలికమైనదైనా, దాన్ని మళ్లీ మళ్లీ అనుభవించాలనే కోరిక మనల్ని నిరంతరం స్క్రీన్ ముందు కట్టిపడేస్తుంది. ఇదే ప్రక్రియ ఒక మత్తు పదార్థం పనిచేసే విధానంతో పోల్చదగినది. అందుకే సోషల్ మీడియాను డిజిటల్ డ్రగ్‌గా పిలుస్తున్నారు. కాలిఫోర్నియా కోర్టు తీర్పు ఈ వాదనకు న్యాయపరమైన బలం చేకూర్చింది. ఈ పరిణామాల్లో అత్యంత ఆందోళనకరమైన అంశం పిల్లలు, యువతపై పడుతున్న ప్రభావం. చిన్న వయస్సులోనే సోషల్‌మీడియా వినియోగం ప్రారంభమవడం వల్ల వారి వ్యక్తిత్వ నిర్మాణం సహజ మార్గం నుంచి దారిమళ్లుతోంది. వాస్తవ ప్రపంచంలో ఏర్పడే అనుభవాల స్థానంలో వర్చువల్ ప్రపంచం ప్రధాన పాత్ర పోషిస్తోంది. అందం అంటే ఏమిటి, విజయాన్ని ఎలా నిర్వచించాలి, సంబంధాలను ఎలా అర్థం చేసుకోవాలి వంటి అంశాల్లో సోషల్ మీడియా ప్రభావం స్పష్టంగా కనిపిస్తోంది. ఇతరులతో తమను పోల్చుకోవడం, గుర్తింపు



కోసం నిరంతరం ప్రయత్నించడం, లైక్స్, కామెంట్ల ఆధారంగా తమ విలువను కొలవడం వంటి ధోరణులు యువతలో పెరుగుతున్నాయి. దీని ఫలితంగా ఆందోళన, ఒంటరితనం, నిరాశ,డిప్రెషన్ వంటి మానసిక సమస్యలు పెరుగుతున్నాయి. ఇప్పటివరకు ఈ పరిస్థితిని వ్యక్తిగత అలవాటుగా మాత్రమే చూశాం. ఫోన్ ఎక్కువగా ఉపయోగించడం వినియోగదారుడి తప్పు అని భావించాం. కానీ కాలిఫోర్నియా కోర్టు తీర్పు ఆ ఆలోచనను పూర్తిగా మార్చింది. వినియోగదారుల బలహీనతలను గుర్తించి, వారిని ఎక్కువసేపు యాప్‌లలోనే ఉంచేలా రూపొందించిన వ్యవస్థ కూడా ఒక కారణమని స్పష్టం చేసింది. అంటే ఇది వ్యక్తిగత వైఫల్యం కాదు.ఇది వ్యవస్థపరమైన సమస్య. వినియోగదారుడి మానసిక నిర్మాణాన్ని అర్థం చేసుకుని, దాన్ని వ్యాపార ప్రయోజనాలకు ఉపయోగించడం ఒక నైతిక ప్రశ్నను కూడా ముందుకు తెస్తోంది. ఈ తీర్పు సోషల్ మీడియా కంపెనీల బాధ్యతపై ప్రపంచవ్యాప్తంగా కొత్త చర్చకు నాంది పలికింది. గతంలో పొగాకు కంపెనీలు తమ ఉత్పత్తుల వల్ల కలిగే నష్టాలను దాచిపెట్టినట్లు విమర్శలు ఎదుర్కొన్నాయి. అదే విధంగా ఇప్పుడు సోషల్ మీడియా సంస్థలపై కూడా విమర్శలు వస్తున్నాయి. వినియోగదారుల ఆరోగ్యంపై ప్రభావం పడుతుందని తెలిసినా,వినియోగాన్ని పెంచే విధంగా ఫీచర్లను రూపొందించడం ఎంతవరకు సమంజసం అనే ప్రశ్నలు ఎదురవుతున్నాయి. ఈ తీర్పు భవిష్యత్తులో మరిన్ని కేసులకు మార్గం సుగమం చేసే అవకాశం ఉంది. అయితేమొత్తం బాధ్యతను కంపెనీలపై మాత్రమే మోపడం కూడా సరైన పరిష్కారం కాదు. ఇది సమాజంలోని ప్రతి వర్గానికి సంబంధించిన సమస్య. తల్లిదండ్రులు పిల్లల డిజిటల్ వినియోగంపై పర్యవేక్షణ చేయాలి. విద్యాసంస్థలు డిజిటల్ అవగాహనను పాఠ్యాంశంగా చేర్చాలి. ప్రభుత్వాలు వినియోగదారుల రక్షణ కోసం స్పష్టమైన విధానాలను రూపొందించాలి. ముఖ్యంగా టెక్ సంస్థలు తమ వ్యాపార నమూనాలను సమాజానికి అనుకూలంగా మార్చుకోవాలి. లాభాల కోసం వినియోగదారుల మానసిక ఆరోగ్యాన్ని పణంగా పెట్టే విధానం దీర్ఘకాలంలో స్థిరంగా ఉండదు.భారతదేశం వంటి యువ జనాభా అధికంగా ఉన్న దేశాలకు ఈ పరిణామం మరింత ప్రాముఖ్యత కలిగినది. ఇప్పటికే మన దేశంలో చిన్న వయస్సు నుంచే స్మార్ట్‌ఫోన్ వినియోగం విస్తృతంగా పెరిగింది. రోజుకు గంటల తరబడి సోషల్ మీడియా వినియోగం విద్యార్థుల చదువుపై, వ్యక్తిత్వ వికాసంపై, సామాజిక సంబంధాలపై ప్రభావం చూపుతోంది. అయితే ఇప్పటి వరకు దీనిని ఒక వ్యక్తిగత అలవాటుగా మాత్రమే చూసి, ప్రజారోగ్య సమస్యగా పరిగణించలేదు. ఇప్పుడు ఆ దిశగా ఆలోచించాల్సిన అవసరం ఏర్పడింది. ప్రత్యేకంగా పాఠశాల స్థాయి నుంచే డిజిటల్ వినియోగంపై అవగాహన కల్పించడం అత్యంత అవసరం.పిల్లలకు సోషల్ మీడియా ప్రయోజనాలు మాత్రమే కాకుండా ప్రమాదాల గురించి కూడా తెలియజేయాలి. అదే సమయంలో ప్రభుత్వం వయస్సు పరిమితులు, డేటా భద్రత, ఆల్గారిథమ్ పారదర్శకత వంటి అంశాలపై కఠినమైన చట్టాలను రూపొందించాల్సిన అవసరం ఉంది. ప్రపంచంలోని అనేకదేశాలు ఇప్పటికే ఈ దిశగా చర్యలు ప్రారంభించాయి. భారత్ కూడా ఈఅవకాశాన్ని ఉపయోగించుకుని బాధ్యతాయుతమైన డిజిటల్ విధానాలను అమలు చేయాలి. సోషల్ మీడియాను పూర్తిగా నిరాకరించడం సాధ్యం కాదు, అవసరమూ కాదు. అది ఆధునిక జీవితంలో ఒక భాగంగా మారిపోయింది. కానీ దాన్ని నియంత్రణలో ఉంచే సామాజిక బాధ్యతను మాత్రం విస్మరించలేం. టెక్నాలజీ మనిషి జీవితాన్ని మెరుగుపరచాలిగానీ, మనిషిని తన ఆధీనంలోకి తీసుకోవడానికి కాదు. ఈ సత్యాన్ని గుర్తించే సమాజమే ఆరోగ్యకరమైన డిజిటల్ సంస్కృతిని నిర్మించగలదు. కాలిఫోర్నియా కోర్టు తీర్పు ఒక కేసుకు మాత్రమే సంబంధించినది కాదు. అది డిజిటల్ యుగానికి ఇచ్చిన ఒక హెచ్చరిక. ఇప్పటికైనా మనం జాగ్రత్తపడకపోతే డిజిటల్ డ్రగ్ అనే పదం ఒక ఉపమానం కాదు, ఒక కఠిన వాస్తవంగా మారే ప్రమాదం ఉంది. ఈ హెచ్చరికను సమాజం, ప్రభుత్వం, టెక్‌సంస్థలు సమానంగా పరిగణించినప్పుడే భవిష్యత్తు తరాలకు సురక్షితమైన డిజిటల్ ప్రపంచాన్ని అందించగలం.కాలిఫోర్నియా కోర్టు ఇచ్చిన ఈతీర్పు కేవలం ఒక న్యాయపరమైన తీర్పు మాత్రమే కాదు,ఇది డిజిటల్ యుగపు అంతరాత్మకు వినిపించిన హెచ్చరిక. టెక్నాలజీ అనేది మన జీవితాలను సులభతరం చేసే'సాధనం' కావాలి తప్ప,మన జీవితాలను శాసించే విధంగా ఉండకూడదు. ●

# విద్య దోపిడీని అరికట్టే చర్యలు ఏవీ?

డా. చిట్యాల రవీందర్

నేటి ఆధునిక సమాజంలో విద్య అనేది ఒక ఉత్కృష్టమైన ఆశయం నుండి అత్యంత లాభదాయకమైన వ్యాపారంగా రూపాంతరం చెందడం అత్యంత విచారకరం. ఒకప్పుడు జ్ఞానాన్ని పంచే నిర్మలమైన దేవాలయాలుగా వెలుగొందిన పాఠశాలలు, నేడు కార్పొరేట్ శక్తుల చేతుల్లో కేవలం లాభాలను ఆర్జించే అడ్మిషన్ల ఫ్యాక్టరీలుగా మారిపోయాయి. ముఖ్యంగా ఎల్కేజీ వంటి ప్రాథమిక తరగతుల ప్రవేశానికే లక్షల రూపాయల ఫీజులు వసూలు చేస్తుండటం సామాన్య, మధ్యతరగతి తండ్రి గుండెను కలచివేస్తోంది. చదువుకోవడానికి లక్షలు ఉంటేనే అర్హత అన్నట్లుగా తయారైన ప్రస్తుత పరిస్థితుల్లో, నిరుపేదలు తమ బిడ్డలను నాణ్యమైన చదువుకు దూరం చేసుకోవాలా అనే ప్రశ్న నాగరిక సమాజాన్ని నిలదీస్తోంది. ప్రైవేట్ విద్యా సంస్థలు ఇప్పుడు కేవలం విద్యను మాత్రమే కాకుండా ఒక రకమైన స్టేటస్ సింబల్‌ను విక్రయిస్తున్నాయి. ఏసీ క్లాస్ రూమ్‌లు, అత్యాధునిక క్రీడా మైదానాలు స్మార్ట్ బోర్డుల పేరుతో సామాన్యుడు కలలో కూడా ఊహించని ఫీజులను విధిస్తూ అక్షరాల అంగడిని నడుపుతున్నాయి. తాజా గణాంకాల ప్రకారం గత దశాబ్దకాలంలో విద్యావ్యయం దాదాపు 150శాతం పెరిగింది, కానీ సామాన్యుడి ఆదాయం మాత్రం ఆ స్థాయిలో పెరగలేదు. ప్రైవేట్ స్కూళ్లలో అడ్మిషన్ సమయంలోనే డొనేషన్ల రూపంలో లక్షలు వసూలు చేయడం చట్టరీత్యా నేరమైనా, అవి డెవలప్‌మెంట్ ఫీజు లేదా కోకరికులర్ ఫీజు అనే పేర్లతో బహిరంగంగానే సాగుతున్నాయి. పుస్తకాలు, యూనిఫాంలు, బెల్టులు, చివరకు షూపాలిష్ కూడా స్కూల్లోనే కొనాలనే నిబంధనలు తల్లిదండ్రుల నడ్డి విరుస్తున్నాయి. విద్యా హక్కు చట్టం ప్రకారం 25శాతం సీట్లు నిరుపేదలకు కేటాయించాలనే నియమం ఉన్నప్పటికీ, క్షేత్రస్థాయిలో అది అమలు కావడం లేదని పలు నివేదికలు స్పష్టం చేస్తున్నాయి. పేద తల్లిదండ్రులు తమ పిల్లలను గొప్ప స్కూళ్లలో చదివించాలని ఆశపడినా, ప్రవేశ ద్వారం దగ్గరే ఫీజుల రూపంలో ఎదురవుతున్న అడ్డుగోడలను చూసి కన్నీరు మున్నీరవుతున్నారు. 'మా పిల్లలకు తెలివితేటలు ఉన్నా, మాదగ్గర డబ్బు లేనందున వారు వెనుకబడిపోవాలా?' అని వారు వాపోతున్న తీరు హృదయవిదారకం.





ప్రభుత్వాలు కేవలం జీవోలు జారీచేసి చేతులు దులుపుకోవడం వల్ల ప్రయోజనం లేదు. ప్రతి రాష్ట్రంలోనూ ఒక శక్తివంతమైన ఫీజు నియంత్రణ కమిటీ ఉండాలి. స్కూల్ మౌలిక సదుపాయాలను బట్టి ఫీజులకు ఒక పరిమితిని నిర్ణయించి, ఆ పరిమితిని మించి ఒక్కరూపాయి వసూలు చేసినా గుర్తింపు రద్దు చేసేలా కఠినచట్టాలు తీసుకురావాలి. అలాగే ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ స్థాయికిమించి తీర్చిదిద్దినప్పుడే ప్రైవేట్ పాఠశాలల అరాచకాలకు అడ్డుకట్ట పడుతుంది. ప్రైవేట్ స్కూళ్ల ఆదాయ వ్యయాలను ప్రతి ఏటా ఆడిటింగ్ చేయించి పారదర్శకతను పెంచాలి. విద్య అనేది లాభాపేక్ష లేని సేవారంగం అని సుప్రీంకోర్టు అనేక సందర్భాల్లో స్పష్టం చేసినా, ఆతీర్పుల అమలులో అధికార యంత్రాంగం వైఫల్యం కనిపిస్తోంది.విద్యా వ్యాపా రాన్ని అరికట్టడంలో తల్లిదండ్రుల్లోనూ చైతన్యం రావాలి. కేవలం ఆడంబరాల కోసం లక్షల ఫీజులు కట్టడం కంటే జ్ఞానానికి విలువ ఇచ్చేమార్గాలను వెతకాలి. పేదవాడిబిడ్డ కూడాడాక్టర్, ఇంజనీర్ లేదా కలెక్టర్ కావాలనే కలకనే అధికారం ఈ దేశంలో ఉంది. ఆ కలకు లక్షలరూపాయల ఫీజులు అడ్డుగోడలుగా మారకూడదు. ప్రభుత్వం ఇప్పటి కైనా మేల్కొని విద్యా దోపిడీపై ఉక్కుపాదంమోపి, అందరికీ సమాన, నాణ్యమైన విద్యను అందించే దిశగా చర్యలు చేపట్టాలి. ●

# పిఆర్‌సి నివేదికపై జాప్యమెందుకు?



జి. తిరుపతిరెడ్డి

రెండువేల ఇరవైమూడు శాసనసభ ఎన్నికల ముందు 420 హామీలు ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ అధికార పగ్గాలు చేపట్టి 27 నెలలు గడుస్తున్నా దీర్ఘకాలంగా ఎదుర్కొంటున్న ముఖ్యమైన అనేక ఉద్యోగ, ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించడంలో తీవ్ర జాప్యాన్ని ప్రదర్శిస్తూ మీనమేషాలు లెక్కిస్తున్నది. విద్యా రంగంలో మాత్రం కొంత రూటు మార్చి కొత్త సమస్యలను సృష్టిస్తున్నది. రాష్ట్ర శాసనసభ ఎన్నికలకు ముందు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా రేవంత్ రెడ్డి ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయులకు మా ప్రభుత్వం రాగానే కొత్త పి.ఆర్.సిని ప్రకటించి ఆరు నెలలలోగా సిఫారసులను అమలు చేస్తానని హామీ ఇచ్చారు. కానీ నేటి వరకు సిఫారసులు కమిషన్ నుండి తెప్పించుకోలేదు. పైగా మొదటి వాయిదా ఏప్రిల్ 2024 నుండి అక్టోబర్ 24 వరకు ఆరు నెలలు, రెండవ వాయిదా అక్టోబర్ 24 నుండి31 మార్చి2026 వరకు, మూడవ వాయిదా మార్చి 2026 నుండి 30 సెప్టెంబర్ 2026 వరకు ముచ్చటగా మూడోసారి వాయిదా వేసి ఉపాధ్యాయ ,ఉద్యోగులను తీవ్ర నిరాశకు గురి చేశారు. ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లకు వేతనాలను స్థిరీకరించి తాజాగా వేతనాలను సవరించి ప్రభుత్వానికి ప్రతిపాదనలు వేతన సవరణ సంఘం సిఫారసులు చేయాల్సిన అవసరం ఉంది .వేతన సవరణ సంఘం ప్రతిపాదించే పీఆర్సీ తాజా ద్రవ్యోల్బణం ఐదేళ్లలో ధరల స్థిరీకరణ, సూచికను పరిశీలించాలి. గత పీఆర్సీ నివేదికలను పరిశీలించి, లోపాలను సవరించి వేతన సవరణ తేదీ నాటికి ఉన్న మూలవేతనం ,కరువు భత్యం, ఫిట్మెంట్లను కలిపి వచ్చిన మొత్తాలను తాజాగా మూల వేతనాలుగా పూర్తి చేసి తాజా మాస్టర్ స్కేల్, ఇంక్రిమెంట్లు శాస్త్రీయంగా ప్రతిపాదించాల్సిన ఆవశ్యకత కమిటీకి ఉంటుంది. పీఆర్సీలు రూపుదిద్దుకోవడం కోసం ఉద్యోగ,ఉపాధ్యాయ సంఘాలు అనేక పోరాటాలు చేసి తమ హక్కుగా సాధించుకున్నారు. అలాంటి హక్కును కాలరాసే ప్రయత్నాన్ని ప్రభుత్వాలు విడనాడుకోవాలి. పీఆర్సీల మధ్య సంవత్సరాలుగా జాప్యాలను నివారించాలి. ఉద్యోగ,ఉపాధ్యాయ, పెన్షనర్ల పొట్ట కొట్టకూడదు, తెలంగాణ రాష్ట్రంలో మొదటి పీఆర్సీ గడుగు 2023 జూన్ 30వ తేదీతో ముగిసింది. 1 జులై 2023 నుండి తెలంగాణ రాష్ట్ర రెండో పీఆర్సీని ఇవ్వాల్సి ఉంది. గత ప్రభుత్వం 2 అక్టోబర్ 2023న రిటైర్ ఐఏఎస్ ఆఫీసర్‌ను చైర్మన్గా నియమిస్తూ వేతన సవరణ సంఘాన్ని నియమించింది. ఆరు నెలల్లోగా రిపోర్టు




తయారు చేసి ప్రభుత్వానికి సమర్పించాలని ఆదేశించింది. అనేక పర్యాయాలు చర్చించి ఉద్యోగ సంఘాల నుండి ప్రతిపాదనలు స్వీకరించింది. సుదీర్ఘ కసరత్తు తరువాత కొన్ని నెలల క్రితమే పీఆర్సీ నివేదిక సిద్ధమైంది. రిపోర్టును సమర్పించేందుకు అధికారులు ప్రభుత్వ అనుమతి కోరారు .కానీ ప్రభుత్వం నుండి ఎలాంటి స్పందన లేదు సరికదా ఉద్యోగ వర్గం కండ్లల్లో ఒత్తులు వేసుకొని ఎదురు చూడాల్సిన పరిస్థితి వచ్చింది. రాష్ట్ర ప్రభుత్వం 2026 బడ్జెట్లో విద్యారంగానికి కనీసం 20 శాతం నిధులు కేటాయిస్తారని ఉద్యోగ, ఉపాధ్యాయులు ఆశించారు. కానీ అందుకు విరుద్ధంగారాష్ట్ర ప్రభుత్వం 3,24,234 కోట్ల రాష్ట్ర బడ్జెట్లో విద్యారంగానికి 26,674 కోట్లు (8.22శాతం) కేటాయించింది. అందులో పీఆర్సీ ఊసే ఎత్తకుండా ఉద్యోగ ,ఉపాధ్యాయ వర్గాలలో నిరాశ నిస్పృహలకు లోనయ్యే విధంగా వ్యవహరించింది. ప్రభుత్వం అధిక నిధులు కేటాయించి ,వేతన సవరణ సంఘాన్ని పిలిచి నివేదిక తెప్పించుకొని పీఆర్సీ అమలు చేస్తారని ఆశించారు. కానీ ఆశలు అడియాశలు అయ్యాయి. ప్రభుత్వ ఆలోచన సమస్యల నుండి ఒడ్డెక్కే దాకా ఓడ మల్లయ్య ఒడ్డెక్కాక బోడ మల్లయ్య అనే చందంగా ఉంది. గత బడ్జెట్ కంటే 6.7శాతాన్ని పెంచి చేతులు దులుపుకుంది. అసెంబ్లీలో ప్రతిపక్ష నాయకులు అడిగిన ప్రశ్నలకు సరైన సమాధానం చెప్పకుండా ప్రభుత్వం దాటేసింది. తెలంగాణ మొదటి పీఆర్‌సి సిఆర్ బిశ్వాస్ చైర్మన్గా 2018లో మే 18న కమిటీ ఏర్పాటు చేసి ,2021 నుండి 43 ఫిట్మెంట్తో పీఆర్సీని అమలు చేసింది. ప్రభుత్వంపై ఏడాదికి 12,595కోట్ల అదనపు భారం పడిన కరోనా కష్టాలు వెంటాడినా, రాష్ట్ర అభివృద్ధిలో ఉపాధ్యాయ, ఉద్యోగుల పాత్రను గుర్తించి భారాన్ని భరించేందుకు సిద్ధపడ్డది, ఉద్యోగ ,ఉపాధ్యాయులు, పెన్షనర్లు ఈ సమాజంలో అంతర్భాగమే. మూడు, నాలుగు దశాబ్దాల పాటు సమాజాభివృద్ధిలో, విద్యాభివృద్ధిలో ఎనలేని సేవ చేసి తమ రక్తాన్ని చెమటగా ధారపోసి ప్రజలకు సేవ చేస్తున్నారు, ఇలాంటి వర్గాల వారిని చిన్నచూపు చూడడం వారి పరిస్థితిని అర్థం చేసుకోకపోవడం సరైంది కాదు. హామీలు ఇచ్చి గట్టెక్కిన పాలకులు అరుపులు ,పెడబొబ్బలతో బాధ్యతల నుంచి తప్పించుకోలేరు. ప్రస్తుత ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 27 నెలలు గడుస్తున్నా పీఆర్సీ నివేదికను తెప్పించుకోకుండా అమలు చేయకుండా గత ప్రభుత్వంపై ఆడిపోసుకుని పబ్బం గడుపుకోవడం దుర్మార్గమైన ఆలోచన. ప్రభుత్వం తాను అనుకున్న పథకాలకు వేల కోట్లు మంజూరు చేస్తూ అందాలకు ,విందులకు కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తూ ఉద్యోగ ,ఉపాధ్యాయ, పెన్షనర్లకు ఖజానా ఖాళీ అయిందని చెప్పడం ఎంతవరకు సమంజసం. సెప్టెంబర్ 2026 వరకు పీఆర్సీ నివేదికను వాయిదా వేయడం సరైన పద్ధతి కాదు. వెంటనే ప్రభుత్వం తమ నిర్ణయాన్ని మార్చుకొని పీఆర్సీ నివేదికను తెప్పించుకొని ఐదు శాతం ఐఆర్‌తోపాటు 40 శాతం ఫిట్మెంట్‌తో 1జులై 2023నుండి అమలు చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉన్నది. ●

# తిరుమల సమాచారం

## బెంగళూరు వెంకటేశ్వరాలయంలో వైభవంగా వసంతోత్సవాలు



**తిరుమల,మార్చి 30ప్రభాతవార్తప్రతినిధి:** కర్నాటక రాజధాని బెంగళూరు నగరంలోని వయ్యాలికావల్‌లో వేంకటేశ్వరస్వామివారి ఆలయంలో సోమవారం వసంతోత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. మూడు రోజుల పాటు ఈ ఉత్సవాలు జరుగనున్నాయి. ఇందులో భాగంగా సోమవారం మధ్యాహ్నం 3 నుండి 4.30 గంటల వరకు స్వామి, అమ్మవార్ల ఉత్సవమూర్తులకు స్నపనతిరుమంజనం వైభవంగా నిర్వహించారు. ఇందులో పాలు, పెరుగు, తేనె, చందనం, కొబ్బరి నీళ్లతో విశేషంగా అభిషేకం చేశారు. సాయంత్రం 5.30 నుంచి 6 గంటల వరకు ఆస్థానం నిర్వహించారు. సాయంత్రం 6 నుండి 7 గంటల వరకు ఊంజల్‌సేవ వైభవంగా జరిగింది. గృహస్తులు (ఇద్దరు) వెయ్యిరూపాయలు చెల్లించి ఒక రోజు వసంతోత్సవంలో పాల్గొనవచ్చు. ఈ సేవలో పాల్గొన్న భక్తులకు ఒక అంగవస్త్రం, రవికె, ఒక పెద్ద లడ్డూ, ఒక వడ బహుమానంగా అందజేస్తారు. ఈ కార్యక్రమంలో టిటిడి సూపరింటెండెంట్ జయంతి, ఆలయ ఇన్స్పెక్టర్ ప్రభావతి, ఆలయ అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

## సప్తగిరులపై భిన్నవాతావరణం
### - వేసవిలో ఉదయం మంచుతో పరవశం



**తిరుమల,మార్చి 30ప్రభాతవార్తప్రతినిధి:** శేషాచలంలోని సప్తగిరులపై వేసవికాలంలో ఓ వైపు ఎండవేడి మండిపోతుండగా మరోవైపు వేకువజామున ఉదయం 6గంటల వరకు భిన్నవాతావరణం కనిపిస్తోంది. మారిన వాతావరణం సోమవారం వేకువజామున పూర్తిగా తిరుమల ఆలయం పరిసరాలు పొగమంచుతో కమ్మేసింది. ఆలయం పూర్తిగా పొగమంచులో అద్భుతంగా కనువిందుచేసింది. ఆలయ నాలుగుమాఢవీదులు, జిఎంసి, ఘాట్‌రోడ్లు, వైకుంఠం క్యూకాంప్లెక్స్‌లు కూడా పొంగమంచులో కమ్ముకోవడంతో భక్తులు వైకుంఠంలో విహరించినట్లు అనుభూతి చెందారు. ఆలయం ముందున్న పుష్పాలంకరణలతో తమతమ సెల్‌ఫోన్‌లో సెల్ఫీలు తీసుకున్నారు.

## వెంకన్న దర్శనంతో ఆనందం - తిరుమలలో ప్రముఖులు



**తిరుమల,మార్చి 30ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగ ప్రత్యక్షదైవం తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామి ఆశీస్సులతో ప్రజలందరికీ శుభాలు కలగాలని ప్రముఖులు ఆకాంక్షించారు. తిరుమల ఆలయంలో ఏర్పాట్లు బావున్నాయని, భక్తులు ప్రశాంతంగా దేవుని దర్శనం చేసుకునేలా క్యూలైన్ల నిర్వహణ అద్భుతంగా ఉందని అన్నారు. సోమవారం ఉదయం జమ్మూకాశ్మీర్ ఎన్నికల కమిషనర్ సంజీవ్‌వేరం, జార్ఖండ్ హైకోర్టు జడ్జి జస్టిస్ సంజయ్‌ప్రసాద్, మాజీ మంత్రి కొడాలి నాని,

తమిళనాడు మాజీ సిఎం పన్నీర్‌శెల్వం కుటుంబంతో కలసి వేర్వేరుగా ఆలయంలోనికి చేరుకుని శ్రీవారిని దర్శించు కున్నారు. ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## వెంకన్నకు వసంతంతో ఉపశమనం
### - వేదోక్తంగా ఉత్సవాలు ప్రారంభం



**తిరుమల,మార్చి 30ప్రభాతవార్తప్రతినిధి:** సప్తగిరుల్లోని ఆలయానికి పడమరవైపు ఉన్న వసంతోత్సవ మండపంలో ఏడుకొండలస్వామి సాలకట్ల వసంతోత్సవాలు సోమవారం మధ్యాహ్నం వేదోక్తంగా ప్రారంభమయ్యాయి. వసంత ఋతువులో మలయప్పస్వామివారికి జరిగే ఈ ఉత్సవానికి వసంతోత్సవమని పేరు ఏర్పడింది. ఎండ వేడి నుండి స్వామివారు ఉపశమనం పొందేందుకు జరిపించే ఉత్సవం. ఈ ఉత్సవంలో సుగంధాన్ని వెదజల్లే పుష్పాలతోపాటు పలురకాల మధురఫలాలను స్వామివారికి నివేదించారు. ఈ వేడుకల కోసం వట్టివేరుతో ఆకర్షణీయంగా మండపాన్ని రూపొందించారు. సహజసిద్ధమైన అడవిని తలపింపజేసేల వేలాడే కోతులు, ఏనుగులు, సింహాలు, పులులు, నెమళ్లు, పాముల తదితర జంతువులు, పలురకాల చెట్ల ప్రతిరూపాలతో ఈ మండపాన్ని తీర్చిదిద్దారు. ఉత్సవాలకు ముందు సోమవారం ఉదయం 6.30 గంటలకు శ్రీదేవి భూదేవి సమేతంగా మలయప్పస్వామి నాలుగు మాడవీధుల్లో ఊరేగింపుగా వసంత మండపానికి వేంచేపు చేశారు. వసంతోత్సవాల్లో భాగంగా మధ్యాహ్నం 2 నుండి 4 గంటల వరకు శ్రీభూ సమేత మలయప్పస్వామికి స్నపనతిరుమంజనం వేదమంత్రోచ్ఛరణల నడుమ అర్చకులు జరిపించారు. ముందుగా విష్వక్సేనారాధన, పుణ్యాహవచనం, నవకలశాభిషేకం, రాజోపచారం నిర్వహించారు. అనంతరం ఛత్ర ఛామర వ్యజన దర్పణాది నైవేద్యం, ముఖ ప్రక్షాళన, ధూపదీప నైవేద్యం చేపట్టారు. స్నపనం నిర్వహించారు. శంఖధార, చక్రధార, సహస్రధార, మహాకుంభాభిషేకాలను వైఖనసాగమోక్తంగా అర్చకులు చేపట్టారు. ఈ సందర్భంగా తైత్తరీయ ఉపనిషత్తు, పురుషసూక్తం, శ్రీసూక్తం, భూసూక్తం, నీలాసూక్తం, పంచశాంతి మంత్రాలు, దివ్యప్రబంధంలోని అభిషేక సమయంలో అనుసంధానం చేసే పాశురాలను వేదపండితులు పఠించారు. ఈ వేడుకలో ఒక్కో క్రతువులో ఒక్కో రకమైన ఉత్తమజాతి పుష్పమాలలను స్వామి, అమ్మవార్లకు అలంకరించారు.

ఆ తరువాత స్వామి, అమ్మవార్లు సాయంత్రం అక్కడినుండి బయ ల్దేరి ఊరేగింపుగా ఆలయానికి చేరుకున్నారు. ఈ కార్యక్రమంలో పెద్దజీయర్‌స్వామి, చిన్నజీయర్ స్వామి, టిటిడి ఇఒ ముద్దాడ రవిచంద్ర,

టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి దంపతులు, బోర్డు సభ్యుడు భానుప్రకాశ్ రెడ్డి, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, ఆలయ పేష్కార్ రామకృష్ణ, ఆలయ ఏవిఎస్ఒ రాజశేఖర్, గృహస్థ భక్తులు పాల్గొన్నారు.

## ప్రకాశ్ రాజ్ తల్లి మృతికి డి సిఎం పవన్ కల్యాణ్ సంతాపం..

**విజయవాడ మార్చి 30 ప్రభాతవార్త ప్రతినిధి:** నటుడు ప్రకాశ్ రాజ్ తల్లి సువర్ణలత మృతిపై ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సంతాపం తెలిపారు. సువర్ణలత కన్నుమూశారని తెలిసి చింతించాను. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నాను. ప్రకాశ్ రాజ్ ,ఆయన కుటుంబసభ్యులకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను అని ఎక్స్ వేదికగా పోస్ట్ పెట్టారు. ఇదిలా ఉంటే పవన్ కల్యాణ్, ప్రకాశ్ రూజ్‌ల మధ్య గత కొంతగకాలంగా తీవ్రస్థాయిలో రాజకీయ, భావజాల విభేదాల నడుస్తున్నాయి. ముఖ్యంగా తిరుమల లడ్డూ వివాదం, సనాతన ధర్మం, హిందీ భాషా అంశాలపై ఇద్దరి మద్య మాటల యుద్ధం జరిగింది. అనేకసార్లు పవన్ కల్యాణ్ తీరును ప్రకాశ్ రాజ్ తీవ్రంగా విమర్శించగా, పవన్ కూడా అదే స్థాయిలో కౌంటర్ ఇచ్చారు. జనాతన ధర్మంపై తాను మాట్లాడతితే ప్రకాశ్ రాజ్‌కు ఎందుకు అంత నొప్పి అని పవన్ గతంలో ప్రశ్నించారు. అయితే రాజకీయంగా ఎన్ని గొడవలు ఉన్నా వీరిద్దరూ వెండితెరపై మాత్రం వృత్తిపరమైన గౌరవాన్ని ప్రదర్శిస్తారు. ఈ క్రమంలోనే ప్రకాశ్ రాజ్ తల్లి మరణానికి పవన్ సంతాపం తెలపడం ప్రజాస్వామ్యంలో ఉండాల్సిన కనీస సంస్కారానికి నిదర్శనమని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.



ఒంటిమిట్ట కోదండ రాముని దర్శించుకున్న కడప జిల్లా ఇన్చార్జి మంత్రి సవిత, జగన్మోహన్ రాజు తదితరులు

## రేపే ఒంటిమిట్టలో సీతారాముల కల్యాణం
### నవనీత కృష్ణ అలంకారంలో కోదండ రాముడు - ఏర్పాట్లు పరిశీలించిన మంత్రి

**రాజంపేట, మార్చి30 ప్రభాతవార్త:** కడప జిల్లా ఒంటిమిట్టలో సీతారాముల కల్యాణానికి కనివిని ఎరుగని విధంగా ఏర్పాట్లు చేస్తున్నామని జిల్లా ఇన్చార్జ్ మంత్రి సవిత పేర్కొన్నారు. సీతారాముల కల్యాణానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రభుత్వం తరఫున పట్టు వస్త్రాలు సమర్పించనున్న నేపథ్యంలో ఏర్పాట్లను మంత్రి సోమవారం పరిశీలించారు. కడప కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి ,టిటిడి జెఈఓ వీరబ్రహ్మంతో కలిసి మంత్రి క్షుణ్ణంగా సీతారాముల కళ్యాణం ఏర్పాట్లను, రామలయాన్ని, కళ్యాణ వేదిక పరిశీలించారు. సీఎం బస చేసే టీటీడీ అతిథి గృహాన్ని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి, జిల్లా ఎస్పీ విశ్వనాథ్ ,అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ శరవేగంగా పనులు జరుగుతున్నాయని పేర్కొన్నారు .కట్టుదిట్టమైన ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సర్వం సిద్ధం చేస్తున్నామని వెల్లడించారు. సీతారాముల కళ్యాణాన్ని కనులారా చూసేందుకు భక్తులు వస్తారని వారిని ప్రేమతో పలకరించాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో మంత్రితోపాటు పార్టీ రాజంపేట అసెంబ్లీ ఇంచార్జ్ చమర్తి జగన్మోహన్రాజు, కమలాపురం ఎమ్మెల్యే కృష్ణ చైతన్య, పార్టీ రాష్ట్ర నేత రెడ్డప్ప గారి శ్రీనివాస్ రెడ్డి, పార్టీ జిల్లా అధ్యక్షుడు భూపేష్ రెడ్డి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.నవనీత కృష్ణుడిగా అలరించిన ఒంటిమిట్ట రామ ఒంటిమిట్టలోని శ్రీ కోదండరామస్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా నాలుగో రోజు సోమవారం ఉదయం స్వామివారు నవనీత కృష్ణాలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు.

శరవేగంగా పనులు జరుగుతున్నాయని మంత్రి పేర్కొన్నారు. కట్టుదిట్టమైన ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.

భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సర్వం సిద్ధం చేస్తున్నామని వెల్లడించారు.

## యువత చేతుల్లోనే దేశ భవిష్యత్తు
### - సేవాభావంతో ముందుకు సాగాలి: గవర్నర్ నజీర్ - పశుసంపదే గ్రామీణ ఆర్థికానికి బలం - ఉద్యోగాలకే కాదు అవకాశాలు సృష్టించండి: డా. నితిన్ పాటిల్



సోమవారం తిరుపతిలోని శ్రీ వెంకటేశ్వర వెటర్నరీ యూనివర్సిటీలో జరిగిన కాన్వొకేషన్ వేడుకలో గవర్నర్ అబ్దుల్ నజీర్ ప్రసంగిస్తున్న దృశ్యం

**తిరుపతి విద్య, మార్చి 30 ప్రభాతవార్త:** దేశ అభివృద్ధిలో యువత పాత్ర అత్యంత కీలకమని, విద్య ద్వారా సంపాదించిన జ్ఞానాన్ని సమాజ సేవకు వినియోగించాలనే దిశగా ముందుకు సాగాలని రాష్ట్ర గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్ పిలుపునిచ్చారు. తిరుపతిలోని శ్రీ వెంకటేశ్వర వెటర్నరీ యూనివర్సిటీలో జరిగిన 13వ కాన్వొకేషన్ వేడుకలో ఆయన ప్రసంగించారు. స్నాత కోత్సవం విద్యార్థుల జీవితంలో కీలక మలుపు అని పేర్కొన్న గవర్నర్, కష్టపడి చదివి పట్టాలు సాధించిన విద్యా ర్థులను అభినందించారు. వారి విజయాల్లో తల్లిదండ్రులు, గురువుల పాత్ర ఎంతో విలువైనదని అన్నారు. యువతలో ఉన్న సృజనాత్మకత, ఆవిష్కరణ శక్తి, నైపుణ్యాలు దేశాభివృద్ధికి దోహదపడతాయని తెలిపారు. నైతిక విలువలు పాటిస్తూ సమాజానికి ఉపయోగపడే విధంగా తమ వృత్తిని నిబద్ధతతో కొనసాగించాలని సూచించారు.భారతదేశం ప్రపంచంలోనే అత్యధిక యువ జనాభా కలిగిన దేశమని, ఇది దేశానికి గొప్ప అవకాశమని గవర్నర్ పేర్కొన్నారు. పర్యావరణ పరిరక్షణ ప్రతి పౌరుడి బాధ్యత అని, రాజ్యాంగంలోని మౌలిక కర్తవ్యాలను పాటిస్తూ బాధ్యతాయుత పౌరులుగా నిలవాలని సూచించారు. సాంకేతిక పరిజ్ఞానం వేగంగా మారుతున్న నేపథ్యంలో విద్యార్థులు కొత్త మార్పులకు అనుగుణంగా తమను తాము తీర్చిదిద్దుకోవాలని ఆయన సూచించారు.ఈ సందర్భంగా మొత్తం 415 మంది విద్యార్థులకు డిగ్రీలు ప్రదానం చేయగా, ప్రతిభ కనబరిచిన 38 మంది విద్యార్థులకు బంగారు పతకాలు అందజేశారు. విద్యార్థుల విజయాలు విశ్వవిద్యాలయానికి గర్వకారణమని గవర్నర్ పేర్కొన్నారు.ముఖ్య అతిథిగా పాల్గొన్న మహారాష్ట్ర అనిమల్ అండ్ ఫిషరీస్ సైన్సెస్ యూనివర్సిటీ వైస్ చాన్సలర్ డా. నితిన్ వి. పాటిల్ మాట్లాడుతూ, పశుసంపద రంగం దేశ ఆర్థిక వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తోందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో కోట్లాది కుటుంబాల జీవనాధారంగా ఈ రంగం నిలుస్తోందని చెప్పారు. వాతావరణ మార్పులు, జూనోటిక్ వ్యాధులు వంటి సవాళ్లను ఎదుర్కొనేందుకు ఆధునిక సాంకేతికత, కృత్రిమ మేధ (ఏఐ) వినియోగం అత్యవసరమని సూచించారు.పట్టభద్రులు ఉద్యోగ అన్వేషకులుగా కాకుండా, ఉపాధి సృష్టికర్తలుగా ఎదగాలని పిలుపునిచ్చిన ఆయన, కొత్త ఆలోచనలు, స్టార్టప్‌ల ద్వారా గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయాలని సూచించారు.విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ జె.వి. రమణ తన ప్రసంగంలో వర్సిటీ సాధించిన ప్రగతిని వివరించారు. జాతీయ స్థాయిలో 4వ ర్యాంకు సాధించడం, ఐసీఏఆర్ గుర్తింపు పొడిగింపు వంటి విజయాలు విద్యా నాణ్యతకు నిదర్శనమన్నారు. ఆధునిక పరిశోధన ప్రాజెక్టులు ద్వారా విద్యార్థులకు అత్యుత్తమ వాతావరణం కల్పిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో విశ్వవిద్యాలయ ఉన్నతాధికారులు, అధ్యాపకులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## 'ప్రభుత్వ ఉద్యోగులు, టీచర్ల పిఆర్‌సిని నియమించాలి'

**విజయవాడ,మార్చి30,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులకు సంబంధించిన 12వ వేతన సవరణ సంఘం (పీఆర్‌సీ)ను నియమించాలని, ఐఆర్ 29 శాతం ప్రకటించాలని, పెండింగ్‌లో ఉన్న డిఎ తదితర బకాయిలను వెంటనే చెల్లించాలని యుటిఎఫ్ డిమాండ్ చేసింది. ఫెడరేషన్ సమావేశం విజయవాడలో ఆదివారం జరిగింది. ఈ నిర్ణయాలను అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎన్ వెంకటేశ్వర్లు, కెఎస్ఎస్ ప్రసాద్ ఒక ప్రకటన ద్వారా వెల్లడించారు. సమస్యల పరిష్కారం కోసం గతంలో రణభేరి 2.0 కార్యాచరణ నిర్వహించామని తెలిపారు. రణభేరి 3.0 పేరుతో ఈ నెల 24న అన్ని నియోజకవర్గ కేంద్రాల్లో వేల సంఖ్యలో ఉపాధ్యాయులు నిరాహార దీక్షలు నిర్వహించినా రాష్ట్ర ప్రభుత్వం నిరక్ష్య ధోరణితో ఉందని తెలిపారు. ఏప్రిల్ ఒకటిన అన్ని జిల్లా కేంద్రాల్లో జరగనున్న నిరాహార దీక్షల్లో ఉపాధ్యాయులు వేలాదిగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచేందుకు నిర్వహించే స్పెషల్ డ్రైవ్‌లో పాల్గొనాలని కోరారు. పాఠశాలల్లో అమలవుతున్న మధ్యాహ్న భోజన పథకంపై ప్రవచనకర్త గరికపాటి నరసింహారావు చేసిన అభ్యంతరకర వ్యాఖ్యలను సమావేశం ఖండించింది. ఈ సమావేశంలో ఫెడరేషన్ గౌరవ అధ్యక్షులు కె శ్రీనివాసరావు, సహాధ్యక్షులు కె సురేష్‌కుమార్, ఎఎన్ కుసుమకుమారి, కోశాధికారి రెడ్డి మోహనరావు, కార్యదర్శులు బి లక్ష్మిరాజా, ఎస్‌పి మనోహర్ కుమార్, ఎన్ మురళీ మోహన్, ఎన్ఎస్ నాయుడు, ఎన్ నవకోటేశ్వరరావు, కెఎ ఉమామహేశ్వరరావు, బి సుభాషిణి, జివి రమణ,శ్రీలక్ష్మి, ఎన్ రవి పాల్గొన్నారు.

## టిటిడి విద్యాసంస్థల్లో ఆధునిక విద్యాబోధనకు ప్రత్యేక చర్యలు :జెఇఒ డాక్టర్ శరత్



**తిరుమల,మార్చి 30ప్రభాతవార్తప్రతినిధి:** ధార్మికసంస్థ టిటిడి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న విద్యాసంస్థల్లో రానున్న విద్యా సంవత్సరం నుండి ఆధునికంగా, నాణ్యమైన విద్యాబోధన అందించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని టిటిడి జెఇఒ డాక్టర్ ఎ. శరత్ అధికారులకు సూచించారు. విద్యాసంస్థల్లో ఆధునిక పద్ధతుల్లో విద్యాబోధనతో పాటు అవసరమైన సౌకర్యాలు కల్పించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూచనలు చేశారన్నారు. తిరుపతిలోని ఎస్వీ ఆర్ట్స్ కళాశాలలో సోమవారం ఉదయం అధ్యాపకులతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా జెఇఒ మాట్లాడుతూ ఇందుకోసం టిటిడి పాలకమండలి 118 కోట్లను కేటాయించిందని చెప్పారు.పరీక్షల సమయంలో విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ ఇవ్వడం, బోధన విధానాలను మెరుగుపరచడం వంటి అంశాలపై ఇప్పటికే పైలెట్ ప్రాజెక్టుగా చర్యలు ప్రారంభించినట్లు తెలిపారు. వచ్చే విద్యా సంవత్సరం నుంచి విద్యార్థులకు పూర్తి స్థాయిలో డిజిటల్ క్లాసులు, మెరుగైన బోధన విధానాలు అమలు చేయనున్నట్లు చెప్పారు. అలాగే పరీక్షల సమయంలో పర్యవేక్షణ, విద్యార్థుల భద్రత, వసతి, భోజనం, పోటీ పరీక్షలకు శిక్షణ, ఉపాధి అవకాశాలకు సంబంధించిన కోర్సులు, వైద్య సదుపాయాలు వంటి అంశాలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. నూతన విద్యా విధానాలకు అనుగుణంగా టిటిడి విద్యాసంస్థల్లో మార్పులు తీసుకురావడానికి పలు సూచనలు చేసినట్లు తెలిపారు. ప్రభుత్వ నిబంధనలను అనుసరిస్తూ ఉపాధ్యాయుల పనితీరు, విద్యార్థుల ప్రతిభను మెరుగుపరచేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని చెప్పారు. అనంతరం విద్యార్థులకు నిర్వహిస్తున్న ప్రత్యేక తరగతులను జెఇఒ పరిశీలించి, విద్యార్థులు మరింత మెరుగ్గా అభ్యసించేందుకు అవసరమైన చార్ట్‌లు, బోధనా సాధనాలు సిద్ధం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్వీ ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్. వేణుగోపాల్ రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కిషన్, కామర్స్ శాఖాధిపతి డాక్టర్ మల్లికార్జున, తెలుగు శాఖాధిపతి డాక్టర్ ఎన్. బీమన్న, వార్డన్ డాక్టర్ ఎం. లోకనాథం, డిప్యూటీ వార్డెన్ వేంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఏప్రిల్‌లో తెలుగు ప్రజావేదికలో పాల్గొనే మంత్రులు, నేతల వివరాలు ప్రకటించిన టిడిపి

**విజయవాడ మార్చి 30 ప్రభాతవార్త ప్రతినిధి:** టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహిస్తున్న ప్రజావేదికలో ఏప్రిల్ రెండో తేదీ నుంచి పాల్గొనే మంత్రులు , నేతల వివరాలను ఆ పార్టీ మీడియాకు విడుదల చేసింది.ఆయా రోజుల్లో వీరు కార్యాలయంలోఅందుబాటులో ఉండి ప్రజల నుంచి వినతులు స్వీకరిస్తారు. ఏప్రిల్ 2 న మంత్రి పొంగూరు నారాయణ, ఎమ్మెల్సీ రాజశేఖర్ 4న మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి, ఏపీ భవన నిర్మాణ కార్మికుల సలహా కమిటీ ఛైర్మన్ రఘురామరాజు, 6న మంత్రి కొండపల్లి శ్రీనివాస్, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, 7న మంత్రి పయ్యావుల కేశవ్, పీలా గోవింద సత్యనారాయణ, 8న హోంమంత్రి వంగలపూడి అనిత, పర్యాటకాభివృద్ధి సంస్థ ఛైర్మన్ నూకసాని బాలాజీ 9న మంత్రి ఎన్ఎండీ ఫరూక్ మాదిగ ఫైనాన్స్ కార్పొరేషన్ ఛైర్మన్ ఉండవల్లి శ్రీదేవి, 11న డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి, ఎమ్మెల్సీ కావలని గ్రీష్మ, 13 న మంత్రి అనగాని సత్యప్రసాద్, ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ, 14న మంత్రి టీజీ భరత్ లిడ్‌క్యాప్ ఛైర్మన్ పిల్లి మాణిక్యరావు, 15న మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, బ్రాహ్మణ కార్పొరేషన్ ఛైర్మన్ బుచ్చి రాంప్రసాద్ 16 న మంత్రి గొట్టిపాటి రవికుమార్ , నేత సుజయకృష్ణ రంగారావు, 18న మంత్రి కొల్లు రవీంద్ర , మాజీ ఎమ్మెల్సీ పరుచూరి అశోక్‌బాబు, 20న మంత్రి నిమ్మల రామానాయుడు, ఎమ్మెల్సీ బీద రవిచంద్ర, 21న మంత్రి అచ్చెన్నాయుడు, వ్యవసాయ మిషన్ వైస్ ఛైర్మన్ జి.నరసింహయాదవ్, 23న ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామ్‌గోపాల్‌రెడ్డి, నేత రాజశేఖర్ 25న మంత్రి మండిపల్లి రాంప్రసాద్ ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ల నారాయణ, 27న మంత్రి వాసంశెట్టి సుభాష్, ఎమ్మెల్సీ బీటీ నాయుడు, 28న మంత్రి కొలుసు పార్థసారథి , నేత పీలా గోవిందసత్యనారాయణ, 29న గుమ్మిడి సంధ్యారాణి , గిరిజన కార్పొరేషన్ ఛైర్మన్ కిడారి శ్రావణ్, 30న మంత్రి నారాయణ, నేత బొడ్డు వెంకట రమణచౌదరి పాల్గొంటారు.

### కాకినాడ గేట్‌వే పోర్టు నిర్మాణ గడువు పెంపు..

**విజయవాడ మార్చి 30 ప్రభాతవార్త ప్రతినిధి:** కాకినాడ జిల్లా తొండంగి మండలం కోన గ్రామంలో నిర్మిస్తున్న కాకినాడ గేట్‌వే పోర్టు లిమిటెడ్ ప్రాజెక్టు నిర్మాణ గడువును 2028 సెప్టెంబరు 16 వరకు పొడిగించేందుకు అనుమతిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఒప్పందం ప్రకారం 2026 జులై 20 నాటికి పోర్టు నిర్మాణం పూర్తి కావాల్సి ఉంది. గడువును మరో 789 రోజులు పెంచాలని కోరుతున్నారు.

## ఎపిలో సెల్ఫ్ ఎన్యుమరేషన్‌కు ఏప్రిల్ 16 నుంచి 30 వరకు గడువు

**విజయవాడ,మార్చి30,ప్రభాతవార్తప్రతినిధి:** కేంద్రం నిర్దేశించిన జనగణనలో భాగంగా సెల్ఫ్ ఎన్యుమరేషన్‌కు ఏపీలో ఏప్రిల్ 16 నుంచి 30 వరకు గడువు విధించారు.ఇదే సందర్భంలో టీజీలో ఏప్రిల్ 26 నుంచి మే 10 వరకు గడువు విదించారు. అధికారులు ఆంధ్రప్రదేశ్‌లో మే 1 నుంచి మే 30 వరకు, తెలంగాణలో మే 11 నుంచి జూన్ 14 వరకు గృహగణన చేయనున్నారు.


**AMARAVATI GROWTH AND INFRASTRUCTURE CORPORATION LTD**
Project Office, Rayapudi, Amaravati, Guntur Dist., AP-522237.

**EMPLOYMENT NOTIFICATION No.5/2026, Dt. 30.03.2026**

Notification is hereby issued for engagement of services in AGICL, Amaravati on Deputation/ Contract basis. Online application is available in the AGICL & APCRDA websites in careers tab and can be submitted from **31.03.2026 to 14.04.2026.** For further details pls visit https://agicl.org & https://crda.ap.gov.in.

| S.No. | Name of the post | No's of Posts |
| --- | --- | --- |
| 1 | Chief Engineer (Electrical) | 1 |
| 2 | Superintending Engineer (Electrical) | 1 |
| 3 | Executive Engineer (Electrical) | 2 |
| 4 | Executive Engineer (Mechanical) | 1 |

Sd/- Managing Director, AGICL, Amaravati



గౌరవనీయ వాణిజ్య అప్పీలేట్ న్యాయస్థానం
చిరాంగ్, కాజల్‌గావ్ వద్ద
నిర్ణయించబడిన తేది: 06-04-2026
షోకాజ్‌కు నోటీసు
**Misc. (J) కేసు నం: 06 / 2026**
[Misc. అప్పీల్ నం. .........../2026 నుండి ఉత్పన్నమైనది]
[Misc. మధ్యవర్తిత్వ నం. 02/2020కి సంబంధించినది]
**పిటిషనర్-అప్పీలెంట్:-** ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్,
[బొంగైగావ్ రిఫైనరీ]
-Vs-
**ప్రతిపక్షం-ప్రతివాది:-** M/S ECI ఇంజనీరింగ్ & కన్‌స్ట్రక్షన్ కో. లిమిటెడ్.

వీరికి,
1. M/S ECI ఇంజనీరింగ్ & కన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్,
రిజిస్టర్డ్ కార్యాలయం: ప్లాట్ నం. A-12 & 13,
పంచవటి టౌన్‌షిప్, మణికొండ, రాజేంద్రనగర్
మండలం (R.R. జిల్లా), హైదరాబాద్, తెలంగాణ, పిన్-500089.
2. M/S ECI ఇంజనీరింగ్ & కన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్,
రిజిస్టర్డ్ కార్యాలయం: ప్లాట్ నం. 70, 3వ అంతస్తు,
అంశు కలర్స్, రోడ్ నం. 1, జూబ్లీ హిల్స్, హైదరాబాద్,
తెలంగాణ, పిన్-500033.

విషయం ఏమనగా, చిరాంగ్ కాజల్‌గావ్‌లోని వాణిజ్య న్యాయస్థానం-కం-సివిల్ న్యాయమూర్తి (సీనియర్ విభాగం) అయిన శ్రీమతి సయేదా సబీనా అఫ్జల్ జిన్నత్ గారు, Misc. మధ్యవర్తిత్వ నం. 02/2020లో తేది 04.06.2025న వెలువరించిన తీర్పు మరియు ఉత్తర్వులకు వ్యతిరేకంగా, పిటిషనర్-అప్పీలెంట్ ఈ అప్పీలును దాఖలు చేశారు. ఈ అప్పీలు దాఖలు చేయడంలో జరిగిన జాప్యాన్ని మన్నించవలసిందిగా కోరుతూ, పరిమితి చట్టంలోని సెక్షన్ 5తో కలిపి చదవాల్సిన ఆర్డర్ 41 రూల్ 3-A మరియు CPC లోని సెక్షన్ 151ల క్రింద ఒక పిటిషన్‌ను కూడా దీనితో పాటు దాఖలు చేసారు.

మీరు, వ్యతిరేక పక్షం... ప్రతివాదులైన మీరు, **06 ఏప్రిల్, 2026వ తేదీన ఉ.10.00 గం.లకు** ఈ కోర్టు ఎదుట స్వయంగా మరియు/లేదా మీరు నియమించిన న్యాయవాది/ప్లీడర్ ద్వారా హాజరు కావాలని, మరియు అప్పీలు దాఖలు చేయడంలో జరిగిన ఆలస్యాన్ని మన్నించమని కోరుతూ దాఖలు చేసిన పిటిషన్‌ను ఎందుకు అనుమతించకూడదో కారణాలు చూపుతూ, ఏవైనా ఉంటే మీ వ్రాతపూర్వక అభ్యంతరాన్ని సమర్పించాలని ఇందుమూలంగా ఆదేశించడమైనది.

పైన పేర్కొన్న రోజు మరియు సమయంలో మీ తరఫున మీరు గానీ/మీ ప్లీడర్/న్యాయవాది గానీ హాజరు కాకుండా, ఏవైనా ఉంటే మీ వ్రాతపూర్వక అభ్యంతరాన్ని సమర్పించని పక్షంలో, ఈ విషయం ఏకపక్షంగా విచారించబడి, మీ గైర్హాజరీలోనే నిర్ణయించబడుతుందని గమనించగలరు.

**నా స్వహస్త మరియు కోర్టు ముద్రతో, ఈ 17వ మార్చి, 2026 తేదీన ఇవ్వబడినది.**

న్యాయమూర్తి, వాణిజ్య అప్పీలేట్
కోర్టు-కమ్-జిల్లా న్యాయమూర్తి, చిరాంగ్
ఆదేశానుసారం
**ప్రధాన పరిపాలనా అధికారి**
జిల్లా & సెషన్స్ జడ్జి కార్యాలయం
చిరాంగ్, కాజల్‌గావ్



గౌరవనీయ వాణిజ్య అప్పీలేట్ న్యాయస్థానం
చిరాంగ్, కాజల్‌గావ్ వద్ద
నిర్ణయించబడిన తేది: 06-04-2026
షోకాజ్‌కు నోటీసు
**Misc. (J) కేసు నం: 05 / 2026**
[Misc. అప్పీల్ నం. .........../2026 నుండి ఉత్పన్నమైనది]
[Misc. మధ్యవర్తిత్వ సంఖ్య 01/2020కి సంబంధించినది]
**పిటిషనర్-అప్పీలెంట్:-** ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్,
[బొంగైగావ్ రిఫైనరీ]
-Vs-
**ప్రతిపక్షం-ప్రతివాది:-** M/S ECI ఇంజనీరింగ్ & కన్‌స్ట్రక్షన్ కో. లిమిటెడ్.

వీరికి,
1. M/S ECI ఇంజనీరింగ్ & కన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్,
రిజిస్టర్డ్ కార్యాలయం: ప్లాట్ నం. A-12 & 13,
పంచవటి టౌన్‌షిప్, మణికొండ, రాజేంద్రనగర్
మండలం (R.R. జిల్లా), హైదరాబాద్, తెలంగాణ, పిన్-500089.
2. M/S ECI ఇంజనీరింగ్ & కన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్,
రిజిస్టర్డ్ కార్యాలయం: ప్లాట్ నం. 70, 3వ అంతస్తు,
అంశు కలర్స్, రోడ్ నం. 1, జూబ్లీ హిల్స్, హైదరాబాద్,
తెలంగాణ, పిన్-500033.

విషయం ఏమనగా, Misc. మధ్యవర్తిత్వ నం 01/2020లో, శ్రీమతి సయేదా సబీనా అఫ్జల్ జిన్నత్, గౌరవ న్యాయమూర్తి, వాణిజ్య న్యాయస్థానం-కమ్-సివిల్ న్యాయమూర్తి (సీనియర్ డివిజన్), చిరాంగ్ కాజల్‌గావ్ వారిచే తేది 04.06.2025న వెలువరించబడి (సవరణలు మరియు దిద్దుబాట్ల అనంతరం తేది 02.07.2025న తుది తీర్పుగా ప్రకటించబడిన) తీర్పు మరియు ఉత్తర్వులకు వ్యతిరేకంగా పిటిషనర్-అప్పీలెంట్ ఒక అప్పీల్‌ను దాఖలు చేశారు.

ఈ అప్పీల్ దాఖలు చేయడంలో జరిగిన జాప్యాన్ని మన్నించమని కోరుతూ, పరిమితి చట్టంలోని సెక్షన్ 5తో కలిపి చదవాల్సిన సివిల్ ప్రొసీజర్ కోడ్‌లోని సెక్షన్ 151 మరియు ఆర్డర్ 41 రూల్ 3-A కింద ఒక పిటిషన్‌ను కూడా దీనితో పాటు దాఖలు చేశారు.

మీరు, వ్యతిరేక పక్షం... ప్రతివాదులైన మీరు, **06 ఏప్రిల్, 2026వ తేదీన ఉ.10.00 గం.లకు** ఈ కోర్టు ఎదుట స్వయంగా మరియు/లేదా మీరు నియమించిన న్యాయవాది/ప్లీడర్ ద్వారా హాజరు కావాలని, మరియు అప్పీలు దాఖలు చేయడంలో జరిగిన ఆలస్యాన్ని మన్నించమని కోరుతూ దాఖలు చేసిన పిటిషన్‌ను ఎందుకు అనుమతించకూడదో కారణాలు చూపుతూ, ఏవైనా ఉంటే మీ వ్రాతపూర్వక అభ్యంతరాన్ని సమర్పించాలని ఇందుమూలంగా ఆదేశించడమైనది.

పైన పేర్కొన్న రోజు మరియు సమయంలో మీ తరఫున మీరు గానీ/మీ ప్లీడర్/న్యాయవాది గానీ హాజరు కాకుండా, ఏవైనా ఉంటే మీ వ్రాతపూర్వక అభ్యంతరాన్ని సమర్పించని పక్షంలో, ఈ విషయం ఏకపక్షంగా విచారించబడి, మీ గైర్హాజరీలోనే నిర్ణయించబడుతుందని గమనించగలరు.

**నా స్వహస్త మరియు కోర్టు ముద్రతో, ఈ 17వ మార్చి, 2026 తేదీన ఇవ్వబడినది.**

న్యాయమూర్తి, వాణిజ్య అప్పీలేట్
కోర్టు-కమ్-జిల్లా న్యాయమూర్తి, చిరాంగ్
ఆదేశానుసారం
**ప్రధాన పరిపాలనా అధికారి**
జిల్లా & సెషన్స్ జడ్జి కార్యాలయం
చిరాంగ్, కాజల్‌గావ్

# ప్రజల సంతృప్తే ప్రభుత్వ లక్ష్యం

● శాఖల మధ్య సమన్వయం ఉండాలి... గ్యాస్ సరఫరా పర్యవేక్షణకు కలెక్టరేట్‌లో ప్రత్యేక సెల్

● సారిక వద్ద పది ఎకరాల్లో జిల్లా జైలు నిర్మాణం : జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి వంగలపూడి అనిత

● అర్హులందరికీ ఇళ్లు మంజూరు చేస్తాం: రాష్ట్ర ఎంఎస్‌ఎంఈ శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్



విజయనగరం, మార్చి 30 ప్రభాతవార్త : ప్రభుత్వ శాఖల మధ్య పూర్తిస్థాయిలో సమన్వయం ఉన్నప్పుడే ప్రభుత్వ కార్యక్రమాలు విజయవంతం అవుతాయని రాష్ట్ర హోం మంత్రి, జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి వంగలపూడి అనిత అన్నారు. ప్రజలు పూర్తిస్థాయిలో సంతృప్తి చెందే విధంగా పరిపాలన అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ఆమె స్పష్టం చేశారు. అన్ని శాఖలు పరస్పరం సమన్వయంతో వ్యవహరించాలని ఆమె ఆదేశించారు. మంత్రి అనిత అధ్యక్షతన కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన జిల్లా సమీక్షా సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఈ వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని త్రాగునీరు, పారిశుధ్యం, అగ్నిప్రమాదాల నివారణ, ఉద్యాన సాగు, గ్యాస్ సరఫరా, సాగునీరు తదితర కీలక అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి అనిత మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో పాటు సంపద సృష్టి కూడా ముఖ్యమని పేర్కొన్నారు. జిల్లాలో గ్యాస్ కొరత లేదని మంత్రి అనిత స్పష్టం చేశారు. గృహవసర సిలెండర్ల సరఫరాలో ఎటువంటి సమస్య లేదని, ఎప్పటిలాగే సరఫరా జరుగుతుందని చెప్పారు. అయితే ముందు జాగ్రత్త చర్యగా ఎక్కువ మంది ఒకేసారి బుకింగ్ చేపడుతున్నారని అన్నారు. గ్యాస్ సరఫరాపై ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, పర్యవేక్షణకు కలెక్టరేట్‌లో ప్రత్యేక సెల్‌ను ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. ఇప్పటికే సెల్ నెం.80744 00947 నంబరుతో కంట్రోల్ రూమ్ ఏర్పాటయ్యిందని తెలిపారు. జిల్లా జైలు నిర్మాణానికి సారిక వద్ద పదెకరాల వరకు స్థలాన్ని గుర్తించడం జరిగిందని, దీని ఇప్పటికే సుమారు రూ.14 కోట్లు మంజూరయ్యాయని తెలిపారు. అనంతరం పాత్రికేయుల సమావేశంలో డిఆర్‌సి వివరాలను మంత్రి తెలియజేశారు. జిల్లాకు వివిధ శాఖల ద్వారా సుమారు రూ.3000 కోట్లు నిధులు మంజూరయ్యాయని, వాటిని సద్వినియోగం చేసుకొనేందుకు బడ్జెట్ అవుట్‌రీచ్ కార్యక్రమాన్ని నిర్వహించామని తెలిపారు. త్వరలో నెల్లిమర్ల పిహెచ్‌సిని ప్రారంభిస్తామని చెప్పారు. జిల్లాలో సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేసేందుకు కృషి చేస్తున్నామన్నారు. అర్హులైన పేదలకు ఇళ్లు మంజూరు చేసేందుకు సుమారు రూ.118 కోట్లతో భూసేకరణకు ప్రతిపాదించామన్నారు. రైతుల అంగీకారం లేకుండా భూసేకరణ చేపట్టేది లేదని స్పష్టం చేశారు.

రాష్ట్ర ఎంఎస్‌ఎంఈ, సెర్ప్, ఎన్నారై సాధికారత సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ సమావేశంలో మాట్లాడుతూ, అర్హత ఉన్నవారందరికీ ఇళ్లు కేటాయించేందుకు ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని స్పష్టం చేశారు. దీనికోసం లబ్దిదారులను ఎంపిక చేయడం జరుగుతోందని తెలిపారు. ఇప్పటికే ఎంతమందికి లేఅవుట్లలో ఉన్న మౌలిక సదుపాయాలు, సమస్యలు, ఎంతమందికి ఇళ్లు ఇచ్చారు, స్థలాలు లేకుండా పట్టాలు మాత్రమే కలిగినవారు ఎంత మంది తదితర సమగ్ర వివరాలతో నివేదిక అందజేయాలని గృహనిర్మాణశాఖ అధికారులను ఆదేశించారు. భోగాపురం విమానాశ్రయానికి సంబంధించి పరిహారం చెల్లింపు సమస్య త్వరలో పరిష్కారం అవుతుందని చెప్పారు. జిల్లా కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి మాట్లాడుతూ, వివిధ శాఖాపరమైన అంశాలను మంత్రులకు వివరించారు.

## కెజిబివిలో మౌలిక సదుపాయాల కల్పనలో

# ఎపి ప్రభుత్వ పనితీరు భేష్



● 528 కస్తూర్బా విద్యాలయాలలో 1.16 లక్షల మంది విద్యార్థినులకు ప్రవేశ అవకాశం

● లోక్‌సభలో ఎంపి కేశినేని అడిగిన ప్రశ్నకు కేంద్ర మంత్రి జయంత్ చౌదరి సమాధానం

విజయవాడ, మార్చి 30 ప్రభాతవార్త ప్రతినిధి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 528 కస్తూర్బా విద్యాలయాల్లో అడ్మిషన్లకు అవకాశం ఉన్నట్లు కేంద్ర విద్యాశాఖ సహాయ మంత్రి జయంత్ చౌదరి తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మొత్తం 587 విద్యాలయాలు మంజూరు కాగా, ప్రస్తుతం 528 పాఠశాలలు పూర్తిస్థాయిలో అందుబాటులోకి వచ్చాయని వివరించారు. ఆయా విద్యాలయాల ద్వారా 1.16 లక్షల మంది విద్యార్థినిలకు ప్రవేశం కలగనుందని మంత్రి చెప్పారు. విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) లోక్‌సభలో కస్తూర్బా పాఠశాలల మంజూరు, మంజూరైన విద్యాలయాల్లో ఎన్ని అందుబాటులోకి వచ్చాయి? విద్యార్థినిలకు ప్రవేశాలు, తదితర వివరాలు కోరుతూ అడిగిన ప్రశ్నకు మంత్రి జయంత్ చౌదరి సమాధానం ఇచ్చారు. రాష్ట్రంలోని వెనుకబడిన ప్రాంతాల బాలికలకు నాణ్యమైన విద్యను అందించే లక్ష్యంతో ఏర్పాటు చేసిన కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాల (కెజిబివి) పనితీరుపై ఎంపి కేశినేని చిన్ని ప్రశ్నకు కేంద్ర ప్రభుత్వం కీలక వివరాలను వెల్లడించింది. గత ఐదేళ్లలో ఆంధ్రప్రదేశ్‌లోని కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాల కోసం కేంద్రం భారీగా నిధులను మంజూరు చేసినట్లు వివరించారు. 2021-22లో రూ.329.80 కోట్లు కేటాయించగా, 2023-24లో రికార్డు స్థాయిలో రూ.749.97 కోట్లు కేటాయించినట్లు మంత్రి తెలిపారు. 2025-26 ఆర్థిక సంవత్సరానికి గానూ రూ.464.10 కోట్ల (46,410.07 లక్షలు) నిధులను ఆమోదించినట్లు వివరించారు. ఈ నిధులను సమగ్ర శిక్ష పథకం కింద విడుదల చేస్తున్నట్లు స్పష్టం చేశారు. రాష్ట్రంలోని 21 జిల్లాల్లో విస్తరించి ఉన్న ఈ విద్యాలయాల్లో మొత్తం 1,16,160 మంది విద్యార్థినులకు ప్రవేశం కల్పించే సామర్థ్యం ఉందని మంత్రి తన సమాధానంలో పేర్కొన్నారు. అనంతపురం జిల్లాలో గరిష్టంగా 51 పాఠశాలలు మంజూరు కాగా 48 అందుబాటులో ఉన్నాయన్నారు. నంద్యాల జిల్లాలో 47 మంజూరు కాగా 46 పని చేస్తున్నాయని, విజయనగరం జిల్లాలో 46 మంజూరు అయితే 43 పనిచేస్తున్నట్లు వివరించారు. శ్రీ సత్యసాయి జిల్లాలో 46 మంజూరు కాగా 43 పాఠశాలలు నడుస్తున్నాయన్నారు. కర్నూలు జిల్లాలో మంజూరైన 42 పాఠశాలలు అన్నీ ప్రస్తుతం అందుబాటులో ఉన్నట్లు కేంద్ర విద్యాశాఖ సహాయ మంత్రి తెలిపారు.

బాలికల విద్యను ప్రోత్సహించేందుకు కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాలలో మౌలిక సదుపాయాల కల్పన విషయంలో రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను కేంద్ర ప్రభుత్వ పరంగా మంత్రి జయంత్ చౌదరి అభినందించారు. విద్యాలయాల్లో విద్యుదీకరణ, స్మార్ట్ క్లాస్‌రూమ్‌లు, అదనపు తరగతి గదులు, ఐసిటి ల్యాబ్‌లు, స్మార్ట్ క్లాస్‌రూమ్‌లు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధతో ఏర్పాటు చేస్తుండటం అభినందనీయమన్నారు. ప్రస్తుతం ఎపిలోని అన్ని కస్తూర్బా విద్యాలయాలు శాశ్వత భవనాల్లోనే నడుస్తున్నాయని, ఇది విద్యార్థినుల భద్రతకు భరోసానిచ్చే అంశం అన్నారు. దశలవారీగా 68 తరగతుల స్థాయి నుంచి 12వ తరగతి వరకు (ఇంటర్మీడియట్) కస్తూర్బా పాఠశాలలను అప్‌గ్రేడ్ చేయడం జరుగుతుందని, ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లల (పిహెచ్‌సి) కోసం అన్ని పాఠశాలల్లో ర్యాంపులు, ప్రత్యేక మరుగుదొడ్ల సౌకర్యం కల్పించడం వంటి సౌకర్యాలు కల్పిస్తుండటం అభినందనీయమన్నారు. కెజిబివిలలో సౌకర్యాల కల్పన కోసం రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే యాన్యువల్ వర్క్ ప్లాన్ ఆధారంగా ప్రాజెక్ట్ అప్రూవల్ బోర్డు (పిఎబి) నిధులను కేటాయిస్తుందని, క్షేత్రస్థాయిలో పనులను నిరంతరం పర్యవేక్షిస్తున్నామని మంత్రి తెలిపారు. ఈ పాఠశాలల్లో ఖాళీగా ఉన్న బోధన, బోధనేతర సిబ్బంది నియామకాల ద్వారా విద్యార్థి ఉపాధ్యాయ నిష్పత్తిని కాపాడుతున్నట్లు వివరించారు.



## గుడిమల్లం పరశురామేశ్వరాలయంలో ధ్వజస్తంభం

ఏర్పేడు, మార్చి 30 ప్రభాతవార్త: శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని ఏర్పేడు మండలం గుడిమల్లంలో వెలసిన ఆనందవల్లి సమేత పరశురామేశ్వరాలయంలో సోమవారం భక్తిశ్రద్ధలతో ధ్వజస్తంభం ప్రతిష్ట జరిగింది. ఈ ధ్వజస్తంభం దాతలుగా ఎమ్మెల్సీ బీద రవీంద్రజ్యోతి కాగా ముఖ్యఅతిథిగా స్థానిక శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ, శ్రీకాళహస్తి నియోజకవర్గం శైవాలయాలకు నిలయంగా ఉందని అందులో శ్రీకాళహస్తితో పాటు గుడిమల్లంలోని పరశురామేశ్వరాలయం, బొక్కసం పాళెంలోని మరో శైవాలయం, బత్తినయ్య కోనలాంటి ప్రసిద్ది చెందిన ఆలయాలు ఉన్నాయన్నారు. గుడిమల్లం ఆలయం ప్రాశస్త్యంను ముఖ్యమంత్రి, మంత్రి లోకేష్ దృష్టికి తెచ్చామన్నారు. అలాగే శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా చేసి అభివృద్ధి పరచాలనే దిశగా ప్రణాళికలు రూపొందించినట్లు వివరించారు.

## మహిళలు, పిల్లల భద్రతకు

# అధిక ప్రాధాన్యం

● హోంమంత్రి అనిత స్పష్టీకరణ ● విజయనగరం సబ్ జైలు, రూరల్ పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ

● ఖైదీలతో ముఖాముఖీ, సదుపాయాలపై వాకబు

● పోలీస్ స్టేషన్‌లోని రికార్డుల పరిశీలన



విజయనగరం, మార్చి 30 ప్రభాతవార్త: విజయనగరం జిల్లా పర్యటనలో భాగంగా హోం మంత్రి అనిత స్థానిక సబ్ జైలు, రూరల్ పోలీస్ స్టేషన్లను ఆకస్మికంగా తనిఖీ చేశారు. జైలులో రికార్డులను పరిశీలించి, ఖైదీలతో నేరుగా మాట్లాడి వారికి అందుతున్న భోజన సదుపాయాలను మంత్రి అనిత స్వయంగా అడిగి తెలుసుకున్నారు. అనంతరం విజయనగరం రూరల్ పోలీసు స్టేషన్‌ను రాష్ట్ర హోంశాఖ మంత్రి వంగలపూడి అనిత సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేసి, స్టేషన్ పరిసరాలను, స్టేషనులోని రికార్డులను పరిశీలించారు. అనంతరం స్టేషనులో సిబ్బంది వివరాలను, స్టేషనులో జరుగుతున్న క్రైమ్ వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో శక్తి టీంలు ప్రతి స్కూలు, కాలేజీలను సందర్శించి మహిళల, పిల్లల భద్రత, శక్తి యాప్ పట్ల అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని, మహిళలు, పిల్లల భద్రతకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని పోలీసు అధికారులను ఆదేశించారు. పోలీసు స్టేషన్ పరిసరాలలో వివిధ కేసులలో సీజ్ చేసిన వాహనాలను పరిశీలించి జిల్లా కేంద్రంలో ఒక ప్రదేశంను గుర్తించి అక్కడకు తరలించాలని, తద్వారా పోలీసు స్టేషనులో ఖాళి స్థలం ఉంటుందని, దానిని వేరే అవసరాలకు వినియోగించుకోవచ్చునని పోలీసు అధికారులకు సూచించారు. పోలీసు స్టేషనులో జరుగుతున్న క్రైమ్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్ పరిసరాలను ఎల్లప్పుడు శుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. పోలీస్ స్టేషన్‌లో ఉండే రికార్డులను పరిశీలించి పోలీసు అధికారులకు కొన్ని సూచనలు చేసారు. అనంతరం సిసి కెమెరాల పనితీరును పరిశీలించారు. శాంతిభద్రతల పరిరక్షణలో జవాబుదారీతనం పెంచడమే లక్ష్యంగా అధికారులకు పలు సూచనలు జారీ చేశారు. ఈ ఆకస్మిక తనిఖీల్లో జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్, ఎమ్మెల్యే అదితి గజపతిరాజు, డీఎస్పీ ఆర్.గోవిందరావు, ఎస్బీ సిఐ ఎ.వి.లీలారావు, 1వ పట్టణ సిఐ చౌదరి, ఎస్ఐ అశోక్ కుమార్, ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## తిరుపతిలో 25 కాంట్రాక్ట్ క్యారేజీ బస్సులపై కేసులు నమోదు

రెండు బస్సులు స్వాధీనం: ఆర్టీఓ మురళీమోహన్



తిరుపతి (రవాణ), మార్చి 30 ప్రభాతవార్త: తిరుపతి జిల్లా రవాణా శాఖ అధికారి కార్యాలయంలో సోమవారం కాంట్రాక్ట్ క్యారేజీ బస్సుల ట్రావెల్స్ ప్రతినిధులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. రాష్ట్రంలో ఇటీవల కాంట్రాక్ట్ క్యారేజీ బస్సుల ప్రమాదాల సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో, ప్రయాణికుల భద్రతను అత్యంత ప్రాధాన్యతగా తీసుకోవాలని ఈ సమావేశంలో సూచించారు. వాహనాల సాంకేతిక పరిస్థితి, డ్రైవర్ల నైపుణ్యం, భద్రతా ప్రమాణాల పాటింపు విషయంలో ఎలాంటి రాజీ ఉండకూడదని అధికారులు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ట్రావెల్స్ యాజమాన్యాలకు పలు ముఖ్య సూచనలు చేశారు. తిరుపతి జిల్లా రవాణా శాఖ అధికారి కొర్రపాటి మురళీమోహన్ మాట్లాడుతూ వాహనాలు తప్పనిసరిగా చెల్లుబాటు అయ్యే ఫిట్‌నెస్ సర్టిఫికెట్ కలిగి ఉండాలని, ఫైర్ ఎక్స్‌టింగ్విషర్లు సక్రమంగా పనిచేసే స్థితిలో ఎల్లప్పుడూ ఉండేలా చూడాలని సూచించారు. సీనియర్ మోటార్ వాహనాల తనిఖీ అధికారి వనం వెంకట సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ, స్లీపర్ బస్సుల్లో బెర్త్ ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని, ఎమర్జెన్సీ ఎగ్జిట్‌లు బస్సులో ఏ ప్రాంతాల్లో ఉన్నాయో ప్రయాణికులకు ప్రయాణం ప్రారంభానికి ముందు స్పష్టంగా తెలియజేయాలని సూచించారు. ఎంవిఐలు చంద్రశేఖర్, అతికా నాజ్, స్వర్ణలత, పరిపాలన అధికారులు విజయ్ కుమార్, విజయ ప్రశాంతి, యువకిశోర్ ట్రావెల్స్ ప్రతినిధులు పాల్గొన్నారు. రెండు రోజుల్లో మోటార్ వాహన నియమ నిబంధనలను ఉల్లంఘించిన 25 వాహనాలపై కేసులు నమోదు చేసి, సుమారు రూ.5 లక్షల అపరాధ రుసుము వసూలు చేశారు.



## నవనీత కృష్ణుడిగా అలరించిన ఒంటిమిట్ట రామయ్య

ఒంటిమిట్ట, మార్చి 30 ప్రభాతవార్త: ఒంటిమిట్టలోని శ్రీ కోదండరామస్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా నాలుగో రోజు సోమవారం ఉదయం స్వామివారు నవనీత కృష్ణాలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం 7.30 గంటల నుండి స్వామివారి ఊరేగింపు వైభవంగా జరిగింది. కేరళ డ్రమ్స్, భక్తజన బృందాల చెక్కభజనలు, కోలాటాలతో స్వామివారిని కీర్తిస్తూ మంగళవాయిద్యాల నడుమ ఊరేగింపు కోలాహలంగా సాగింది. మార్గమంతా భక్తులు కర్పూరహారతులు సమర్పిస్తూ స్వామివారిని భక్తిశ్రద్ధలతో దర్శించుకున్నారు. పురాణాల ప్రకారం బాలకృష్ణుడు వెన్నదొంగగా ప్రసిద్ధి. యశోదమ్మ ఇంట్లోనే కాక రేపల్లెలోని ప్రతి ఇంటికి వెళ్లి వెన్నను ఆరగించేవాడని కథలు చెబుతాయి. ఈ బాలకృష్ణుడి లీలలను స్మరింపజేస్తూ రాములవారు వెన్నకుండతో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ ఇఓ ప్రశాంతి, సూపరింటెండెంట్ హనుమంతయ్య, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ నవీన్‌తో పాటు విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# వ్యవసాయ విద్యుత్ సర్వీసుల మంజూరు ఫస్ట్

● ఎస్‌పిడిసిఎల్ సిఎండి శివశంకర్ లోతేటి



తిరుపతి, మార్చి 30 ప్రభాతవార్త ప్రతినిధి: ఎస్‌పిడిసిఎల్ తిరుపతి కార్పొరేట్ సంస్థ పరిధిలో వ్యవసాయ విద్యుత్ సర్వీసులను మంజూరు చేసేందుకు ప్రాధాన్యతనిస్తున్నామని ఆ సంస్థ సిఎండి శివశంకర్ లోతేటి తెలిపారు. ఎస్‌పిడిసిఎల్ కార్పొరేట్ ఆఫీసులో సోమవారం ఉదయం డయల్ యువర్ సిఎండి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు వినియోగదారులు మాట్లాడుతూ వ్యవసాయ విద్యుత్ సర్వీసుల మంజూరులో చోటుచేసుకుంటున్న జాప్యాన్ని సిఎండి దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా సిఎండి శివశంకర్ మాట్లాడుతూ వ్యవసాయ విద్యుత్ సర్వీసుల మంజూరుకు సంబంధించిన సమాచారాన్ని సంబంధిత సెక్షన్ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రైతులకు ఫోన్ చేసి స్పష్టంగా తెలియజేయాలని సూచించారు. సర్వీసుల మంజూరులో నిబంధనలను అతిక్రమిస్తే సంబంధిత అధికారులు సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆయా సెక్షన్ల వారీగా వ్యవసాయ విద్యుత్ సర్వీసు దరఖాస్తుల సీనియారిటీ లిస్టును నోటీసు బోర్డులో ప్రదర్శించాలన్నారు. అదేవిధంగా ఇంటి స్థలాలు, పొలాల్లో విద్యుత్ లైన్లు, స్తంభాల ఏర్పాటు సందర్భంలో భూ యజమానులకు ముందస్తు సమాచారం అందించాలని సూచించారు. కాగా సోమవారం నిర్వహించిన డయల్ యువర్ ఎపి ఎస్‌పిడిసిఎల్ సిఎండి కార్యక్రమం ద్వారా 56 మంది వినియోగదారులు విద్యుత్ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ఈ కార్యక్రమం ద్వారా నమోదయ్యే సమస్యలను పరిష్కరించేందుకు సంబంధిత అధికారులు, సిబ్బంది ప్రాధాన్యతనివ్వాలని ఆదేశించారు. ఈ కార్యక్రమం ద్వారానే కాకుండా వినియోగదారులు విద్యుత్ శాఖ టోల్ ఫ్రీ నంబర్లు: 1912, 1800 425 155333కు కాల్ చేయడం, వాట్సాప్ నంబరు: 91333 31912కు చాట్ చేయడం ద్వారా విద్యుత్ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చి, పరిష్కరించుకోవచ్చుని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్ (ప్రాజెక్ట్స్ ఐటి) పి.అయూబ్ ఖాన్, డైరెక్టర్ (టెక్నికల్ హెచ్‌ఆర్‌డి) కె.గురవయ్య, డైరెక్టర్/ ఫైనాన్స్ (ఎఫ్‌ఎసి) కె.రామమోహన్ రావు, చీఫ్ జనరల్ మేనేజర్లు జె.రమణాదేవి, కె.ఆదిశేషయ్య, యం.మురళీ కుమార్, యం.కృష్ణారెడ్డి, సిహెచ్ రామచంద్రరావు, కె.సంపత్ కుమార్, జనరల్ మేనేజర్లు సురేంద్రరావు, విజయన్, చక్రపాణి, భాస్కర్‌రెడ్డి, శ్రీనివాసులు, పిఆర్ఒ తోట మధుసూదన తదితరులు పాల్గొన్నారు.


## నందిపాడులో ఉరివేసుకొని ఒకరి ఆత్మహత్య



దుత్తలూరు (నెల్లూరు), మార్చి 30 ప్రభాతవార్త: ప్యానుకు ఉరివేసుకొని వ్యక్తి ఆత్మహత్య చేసుకొన్న సంఘటన సోమవారం మండలంలోని నందిపాడు ఎస్‌సి కాలనీలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు నందిపాడు ఎస్‌సి కాలనీకి చెందిన ఒక్కా ప్రసాద్ (32) తన బావమరిది కోసిన పోగు మధు పెళ్ళి శుభకార్యానికి వైఎస్ఆర్ జిల్లా కాజీపేటకు ఆదివారం వెళ్ళి తిరిగి అర్ధరాత్రికి కాలనీకి చేరాడు. ముందు తన ఇంటికి వెళ్లి అనంతరం సోమవారం తెల్లవారుజామున తన భార్య అదే కాలనీలో పుట్టింట్లో ఉండడంతో అక్కడికి వెళ్ళాడు. కాసేపటికి ఏమైందో ఏమో కానీ తలుపులు వేసుకొని లోపల గడియ పెట్టుకొని ప్యానుకు ఉరి వేసుకున్నాడు. కుటుంబ సభ్యులు ఎంతసేపు తలుపులు తట్టిన తీయక పోవడంతో అనుమానపం వచ్చి ఇంటి వెంటి లేటర్ నుండి తొంగి చూడగా ప్యాన్‌కు ఉరేసుకున్నాడు. వెంటనే తలుపులు బద్దలు కొట్టి ప్రసాద్‌ను కిందికి దించారు. స్దానిక పోలీసులకు సమాచారం అందించడంతో ఎస్ఐ ఆదిలక్ష్మి సిబ్బందితో కలిసి సంఘటనా స్దలానికి చేరుకొని మృతదేహాన్ని ఉదయగిరి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. కుటుంబ కలహాలతోనే ప్రసాద్ ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసులు భావిస్తున్నారు. ప్రసాద్ మృతితో కాలనీలో విషాద చాయలు అలముకున్నాయి. కాగా మృతునికి భార్య ముగ్గురు పిల్లలు ఉన్నారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# పి4తో పేదరిక నిర్మూలన

● స్వర్ణాంధ్ర విజన్ 2047 లక్ష్యం ● ఆత్మకూరులో మంత్రి 'ఆనం' సమీక్ష



ఆత్మకూరు, (నెల్లూరు), మార్చి 30, ప్రభాతవార్త: ఆత్మకూరు మున్సిపల్ కార్యాలయంలో పి4 కార్యక్రమం, నియోజకవర్గ ప్రగతిపై రాష్ట్ర దేవాదాయ-ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి సోమవారం ఆయా శాఖల అధికారులతో రాష్ట్ర ప్రభుత్వం 2026-27 సంవత్సరానికి కేటాయించిన బడ్జెట్‌పై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వర్ణాంధ్ర విజన్ 2047 లక్ష్యంతో పేదరిక నిర్మూలన దిశగా గత ఏడాది పి4 కార్యక్రమాన్ని కూటమి ప్రభుత్వం ప్రారంభించిందని, ప్రజలకు, పారిశ్రామిక వేత్తలు, ఎన్ఆర్ఐల సహకారంతో రాష్ట్రంలో పేదరికం నిర్మూలన దిశగా పి4 కార్యక్రమం కొనసాగుతుందని, పి4 కార్యక్రమంలో భాగంగా వివిధ శాఖల అధికారులతో సమన్వయం పెంచాలని, అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలని, ప్రజలకు తక్షణ ఫలితాలు అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. సామాజిక వెనుకుబాటు ఉండకూడదని అంబేద్కర్ ఆశయ సాధన లక్ష్యంగా పి4 అమలు చేస్తున్నామన్నారు. ప్రతి శాఖ తమ లక్ష్యాలను స్పష్టంగా నిర్దేశించి సమయపాలనతో పనిచేయాలన్నారు. పెండింగ్ పనులపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు. పి4 ద్వారా గ్రామ, పట్టణ స్థాయిలో సమగ్ర అభివృద్ధి సాధించాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి పి4ను సమర్థవంతంగా వినియోగించాలన్నారు. శాఖల మధ్య సమన్వయం ద్వారా అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని, పి4 ద్వారా పనుల ప్రణాళిక, అమలు, ఫలితాలపై ముందస్తు సమీక్ష అవసరమన్నారు. పనుల ప్రారంభానికి ముందే స్పష్టమైన లక్ష్యాలు, టైమ్‌లైన్ సిద్ధం చేయాలన్నారు. అభివృద్ధి పనుల్లో ఆలస్యం లేకుండా ముందస్తు ప్రణాళిక కీలకమన్నారు. ప్రభుత్వ ప్రతిష్టాత్మక కార్యక్రమాలను ప్రజలకు చేరవేసే బాధ్యత అధికారులదేనని మంత్రి ఆనం రామానారాయణరెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.



# కొడవలూరులో జంట హత్యలు

● ప్రేమ వ్యవహారమే కారణమా..?

● ఘటనాస్థలాన్ని పరిశీలించిన ఎస్పీ

కొడవలూరు (నెల్లూరు), మార్చి 30 ప్రభాతవార్త: నెల్లూరు జిల్లా కొడవలూరు మండలం గండవరం పరిధిలో సోమవారం తెల్లవారుజామున జరిగిన జంట హత్యలు స్థానికంగా తీవ్ర కలకలం రేపాయి. గండవరం - పెద్దపుత్తేడు గ్రామాల మధ్య రహదారిపై ఇద్దరు యువకులు దారుణంగా హత్య చేయబడి కనిపించడం ఆందోళనకు గురిచేసింది. ప్రయాణికులు మృతదేహాలను గమనించి వెంటనే కొడవలూరు పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న సీఐ దుర్గాప్రసాద్ తన బృందంతో ఘటనాస్థలానికి చేరుకుని దర్యాప్తు ప్రారంభించారు. మృతుల గుర్తింపు: పోలీసుల వివరాల ప్రకారం, మృతులు దగదర్తి మండలం పెద్దపుత్తేడు గ్రామానికి చెందిన వెంకటేష్ (29), సంఘం మండలం వెంగారెడ్డిపాలెం గ్రామానికి చెందిన బాల వెంకయ్య (28)గా గుర్తించారు. ఇద్దరిపై ఇనుప రాడ్లు లేదా పదునైన ఆయుధాలతో దాడి చేసినట్లు గాయాల ఆధారంగా తెలుస్తోంది.

ఈ జంట హత్యల వెనుక అక్రమ సంబంధాలు లేదా పాత కక్షలు కారణమై ఉండొచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు. మృతుడు వెంకటేష్‌కు వివాహితతో సంబంధం ఉన్నట్లు కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. ఇదే ఈ ఘటనకు దారితీసి ఉండొచ్చని భావిస్తున్నారు.

దర్యాప్తు షురూ: ఘటనాస్థలానికి క్లూస్ టీమ్ చేరుకుని ఆధారాలు సేకరించింది. నెల్లూరు ఎస్పీ డాక్టర్ అజిత వేజెండ్ల, ఏఎస్పీ సౌజన్య, రూరల్ డీఎస్పీ ఘట్టమనేని శ్రీనివాసరావు సంఘటన స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ, హత్యలకు గల అసలు కారణాలను అన్ని కోణాల్లో పరిశీలిస్తున్నాం. త్వరలోనే నిజాలు వెలుగులోకి తీసుకువస్తాం" అని తెలిపారు. మృతులు గడ్డి మిషన్ ట్రాక్టర్‌కు డీజిల్ నింపేందుకు గండవరం సబ్స్టేషన్ పరిధిలో ఉన్న పెట్రోల్ బంక్ వద్దకు వెళ్లి డీజిల్ కొనుగోలు చేసి తిరిగి ప్రయాణించే క్రమంలో ఈ ఘటన జరిగింది. ఈ ఘటనపై కేసు నమోదు చేసి, నిందితుల కోసం పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు.

## తిరుపతిలో డ్రైవర్‌ను హత్య చేసిన క్లీనర్



తిరుపతి, మార్చి 30 ప్రభాతవార్త: తిరుపతిలో ఓ ప్రైవేట్ బస్సు డ్రైవర్ హత్యకు గురయ్యారు. బస్సు క్లీనర్ ఈ దారుణానికి పాల్పడినట్లు పోలీసులు తెలిపారు. తిరుపతి చింతల చేను ప్రాంతంలో ప్రైవేటు బస్సులు ఆపి ఉంచుతారు. ఆ ప్రాంతంలో ప్రైవేటు బస్సుల సముదాయాల వద్ద ఈ ఘటన జరగడం సంచలనంగా మారింది. మంజునాథ ట్రావెల్స్ చెందిన బస్సు డ్రైవర్ సేలంకు చెందిన సెల్వరాజ్ అనే గోపిగా గుర్తిచారు. తాడిపత్రికి చెందిన క్లీనర్ రాజా ఈ హత్య చేసి పారిపోయినట్లు పోలీసులు తెలిపారు. మృతుడి బంధువులకు సమాచారం ఇచ్చి మృతదేహాన్ని మార్చురీకి తరలించారు. ఈస్టు పోలీసులు కేసు నమోదు చేశారు.

# వైద్య విద్యార్థుల పరిశోధనలు, క్రీడలకు ప్రోత్సాహం

● అల్లోపతితోపాటు ఆయుష్, డెంటల్, ఫిజియోథెరపీ, అలైడ్ సైన్సెస్ కోర్సులకు వర్తింపు ● విద్యార్థులకు ఉపకార వేతనాలు, ఫ్యాకల్టీకి రీసెర్చ్ గ్రాంట్ పెంపు ● వైద్య విద్యలో ప్రమాణాల పెంపు, వినూత్న కార్యక్రమాలకు మరిన్ని నిధులు ● ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ ఉపకులపతి డాక్టర్ పి. చంద్రశేఖర్



సచివాలయం, మార్చి 30 ప్రభాతవార్త: ప్రభుత్వ వైద్య కళాశాలల్లో పరిశోధనలు, క్రీడలను ప్రోత్సహించేందుకు ప్రత్యేకంగా నిధులను కేటాయిస్తున్నామని ఎన్టీఆర్ ఆరోగ్య విజ్ఞాన విశ్వవిద్యాలయం ఉపకులపతి డాక్టర్ పుల్లల చంద్రశేఖర్ వెల్లడించారు. వైద్య విద్యలో ప్రమాణాలు పెంచేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ తీసుకుంటున్న చర్యలకు కొనసాగింపుగా విశ్వవిద్యాలయం తరపున కూడా కొత్త నిర్ణయాలు తీసుకున్నామని తెలిపారు. విజయవాడలోని విశ్వవిద్యాలయంలో సోమవారం విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. ఈనెల 17వ తేది విశ్వవిద్యాలయంలో వైద్య ఆరోగ్యశాఖ కార్యదర్శి సౌరబ్ గౌర్ అధ్యక్షతన 244వ పాలకవర్గ సమావేశం జరిగింది. కేవలం అల్లోపతి వైద్యంలో మాత్రమే కాకుండా ఆయుష్ డెంటల్, నర్సింగ్, ఫిజియోథెరఫీ, ఎలైడ్ సైన్సెస్ (పారా మెడికల్) ఇతర వైద్య కోర్సుల్లో చదివే విద్యార్థులు, బోధకులు పరిశోధనల వైపు దృష్టి పెట్టేలా, క్రీడలను ప్రోత్సహించేలా పూర్వ వైద్య విద్యార్థుల సహకారాన్ని పొందేందుకు వీలుగా నిర్ణయాలు జరిగాయి. వీటిని కార్యాచరణలోనికి తెచ్చేందుకు ఏటా రూ.22.13 కోట్ల వరకు వ్యయమవుతుంది. తాజాగా తీసుకున్న నిర్ణయాలు మూడేళ్ళపాటు కొనసాగుతాయి. తదుపరి మరోమారు పున:పరిశీలన చేసి, వాటి అవసరాలకు తగ్గట్లు చర్యలు తీసుకుంటారని ఉపకులపతి డాక్టర్ చంద్రశేఖర్ వివరించారు. అమరావతి పరిధిలో విశ్వవిద్యాలయం కోసం ప్రత్యేకంగా సుమారు 25ఎకరాల స్థలం కేటాయించాలని చేసిన విజ్ఞప్తిని సిఆర్‌డియే చురుగ్గా పరిశీలించిందని చెప్పారు.

**1,000 మంది పరిశోధన విద్యార్థులకు రూ.30వేల చొప్పున ఉపకార వేతనం:** పరిశోధనల పట్ల విద్యార్థులు మొగ్గుచూపేలా ప్రతి ఏటా కనీసం 1,000మందికి ఉపకార వేతనం కింద 6నెలలపాటు రూ.5 వేల చొప్పున రూ.30 వేలు ఇస్తాం. ప్రస్తుత విధానంలో ప్రతి ఏడాది యూజి మెడికల్ విద్యార్థులకు మాత్రమే పరిశోధనల నిమిత్తం నెలకు రూ.5వేల చొప్పున 500మందికి రెండు నెలలకు కలపి మొత్తం రూ.10,000లు మాత్రమే ఇస్తున్నాం అని ఉపకులపతి చంద్రశేఖర్ వివరించారు.

**క్రీడల నిర్వహణకు ఏటా రూ.10లక్షలు:** ప్రభుత్వ వైద్య కళాశాలల్లో క్రీడల నిర్వహణ, మైదానాల అభివృద్ధి కోసం ప్రతి కళాశాలకు రూ.10 లక్షల చొప్పున ప్రతిఏటా ఇస్తారు. వైద్య విద్యార్థులకు భోధనతోపాటు మానసికోల్లాసాన్ని కలిగించేలా క్రీడలు, ఇతర పోటీల నిర్వహణకు ఈ మొత్తాన్ని వెచ్చిస్తారు. దీనివల్ల ప్రతి ఏడాది రూ.170కోట్ల వరకు వ్యయమవుతుంది. ప్రస్తుతం క్రీడల పోటీలు, ఆటలకు ఉన్న ప్రాధాన్యం పెరగాల్సి ఉంది నిధులు ఇవ్వడం ద్వారా క్రీడలవైపు విద్యార్థులను దృష్టిపెట్టేందుకు ఆటలకు ఉన్న ప్రాధాన్యం పెరగాల్సి ఉంది నిధులు ఇవ్వడం ద్వారా క్రీడలవైపు విద్యార్థులను దృష్టిపెట్టేందుకు వీలవుతుంది అని ఉపకులపతి చంద్రశేఖర్ వివరించారు.

విలేకర్ల సమావేశంలో రిజిస్ట్రార్ డాక్టర్ టి.సాయిసుధీర్, వర్సిటీ రీసెర్చి అండ్ డెవలప్‌మెంట్ డైరెక్టర్ డాక్టర్ ఎం.లక్ష్మీ సూర్యప్రభ, సిఇఓ శ్రీకాంత్ పాల్గొన్నారు.

# అప్పుల బాధ తాళలేక కోర్టులోనే వ్యాపారి ఆత్మహత్యాయత్నం

విశాఖ (క్రైమ్). మార్చి 30 ప్రభాతవార్త: అప్పుల బాధ తాళ లేక ఓ కిరాణా వ్యాపారి జిల్లా కోర్టులోని జడ్జి ఎదురుగా ఆత్మహత్యకు ప్రయత్నించిన సంఘటన కలకలం సృష్టిస్తుంది. వెంటనే కోర్టు సిబ్బంది గమనించి ఆ వ్యాపారిని కేజీహెచ్‌కు తరలించడంతో ప్రాణపాయం తప్పింది. జగదాంబ జంక్షన్, ఎల్లమ్మ తోట సమీపంలో నివాసముంటున్న కే శ్రీనివాసరావు (42)కు భార్య, పిల్లలు ఉన్నారు. స్థానికంగా జయరాం కిరాణా జనరల్ స్టోర్ పేరుతో దుకాణాన్ని శ్రీనివాసరావు నడుపుతున్నాడు. వ్యాపారం సరిగా లేక ఇటీవల శ్రీనివాసరావు స్థానికంగా అప్పుల పాలయ్యాడు. దీంతో ఫైనాన్సర్లు తీసుకున్న డబ్బులు చెల్లించాలని కిరాణా దుకాణం వద్దకు చేరుకొని వేధించడం ప్రారంభించారు. వేధింపులు తాళలేక సోమవారం ఉదయం సుమారు పదిన్నర గంటల సమయంలో జిల్లా కోర్టుకు చేరుకొని న్యాయమూర్తి ఎదురుగా తనకు న్యాయం చేయాలని, లేదంటే చావే గతి అని పురుగుల మందు సేవించి శ్రీనివాసరావు ఆత్మహత్యకు ప్రయత్నించాడు. అక్కడే ఉన్న కోర్టు సిబ్బంది గమనించి వెంటనే అతనిని 108 అంబులెన్స్ ద్వారా కేజీహెచ్ కు తరలించారు. వైద్యులు అతనిని పరిశీలించి శ్రీనివాసరావు సేవించిన పురుగుల మందును ప్రస్తుతం అతని చేత కక్కిస్తున్నారు. ప్రస్తుతానికి ప్రాణాపాయం ఏమీ లేదని వైద్యులు చెప్తున్నారు. సమాచారం అందుకున్న స్థానిక పోలీసులు కేజీహెచ్ చేరుకొని ఆత్మహత్యాయత్నం కింద కేసు నమోదు చేశారు. సీఐ ఎర్రంనాయుడు నేతృతంలో రెండో పట్టణ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.



# ప్రేమ పేరుతో పాశవికం

## ముందస్తు ప్రణాళికతో ప్రియురాలి దారుణహత్య

● గాజువాకలో నేవీ ఉద్యోగి దారుణం ● మృతదేహాన్ని ముక్కలు చేసి ఫ్రిజ్, సూట్‌కేసులో దాచిన వైనం ● హత్యకు ముందే కత్తి ఆర్డర్.. తర్వాత అమానుషం ● తల వేరేచోట పడేయడంతో కలకలం ● పోలీసుల అదుపులో నిందితుడు





విశాఖ (క్రైమ్), మార్చి 30 ప్రభాతవార్త: సంబంధాల వెనుక దాగి ఉన్న మానసిక వికృతులు ఎప్పుడెప్పుడు భయానక రూపం దాలుస్తాయో చెప్పలేని పరిస్థితి నెలకొంది. ఇటీవలి కాలంలో వ్యక్తిగత సంబంధాలు, వివాహేతర బంధాలు, భావోద్వేగ ఒత్తిళ్లు చివరకు నేరాలకు దారితీస్తున్న ఘటనలు పెరుగుతున్న తరుణంలో విశాఖపట్నం గాజువాకలో వెలుగుచూసిన ఈ ఘటన రాష్ట్రవ్యాప్తంగా సంచలనం రేపుతోంది. క్షణికావేశంలో జరిగిన హత్యగా మొదట భావించిన ఈ కేసులో, నిందితుడు ముందుగానే పథకం రచించి నేరానికి సిద్ధమైనట్టు పోలీసులు గుర్తించడం మరింత ఆందోళన కలిగిస్తోంది. పథకం ప్రకారమే ప్రియురాలి హత్య..? విశాఖపట్నం గాజువాక పరిధిలోని ఎల్‌వీ నగర్‌లో నివాసముంటున్న నేవీ టెక్నీషియన్ రవీంద్ర(35) తనకు పరిచయం ఉన్న మౌనిక (29)ను హత్య చేయడానికి ముందుగానే ప్రణాళిక వేసుకున్నట్టు దర్యాప్తులో బయట పడింది. ఇందుకోసం ఆన్‌లైన్ ద్వారా కత్తి, క్లీనింగ్ సామాగ్రి కొనుగోలు చేసి ఇంట్లో సిద్ధంగా పెట్టుకున్నట్టు పోలీసులు గుర్తించారు. భార్య పుట్టింటికి వెళ్లిన సమయాన్ని అనుకూలంగా మార్చుకుని ఆదివారం మధ్యాహ్నం 12.30 నుంచి 1 గంట మధ్య మౌనికను ఇంటికి పిలిపించుకున్నాడు. ఇంట్లోకి వచ్చిన తర్వాత ఇద్దరి మధ్య గత పరిచయం, వ్యక్తిగత సంబంధాలపై తీవ్ర వాగ్వాదం జరిగినట్టు పోలీసులు చెబుతున్నారు. ఆ వాగ్వివాదం సమయంలోనే మౌనికకు ఊపిరాడకుండా చేసి రవీంద్ర హత్య చేసినట్టు వెల్లడించారు. అనంతరం నేరాన్ని దాచిపెట్టేందుకు ముందే సిద్ధం చేసుకున్న పథకం ప్రకారం మృతదేహాన్ని ఐదు భాగాలుగా విభజించినట్టు విచారణలో తేలింది. తల, రెండు చేతులు, మొండెం, నడుము భాగం, రెండు కాళ్ల వేర్వేరుగా కత్తిరించినట్టు పోలీసులు గుర్తించారు. శరీరంలోని మొండెం భాగాన్ని ఫ్రిజ్‌లో పెట్టగా, నడుము, కాళ్ల భాగాలను సూట్‌కేసులో భద్రపరిచినట్టు వెల్లడించారు. ఇంటి పరిశీలనలో పోలీసులు ఈ భాగాలను స్వాధీనం చేసుకున్నారు. అయితే తల భాగం ఇంట్లో కనిపించకపోవడంతో నిందితుడిని ప్రశ్నించగా, తలతో పాటు చేతులను మూటగట్టి అడవివరం ప్రాంతానికి తీసుకెళ్లి దహనం చేసినట్టు రవీంద్ర తెలిపినట్టు పోలీసులు పేర్కొన్నారు. అక్కడి ప్రాంతంలో ప్రత్యేక బృందాలు ఆనవాళ్ల కోసం గాలింపు చేపట్టాయి. హత్య అనంతరం రవీంద్ర తన స్నేహితుడు సందీప్‌కు ఫోన్ చేసి విషయం చెప్పినట్టు తెలుస్తుంది. ఈ సమాచారంతో అప్రమత్తమైన సందీప్, వెంటనే రవీంద్ర భార్యతో పాటు అతని కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చినట్టు తెలిసింది. కుటుంబ సభ్యులు పరిస్థితి తీవ్రతను గ్రహించి పోలీసులకు సమాచారం అందించడంతో గాజువాక పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. దర్యాప్తులో మరిన్ని కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి.

రవీంద్రకు మౌనికతో 2020 నుంచే పరిచయం ఉన్నట్టు పోలీసులు గుర్తించారు. ఆ పరిచయం తర్వాత వ్యక్తిగత సంబంధంగా మారిందని తెలుస్తోంది. 2023లోనే మౌనికతో తన సంబంధం ముగిసిందని, ఆమెకు బ్రేకప్ చెప్పానని రవీంద్ర పోలీసులకు వెల్లడించినట్టు సమాచారం. అనంతరం మౌనికకు వివాహం జరిగినప్పటికీ తనను తిరిగి పెళ్లి చేసుకోవాలని ఒత్తిడి తెచ్చిందని, అదే విభేదాలకు కారణమై చివరకు హత్యకు దారితీసిందని నిందితుడు చెప్పినట్టు తెలుస్తోంది. ఈ ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. నేవీ వంటి క్రమశిక్షణ గల వ్యవస్థలో పనిచేస్తున్న వ్యక్తి ఇంత చల్లగా ముందస్తు ప్రణాళికతో నేరానికి పాల్పడటం పోలీసులను కూడా ఆశ్చర్యానికి గురిచేసింది. ఆన్‌లైన్‌లో కత్తి, శుభ్రపరిచే సామాగ్రి కొనుగోలు చేయడం, భార్య లేని సమయాన్ని ఎంచుకోవడం, మృతదేహాన్ని భాగాలుగా చేసి ఆధారాలు మాయం చేయడానికి ప్రయత్నించడం, ఇవన్నీ నిందితుడు ముందే నిర్ణయంతో వ్యవహరించినట్టు సూచిస్తున్నాయని అధికారులు భావిస్తున్నారు. నిందితుడిపై హత్య కేసు నమోదు చేసిన పోలీసులు, డిజిటల్ ఆధారాలు, ఆన్‌లైన్ కొనుగోలు వివరాలు, ఫోన్ కాల్ రికార్డులు, సంఘటన సమయంలో జరిగిన కదలికలపై మరింత లోతుగా దర్యాప్తు కొనసాగిస్తున్నారు. పూర్తి వివరాలు విచారణ పూర్తయ్యాక వెల్లడిస్తామని గాజువాక సిఐ పార్థసారథి తెలిపారు.

## అమరావతిపై తీర్మానం శుభపరిణామం

విజయవాడ, మార్చి 30 ప్రభాతవార్త ప్రతినిధి: రాష్ట్ర రాజధానిగా అమరావతికి చట్టబద్ధత కల్పించాలని కోరుతూ శాసనసభలో ఏకగ్రీవంగా తీర్మానం చేసి కేంద్రానికి పంపించడం శుభపరిణామని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు ముప్పాళ్ల నాగేశ్వరరావు అన్నారు. గుంటూరులోని పార్టీ కార్యాలయంలో జిల్లా నాయకులతో ఆదివారం సమావేశమైన సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ తీర్మానం అమరావతి రైతుల్లో విశ్వాసాన్ని కలిగిస్తుందన్నారు. భవిష్యత్తులో ప్రభుత్వాలు మారినా అమరావతే రాజదానిగా కొనసాగుతుందనే భరోసాను పారిశ్రామికవేత్తలు, వ్యాపారవర్గాలు, రాజకీయ నాయకులకు ఇస్తుందని చెప్పారు. ప్రస్తుత పార్లమెంటు సమావేశాల్లోనే ఈ తీర్మానం ఆమోదం పొందేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం రాజధానికి ఇంకా భూములు తీసుకోవాలని ఆలోచన సరికాదన్నారు.

## ఎసి కంప్రెసర్ పేలి ఒకరి మృతి

అనకాపల్లి, మార్చి 30 ప్రభాతవార్త: ఎసి కంప్రెసర్ పేలి విశ్రాంత ప్రభుత్వ ఉద్యోగి రేబాక రామారావు(71) ప్రాణాలు కోల్పోయారు. అనకాపల్లి పట్టణంలోని లక్ష్మీదేవిపేటలో సోమవారం తెల్లవారుజామున ఈ హృదయ విదారక సంఘటన జరిగింది. నీటిపారుదల శాఖ విశ్రాంత ఉద్యోగి రామారావు గదిలో నిద్రిస్తున్న సమయంలో గదిలో మంటలు వ్యాపించాయి. దీంతో పక్కగదిలో నిద్రిస్తున్న ఇతర కుటుంబ సభ్యులు ప్రాణ భయంతో పరుగులు తీశారు. అగ్నిమాపక శాఖ సిబ్బంది మంటలు ఆర్పగా కుటుంబ సభ్యులు హుటాహుటిన ఆసుపత్రికి తరలింగా అప్పటికే మృతి చెందారు. సిఐ ప్రేమ్ కుమార్ సంఘటన స్థలానికి చేరుకుని విచారించారు. ఘటనకు దారితీసిన కారణాలపై క్లూస్ టీముతో విచారణ చేపట్టారు. కుమారుడు పిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్నారు.

## టిడ్కో ఇళ్లపై చంద్రబాబు క్రెడిట్ చోరీ

విజయవాడ, మార్చి 30 ప్రభాతవార్త ప్రతినిధి: టిడ్కో ఇళ్లపై కూటమి ప్రభుత్వం, సిఎం చంద్రబాబు క్రెడిట్ చోరీ చేస్తున్నారని బాపట్ల జిల్లా వైయస్ఆర్‌సీపీ అధ్యక్షుడు, మాజీ మంత్రి మేరుగు నాగార్జున ఆరోపించారు. కూటమి ప్రభుత్వం కొత్తగా ఒక్క ఇల్లు కట్టకుండా తప్పుడు ప్రచారం చేస్తుందన్నారు. గత ప్రభుత్వంలో జగనన్న కాలనీల పేరుతో ఊర్లకు ఊర్లు నిర్మించామన్నారు. ఇప్పుడు టిడ్కో ఇళ్లను తమవిగా చూపుతున్న కూటమి ప్రభుత్వం చెప్పుకుంటుందన్నారు. ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలు మానుకోవాలని, వాస్తవాలను గుర్తించాలని మేరుగు నాగార్జున హితవు చెప్పారు.

# రావణ వాహనంపై ఆదిదంపతులు

● వైభవంగా చైత్రమాస బ్రహ్మోత్సవాలు ● నేడు శ్రీ దుర్గామల్లేశ్వర దివ్య కల్యాణ మహోత్సవం ● హుండీ ఆదాయం రూ.3.30కోట్లు



ఇంద్రకీలాద్రి, మార్చి 30 ప్రభాతవార్త: దుర్గమ్మవారి ఆలయంలో రెండోరోజు సోమవారం చైత్రమాస కళ్యాణ బ్రహ్మోత్సవాలు విశేష పూజా కార్యక్రమాలు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఉదయం 8 గంటలకు శ్రీమల్లేశ్వర స్వామి వారి ఆలయ ప్రాంగణంలో అర్చక స్వాములు అత్యంత భక్తిశ్రద్ధలతో మూలమంత్ర హవనములను పూర్తి చేశారు. సాయంత్రం 5గంటలకు ఉపాసన, బలి హరణ, హారతి, మంత్రపుష్పం సమర్పించి, భక్తులకు ప్రసాద వితరణ చేశారు. బ్రహ్మోత్సవ వాహన సేవలో భాగంగా సాయంత్రం 5 గంటలకు శ్రీ మల్లేశ్వరస్వామి వారు అమ్మవార్లతో కలిసి రావణ వాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు. వాహన సేవను వీక్షించేందుకు భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. శ్రీస్వామి అమ్మవార్ల వాహనసేవలో పలు రకాల విన్యాసాలతో భక్తులు ముందు సాగారు. కోలాటాలు, తప్పెట్లు, సాము గిరికీలు, భజన బృందాలు, శంఖ, భేరి, ఢక్క, ఢమరుక నాదాలతో స్వామి అమ్మవార్లకు పలు భక్త బృందాలు నీరాజనాలు పలుకుతూ వాహనసేవకు ముందుగా కదులుతుండగా తమ ప్రాంతాలకు వచ్చిన శ్రీ స్వామి అమ్మవార్లకు ఆయా ప్రాంత భక్తులు మంగళహారతులతో స్వాగతం పలికి పండ్లు, పూలు సమర్పించి మొక్కుకున్నారు. ఇఓ వికె శీనా నాయక్, చైర్మన్ బొర్రా రాధాకృష్ణ, పాలకమండలి, అర్చక స్వాములు, ఆలయాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

**నేడు శ్రీ దుర్గామల్లేశ్వర దివ్య కల్యాణ మహోత్సవం:** మంగళవారం రాత్రి 7 గంటలకు శ్రీ మల్లేశ్వర స్వామివార్ల ఆలయం వద్ద "రాయబారము" (ఎదుర్కోలు ఉత్సవము) అనంతరం రాత్రి 10:30 గంటలకు ఈ బ్రహ్మోత్సవాలకే అత్యంత ప్రధాన ఘట్టమైన "శ్రీ దుర్గామల్లేశ్వర దివ్య కల్యాణ మహోత్సవం" అత్యంత వైభవంగా జరగనుందని ఇఓ వికె శీనా నాయక్ తెలిపారు.

**హుండీ ఆదాయం రూ.3.30 కోట్లు:** దుర్గమ్మవారికి భక్తులు హుండీల ద్వారా సమర్పించిన కానుకలను సోమవారం లెక్కించగా రు.3 కోట్ల 30 లక్షల 98 వేల 699ల నగదుతో పాటు, 275 గ్రాముల బంగారం, 3కేజిల 275 గ్రాముల వెండి, 627 యుఎస్ఎ డాలర్స్, 50 యూరోస్, 100 మలేషియన్ రింగెట్స్, 27 సింగపూర్ డాలర్స్, 40 యుఎఇ దిర్హమ్స్, 2 కువైట్ దీనార్లు, 5 కెనడా కాడ్లు, 100 సౌదీ రియాల్స్ లభించినట్లు ఇఓ వికె శీనా నాయక్ తెలిపారు.

**ఏప్రిల్ 2న గిరి ప్రదక్షణ:** దుర్గమ్మవారికి ప్రతి మాసం పౌర్ణమిలో నిర్వహించే గిరి ప్రదక్షణ చైత్రమాస శుద్ధ పౌర్ణమి పర్వదినం ఏప్రిల్ 2న ఉదయం 5.55లకు ఘాట్‌రోడ్డులో వున్న శ్రీ కామధేను అమ్మవారి ఆలయం వద్ద కొబ్బరికాయ కొట్టి ప్రారంభిస్తామని ఇఓ వికె శీనా నాయక్ తెలిపారు. ఈ గిరి ప్రదక్షణ విద్యాధరపురం, కుమ్మరిపాలెం, సితార, పాలఫ్యాక్టరి, బ్రాహ్మణవీధి మీదుగా తిరిగి ఆలయానికి చేరుకుంటుందన్నారు.

**సీనియర్ అర్చకులు మృతి:** దుర్గమ్మవారి ఆలయంలో 40ఏళ్లపాటు సేవలందించిన సీనియర్ అర్చకస్వామి పాణిగ్రాహి జగన్మోహన శర్మ సోమవారం మృతి చెందారని ఆలయ అధికారులు తెలిపారు.

# గవర్నర్‌కు లోకాయుక్త వార్షిక నివేదిక అందజేత

## 2025లో 3,654 ఫిర్యాదుల పరిష్కారం



కర్నూలు, మార్చి 30 ప్రభాతవార్త: ఆంధ్రప్రదేశ్ లోకాయుక్త సంస్థ 2025 సంవత్సరానికి సంబంధించిన వార్షిక నివేదికను ఉపలోకాయుక్త పి. రజని గవర్నర్ అబ్దుల్ నజీర్‌కు అధికారికంగా సమర్పించారు. లోకాయుక్త, ఉపలోకాయుక్త చట్టం, 1983లోని సెక్షన్ 12(5) ప్రకారం ఈ నివేదికను అందజేశారు. ఈ నివేదికలో 2025 జనవరి 1 నుంచి డిసెంబర్ 31 వరకు లోకాయుక్త సంస్థ నిర్వహణ, సాధించిన విజయాలు, చేపట్టిన చర్యలపై సమగ్ర వివరాలు పొందుపరచబడ్డాయి. లోకాయుక్త పదవీకాలం ముగియడంతో పి.రజని 15.09.2024 నుంచి అదనపు బాధ్యతలు కూడా నిర్వహిస్తూ ప్రజా ఫిర్యాదుల పరిష్కారంలో కీలక పాత్ర పోషిస్తున్నారు. 2025 సంవత్సరంలో మొత్తం 3,106 కొత్త ఫిర్యాదులు అందగా, పెండింగులో ఉన్న 4,325 కేసులతో కలిపి మొత్తం 7,431 కేసులు పరిష్కారానికి వచ్చాయి. వీటిలో 3,654 ఫిర్యాదులను పరిష్కరించి కేసుల పెండెన్సీని గణనీయంగా తగ్గించారు. ఫిర్యాదులలో అధిక శాతం రెవెన్యూ శాఖకు సంబంధించినవిగా గుర్తించారు. లోకాయుక్త జోక్యంతో దుర్వినియోగమైన రూ.15.29 కోట్ల ప్రజాధనం తిరిగి ప్రభుత్వ ఖజానాకు జమ చేయబడింది. ఖనిజ ఆదాయం, స్టాంపు డ్యూటీ, లైబ్రరీ సెస్సు, గ్రామీణాభివృద్ధి నిధులు వంటి విభాగాలలో ఈ వసూళ్లు సాధించబడ్డాయి. అవినీతి, అక్రమాలకు పాల్పడిన అధికారులపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని సంస్థ సిఫార్సు చేసింది. ఇందులో ఉద్యోగాల నుండి తొలగింపులు, జరిమానాలు విధించడం వంటి చర్యలు ఉన్నాయి. అనుమతి లేకుండా గైర్హాజరైన వైద్యులను కూడా ఉద్యోగాల నుండి తొలగించేందుకు సూచనలు ఇచ్చింది. సూమోటో అధికారాలను వినియోగిస్తూ వలస కార్మికులు, కర్షకుల పిల్లల సంక్షేమం, ప్రజారోగ్యం, విద్యార్థుల హక్కుల పరిరక్షణ వంటి అంశాలలో లోకాయుక్త జోక్యం చేసుకుని పరిష్కార మార్గాలను సూచించింది. అలాగే భూపరిహారం, ఎక్స్‌గ్రేషియా చెల్లింపులు, భూవివాదాలు వంటి దీర్ఘకాల సమస్యలను పరిష్కరించడంలో కీలక పాత్ర పోషించింది. తక్కువ బడ్జెట్‌తో పనిచేస్తూనే అవినీతి నియంత్రణలో సమర్థవంతమైన స్వతంత్ర వ్యవస్థగా లోకాయుక్త కొనసాగుతోందని నివేదికలో పేర్కొన్నారు. సంస్థ సిఫార్సులను అమలు చేయడంలో సహకరించిన ప్రభుత్వ విభాగాలకు ఉపలోకాయుక్త పి. రజని కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రంలో పారదర్శకత, నైతికత, సుశాసనాన్ని మరింత బలోపేతం చేయడానికి లోకాయుక్త సంస్థ కట్టుబడి ఉందని ఆమె పునరుద్ఘాటించారు.

# రైల్వే ఉద్యోగులకు 'ఎంప్లాయీ ఆఫ్ ది మంత్' భద్రతా అవార్డులు

**- పురస్కారాలను ప్రదానం చేసిన ఎస్‌సిఆర్ జిఎం సంజయ్ కుమార్ శ్రీవాస్తవ**

విజయవాడ, మార్చి 30 ప్రభాతవార్త ప్రతినిధి: దక్షిణ మధ్య రైల్వే (ఎస్.సి.ఆర్), సోమవారం సికింద్రాబాద్‌లోని రైల్ నిలయంలో నిర్వహించిన ఒక సమగ్ర సమీక్షా సమావేశం ద్వారా, రైలు కార్యకలాపాల నిర్వహణలో భద్రత పట్ల తన అంకిత భావాన్ని /దృఢ సంకల్పాన్ని పునరుద్ఘాటించింది. సిబ్బంది అసురక్షిత పరిస్థితులను నివారిస్తూ తమ విధి నిర్వహణలో చురుకుదనం, అంకితభావాన్ని ప్రదర్శించినందుకు దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాస్తవ పది మంది ఉద్యోగులకు"ఎంప్లాయీ ఆఫ్ ది మంత్" భద్రతా అవార్డులను అందజేశారు. ఈ సమీక్షా సమావేశంలో దక్షిణ మధ్య రైల్వే అదనపు జనరల్ మేనేజర్ సత్యప్రకాష్‌తో పాటు దక్షిణ మధ్య రైల్వేకు చెందిన వివిధ శాఖలకు చెందిన ప్రధానాధిపతులు, సికింద్రాబాద్, హైదరాబాద్, విజయవాడ, గుంతకల్లు, గుంటూరు, నాందేడ్‌కు చెందిన డివిజనల్ రైల్వే మేనేజర్లు (డీఆర్‌ఎంలు) వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్నారు. జోన్ పరిధిలోని వివిధ డివిజన్‌లకు చెందిన ట్రాక్ నిర్వహకులు, పాయింట్స్‌మెన్, సాంకేతిక నిపుణులు, ట్రైన్ మేనేజర్లు, స్టేషన్ మాస్టర్లు, లోకో పైలట్లతో సహా క్షేత్రస్థాయి సిబ్బందికి ఈ పురస్కారాలు ప్రదానం చేశారు. జనరల్ మేనేజర్ అవార్డు గ్రహీతలను అభినందిస్తూ, ఉద్యోగులు తమ విధులను నిర్వర్తించడంలో చూపిన అంకితభావాన్ని, చిత్తశుద్ధిని ప్రశంసించారు. ఇటువంటి గుర్తింపు ఇతర ఉద్యోగులను కూడా అప్రమత్తంగా ఉండటానికి, రైలు కార్యకలాపాలలో భద్రతా ప్రమాణాలను పాటించడానికి ప్రేరేపిస్తుందని ఆయన నొక్కి చెప్పారు. ఈ సమావేశంలో శ్రీవాస్తవ అధికారులను పనిస్థలాల్లో భద్రతా ప్రమాణాలను కచ్చితంగా పాటించాలని, ఎలాంటి షార్ట్‌కట్‌లను అనుసరించవద్దని/పాటించవద్దని/ ఆశ్రయించవద్దని ఆదేశించారు. అధికారులు, పర్యవేక్షకులు సిబ్బంది అప్రమత్తతపై, అలాగే నిర్దేశించిన విధానాలను అనుసరించడంపై దృష్టి పెట్టి, క్రమం తప్పకుండా భద్రతా డ్రైవ్‌లు నిర్వహించాలని ఆయన సూచించారు. భద్రతా అవసరాల విషయంలో ఎన్నడూ రాజీ పడకూడదని సంజయ్ కుమార్ శ్రీవాస్తవ నొక్కి చెప్పారు.

# డబుల్ రిజిస్ట్రేషన్ దందాపై గ్రీవెన్స్‌లో ఫిర్యాదు

● అమెరికా ఆశ చూపి నిలువునా ముంచిన ఎన్నారై భర్త.. న్యాయం చేయాలంటూ వినతి ● వారసత్వ భూమిపై కబ్జాదారుల కన్ను.. సంతకాలు లేకుండానే రికార్డులు మాయం ● జమ్మలమడుగులో కబ్జాదారుల బరితెగింపు.. కులం పేరుతో దూషణలు ● అర్జీలు స్వీకరించి సమస్యల పరిష్కారానికి కృషి చేసిన ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్



విజయవాడ, మార్చి 30 ప్రభాతవార్త ప్రతినిధి: కృష్ణా జిల్లా పెనమలూరు మండలం వణుకూరు గ్రామానికి చెందిన విజయలక్ష్మీ నేడు టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన ప్రజావినతుల స్వీకరణ కార్యక్రమంలో అర్జీ ఇచ్చి అభ్యర్థిస్తూ.. ఇబ్రహీంపట్నం మండలం కొండపల్లి గ్రామం సర్వే నెం. 286/1, 273లో గల 39వ నంబర్ ప్లాట్ తన పేరు మీద ఉంది. దీనికి సంబంధించిన అసలు పత్రాలు, లింక్ డాక్యుమెంట్లు అన్నీతన వద్దే ఉన్నాయి. సదరు ప్లాటును కొందరు వ్యక్తులు అక్రమంగా డబుల్ రిజిస్ట్రేషన్ చేయించారు. ప్రస్తుతం ఆ ప్లాటులో తనని అడుగుపెట్టనివ్వకుండా అడ్డుకుంటున్నారు. ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్‌లో స్పెషల్ బ్రాంచ్ ఏఎస్ఐగా పనిచేస్తున్న వెంకటేశ్వరరావు అనే వ్యక్తి ఈ ఆక్రమణలో ప్రధాన సూత్రధారిగా ఉన్నారు. "నేను స్పెషల్ బ్రాంచ్ ఏఎస్ఐని, నీ ప్లాటులోకి వస్తే ఖబర్దార్" అంటూ తన అధికార బలంతో బెదిరిస్తున్నారు. కావున వారిపై చర్యలు తీసుకోని తమ సమస్యను పరిష్కరించాలని ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్ర ప్రసాద్‌కి అర్జీ ఇచ్చి అభ్యర్థించారు. తిరుపతికి చెందిన కె.ప్రవీణ గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ అమెరికాలో సీనియర్ అప్లికేషన్ డెవలపర్‌గా పనిచేస్తున్న తిరుమలశెట్టి జగదీష్‌తో 10-11-2024న వివాహం జరిగింది. పెళ్లయిన 20 రోజులకే భర్త 32సవర్ల బంగారం, పెళ్లి కానుకలు తీసుకుని, వీసా పంపిస్తానని నమ్మించి అమెరికా వెళ్లిపోయాడు. భర్త ఫోన్ కాల్స్ తగ్గించి, తన తండ్రి ఆస్తిని తన పేరిట రిజిస్ట్రేషన్ చేస్తేనే కాపురానికి తీసుకెళ్తానని కండిషన్ పెట్టడం. అత్త సుధా లక్ష్మి, మామ మోహన్ కుమార్, ఆడపడుచు లావణ్యలు ఇంట్లో నుండి గెంటివేయడం. దిశా పోలీస్ స్టేషన్ రైటర్ (మునిరాజా) నిందితులకు కొమ్ముకాస్తూ తాను ఇచ్చిన ఫిర్యాదును మార్చి, సెక్షన్లు తగ్గించి కేసు నమోదు చేశారు. నిందితుల నుండి తన తండ్రికి ప్రాణహాని తలపెట్టేలా బెదిరింపులు వస్తున్నా పోలీసులు చర్యలు తీసుకోలేదు. వారిపై చర్యలు తీసుకోని తమ సమస్యను పరిష్కరించాలని కోరారు. మార్కాపురం జిల్లా పామూరు మండలం చట్టుబడుగు గ్రామానికి చెందిన కుందూరు నాగేషు గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ తమ గ్రామంలో తన జేజినాయన కుందూరు చిన్నబ్బికి భూమి వారసత్వంగా తమకు రావాల్సి ఉంది. దీనికి సంబంధించి 1998లోనే తన తండ్రి బసవయ్య శిస్తు కూడా చెల్లించారు. అయితే తన తల్లిదండ్రుల సంతకాలు లేకుండానే బొల్లా వెంకట సుబ్బయ్య, బొల్లా సుబ్బమ్మ తదితరులు అక్రమంగా రికార్డులను తమ పేర్ల మీద మార్చుకున్నారు. ఈ అన్యాయంపై జిల్లా కలెక్టర్‌కి ఫిర్యాదు చేయగా స్థానిక తహశీల్దార్ విచారణ జరిపి 'ఇది మీకే సంక్రమిస్తుంది' అని ఎండార్స్‌మెంట్ ఇచ్చారు. కానీ ఇప్పుడున్న తహశీల్దార్ మాత్రం మాట మార్చి "నీకు హక్కు లేదు, కోర్టుకు వెళ్ళండి" అని దురుసుగా మాట్లాడుతున్నారు. కావున వారిపై చర్యలు తీసుకోని తమ భూమి సమస్యను పరిష్కరించాలని కోరాడు.

కడప జిల్లా జమ్మలమడుగు మండలం సాకేవారి ఉప్పలపాడు గ్రామానికి సాంబశివయ్య గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ తల్లి వెంగమ్మ పేరిట ఉన్న భూములు కె.సుబ్బారెడ్డి, కె.సహదేవ రెడ్డి అనే వ్యక్తులు ఆక్రమించుకున్నారు. ఆక్రమణను ప్రశ్నించినందుకు, తనను కులం పేరుతో దూషిస్తూ "నీ భూమి దగ్గరికి వస్తే నిన్ను చంపి అక్కడే పాతిపెడతాం" అని బెదిరింపులకు పాల్పడుతున్నారు. కావున వారిపై చర్యలు తీసుకుని తమ సమస్యను పరిష్కరించాలని కోరాడు. వీటితో పాటు పలువురు పింఛన్, రేషన్, ఇళ్ల నిర్మాణాల సమస్యలపై అర్జీలు ఇచ్చి పరిష్కరించాలని కోరగా.. మరికొందరు ఉద్యోగాల కోసం రెస్యూమ్‌లు ఇచ్చారు. అనారోగ్య సమస్యలతో ఇబ్బంది పడుతున్నాం ఆర్థికతోడ్పాటు కల్పించాలని మరికొందరు అభ్యర్థనలు గ్రీవెన్స్ లో నేతలకు అందించారు.

# రాజస్థాన్ రాయల్ విక్టరీ

## కుప్పకూలిన చెన్నై బ్యాటింగ్
## వైభవ్ సూర్యవంశీ ధనాధన్



**గౌహతి:** ఐపీఎల్‌లో తొలి రెండు రోజుల్లో భారీ స్కోర్లు నమోదవగా, మూడో రోజు బౌలర్ల హవా నడిచింది. చెన్నై సూపర్ కింగ్స్‌తో జరిగిన మ్యాచ్‌లో రాజస్థాన్ రాయల్స్ 8 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. సీఎస్‌కే ఉంచిన 128 పరుగుల స్వల్ప లక్ష్యాన్ని 12.1 ఓవర్లలోనే అందుకుంది. ఈ ఐపీఎల్‌లో సెంచరీ ఆల్రౌండర్‌గా ఉన్న 15ఏళ్ల యంగ్ డైనమైట్ వైభవ్ సూర్యవంశీ(17 బంతుల్లో 52) అందరి అంచనాలకు తగ్గట్టే మొదటి బంతి నుంచే బౌలర్లపై విరుచుకుపడ్డాడు. హెన్రీ వేసిన మొదటి ఓవర్లో ఫోర్, సిక్స్, ఫోర్‌తో ప్రారంభమైన వైభవ్ తుఫాన్....అలా అలా కొనసాగింది. ఖలీల్‌కు ఒ ఫోర్, హెన్రిక్ మరో సిక్స్, కంబోజ్‌కు రెండుసిక్స్‌లు, ఒ ఫోర్... నూర్ అహ్మద్‌కు రెండు సిక్స్‌లు గిఫ్ట్‌గా ఇచ్చాడు. 15 బంతుల్లోనే మెరుపు హాఫ్ సెంచరీ సాధించారు. అందులో 4 ఫోర్లు, 5 సిక్స్‌లు ఉన్నాయి. జైస్వాల్‌తో కలిసి 6.2 ఓవర్లలోనే 75 రన్స్ అందించి అవుటయ్యాడు. మిగతా పనిని జైస్వాల్(38 నాటౌట్), కెప్టెన్ రియాన్ పరాగ్ (14 నాటౌట్) పూర్తి చేశారు. సీఎస్‌కే బౌలర్లలో అన్షుల్ కంబోజ్‌కు రెండు వికెట్లు దక్కాయి.

అంతకుముందు రాజస్థాన్ రాయల్స్ బౌలర్ల ధాటికి సీఎస్‌కే బ్యాటింగ్ లైనప్ పేకమేడలా కుప్పకూలింది. టాస్ గెలిచి తొలుత బౌలింగ్ చేసిన రాజస్థాన్... సీఎస్‌కేను 19.4 ఓవర్లలో 127 పరుగులకు ఆలౌట్ చేసింది. తొలి బంతి నుంచే రాయల్స్ బౌలర్లను ఎదుర్కొనేందుకు సీఎస్‌కే బ్యాటర్లు తెగ ఇబ్బంది పడ్డారు. ఆరంభ ఓవర్లలో నండ్రే బర్గర్, జోఫ్రా ఆర్చర్ నిప్పులు చెరిగారు. రెండో ఓవర్ చివరి బంతికి తొలిసారి సంజూ శాంసన్(6)ను బర్గర్... మూడో ఓవర్ చివరి బంతికి రుతురాజ్ గైక్వాడ్(6)ను ఆర్చర్ అద్భుతమైన బంతులతో క్లీన్ బౌల్డ్ చేశారు. యువ ఆటగాడు ఆయుష్ మాత్రేను బర్గర్ మరో అద్భుతమైన బంతితో డకౌట్ చేశాడు. ఆతర్వాత మాథ్యూ షార్ట్(2)ను సందీప్ శర్మ.. సర్ఫరాజ్ ఖాన్ (17), శివమ్‌దూబే(6)లను రవీంద్ర జడేజా ఒకే ఓవర్‌లో పెవిలియన్‌కు పంపారు. కార్తీక్ శర్మ(18)ను బ్రిజేశ్ శర్మ.. నూర్ అహ్మద్ (1)ను జోఫ్రా ఆర్చర్ ఔట్ చేశారు. మ్యాట్ హెన్రీ(5)ను రవి బిష్ణోయ్ పెవిలియన్‌కు పంపాడు.

చెన్నై ఇన్నింగ్స్‌లో ఓవర్టన్ చేసిన 43 పరుగులే అత్యధిక స్కోరు. ఆతను స్లాగ్ ఓవర్లలో మాత్రమే పోరాట పటిమతో సీఎస్‌కే 100 పరుగుల మార్కును దాటగలిగింది. రాజస్థాన్ రాయల్స్ బౌలర్లలో ఆర్చర్, బర్గర్, రవీంద్ర జడేజా రెండేసి వికెట్ల చొప్పున.. బ్రిజేష్ శర్మ, సందీప్ శర్మ, రవి బిష్ణోయ్ తలో వికెట్ పడగొట్టారు. సీఎస్‌కే ఇన్నింగ్స్‌లో ముగ్గురు మాత్రమే రెండంకెల స్కోరు చేరారు.




# గిల్, శ్రేయాస్ బిగ్ ఫైట్

## ఉత్కంఠ రేపుతున్న పంజాబ్ కింగ్స్, గుజరాత్ టైటాన్స్ పోరు

**పంజాబ్ కింగ్స్(అంచనా)**
ప్రభ్‌సిమ్రాన్ సింగ్(వికెట్ కీపర్), ప్రియాంష్ ఆర్య, కూపర్ కొన్నోలీ, శ్రేయాస్ అయ్యర్ (కెప్టెన్), మార్కస్ స్టోయినీస్, శశాంక్ సింగ్, ఒమర్జాయ్,హర్‌ప్రీత్ బ్రార్, మార్కో జాన్సెన్, అర్ష్‌దీప్ సింగ్, యుజ్వేంద్ర చాహల్.

**గుజరాత్ టైటాన్స్(అంచనా)**
శుభమన్ గిల్ (కెప్టెన్), సాయి సుదర్శన్, జోస్ బట్లర్ (వికెట్ కీపర్), గ్లెన్ ఫిలిప్స్, వాషింగ్టన్ సుందర్, రాహుల్ తెవాటియా, రషీద్ ఖాన్, సాయి కిషోర్, జాసన్ హోల్డర్, మహ్మద్ సిరాజ్, ప్రసిద్ధ్ కృష్ణ

**న్యూచండీఘడ్:** భారత అగ్రశ్రేణి బ్యాటర్లు శుభ్‌మన్ గిల్, శ్రేయాస్ అయ్యర్ కెప్టెన్లుగా నేడు తొలి పరీక్ష ఎదుర్కోబోతున్నారు. చండీఘడ్ వేదికగా గత ఏడాది రన్నరప్ పంజాబ్ కింగ్స్‌తో గుజరాత్ టైటాన్స్ తలపడనుంది. ఈ మ్యాచ్‌లో సత్తా చాటాలని ఇద్దరూ ఉవ్విళ్లూరుతున్నారు. మరోసారి పరుగుల వరద పారే అవకాశం ఉన్న ఈ మ్యాచ్‌లో గెలిచి బోణీ చేసేదెవరనేది ఉత్కంఠ రేపుతోంది.

2022లో తమ తొలి సీజన్‌లోనే ఐపీఎల్ ఛాంపియన్‌గా నిలిచిన గుజరాత్ టైటాన్స్... స్థిరంగా రాణిస్తోంది. గత ఏడాది ఎలిమినేటర్లో ముంబై ఇండియన్స్ చేతిలో ఓడి మూడో స్థానంలో నిలిచింది. శుభ్‌మన్ గిల్ నేతృత్వంలోని గుజరాత్ టైటాన్స్ జట్టు సమతూకంగా ఉంది. గత ఏడాది పరుగుల వరద పారించిన సాయి సుదర్శన్, జోస్ బట్లర్, ఫ్లయింగ్ బర్డ్ గ్లెన్ ఫిలిప్స్, రాహుల్ తెవాటియా రూపంలో బ్యాటింగ్ పటిష్టంగా ఉంది. కెప్టెన్ శుభ్‌మన్ గిల్ స్ట్రయిక్ రేట్ మెరుగుపర్చుకోవడంపై దృష్టి సారించాడు. గిల్, సాయి సుదర్శన్ జోడీ గత సీజన్‌లో చక్కని ఆరంభాలు ఇచ్చింది.

**సూపర్ ఫామ్‌లో సుదర్శన్**

ముఖ్యంగా సాయి సుదర్శన్ 15 మ్యాచ్‌ల్లో ఆరు హాఫ్ సెంచరీలు, ఒక సెంచరీ సహా మొత్తం 759 పరుగులతో టాప్ స్కోరర్‌గా నిలిచాడు. గాయం నుంచి కోలుకున్న దేశీయ క్రికెట్‌లోనూ అద్భుతమైన ఫామ్‌లో ఉన్నాడు. గాయం నుంచి కోలుకున్న సాయి సుదర్శన్ ఐపీఎల్‌కు ఆరు వారాలకు ముందే జట్టులోకి రావడం గుజరాత్‌కు కలిసివచ్చే అంశం. ఇంగ్లాండ్ ప్లేయర్ జోస్ బట్లర్ క్రీజ్‌లో ఉన్నంత సేపు బ్యాటింగ్‌ను అద్భుతంగా కొనసాగించడం కష్టమే. ఇక గ్లెన్ ఫిలిప్స్,వాషింగ్టన్ సుందర్, రాహుల్ తెవాటియా, రషీద్ ఖాన్, జాసన్ హోల్డర్ రూపంలో సూపర్ ఆల్‌రౌండర్ల అండ గుజరాత్‌కు ఉంది. అలాగే హైదరాబాదీ పేసర్ మహ్మద్ సిరాజ్, ప్రసిద్ధ్ కృష్ణ, హోల్డర్ రూపంలో పేస్ అటాక్... రషీద్‌ఖాన్, సుందర్ రూపంలో చక్కని స్పిన్ వేరియేషన్ ఉంది. వికెట్ కీపర్ బ్యాటర్ కుమార్ కుశాగ్ర బ్యాకప్‌గా ఉంటాడు.

**శ్రేయాస్ బ్యాటింగ్‌పైనే ఆశలు**

కెప్టెన్ శ్రేయాస్ అయ్యర్ కెప్టెన్సీలో పంజాబ్ కింగ్స్ గత ఏడాది ఫైనల్ చేరినా.. చివరి మెట్టుపై నిరాశపరుస్తూ రన్నరప్‌తోనే సరిపెట్టింది. అదే జోరును ఈ సీజన్‌లోనూ కొనసాగించాలన్న పట్టుదలతో బరిలోకి దిగుతున్నది. గత సీజన్‌లో కెప్టెన్‌గా శ్రేయాస్ జట్టును ముందుండి నడిపించాడు. 175కి పైగా స్ట్రైక్ రేట్‌తో 604 పరుగులు చేశాడు. పంజాబ్ జట్టు బలం దాని విధ్వంసకరమైన బ్యాటింగ్ లైనపే. ఐపీఎల్ 2025లో ప్రియాంష్ ఆర్య సంచలన తారగా నిలిచాడు. 17 మ్యాచ్‌ల్లో 179.24 స్ట్రైక్ రేట్‌తో 475 రన్స్ సాధించాడు. ప్రభ్‌సిమ్రాన్ సింగ్ జోడీగా మెరుపు ఆరంభాలు ఇచ్చారు. వీరిద్దరూ కలిసి 169 స్ట్రైక్ రేట్‌తో 1,024 పరుగులు సాధించారు. ఈ ఓపెనర్లు అదే ధాటి కొనసాగిస్తే పంజాబ్‌కు తిరుగుండదు. నెహాల్ వధేరా, శశాంక్ సింగ్‌లతో కూడిన మిడిల్ ఆర్డర్ పటిష్టంగా ఉంది. జోష్ ఇంగ్లిస్ స్థానంలో ఆస్ట్రేలియాకు చెందిన కూపర్ కానలీ రూపంలో పంజాబ్‌కు స్పెషలిస్ట్ బ్యాటర్ అందుబాటులోకి వచ్చాడు. వీరికి తోడుగా మార్కస్ స్టోయినీస్, ఒమర్జాయ్ ఉన్నారు. ముఖ్యంగా రషీద్ ఖాన్ నేతృత్వంలోని బలమైన స్పిన్ బౌలింగ్ దాడిని ఎదుర్కోవడంలో కీలకం కానుంది. ఇక బౌలింగ్ డిపార్ట్‌మెంట్‌కు వస్తే టీమిండియా ఓపెనింగ్ బౌలర్ అర్ష్‌దీప్ సింగ్,హర్‌ప్రీత్ బ్రార్,మార్కో జాన్సెన్, స్పెషలిస్ట్ స్పిన్నర్ చాహల్‌తో వైవిధ్యంగా ఉంది.

**హెడ్ టుహెడ్ రికార్డు**

పంజాబ్ కింగ్స్, గుజరాత్ టైటాన్స్ ముఖాముఖి రికార్డులో 3-3తో సమవుజ్జీగా ఉన్నాయి. గత సీజన్‌లో ఈ రెండు జట్ల మధ్య జరిగిన ఏకైక పోరులో పంజాబ్ కింగ్స్ 11 పరుగుల తేడాతో గెలుపొందింది.

**పిచ్, వెదర్ రిపోర్ట్**

గత ఏడాది న్యూ చండీగఢ్‌లో ఆడిన ఐదు మ్యాచ్‌ల్లో రెండు విజయాలు మాత్రమే సాధించిన పంజాబ్... ఈసారి తమ హోమ్ రికార్డ్‌ను మెరుగుపరుచుకోవాలని చూస్తోంది. ఈ పిచ్ 180 నుంచి 200 మధ్య పరుగులు నమోదయ్యే అవకాశం ఉంది. రెండో ఇన్నింగ్స్‌లో మంచు బౌలర్లకు ఇబ్బంది కలిగించే అవకాశం ఉన్నందున టాస్ నెగ్గి జట్టు మొదట బౌలింగ్ చేయడానికి మొగ్గు చూపే అవకాశం ఉంది.

# ఫిడే క్యాండిడేట్స్ టోర్నీలో ప్రజ్ఞానంద శుభారంభం



**ఫాఫోస్(సైప్రస్):** ఫిడే క్యాండిడేట్స్ టోర్నీలో భారత గ్రాండ్ మాస్టర్ ప్రజ్ఞానంద శుభారంభం చేశాడు. మొదటి రౌండ్‌లో డచ్ ఆటగాడు అనీష్ గిరికి చెక్ పెడుతూ పూర్తిపాయింట్ సాధించాడు. తొలి రౌండ్ తర్వాత అఫాబియానో కరువానాతో కలిసి ప్రజ్ఞానంద సంయుక్తంగా ఆధిక్యంలో నిలిచారు. ఉత్కంఠభరితంగా సాగిన మొదటి రౌండ్‌లో అనీష్ గిరిని 51 ఎత్తుల్లో ప్రజ్ఞానంద చిత్తు చేశాడు. ఈ గెలుపుతో ప్రజ్ఞానంద ఒక పాయింట్ దక్కించుకున్నాడు. ప్రపంచ కప్‌ఛాంపియన్ సిందరోవ్ తన అద్భుతమైన వ్యూహాత్మక నైపుణ్యాన్ని ప్రదర్శించి రష్యాకు చెందిన ఆండ్రీ ఎసిపెంకోపై పైచేయి సాధించగా, టోర్నమెంట్‌కు ముందు ఫేవరెట్‌గా ఉన్న కరువానా తన తోటి అమెరికన్ హికారు నకమురాను ఆశ్చర్యపరిచాడు. ఈ డబుల్ రౌండ్‌రాబిన్ టోర్నమెంట్‌లో ఎనిమిది మంది ఆటగాళ్లు పోటీపడుతున్నారు. మహిళల విభాగంలో భారత జీఎంలు దివ్యా దేశ్‌ముఖ్, వైశాలి తొలి రౌండ్ గేమ్‌లు డ్రాగా ముగించారు. భారత గ్రాండ్‌మాస్టర్, మహిళల ప్రపంచ కప్ ఛాంపియన్ దివ్య దేశ్‌ముఖ్... కోనేరు హంపీ స్థానంలో చివరి నిమిషంలో వచ్చిన ఉక్రెయిన్‌కు చెందిన అన్నా ముజిచుక్‌తో డ్రా చేసుకోగా... ఆర్. వైశాలి కొన్ని ఉత్కంఠభరితమైన క్షణాలను తట్టుకుని కజకిస్తాన్‌కు చెందిన బిబిసారా అసౌబాయేవాతో పాయింట్‌ను పంచుకుంది.

# సినర్ ఖాతాలో వరుసగా రెండో టైటిల్



**మియామి:** ప్రపంచ నంబర్ టూ జానిక్ సినర్ ఖాతాలో మరో టైటిల్ చేరింది. పురుషుల సింగిల్స్ ఫైనల్లో జిరి లెహెకాను 6-4, 6-4 తేడాతో వరుస సెట్లలో ఓడించి మియామి మాస్టర్స్ ట్రోఫీ అందుకున్నాడు. ఇటీవలే ఇండియన్ వెల్స్ టైటిల్ నెగ్గిన జానిక్ సినర్‌కు ఇది వరుసగా రెండో ట్రోఫీ. 2024లో మయామిని గెలుచుకున్న సినర్... గత సంవత్సరం మూడు నెలల డోపింగ్ నిషేధం కారణంగా టోర్నీకి దూరమయ్యాడు. గత సంవత్సరం పారిస్‌లో సాధించిన విజయంతో మొదలుపెట్టి, ఇప్పుడు వరుసగా మూడు మాస్టర్స్ 1000 ఈవెంట్‌లను గెలుచుకున్నాడు. 2017లో రోజర్ ఫెదరర్ తర్వాత ప్రతిష్టాత్మక హార్డ్‌కోర్ట్ టైటిల్స్ క్లీన్ స్వీప్ చేసిన మొదటి ప్లేయర్‌గా, ఒక్క సెట్ కూడా కోల్పోకుండా ఈ ఘనత సాధించిన తొలి ఆటగాడిగా నిలిచాడు. 22వ ర్యాంక్ చెక్ ఆటగాడైన లెహెకా మొదటి సీర్వస్ బ్రేక్ చేసిన సినర్...తొలి సెట్‌ను 6-4తో నెగ్గి పైచేయి సాధించాడు. ఆతర్వాత వర్షం కురవడంతో 90 నిమిషాల పాటు ఆటకు అంతరాయం ఏర్పడింది. రెండో సెట్ మొదలైన తర్వాత సినర్ అదే జోరు కొనసాగించాడు. రెండో సెట్‌లో ఏకైక బ్రేక్ సాధించి 5-4తో ఆధిక్యంలోకి వచ్చిన సినర్ ఆర్వాతి సర్వీసును నిలబెట్టుకుని సెట్‌ను, మ్యాచ్‌ను, టైటిల్‌ను చేజిక్కించుకున్నాడు. ఇది తనకు చాలా ప్రత్యేకమైన క్షణమని మ్యాచ్ అనంతరం సినర్ అన్నాడు.

# పోలీస్ ఫుట్‌బాల్ :అసోం రైఫిల్స్ జట్ల జైత్రయాత్ర



**హైదరాబాద్, మార్చి 30(వార్త క్రీడా ప్రతినిధి):** అఖిల భారత పోలీస్ ఫుట్‌బాల్ ఛాంపియన్ షిప్‌లో అసోం రైఫిల్స్ జట్లు విజయాలతోదూసుకుపోతున్నాయి. సోమవారం జరిగిన మ్యాచ్‌ల్లో అసోం రైఫిల్స్ పురుషులు, మహిళల జట్లు తమ ప్రత్యర్థి జట్లపై అలవోకగా గెలుపొందాయి. ఆర్టిలరీ గ్రౌండ్‌లో జరిగిన గ్రూప్-ఎఫ్ మ్యాచ్‌ను అసోం రైపిల్స్ ఏకపక్షంగా ముగించింది. 6-0 గోల్స్ తేడాతో తెలంగాణను ఓడించింది. ఈ మ్యాచ్‌లోనూ తెలంగాణ పోలీస్ జట్టు ఆట తీరు నిరాశపరిచింది. తెలంగాణ రక్షణ పంక్తిని చెల్లాచెదురు చేస్తూ అసోం రైఫిల్ ఫార్వర్డు గోల్స్ వర్షం కురిపించారు. ఏకంగా ఆరు గోల్స్ సాధించారు. తెలంగాణ పోలీస్‌కు ఇది వరుసగా మూడో ఓటమి.

ఇతర మ్యాచ్‌ల్లో రాజస్థాన్ 8-0 గోల్స్‌తో చండీఘడ్‌పై, ఢిల్లీ 4-1తో కర్ణాటకపై, ఒడిషా 2-1తో సీఆర్‌పిఎఫ్‌పై, గుజరాత్ 4-1తో ఆంధ్రప్రదేశ్‌పై, ఉత్తరప్రదేశ్ 4-0తో ఆర్పీఎఫ్‌పై గెలుపొందాయి. బీహార్, అరుణాచల్ ప్రదేశ్ మ్యాచ్ 2-2తో... పంజాబ్, ఐటీబీపీ మ్యాచ్ 1-1తో.. మధ్యప్రదేశ్, ఎస్ఎస్‌బీ 1-1 గోల్స్‌తో డ్రాగా ముగిశాయి. మహిళల విభాగంలో అసోం రైఫిల్స్ 4-0 గోల్స్‌తో ఒడిషాపై గెలుపొందగా, మణిపూర్ 2-1 గోల్స్‌తో తమిళనాడును ఓడించింది.




# దలాల్‌స్ట్రీట్ ఆల్‌టైమ్ లాస్

## బిఎస్ఇ కంపెనీల టర్నోవర్‌లో 9 లక్షల కోట్ల నష్టం

**ముంబయి, మార్చి 30:** దేశీయ మార్కెట్ సూచీలు వారం ప్రారంభంలోనే భారీ నష్టాలు చవిచూసాయి. దేశీయ, విదేశీ మార్కెట్ ధోరణులు,అ నిశ్చితులే ఈ పతనానికి కారణం అయ్యాయి. ఇప్పటికే ఇరాన్ అమెరికా ఉద్రిక్తతలు ఈనష్టాలను మరింతపెంచుతున్నాయి. ముడిచమురు ధరలు పెరుగుతుండటంతో ద్రవ్యోల్బణం ఆందోళన పెరిగింది. ఈపరిస్థితుల్లో రిస్క్ వద్దని ఇన్వెస్టర్లు విత్‌డ్రాచేస్తున్నారు. దీనితో అమ్మకాల ర్యాలీ కొనసాగింది. బిఎస్ఇ సెన్సెక్స్ 1635.67 పాయింట్లు పతనమై 71,947.55 పాయింట్ల వద్ద ముగిసింది. నిఫ్టీ 50 సూచీ కూడా 488.20 పాయింట్లు క్షీణించి 22,331.40 పాయింట్లకు చేరినట్లు స్పష్టం అయింది.

రెండు రోజుల ట్రేడింగ్‌లో సెన్సెక్స్ 4.41శాతం, నిఫ్టీ 4.18శాతం చొప్పున క్షీణించాయి. బిఎస్ఇలో నమోదిత కంపెనీల విలువలు రూ.9 లక్షలకోట్లు క్షీణించి మొత్తం కంపెనీల టర్నోవర్ రూ.4.12 లక్షలకోట్లకు తగ్గింది. బిఎస్ఇ 150 మిడ్‌క్యాప్‌సూచీ 2.51శాతం, 250 స్మాల్‌క్యాప్ సూచీ 2.57శాతంచొప్పున క్షీణించాయి. బిఎస్ఇలో 876షేర్లు మాత్రమే పెరిగితే 3563 కంపెనీలు దిగజారాయి. మొత్తం 161 కంపెనీలు ఎలాంటి మార్పులు లేకుండా కొనసాగాయి. 31వ తేదీ మహావీర్‌జయంతి సందర్భంగా మార్కెట్లకు సెలవుల్లోకి వెళతాయి. ఇక డాలరుతో రూపాయి మారకం విలువలు రికార్డుస్థాయిలో పతనమయ్యాయి. ఇంటర్ బ్యాంకు ఫారిన్ ఎక్స్ఛేంజి కౌంటర్‌లో భారత్ రూపాయి 95.22గా నమోదయింది. ఎంసిఎక్స్‌లో గోల్డ్ ఫ్యూచర్స్ జైన్ ఐదు సెటిల్‌మెంట్లకుగాను రూ.1,48,497గా నమోదయింది. కమోడిటీ మారెనకట్లలో బ్రెంట్ ముడిచమురు మేనెల సెటిల్‌మెంట్లు 2.68డాలర్లుపెరిగి బ్యారెల్‌కు 115.25 డాలర్లుగా కొనసాగాయి. కొత్తగా బిఎస్ఇలో లిస్ట్ అయిన సిఎంపిడి సంస్థ 154.05 వద్ద స్థిరపడింది. ఇష్యూధర 172గా ఉన్నా చివరకు అక్కడే సెటిల్ అయింది. బ్యాంకింగ్ స్టాక్స్ భారీగానష్టపోయాయి. నిఫ్టీ బ్యాంక్ సూచీ 3.82శాతం క్షీణించింది. యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా 6.55శాతం, కెనరా బ్యాంకు 5.21శాతం,బ్యాంక్‌ఆఫ్ బరోడా 5.07 శాతం, ఐడిఎఫ్‌సి ఫస్ట్‌బ్యాంకు 4.88శాతం, ఇండస్‌ఇడ్,ఎయు స్మాల్ ఫైనాన్స్ బ్యాంకులు 4.86శాతం,4.66శాతంగా క్షీణించాయి. యెస్ బ్యాంకు కూడా 4.64శాతం పంజాబ్‌నేషనల్ బ్యాంకు 4.12శాతం,ఎస్‌బిఐ 3.80, కోటక్ మహీంద్ర 3.59, ఫెడల్‌బ్యాంకు 3.34, యాక్సిస్‌బ్యాంకు 3.05, హెచ్‌డిఎఫ్‌సిబ్యాంకు 2.80, ఐసిఐసిఐబ్యాంకు 1.78శాతంచొప్పున క్షీణించాయి. అంతర్జాతీయంగా ధరలు పెరగడంతో దేశీయంగాఉన్న అల్యూమినియం కంపెనీల షేర్లు పెరిగాయి. నాక్ 4.14శాతం, హిందాల్కో 2.04శాతం చొప్పున పెరిగాయి. ఇక అర్బన్ కంపెనీ 3.49శాతం పెరిగింది. జూబిలియన్ ఫుడ్‌వర్క్స్ 4.23శాతం క్షీణిస్తే కెఎన్‌ఆర్ కన్‌స్ట్రక్షన్స్ 2.10శాతం పెరిగాయి. కోల్ ఇండియా షేర్లు 1.15శాతంపెరిగితే ఎన్విరో ఇన్‌ఫ్రా ఇంజనీర్స్ 1.92శాతం, దిలీప్ బిల్డ్‌కాన్ 0.19శాతం పెరిగాయి. సీగల్ ఇండియా 0.73శాతం చొప్పున పెరిగింది. రైల్‌టెల్‌కార్పొరేషన్ 5.51 శాతం, భెల్ 3.65శాతంచొప్పున క్షీణించాయి.

# జీవనకాల కనిష్టానికి భారత్ రూపాయి




**ముంబయి, మార్చి 30:** భారతీయ కరెన్సీ రూపాయి విలువ భారీగా పతనమవుతోంది. సోమవారం మరింత క్షీణించింది. పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు మొదలైనప్పటి నుంచి వేగంగా పడిపోతూ వస్తోంది. వారం ప్రారంభంలో మరింత పతనమై సరికొత్త జీవనకాల కనిష్ఠ స్థాయిని నమోదు చేసింది. డాలరుతో పోలిస్తే రూపాయి విలువ తొలిసారి 95మార్కును దాటింది. ఇంట్రాడేలో ఒక స్థాయిలో రూ.95.22 వద్ద కనిష్ఠాన్ని తాకింది. అంతర్జాతీయంగా ముడి చమురు ధరలు పెరగడం, భౌగోళిక ఉద్రిక్తతలు రూపాయి విలువపై ఒత్తిడి పెంచుతున్నాయి.

రూపాయి పతనాన్ని అడ్డుకునేందుకు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చర్యలు చేపట్టినా క్షీణత ఆగకపోవడం గమనార్హం. ఆర్‌బీఐ మంత్రం పని చేయడం లేదని విశ్లేషకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇరాన్‌ఇజ్రాయెల్, అమెరికా యుద్ధం గతనెల 28న మొదలైంది. అప్పటి నుంచి చూసుకుంటే రూపాయి విలువ దాదాపు4.1శాతం మేర పడిపోయింది. ఈనెల 27వ తేదీన తొలిసారి 94.82 వద్ద ఆల్ టైమ్‌ని తాకింది.

దీంతో రూపాయి పతనాన్ని అడ్డుకునేందుకు రిజర్వ్ బ్యాంక్ చర్యలు చేపట్టింది. ప్రతి రోజూ ట్రేడింగ్ ముగిసే నాటికి ఆన్‌షోర్ మార్కెట్లో బ్యాంకులు 100 మిలియన్ డాలర్ల వరకే ఓపెన్ పొజిషన్లు ఉంచుకునేలా కొత్త రూల్స్ తీసుకొచ్చింది. అంతకు ముందు ఈ పరిమితి 100 కోట్ల డాలర్ల వరకు ఉండేది. ఏప్రిల్ 10 నుంచి కొత్త రూల్స్ అమలులోకి రానున్నాయి. దీంతో సోమవారం ఉదయం రూపాయి విలువ కాస్త పుంజుకుంది. 128 పైసలు పుంజుకొని 93.57 వద్దకు పెరిగింది. మార్కెట్లు ముగిసే నాటికి మళ్లీ భారీగా పడిపోయింది. తొలిసారి 95 మార్క్ దాటింది. పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్తతల కారణంగా బ్రెంట్ క్రూడ్ ఆయిల్ ధర బ్యారెల్ కు 115డాలర్లకు చేరింది. ముడి చమురు ధర పెరగడంతో మన దేశానికి దిగుమతి బిల్లుల భారం భారీగా పెరుగుతోంది.

మరోవైపు ఎగుమతులు బలహీనపడుతున్నందున కరెంట్ ఖాతా లోటు పెరిగేందుకు కారణమవుతోంది. ఫలితంగా డాలర్ విలువ పెరిగి రూపాయి మారకపు విలువ క్షీణిస్తోంది. మరోవైపు దేశీయ ఈక్విటీ మార్కెట్లో విదేశీ మదుపరులు తమ పెట్టుబడులు విత్‌డ్రా చేస్తున్నారు. దీనివల్లకూడా రూపాయి విలువ బలహీన పడేలా చేస్తోంది. దేశీయ స్టాక్ మార్కెట్లు మళ్లీ భారీగా పడిపోయాయి. సెన్సెక్స్ 1636 పాయింట్ల మేర నష్టపోయింది. నిఫ్టీ 50 ఇండెక్స్ 22,350 దిగువకు చేరుకుంది. ఇరాన్ యుద్ధం తీవ్రమవడం, చమురు ధరలు పెరగడం, విదేశీ పెట్టుబడులు తరలిపోవడం వంటి కారణాలతో మార్కెట్లు పడిపోతున్నాయని విశ్లేషకుల అంచనా.

# ఐఐపి సూచీకి తయారీ రంగం మద్దతు



**ముంబయి, మార్చి 30:** భారత్‌పారిశ్రామిక ఉత్పత్తి సూచీ ఫిబ్రవరిలో 5.2శాతంపెరిగింది. అంతకుముందునెలలో ఉన్న 4.8శాతంతో పోలిస్తే స్వల్పంగా పెరిగింది. ఉత్పత్తిరంగంలో తయారీ వృద్ధి చెందడమే ఇందుకు కారణమని కేంద్ర అర్థ గణాంక శాఖ ప్రటించింది. తయారీ రంగ ఉత్పత్తి 6శాతంపెరిగింది. విద్యుత్ ఉత్పత్తి మందగించింది. 5.1శాతంనుంచి 2.3శాతానికి పడిపోయినా ఉత్పత్తిరంగం సూచీకి దన్నుగా నిలిచింది. ఇంటర్మీడియేట్ గూడ్స్ ఉత్పత్తి ఫిబ్రవరిలో 7.7శాతం నమోదయింది. అదే జనవరిలో 6.3శాతంనుంచి కొంతమేర పెరిగితే మౌలికవనరుల రంగ ఉత్పత్తుల వృద్ధి స్వల్పంగా ఉంది. 14.6శాతంనుంచి 11.2శాతం మాత్రమే నమోదయింది. ఇక వినియోగరంగంలో కొంతమెరుగుపడింది. వినియోగరంగ ఉత్పత్తుల తయారీ 7.2శాతంనుంచి 7.3శాతానికి పెరిగింది. ఐఐపి సూచీ వివరాలుచూస్తుంటే ఇరాన్‌యుద్ధం భారత్ ఉత్పత్తిరంగంపై ఎలాంటి ప్రభావంచూపించలేదని తెలుస్తోంది. అయితే వాణిజ్య ఎల్పీజీ సరఫరాను మాత్రం కొంత దెబ్బతీయడంతో కొన్ని ఫ్యాక్టరీల్లో ఉత్పత్తికి ఆటంకాలు ఎదురయ్యాయి. ప్రత్యేకించి ఎంఎస్ఎంఇ రంగాన్ని ఈ ఎల్పీజీ సరఫరా దెబ్బతీసిందని, భారతీయ పారిశ్రామికవేత్తల సంఘం ఛైర్మన్ కెఇ రఘునాథన్ అన్నారు. భారీ కార్పొరేషన్లుగా కాకుండా ఎంఎస్ఎంఇలు కేవలం స్వల్పమార్జిన్లతోనే కొనసాగుతాయి. ఇంధన వ్యయం పెరగడం, ఎల్పీజీ సరఫరా అంతంతమాత్రంగానే ఉండటం, వర్క్‌ఫోర్స్ తగ్గించుకోవాల్సిరావడంతోపాటు ఉత్పత్తిని కూడా తగ్గించుకున్నాయి.

# బడ్జెట్ అంచనాల్లో 80.4శాతం లోటు



**న్యూఢిల్లీ, మార్చి 30:** కేంద్ర ఆర్థికలోటు బడ్జెట్‌లో పొందుపరిచిన అంచనాల్లో80.4 శాతానికి చేరింది. మొదటి 11నెలలకాలంలో 80 శాతానికిపైగానమోదయినట్లు ఆర్థికశాఖ అంచనా వేసింది. రెవెన్యూ, వ్యయం మధ్య తేడా 12.53 లక్షల కోట్లుగా ఉంది. ఏప్రిల్‌నుంచి ఫిబ్రవరి వరకూ ఈ మొత్తం తేడా కనిపించింది.ఇ పూర్తి సంవత్సర టార్గెట్ రూ.15.58 లక్షలకోట్లుగా ఉంది. కాగ్ విడుదలచేసిన వారాంతపు డేటాలోనే ఈ వివరాలు వెల్లడించింది. గత ఏడాది ఇదే కాలంలో ఆర్థికలోటు రూ.13.46 లక్షలకోట్లుగా ఉంది. నికర పన్నురాబడులు వేగం పుంజుకున్నాయి. సమిష్టిగా మొత్తం 21.45 లక్షలకోట్లకు చేరుతున్నాయి. వార్షిక టార్గెట్‌లో 80.2శాతం సాధించాయి. జనవరి వరకూ పన్నురాబడులు 78.3 శాతంగా ఉనానయి. నికర పన్ను వసూళ్ల 79.6 శాతంగా ఉన్నట్లు తేల్చింది. మూలధన వ్యయం రూ.9.29 లక్షలకోట్లుగా ఉంది. బడ్జెట్ టార్గెట్‌లో 84.8శాతంగా ఉంది. గతనెలవరకూ కూడా మూలధన వ్యయం 8.42లక్షలకోట్లుగా ఉంది. వార్షిక బడ్జెట్‌లో 76.8శాతం సాధించినట్లు వెల్లడించింది. ఇక కేంద్ర ద్రవ్యలోటు ఏప్రిల్ ఫిబ్రవరి నెలల కాలానికిగాను రూ.3.89 లక్షల కోట్లుగా ఉంది. వార్షిక టార్గెట్‌లో 73.8శాతంగా ఉంది. గత ఏడాది ఇదే టార్గెట్ బడ్జెట్ అంచనాల్లో 87.1శాతంగా ఉంది. మొదటి 11 నెలలకుగాను వ్యయం 40.44 లక్షల కోట్లుగా ఉంది. అంచనా బడ్జెట్‌లో 81.5శాతంగా ఉందని కాగ్ వెల్లడించింది. ఏప్రిల్ ఫిబ్రవరి మధ్యకాలంలో మొత్తం రాబడులు రూ.27.91 లక్షలకోట్లుగా ఉన్నాయి.

# ఐదుకంపెనీలుగా వేదాంత డీమెర్జర్




**ముంబయి, మార్చి 30:** ప్రముఖ మైనింగ్, మెటల్స్ దిగ్గజం వేదాంత కంపెనీ ఛైర్మన్ అనిల్ అగర్వాల్ వేదాంత గ్రూపులో భారీ డీమెర్జర్ ప్రక్రియను ధృవీకరించారు. ఏప్రిల్ 1వ తేదీ నుంచి ప్రారంభం కానున్న ఈ ప్రక్రియ ద్వారా వేదాంత లిమిటెడ్ ఐదు కొత్త స్వతంత్ర కంపెనీలుగా విడిపోనుందని తెలిపారు. నిజానికి ఈ డీమెర్జర్ ప్రక్రియ ఇన్వెస్టర్ల పోర్ట్‌ఫోలియోను భారీగా పెంచనుంది. ప్రస్తుతం మీ దగ్గర వేదాంత లిమిటెడ్‌కు చెందిన ఒక్క షేరు ఉంటే, డీమెర్జర్ పూర్తయిన తర్వాత మీ వద్ద మొత్తం 6 షేర్లు ఉంటాయి. వ్యాపార కార్యకలాపాలను సరళీకృతం చేసేందుకు అనిల్ అగర్వాల్ వేదాంతను కింది ఐదు విభాగాలుగా విడగొడుతున్నట్లు తెలిపారు. వేదాంత అల్యూమినియం, వేదాంత ఆయిల్‌గ్యాస్ , వేదాంత స్టీల్ ఫెర్రస్ ఇనుము, ఉక్కు వ్యాపారం, వేదాంత బేస్ మెటల్స్ రాగి, జింక్ వంటి లోహాలు, వేదాంత పవర్ విద్యుత్ ఉత్పత్తి రంగాలుగా విభజించారు. ఈ ఐదు కంపెనీలకు మాతృ సంస్థ అయిన వేదాంత లిమిటెడ్ ఇకపై కేవలం పెట్టుబడులు, సెమీకండక్టర్ల వంటి భవిష్యత్ టెక్నాలజీ ప్రాజెక్టులపై మాత్రమే దృష్టి సారిస్తుంది.

2025 డిసెంబర్ నాటికి కంపెనీపై రూ.60,624 కోట్ల అప్పు ఉంది. వచ్చే మూడేళ్లలో సుమారు 300కోట్ల రుణాన్ని తగ్గించుకోవాలని అనిల్ అగర్వాల్ లక్ష్యంగా పెట్టుకున్నారు. విడిపోయిన కంపెనీలలో వాటాలను విక్రయించడం ద్వారా ఈ అప్పు తీర్చడం సులభమవుతుందని ఆయన అభిప్రాయపడుతున్నారని సమాచారం. ప్రస్తుతం ఉన్న2700 కోట్ల మార్కెట్ క్యాప్, ఐదు కంపెనీలు విడిపోయిన తర్వాత అంతకంటే ఎక్కువ విలువను సంతరించు కుంటుందని కంపెనీ ఆశిస్తోంది. ఇప్పటివరకు ఆయిల్, గ్యాస్, పవర్ వంటి అన్ని వ్యాపారాలన్నీ ఒకే గొడుగు కింద ఉండేవి. ఇకపై ఇన్వెస్టర్లు తమకు నచ్చిన రంగంలో పెట్టుబడి పెట్టే అవకాశం లభిస్తుంది. ప్రతి కంపెనీకి ప్రత్యేక బోర్డ్, యాజమాన్యం ఉండటం వల్ల నిర్ణయాలు వేగంగా జరిగి లాభాలు పెరిగే అవకాశం ఉంది. ఏప్రిల్ 1 నుంచి ప్రారంభమయ్యే ఈ ప్రక్రియ వేదాంత ఇన్వెస్టర్లకు ఒక లాటరీ వంటిదని మార్కెట్ నిపుణులు భావిస్తున్నారు. అప్పుల నుంచి విముక్తి పొంది, కొత్త కంపెనీలతో వేదాంత గ్రూప్.. మార్కెట్‌లో సరికొత్త రికార్డులు సృష్టిస్తుందో లేదో చూడాలి.

# ఆర్థిక వ్యవస్థలోకి ఆర్‌బిఐ 84,582 కోట్ల లిక్విడిటీ

**ముంబయి, మార్చి 30:** దేశ ఆర్థికవ్యవస్థలో నగదు లభ్యతను పెంచేందుకు ఆర్బీఐ కసరత్తులు షూరూచేసింది. రిజర్వుబ్యాంకు నిర్వహించిన మొదటి 3 రోజుల విఆర్ఆర్ వేలంలో 50,001 కోట్లను ప్రవేశపెట్టింది. సోమవారం నిర్వహించిన ఈ వేలంలో కటఆఫ్ రేటు 5.34 శాతం కాగా, వెయిటెడ్ సగటు రేటు 5.44 శాతంగా ఉన్నట్లు ఆర్బీఐ విడుదల చేసిన ప్రకటనలో తెలిపింది. తరువాత రోజు నిర్వహించిన మరో వేలంలో ఆర్బీఐ రూ.34,581 కోట్లను ప్రవేశపెట్టింది. ఈ వేలంలో కట్‌ఆఫ్ రేటు 5.26 శాతం, వెయిటెడ్ సగటు రేటు 5.30 శాతంగా నమోదైంది. మొదటి వేలంలో రూ.50,000 కోట్ల నోటిఫైడ్ మొత్తానికి వ్యతిరేకంగా రూ.57,287 కోట్ల బిడ్లు వచ్చినప్పటికీ, ఆమొత్తంలో



50వేల కోట్ల బిడ్లను మాత్రమే ఆర్బీఐ అంగీకరించింది. రెండో వేలంలో వచ్చిన బిడ్లు నోటిఫైడ్ మొత్తానికి తక్కువగా ఉన్నాయి. ప్రస్తుతం, మార్చి 27 నాటికి బ్యాంకింగ్ వ్యవస్థలో సుమారు రూ.1.27 లక్షల కోట్ల అదనపు లిక్విడిటీ ఉన్నట్లు అంచనా. గత కొన్ని రోజుల్లో, వివిధ కాలపరిమితుల విఆర్ఆర్ వేలంపాటల ద్వారా ఆర్బీఐ మొత్తం రూ.2,73,530 కోట్ల తాత్కాలిక నగదు లభ్యతను వ్యవస్థలోకి ప్రవేశపెట్టింది. 2026 జనవరి నుండి ప్రభుత్వ సెక్యూరిటీల ఓపెన్ మార్కెట్ కొనుగోళ్ల ద్వారా భారతీయ రిజర్వ్ బ్యాంకు రూ.3.50 లక్షల కోట్ల స్థిరమైన నగదు లభ్యతను బ్యాంకింగ్ వ్యవస్థలోకి ప్రవేశపెట్టింది.

Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DameriaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps. Reproduction in whole or in part without written permission of the publisher is prohibited.

తూర్పుగోదావరి, కాకినాడ, పోలవరం,
డా.బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ

తెలుగు జాతీయ దినపత్రిక
వార్త

రాజమహేంద్రవరం | సోమవారం 30 మార్చి 2026 | I





# రూ. 1.46 కోట్ల అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టిన మంత్రి వాసంశెట్టి సుభాష్



**కె.గంగవరం,మార్చి 30,( ప్రభాతవార్త):** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కె. గంగవరం మండలంలో రూ. 1 కోటి 46 లక్షల వ్యయంతో చేపట్టిన పలు అభివృద్ధి పనులను రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ సోమవారం ప్రారంభించారు. కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం, ఏఎంసీ చైర్మన్ అక్కల రిశ్వంత్ రాయ్, జనసేన ఇన్చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్ లతో కలిసి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.కె గంగవరం మండలం పాత కోట గ్రామంలో రూ. 40 లక్షలతో నిర్మించిన గ్రామ సచివాలయం, దంగేరు గ్రామంలో రూ. 30 లక్షలతో నిర్మించిన గ్రామ సచివాలయం, అదే గ్రామంలో రూ. 20 లక్షలతో నిర్మించిన రెండు సిమెంట్ రోడ్లను మంత్రి ప్రారంభించారు. అలాగే శివల గ్రామంలో రూ. 43.60 లక్షలతో నిర్మించిన గ్రామ సచివాలయం, రూ. 9 లక్షలతో నిర్మించిన సిమెంట్ రోడ్డును ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి వాసంశెట్టి సుభాష్ మాట్లాడుతూ నియోజకవర్గంలో మౌలిక సదుపాయాల కల్పనకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ అభివృద్ధి పనులు చేపడుతున్నామని తెలిపారు. అభివృద్ధి అనేది నిరంతర ప్రక్రియ అని, గ్రామ సచివాలయాల ద్వారా ప్రజలకు మరింత మెరుగైన పాలన అందిస్తున్నామని పేర్కొన్నారు. [illegible] గ్రామంలో విద్యార్థిని విద్యార్థులతో [illegible] వాటి నాణ్యతను పరిశీలించారు. ఈ [illegible] శ్రీనివాస్, ఎంపీడీవో ఎం శ్రీనివాస్, [illegible] అధ్యక్షులు మేడిశెట్టి రవికుమార్, [illegible] రామచంద్రపురం రూరల్ మండల [illegible] నియోజకవర్గ రైతు అధ్యక్షులు [illegible] నిడదవోలు సుబ్రమణ్యం, పప్పుల [illegible] పంచాయతీ పాలకవర్గ సభ్యులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పేదరిక నిర్మూలన దిశగా కూటమి పాలన



**రాజమహేంద్రవరం సిటీ, మార్చి 30( ప్రభాతవార్త).** స్వర్ణాంధ్ర విజన్ 20 47 లక్ష్యంతో పేదరిక నిర్మూలన దిశగా కూటమి ప్రభుత్వం గత ఏడాది పి4 కార్యక్రమాన్ని ప్రారంభించిందని జిల్లా ఇన్చార్జి మంత్రి ఇరిగేషన్ శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. సోమవారం రాజమహేంద్రవరం జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించిన పి4 నాలుగవ వార్షికోత్సవ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ప్రజలు పారిశ్రామికవేత్తలు ఎన్నారైల సాయంతో రాష్ట్రంలో పేదరిక నిర్మూలించే దిశగా ప్రభుత్వం కృషి చేస్తున్నాను. సామాజిక వెనుకబాటు ఉండకూడదని అంబేద్కర్ ఆశయ సాధన లక్ష్యంగా పి ఫోర్ కార్యక్రమం అమలు చేస్తున్నామని చెప్పారు. ఈ జిల్లాలో 67 వేల ఎనిమిది వందల ఒకటి బంగారు కుటుంబం గుర్తించమని 4422 మంది మార్గదర్శకులు సహకారంతో 27 33 3 కుటుంబాలను దత్తత తీసుకొని చేయూత అందించమన్నారు. జిల్లా నియోజకవర్గ స్థాయిలో ఉత్తమ సేవలందించిన మార్గదర్శకులను మంత్రి నిర్మల సత్కరించారు. ఆర్థికంగా అగ్రభాగాన ఉన్న 10 శాతం మంది అట్లడుగున ఉన్న 20 శాతం మందికి ఆసరాగా ఉండటమే పి ఫోర్ లక్ష్యన్నారు. పి ఫోర్ వార్షికోత్సవ అంటే ఏడాది విజయాలు కాదు భవిష్యత్తు లక్ష్యాలు నిర్దేశించుకోవడమే అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వైభవోపేతంగా తొలి తిరుపతి శృంగార వల్లభుడి దివ్య కళ్యాణం

### గోవిందనామ స్మరణతో మారుమోగిన తిరుపతి -వేలాదిగా తరలివచ్చిన భక్తులు

**పెద్దాపురం, మార్చి 30(ప్రభాత వార్త )** కాకినాడ జిల్లాలోని పెద్దాపురం మండలం తొలి తిరుపతి స్వయంభూ శృంగార వల్లభుడు దివ్య కళ్యాణం ఆదివారం రాత్రి అత్యంత వైభవోపేతంగా జరిగింది. గోవింద నామస్మరణలతో వేలాదిల భక్తుల జన సందోహం మధ్య ఆలయ చైర్మన్ మొయిళ్ల సంధ్య కృష్ణమూర్తి, కార్యనిర్వహణాధికారి వడ్డి శ్రీనివాస్, గ్రామ సర్పంచ్ మొయిళ్ల కృష్ణమూర్తి ఆధ్వర్యంలో శృంగార వల్లభుడి ఉభయ దేవరులైన లక్ష్మీదేవి, భూదేవి కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చిన రాజప్ప, డిసిసిబి చైర్మన్ తుమ్మల బాబులు స్వామి కళ్యాణ మహోత్సవాన్ని ప్రారంభించి స్వామి వారి దివ్య కల్యాణాన్ని వీక్షించారు. వందల సంఖ్యలో దంపతులు పీటలపై ఆశీనులు కాగా ఉత్సవ దేవతామూర్తులను ఆలయ అర్చకులు పెద్దింటి పురుషోత్తమాచార్యులు, నారాయణాచార్యులు, వేదపండితుల మంత్రోచ్చారణల మధ్య ఆలయ నుంచి మండపానికి తీసుకువచ్చి స్వామి వారి కళ్యాణాన్ని జరిపించారు. దేవాదాయ శాఖాధికారులు స్వామి వారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారి కళ్యాణాన్ని తిలకించారు. జిల్లాలోని అనేక ప్రాంతాల నుంచి భక్తులు స్వామి వారి కళ్యాణానికి వచ్చి స్వామిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. భారీ విద్యుద్దీలంకరణ, మందుగుండు సామాగ్రి, కోలాటం వంటి సాంస్కృతిక కార్యక్రమాలు, స్వామి వారి కళ్యాణం మధ్య ఆలయ ప్రాంగణం గోవిందనామ స్మరణతో మారుమ్రోగింది. ఆధ్యాత్మికను సంతరించుకుంటూ అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.





# శ్రీ బాల బాలాజీ స్వామి వారి ఆదాయం రూ.56 లక్షల 8 వేలు

**మామిడికుదురు.మార్చి 30(ప్రభాతవార్త)** అప్పనపల్లి శ్రీ బాల బాలాజీ స్వామి వారి హుండీల ఆదాయాన్ని సోమవారం లెఖించారు.68 రోజులకు గాను ఆలయ ప్రధాన హుండీల నుండి నగదు రూ.55,78,608 లు అన్న ప్రసాదం హుండీ నుండి రూ.29,612 లు వెరసి మొత్తం ఆదాయం రూ.56,08,220 లు వచ్చినట్టు ఆలయ సహాయ కమీషనర్, కార్యనిర్వాహణాధికారి ఎం.రాంబాబు రెడ్డి, ఆలయ వంశపారంపర్య ధర్మకర్త మొల్లేటి లక్ష్మీనారాయణ తెలిపారు.దీనితో పాటు బంగారం 17 గ్రాములు, వెండి 250 గ్రాములు సమకూరినట్టు వారు పేర్కొన్నారు.ఈ హుండీల లెఖింపు కార్యక్రమంలో పర్యవేక్షణాధికారిగా అమలాపురం గ్రూప్ టెంపుల్స్ కార్యనిర్వాహణాధికారి ఆర్.శ్రీనివాస్, అర్చకస్వాములు, గ్రామస్తులు,ఆలయ సిబ్బంది,పత్రికా ప్రతినిధులు,బ్యాంక్ ఆఫ్ బరోడా అప్పనపల్లి సిబ్బంది పాల్గొన్నారు.




# పునాది అక్షరాశ్యత పై ఆన్‌లైన్ పరీక్షలు నిర్వహించండి..

**రాజవొమ్మంగి, మార్చి 30, ప్రభాతవార్త** రాజవొమ్మంగి మండలంలో ఎంపిక చేసిన 24 ప్రాథమిక పాఠశాలల్లో పునాది అక్షరాస్యత, సంఖ్యాశాస్త్రంపై ఆన్ లైన్ పరీక్షలను నిర్వహించాలని రీజినల్ జాయింట్ డైరెక్టర్ విజయ్ భాస్కర్ రాజవొమ్మంగి మండల విద్యాధికారి. 2 సూరయ్యరెడ్డి, సిఆర్పిలను ఆదేశించారు. సోమవారం రాజవొమ్మంగి మండలంలో రాజవొమ్మంగి జిల్లాపరిషత్, ఆశ్రమోన్నత పాఠశాల, సింగంపల్లి బాలికొన్నత అశ్రమ పాఠశాలల్లో జరుగుతున్న పదోతరగతి పరీక్షల కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీలను నిర్వహించారు. పరీక్ష కేంద్రాల గదులు బయట పరిశీలించారు. అప్పుడు పరీక్షలు వ్రాసే గదుల లోపలికి వెళ్లారు. అనంతరం రాజవొమ్మంగి విద్యాశాఖ కార్యాలయంలో సిఆర్పిలతో మాట్లాడుతూ జి. ఎఫ్. ఎల్. ఎన్. ఒఆన్లైన్ పరీక్షల పరిశీలకులుగా డైట్ శిక్షణ పొందుతున్నవారు వస్తారని అన్నారు. విద్యార్థులు చదవడం, వ్రాయడం అన్ని అంశాలపై పరీక్షలు ఉంటాయన్నారు. తెలుగు, గణితం, ఆంగ్లంల పట్ల విద్యార్థుల సామర్థ్యం తెలుస్తుందన్నారు. ఈకార్యక్రమంలో యం. ఇ. ఓ. 2 టి. సూరయ్యరెడ్డి, సిఆర్పీలు శ్రీనివాస్, విష్ణువర్ధన్, ఆదినారాయణరెడ్డి, సతీష్, మంగరాజు, సిబ్బంది ఉషాభాల, సుజాత, ఏసుబాబు పాల్గొన్నారు.



# ఆత్మరక్షణకు, ఆరోగ్యానికి మార్షల్ ఆర్ట్స్ ఎంతైనా అవసరం : విక్టరీ వెంకటరెడ్డి

**రావులపాలెం, మార్చి 30 (ప్రభాతవార్త) :** స్థానిక మదర్ తెరిసా స్పోర్ట్స్ ఒ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో పోతంశెట్టి రామరెడ్డి పార్కులో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా స్థాయి బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్ పోటీలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన గొలుగూరు వెంకటరెడ్డి మాట్లా డుతూ, ప్రస్తుత కాలంలో బాలబాలికల ఆరోగ్యం, ఆత్మరక్షణ కోసం మార్షల్ ఆర్ట్స్ ఎంతో అవసరమని పేర్కొన్నారు. చిన్నారులకు సమర్థవంతంగా శిక్షణ అందిస్తున్న అబ్బులు మాస్టర్ సేవలను ఆయన అభినందించారు. రావులపాలెం రూరల్ సీఐ విద్యాసాగర్ మాట్లాడుతూ, సమాజంలో స్త్రీలపై పెరుగుతున్న నేరాలను ఎదుర్కోవడానికి మార్షల్ ఆర్ట్స్ వంటి యుద్ధ విద్యలు నేర్చుకోవడం అత్యంత అవసరమని, ఇవి ఆత్మరక్షణకు దోహదపడతాయని తెలిపారు.కార్యక్రమంలో గొలుగూరి మునిరెడ్డి, చిలుకూరి సతీష్ రాజు, యాండ్ర అవినాష్, కర్రి సుబ్బారెడ్డి, వెలగల కాశి విశ్వేశ్వర్ రెడ్డి, డాక్టర్ చిన్నమని హంస, ఈపుగంటి పద్మావతి తదితరులు పాల్గొన్నారు.



# పొన్న వాహనంపై విహరించిన శ్రీవారు....

### మూడవ రోజు అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు.

**ఆత్రేయపురం, మార్చి, 30,(ప్రభాత వార్త)** ఏడువారాల వెంకన్న గా ప్రసిద్ధి చెందిన కోనసీమ తిరుమల వాడపల్లి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దివ్య కళ్యాణ మహోత్సవాల్లో భాగంగా మూడవ రోజు ఉభయ దేవేరులతో కలిసి శ్రీ స్వామివారు పొన్న వాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు. వేకువజామున మేలుకొలుపు సేవతో కార్యక్రమాలు ప్రారంభమై, తీర్థ బిందె తెచ్చుట, విశేషార్చన, నిత్య హోమము, బలిహరణ, ద్రవిడ వేద పారాయణ, నీరాజన, మంత్రపుష్పం వంటి పూజా కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.ఆలయ చైర్మన్ ముదునూరి వెంకటరాజు, డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధరరావు ఆధ్వర్యంలో ఉత్సవాలు నిర్వహించగా,సాయంత్రం వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు మధ్య పొన్న వాహన సేవ అంగరంగ వైభవంగా జరిగింది. ఈ సేవలో డిప్యూటీ కమీషనర్, ఈఓ నల్లం సూర్య చక్రదరరావు ధర్మకర్తల మండలి సభ్యులు తమ్మన సాయి ప్రసాద్, చలుమూరి రాంబాబు,వాడపల్లి సుందర శేషావతారం, ఏపుగంటి ఆలయ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు. ఈ ఉత్సవాలను తిలకించడానికి అశేష సంఖ్యలో భక్తులు తరలి వచ్చి స్వామివారి దర్శించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

### బాలల హక్కుల పరిరక్షణ చైర్మన్ గా వేటుకూరి



**అయినవిల్లి మార్చి 30 ప్రభాతవార్త** ఆంధ్ర రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ చైర్మన్గా వేటుకూరి సూర్యనారాయణ రాజు మాగం గ్రామంలో సోమవారం బాధ్యతలు స్వీకరించారు ఈ సందర్భంగా సూర్యనారాయణ రాజు మాట్లాడుతూ బాలల హక్కుల పరిరక్షణకు కట్టుబడి ఉంటామని వాగ్దానం చేశారు జిల్లా బిజెపి ఉపాధ్యక్షు గనిశెట్టి వెంకటేశ్వరరావు మాగం గ్రామంలో జరిగిన కార్యక్రమంలో సూర్యనారాయణ రాజుని ఘనంగా సన్మానించారు మండల బిజెపి అధ్యక్షుడు యనమదుల వెంకటరమణ కార్యవర్గ సభ్యులు శ్రీనివాసరాజు బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు



# రెడ్డిపల్లి సర్పంచ్ కు ఘన సన్మానం

**అమలాపురం,మార్చి 30 ప్రభాతవార్త ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ప్రతినిధి.** రెడ్డిపల్లి గ్రామ సర్పంచ్ కరాటం ప్రసన్న ప్రవీణ్ ను(దేవి సెంటర్) నందు గ్రామ ప్రజలు ఘనంగా సన్మానం జరిపి సర్పంచ్ గ్రామానికి చేసిన సేవలను కీర్తించి సమాజ సేవే తన సేవగా భావించారని అన్నారు.ఈ కార్యాక్రమం లో రేలంగి ముకుందరావు,కంచర్ల బాబులు ,దంపతులు,కరాటం నాని (సురేష్),సాపిరెడ్డి తాతజీ,గుర్రం ధర్మరాజు,కరాటం దొరబాబు, కరాటం సూర్య భాస్కరరావు,కొలిశెట్టి ప్రకాష్,కె. మనోహర్,కరాటం వెంకటేశ్వరరావు, పోలిశెట్టి శ్రీను,కె.గణపతి, అల్లాడి సత్తిబాబు,కరాటం స్వామి నాయుడు,వై.బాబులు,అబ్బిరెడ్డి రాముడు తధితరుల ఆద్వర్యం లో గ్రామ ప్రజలు సన్మానం జరిపారు.

# గిరిజనుల సమస్యలపై నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు : కలెక్టర్ దినేష్ కుమార్



**రంపచోడవరం మార్చి 30 (ప్రభాతవార్త).** సోమవారం ఐ టి డి ఏ కార్యాలయ పిజిఆర్ఎస్ సమావేశ మందిరంలో జిల్లా స్థాయిలో నిర్వహించిన పిజిఆర్ఎస్ లో మొత్తం 150 అర్జీలు అందినట్లు కలెక్టర్ కె. దినేష్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ దినేష్ కుమార్ మాట్లాడుతూ ప్రజల సమస్యల పరిష్కారానికి అధికారులు బాధ్యత, జవాబుదారీతనం తో వ్యవహరించాలని స్పష్టం చేశారు. ప్రజలకు చేరువగా అధికారులు క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండాలి అని ప్రజల సమస్యలు పరిష్కార మార్గంలో ఏ విధమైన నిర్లక్ష్యం సహించబడదని స్పష్టం చేశారు. పోలవరం జిల్లాను డిసెంబర్ 31న కొత్త జిల్లాగా ఏర్పాటు చేయడం రంపచోడవరం, చింతూరు ప్రాంత గిరిజనుల ప్రజల చిరకాలంగా ఆకాంక్ష నెరవేర్చడమేనని ముఖ్య ఉద్దేశ్యం అని తెలిపారు. గిరిజనుల సాధికారత దిశగా ప్రతి శాఖ కట్టుబడి పనిచేయాలని ఆదేశించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఏజెన్సీ సందర్శనలో ఒక విషయం స్పష్టం చేసే వారని, ఎక్కడైతే అవకాశాలు అందిపుచ్చుకుంటే ఫలితాలు సాధించడం లో నిజమైన సంతృప్తి ఉంటుందని తెలిపారు. అందుకు అనుగుణంగా మనందరం ఒక టీం గా కలిసి పని చేయాల్సి ఉన్నాయని అన్నారు. అగ్ని ప్రమాదాలు, విద్యుత్ శాఖ అలాగే, లా అండ్ ఆర్డర్ లేదా ఇతర సంఘటనలు వెంటనే సమాచారం అందించాలని సూచించారు. వివిధ మాధ్యమాల్లో ప్రచారం అవుతున్న విషయాలు [illegible] నిర్ధారించి [illegible] అన్నారు. ఫీల్డ్ అధికారులు క్షేత్రస్థాయికి వెళ్లి నేరుగా సమస్యలను పరిష్కరించాలని, పరిష్కారం కాని అంశాలను కలెక్టర్ దృష్టికి తీసుకురావాలని ఆదేశించారు. కింది స్థాయిలో పరిష్కారం అయ్యే వాటి విషయంలో నిర్లక్ష్యం ప్రదర్శించిన, సమస్యలు పరిష్కరించకపోయినా జిల్లా కేంద్రానికి పిలువు ఉంటుందని హెచ్చరించారు. మండల, గ్రామ స్థాయిలో ప్రత్యేక అధికారులను నియమించి పథకాల అమలు పర్యవేక్షణ చేయాలని, నియోజకవర్గ స్థాయిలో జాయింట్ కలెక్టర్ ప్రత్యేక అధికారిగా వ్యవహరిస్తారని వెల్లడించారు. త్వరలో శాఖల వారీగా సమీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ బొచ్చు స్మరణ్ రాజ్, డి ఆర్ ఓ [illegible] అంబేద్కర్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# కే టి సి విద్యాసంస్థల సేవలు ప్రశంసనీయం : ఎమ్మెల్యే నానాజీ



**కాకినాడ రూరల్ మార్చి 30, (ప్రభాతవార్త):** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న జీరో పావర్టీ పి 4 పథకం ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా కాకినాడ రూరల్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి పసుపులేటి సతీష్ అధ్యక్షతన జరిగిన సమావేశానికి రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. సమాజంలో సంపన్న వర్గాలు తమ వంతు బాధ్యతగా బంగారు కుటుంబాలను ఆదుకోవడంలో కీలకపాత్ర వహిస్తున్నారని ముఖ్యంగా ప్రముఖ మార్గదర్శి కేటీసీ విద్యాసంస్థల అధినేత తీగల ప్రదీప్ వర్ధన్ రూ. 20 లక్షల వ్యయంతో 400 మంది గర్భిణీలకు పోషకాహార కిట్లు అందించడమే కాకుండా, 6,000 మందికి పైగా విద్యార్థులకు ఉచిత విద్య, భోజన సౌకర్యాలు కల్పిస్తూ మానవత్వాన్ని చాటుకుంటూ పలు సామాజిక సేవలు అందిస్తున్నట్లు కేటీసీ విద్యాసంస్థల సేవలను ప్రశంసించారు. అనంతరం కెటిసి అధినేత ప్రదీప్ వర్ధన్ ను సాలువాతో ఘనంగా సత్కరించి మెమెంటోలను అందజేశారు. ఈ కార్యక్రమంలో [illegible] సత్యనారాయణమూర్తి దంపతులు, జనసేన పార్టీ నాయకులు పాండ్రంకి రాజు, మాదారపు తాతాజీ, బిజెపి నేత రంభాల వెంకటేశ్వరరావు, పెదిని బాపిరాజు, [illegible] శ్రీనివాస్, కాకినాడ రూరల్ నియోజకవర్గ టిడిపి కో కోఆర్డినేటర్ కటకం శెట్టి బాబి తదితరులు పాల్గొన్నారు.

# 21 నెలలోనే 5. 50 లక్షల ఇల్లు అందజేత : ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్.




**రాజమహేంద్రవరం సిటీ, మార్చి 30 (ప్రభాతవార్త) :** రాష్ట్రంలో పేదల సొంతింటి కల ను నిజం చేసే దిశగా ప్రభుత్వం ముందుకు సాగుతుందని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా నిర్మాణం పూర్తి చేసుకున్న గృహ ప్రవేశ కార్యక్రమంలో భాగంగా 2,50,000 మంది లబ్ధిదారులు గృహప్రవేశం చేసుకోవడం సంతోషకరమని ఆయన అన్నారు. ప్రతి పేద కుటుంబం తమ సొంత ఇంటిలో ఆత్మగౌరవంతో జీవించాలన్న లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోందని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కేవలం 21 నెలల్లో రెండోసారి భారీ స్థాయిలో [illegible] అన్నారు. [illegible] కింద 4.52 లక్షల ఇళ్లు [illegible] గ్రామీణ కింద 78 వేల ఇళ్లు పిఎం జన్మన్ కింద 20000 ఇళ్లు ఉన్నాయని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇళ్లు కట్టుకునే లబ్ధిదారులకు అదనపు సాయం కూడా పెంచడం జరిగిందన్నారు. గత ప్రభుత్వ హయాంలో పేదల ఇళ్ల కార్యక్రమం [illegible] కేంద్రం నుంచి వచ్చిన నిధులను కూడా సక్రమంగా వినియోగించుకోలేకపోయారని విమర్శించారు.

# ప్రగతిలో అభివృద్ధి చెందుతున్న సాంకేతికత పై శిక్షణ




**గండేపల్లి మార్చి 30(ప్రభాతవార్త):** ప్రగతి ఇంజనీరింగ్ కళాశాలలో తూర్పుగోదావరి జిల్లాలోని గ్రామీణ విద్యార్థుల కోసం మార్చి 30 నుండి ఏప్రిల్ 1 వతేదీ వరకు మూడు రోజుల "అభివృద్ధి చెందుతున్న సాంకేతికత" అనే అంశంపై రెండవ విడత అవగాహన సదస్సు ప్రాథమిక శిక్షణ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడుతుందని కళాశాల చైర్మన్ డాక్టర్ పరుచూరి కృష్ణారావు తెలిపారు. ఈ కార్యక్రమం భారత ప్రభుత్వ సైన్స్ సాంకేతికశాఖ ఆధ్వర్యంలో ప్రాయోజితమైనదని ఈ కార్యక్రమంలో బిక్కవోలు, పెద్దాపురం, రంగంపేట గ్రామీణ పాఠశాలలనుండి వచ్చిన 334 మంది విద్యార్థులు పాల్గొన్నారని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో డైరెక్టర్ ఎం.వి. హరినాథబాబు, వైస్ ప్రెసిడెంట్ ఎం. సతీష్, డైరెక్టర్-అకడమిక్స్ డాక్టర్ కె. సత్యనారాయణ,కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి. నరేష్ డీన్-కెరియర్ డెవలప్మెంట్ సెల్ డాక్టర్ ఎం. రాధికామణి,ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ డాక్టర్ వి. ప్రశాంత్, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ డాక్టర్ వై. జయబాబు,వివిధ విభాగాధిపతులు,సీనియర్ అధ్యాపకులు విద్యార్థులు హాజరయ్యారు.

# పీజీఆర్ఎస్ వేదిక ద్వారా సమస్యలను నమోదు చేయండి - జిల్లా కలెక్టర్




**అమలాపురం కలెక్టరేట్, మార్చి 30 (ప్రభాతవార్త)** పీజీఆర్ఎస్ వేదిక ద్వారా ప్రజలు తమ సమస్యలను నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్ ప్రజలకు సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టమ్ (పీజీఆర్ఎస్) ద్వారా ప్రజల నుండి అందిన ఫిర్యాదుల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తూ, హెచ్‌సీఎం ఎండోర్స్‌మెంట్ ద్వారా వచ్చిన అర్జీలలో పరిష్కరించబడిన వాటిపై జిల్లా పరిపాలన ప్రత్యేక దృష్టి సారిస్తోంది. సోమవారం జిల్లా కలెక్టర్ డా. ఆర్. మహేష్ కుమార్ కలెక్టరేట్ నుండి అర్జీదారులతో నేరుగా ఫోన్ ద్వారా మాట్లాడి, సమస్యల పరిష్కారంపై వారి స్పందనను తెలుసుకున్నారు.సఖినేటిపల్లి మండలానికి చెందిన పి.నరేంద్ర సమర్పించిన ఫిర్యాదు రెవెన్యూ శాఖ ఉద్యోగిపై సంబంధించినది. సంబంధిత అధికారుల ద్వారా విచారణ జరిపి, తగిన చర్యలు తీసుకోవడంతో సమస్య పరిష్కరించబడింది. ఈ సందర్భంగా కలెక్టర్ అర్జీదారుతో మాట్లాడగా, సమస్యకు సముచిత పరిష్కారం లభించిందని ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. కొత్తపేట మండలానికి చెందిన రెడ్డి సుబ్రహ్మణ్యం సమర్పించిన అర్జీ రెవెన్యూ కోర్టు ఉత్తర్వుల అమలుకు సంబంధించినది. సంబంధిత విభాగం చర్యలు తీసుకుని కోర్టు ఆదేశాలను అమలు చేయడంతో సమస్య పరిష్కరించబడింది. కలెక్టర్ ఫోన్‌లో మాట్లాడగా, తాను ఎదుర్కొన్న సమస్యకు త్వరితగతిన పరిష్కారం లభించిందని అర్జీదారు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా. ఆర్. మహేష్ కుమార్ మాట్లాడుతూ, ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ప్రతి అర్జీపై సమగ్రంగా విచారణ జరిపి పారదర్శకంగా పరిష్కారం అందించేందుకు అధికారులు కట్టుబడి ఉన్నారని తెలిపారు.

# క్వారీ సిబ్బందికి అస్వస్థత,ఆసుపత్రిలో చేరిన బీహార్ కార్మికులు




**రౌతులపూడి, మార్చి 30. (ప్రభా త వార్త)** పొట్ట కూటి కోసం బీహార్ నుంచి వచ్చిన కూలీలు క్వారీ బూడిద కారణంగా అస్వస్థకు గురయ్యారు.రౌతులపూడి మండలం ఉప్పంపాలెం లో ప్రియాంక నల్ల మెటల్ క్రషర్ను గత కొన్నేళ్లుగా నిర్వహిస్తున్నారు. బారీ బడ్జెట్ తో నిర్వహిస్తున్న ఈ క్రషర్ తో ప్రజలు చాలా ఇబ్బందులేదుకుంటున్నారు. దీనిలో వందలాదిమంది కార్మికులు పనిచేస్తున్నప్పటికీ వారికి సరైన సదుపాయాలు కల్పించకుండా పనులు చేయించుకుంటున్నారని వినికిడి. ఇతర రాష్ట్రాల నుంచి పనికోసం వచ్చిన వారికి సరైన వసతి,ఆహారం,త్రాగునీరు లాంటి మౌలిక సదుపాయాలు కూడా కల్పించడంలేదు. దీనితో సోమవారం బీహార్ కు చెందిన పదకొండు మంది కార్మికులు వాంతులు,విరేచనాలు, ఒళ్ళు నొప్పులతో రౌతులపూడి కమ్యూనిటీ హెల్త్ సెంటర్లో జాయిన్ అయ్యారు. వీరిలో న లుగురు వాంతులు విరేచనాలతో , మరో ఏడుగురు ఒళ్ళు నొప్పులు, పొట్ట నొప్పితో బాధపడుచున్నారు.వీరిలో నలుగురిని డిశ్చార్జ్ చేశామని మిగిలిన ఏడుగురికి మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నట్లు స్థానిక వైద్యాధికారి, ఉమామహేశ్వరరెడి తెలిపారు. ఈ విషయం వెంటనే జిల్లా వైధ్యాధికారికి తెలియచేసినట్లు ఆయన చెప్పారు. జిల్లా వైద్య కార్యాలయం నుంచి ఎపిడిజయలజిస్టు తో పాటు వైద్యులు ప్రత్యూష,సౌమ్య,రాజాజీ , డివిజనల్ ఆఫీసర్ ప్రశాంతి తదితరులు రోగులను సందర్శించి మెరుగైన చికిత్స అందించారని ఆయన తెలిపారు.తదనంతరం వైద్య బృందం ప్రియాంక క్రషర్ ను సందర్శించి అస్వస్థకు కారణాలపై ఆరా తీశారు. దీనిపై నివేదికను ఉన్నత అధికారులకు పంపిస్తామని తెలిపారు. క్రషర్ ల పై ఉన్నత అధికారులు దృష్టి పెట్టకుండా మామూళ్ల మత్తులో మునిగి పోవడంతో అనేక సార్లు ఇలాంటి ప్రమాదాలు జరుగు చున్నట్లు పరిసర ప్రాంత ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైనా దృష్టి సారించాలని కోరుకున్నారు.



# సమన్యాయం: ఎమ్మెల్యే గిడ్డి..

**అంబాజీపేట,మార్చి 30, (ప్రభాతవార్త):** రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వంలో అన్ని సామాజిక వర్గీయులకు సమ న్యాయం అందిస్తున్నామని పి.గన్నవరంఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ అన్నారు. మండలంలోని ముక్కామల గ్రామంలో నూతనంగా నిర్మించనున్న గంగిరెద్దులవారు కమ్యూనిటీ భవనం, కాపు కమ్యూనిటీ భవనాలకు సర్పంచి బండారు వెంకటలక్ష్మి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ సోమవారం భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ రెండు భవనాల నిర్మాణానికి గ్రామపంచాయతీ స్థలాలను సమకూర్చిందని, భవనాల నిర్మాణానికి నిధుల సేకరణలో తన వంతు సహకారం అందిస్తానని ఎమ్మెల్యే తెలిపారు. అనంతరం గంగిరెద్దులవారు తమ ఆచార,సంప్రదాయాలను ప్రదర్శించారు.గంగిరెద్దులను వివిధ రకాలుగా అలంకరించి నృత్య ప్రదర్శన ఇప్పించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ల డైరెక్టర్లు శిరిగినీడి వెంకటేశ్వరరావు, బొంతు పెదబాబు, మట్టపర్తి బాల భారతి, నియోజవర్గ టిడిపి కో-కన్వీనర్లు మోకా ఆనందసాగర్, దాసరి వీర వెంకట సత్యనారాయణ,ఎంపీపీ దొమ్మేటి వెంకటేశ్వరరావు, ఉప సర్పంచ్ కొప్పిశెట్టి వినయ్, ఎంపీటీసీ వనచర్ల విజయదుర్గ, యడ్లపల్లి జ్యోతి నరేష్,యడ్లపల్లి తుక్కియ్య,బండారు మల్లిబాబు, గూడాల ఫణి, రవణం రాము, మైపాల తాతాజీ, కొర్లపాటి గోపి, నాగాబత్తుల వెంకట సుబ్బారావు, కొమ్ముల కొండలరావు,వక్కపట్ల సుబ్రమణ్యం,పప్పినీడి రాంబాబు, బొరుసు రాజా తదితరులు పాల్గొన్నారు.

# పేదరిక నిర్మూలనే చంద్రబాబు లక్ష్యం



**ముమ్మిడివరం మార్చి 30 (ప్రభాతవార్త )** పేదరిక నిర్మూలనలో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబు రూపకల్పన చేసిన పి4 పథకాన్ని సంవర్థవంతంగా ముందుకు తీసుకువెళ్లడానికి అదికారులు, ప్రజా ప్రతినిదులు చిత్తశుద్ధితో కృషి చెయ్యాలని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజు పిలుపునిచ్చారు.ముమ్మిడివరం లో జిల్లా కార్యాలయాల ప్రాగణంలో నిర్వహించిన పి4 పదక సమీక్షా సమావేసానికి విప్ సుబ్బరాజు అద్యక్షత వహించి మాట్లాడారు.గ్రామాలలో ఉన్న పూర్తి నిరుపేదలను ఆదుకోవడానికి ముందుకు వచ్చిన దాతలపైనే బాద్యతలు పెట్టకుండా, ప్రభుత్వ పరంగా కూడా సహకారం ఉంటుందన్నారు....గుర్తించిన పేద కుటుంబాలు తమ కాళ్లపై వారు నిలబడేలా సహయసహకారాలు అందించి, ప్రోత్రహించడం జరుగుతుందన్నారు.ఈ సందర్బంగా గత ఏడాది ముఖ్యమంత్రి చంద్రబాబు పర్యటన సందర్భంగా మార్గదర్శులుగా ముందుకు వచ్చి రెండు కుటుంబాలను దత్తత తీసుకున్న ఇరువురును, పి4 టీంకు సహకారం అదిస్తున్న పీపుల్ సర్వీస్ ఆర్గనైజేషన్ సభ్యులను విప్ సుబ్బరాజు సన్మానించారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు తాడి నరసింహారావు నాగిడి నాగేశ్వరరావు మెండి కమల లతోపాటు పలువురు ప్రజాప్రతినిధులు, కొన్ని శాఖల అదికారులు పాల్గొనగా, నియోజకవర్గంలో పలు మండల స్థాయి అదికారులు గైర్హాజర్ కావడం విమర్శలుకు తావిచ్చింది..

# భక్తుల సౌకర్యార్థం సోలార్ వెలుగులు



**ఆత్రేయపురం, మార్చి, 30,(ప్రభాత వార్త )** ఏడువారాల వెంకన్నగా ప్రసిద్ధి చెందిన కోనసీమ తిరుమల వాడపల్లి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయానికి ప్రతి శనివారం సుదీర ప్రాంతాల నుండి పాదయాత్రగా నడిచి వస్తున్న భక్తుల ఇబ్బందులను గమనించిన ఆలయ ఉప కమీషనర్, ఈఓ, నల్లం సూర్య చక్రదరరావు సోలార్ విద్యుత్వెలుగులు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భక్తుల సౌకర్యార్థం ఊబలంక సాయిబాబా గుడి దగ్గర నుండి వాడపల్లి కొత్త వంతెన వరకు సోలార్ విద్యుత్తు లైటును వేశయడం జరిగిందని తెలిపారు.పాదయాత్ర గా వస్తున్న భక్తులకు రోడ్డుకి ఇరువైపులా చెట్లు కమ్ముకుని చీకటి ఉండటం వలన భక్తులు ఇబ్బంది పడుతున్న తరుణంలో ఆలయ డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధరరావు ఆలయ చైర్మన్ ముదునూరి వెంకటరాజు లు భక్తులు ఇబ్బందులు గుర్తించి రూ. 5 లక్షలు వ్యయం తో 20 సోలార్ విద్యుత్తు లైట్లు లను వేయించారు. భక్తులు ఇబ్బందులు తొలగడంతో పలువురు ఆలయానికి వచ్చే భక్తులు కృతజ్ఞతలు తెలియజేశారు.

# డ్రైవర్ హత్య కేసులో కోర్టుకు హాజరైన లక్ష్మీ దుర్గ

**రాజమహేంద్రవరం,మార్చి30, ప్రభాతవార్త ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ప్రతినిధి.** కాకినాడకు చెందిన దళిత యువకుడు, డ్రైవర్ వీధి సుబ్రహ్మణ్యం హత్య కేసులో నిందితుడు వైసిపి ఎమ్మెల్సీ అనంతబాబు భార్య లక్ష్మీ దుర్గ సోమవారం రాజమహేంద్రవరం జిల్లా జడ్జి కోర్టులో హాజరయ్యారు. ఈ కేసు ను విచారిస్తున్న కాకినాడ సిట్ బృందం 12 రోజులపాటు లక్ష్మీ దుర్గ ను విచారించి నివేదికను రాజమహేంద్రవరం జిల్లా కోర్టుకు నివేదించినట్లు తెలిసింది. ఈ విచారణలో లక్ష్మీ దుర్గ అధికారులకు సరైన సమాధానాలు చెప్పకుండా దాటవేసినట్లు సమాచారం. హత్య సమయంలో ఏ వన్ నిందితుడు అనంతబాబు తోపాటు ఆయన భార్య లక్ష్మీ దుర్గ కూడా ఉన్నట్లు సిసి ఫుటేజ్ ద్వారా సిట్ అధికారుల బృందం ఆధారాల తో పలు ప్రశ్నలు వేశారు.వారి ప్రశ్నలకు తాను గుర్తులేదు,తెలియదు అని చెప్పిన లక్ష్మీ దుర్గ హైకోర్టు ఇచ్చిన ఆదేశం మేరకు రాజమహేంద్రవరం కోర్టుకు సోమవారం హాజరయ్యారు. డ్రైవర్ సుబ్రహ్మణ్యం హత్య కేసులో ఏ-2గా లక్ష్మీదుర్గ వున్నారు.

# పోలవరం జిల్లాలో ఘనంగా పి4 వార్షికోత్సవం

### అట్టడుగు స్థాయిలో ఉన్న వారికి చేయూత నివ్వాలి.

### జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్.

**పోలవరం జిల్లా ప్రతినిధి, మార్చి 30 ప్రభాత వార్త.** పోలవరం జిల్లా కేంద్రంలో (రంపచోడవరం ) పి -4 వార్షికోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. రంపచోడవరం ఐ టీ డి ఏ కార్యాలయం వేదికగా జరిగిన ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్, స్థానిక యం యల్ ఏ మిరియాల శిరీష దేవి, ఎస్ టీ కమిషన్ చైర్మెన్ సోళ్ళ బొజ్జి రెడ్డి, జాయింట్ కలెక్టర్-రంపచోడవరం ఐ టి డి ఏ ప్రాజెక్ట్ అధికారి స్మరణ్ రాజ్ హాజరై ప్రసంగించారు. కలెక్టర్ కె. దినేష్ కుమార్ మాట్లాడుతూ పోలవరం జిల్లాలోని చింతూరు, రంపచోడవరం ప్రాంతాల సమగ్ర అభివృద్ధి కోసం తన వంతు కృషి చేస్తానని అన్నారు . రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన 2047 విజన్‌లో భాగంగా పి--4 కార్యక్రమం ఎంతో కీలకమని,జనాభాలోని అత్యంత సంపన్నులైన 10 శాతం మంది.. పేద కుటుంబాల్లో అట్టడుగున ఉన్న 20 శాతం మందికి నేరుగా సాయం చేసేందుకు ఉద్దేశించిన కార్యక్రమం ఇది. పేద కుటుంబాలను దత్తత తీసుకోవడం ద్వారా సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని చెప్పారు. 2026--27 బడ్జెట్‌లో పోలవరం జిల్లాకు రూ.3 వేల కోట్ల నిధులు కేటాయించడం అభివృద్ధికి శుభ సూచకమని అన్నారు. సభాధ్యక్షురాలు ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దూరదృష్టి కలిగిన నాయకుడని, పి--4 కార్యక్రమం ద్వారా ఏజెన్సీ ప్రాంతాల అభివృద్ధికి కొత్త దిశలో అడుగులు వేయబడుతున్నాయని అన్నారు. ప్రతి కుటుంబాన్ని దత్తత తీసుకునే విధంగా ప్రజలను ప్రోత్సహిస్తామని తెలిపారు. జిల్లా కలెక్టర్ స్థానికంగా ఉండడం వల్ల ప్రజల సమస్యలకు త్వరితగతిన పరిష్కారం లభిస్తుందని పేర్కొన్నారు. ప్రతి ఇంటి నుంచి ఒక పారిశ్రామిక వేత్త తయారు చేయడం ప్రభుత్వ లక్ష్యమని, అందుబాటులో ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఎస్టీ కమిషన్ చైర్మెన్ సోళ్ళ బుజ్జి రెడ్డి మాట్లాడుతూ ప్రజాప్రతినిధులు, అధికారులు కూడా పి--4 కార్యక్రమంలో స్వచ్ఛందంగా భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల అభివృద్ధికి ముందుకు రావాలని, గ్రామాలను ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలని విజ్ఞప్తి చేశారు. మార్గదర్శి సమ్మర్టన్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి వినయ్ మాట్లాడుతూ స్థానిక ప్రజల మూల అవసరాలను గుర్తించి వాటి పరిష్కారం కోసం కృషి చేస్తున్నామని తెలిపారు. చింతూరు డివిజన్ పరిధిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో వైద్య సేవల మెరుగుదలకు పరికరాలు అందజేసి, రూ.40 నుంచి రూ.50 లక్షల రూపాయలు వెచ్చించినట్టు తెలిపారు . గ్రామాల్లో లైటింగ్, ఇతర మౌలిక సదుపాయాల కోసం కోటి రూపాయల వ్యయం చేసినట్లు తెలిపారు. కార్పొరేట్ సంస్థలు, దాతల సహకారంతో ఈ కార్యక్రమాలు సాధ్యమయ్యాయని చెప్పారు.చింతూరు కు చెందిన ప్రముఖ ఆయుర్వేద వైద్యులు జమల్ ఖాన్ నేతృత్వంలో 70 నుంచి 80 బోర్లు త్రవ్వించడం, మరణించిన కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించడం, గ్రామీణ రహదారుల మరమ్మత్తులు చేపట్టడం జరిగిందని తెలిపారు. త్రి-ఫేస్ విద్యుత్, వ్యవసాయ ప్రోత్సాహ కార్యక్రమాల ద్వారా ప్రజల జీవన విధానంలో మార్పు తీసుకురావచ్చని, 2047 నాటికి పోలవరం జిల్లా ఆర్థికంగా బలపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. జిల్లా జాయింట్ కలెక్టర్ బొచ్చు స్మరణ్ రాజ్ మాట్లాడుతూ పి--4 కార్యక్రమం ప్రధాన లక్ష్యాలు, మార్గదర్శకాలను వివరించారు. చింతూరు ప్రాంతంలో పి 4 ద్వారా చేపట్టిన అభివృద్ధి పనులు, చేపట్టనున్న కార్యక్రమాలను వివరించారు.





**లబ్ధిదారుల స్పందనలు:** ఈ సందర్భంగా పలువురు బంగారు కుటుంబాలకు చెందిన లబ్ధిదారులు మాట్లాడుతూ పి--4 కార్యక్రమం ద్వారా తమ జీవన విధానంలో వచ్చిన మార్పులను వివరించారు. రాష్ట్ర ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. పి--4 ద్వారా ఉపాధి అవకాశాలు పెరిగి కుటుంబాల ఆర్థిక స్థితి మెరుగుపడిందని తెలిపారు. విద్య, వైద్య రంగాల్లో అందుతున్న సౌకర్యాలతో గ్రామీణ ప్రజలకు నూతన ఆశలు కలిగాయని పేర్కొన్నారు. వర్చువల్ ప్రోగ్రాం ద్వారా గౌరవ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు వారి లైవ్ ద్వారా వారి ప్రసంగం పి - 4 పై వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్టీ కమిషన్ మెంబర్ గొర్లె సునీత, ,ఐటిడిఎ ఏ పీఓ జనరల్ డివిస్ రమణ, డి ఎం అండ్ హెచ్ ఓ పి. సరిత, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఐ. శ్రీనివాసరావు,డిప్యూటీ డైరెక్టర్లు షరీఫ్, రుక్మాండయ్య,ఎన్జీవోలు జమల్ ఖాన్, మంగతాయారు, నవీన్, మాజీ శాసనసభ్యులు సీతంశెట్టి వెంకటేశ్వరరావు, డైరెక్టర్ పెద్దిరాజు, ఎంపీటీసీ ఉలవల లక్ష్మి,ఉమ్మడి రాష్ట్ర ప్రభుత్వ నాయకులు స్వప్న కుమారి, తీగల ప్రభ, బాపిరాజు, లోత లక్ష్మణ్, కారం సురేష్, జిల్లా స్థాయి అధికారులు, ఎంపీడీవోలు, తాసిల్దారులు,వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, మార్గదర్శకులు, ,గ్రామ పెద్దలు, మహిళా సంఘాలు, యువజన సంఘాల సభ్యులు మరియు పెద్ద సంఖ్యలో స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# పిజెఆర్సి లో 149 అర్జీలు స్వీకరణ.



**రాజమహేంద్రవరం సిటీ, మార్చి 30( ప్రభాతవార్త).**జిల్లా కలెక్టరేట్లో సోమవారం నిర్వహించిన పిజిఆర్ఎస్ లో 149 అర్జీలు స్వీకరించినట్లు జిల్లా జాయింట్ కలెక్టర్ వై మేఘ స్వరూప్ తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కార్యక్రమం ఎండార్స్మెంట్ ద్వారా వచ్చిన పిజిఆర్ఎస్ అర్జీల పరిష్కారంపై జిల్లా పరిపాలన ప్రత్యేక దృష్టి సాధించిందని జాయింట్ కలెక్టర్ తెలిపారు. జెసి స్వయంగా అర్జీ దారితో మాట్లాడి వారికి అందిన పరిష్కారం పై సంతృప్తి స్థాయిని తెలుసుకున్నారు. వీటిలో 144 ఆన్లైన్ ద్వారా ఐదు ఆఫ్లైన్ ద్వారా అందినట్లు తెలిపారు. రెవిన్యూ విభాగంలో అత్యధిక 56 అర్జీలు పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖకు 41 హోం శాఖకు 18 మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ ఏడు ఎనర్జీ శాఖకు ఆరు మహిళా శిశు దివాంగులు వృద్ధుల సంక్షేమ శాఖ నాలుగు వ్యవసాయ అండ్ సహకార శాఖకు 4 పాఠశాల విద్యకు మూడు అర్జీలు అందినట్లు పేర్కొన్నారు. అధికారులు ఈ అర్జీలను త్వరితగతిన పరిశీలించి పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని జెసి వివరించారు. డ్రైవింగ్ అధికారి టి సీతారామ్మూర్తి సి పి ఓ ఎల్ అప్పలకొండ వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# టి డ్కో ఇళ్లను లబ్ధిదారులకు అందజేసిన ఎమ్మెల్యే బుచ్చయ్య చౌదరి.



**రాజమహేంద్రవరం సిటీ, మార్చి 30 (ప్రభాతవార్త).**రాష్ట్ర ప్రభుత్వం పేదల సొంతింటి కలను సహకారం చేసే దిశగా కీలక ముందడుగు వేసిందని రాజమండ్రి రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి చెప్పారు. రాజమహేంద్రవరం పరిధిలో 494 కోట్ల వ్యయంతో నిర్మించిన కిడ్కో గృహాలను లబ్ధిదారులకు ఆయన అందజేసి గృహాలు ప్రవేశం చేశారు. అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో నాణ్యమైన నిర్మాణంతో పాటు అన్ని మౌలిక సదుపాయాలు కల్పించిన ఈ గృహ సముదాయాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ సముదాయంలో అంతర్గత రహదారులు త్రాగునీరు విద్యుత్ పారిశుధ్యం వంటి అన్ని మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రాహుల్ మీనా, చైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి, అడిషనల్ కమిషనర్ టీవీ రామలింగేశ్వర రావు ,రూరల్ మండల టీడిపి అధ్యక్షుడు ఎం ప్రసాద్ రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ డైరెక్టర్ వాసిరెడ్డి రాంబాబు, గౌడ కార్పొరేషన్ డైరెక్టర్ వేమన నారాయణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# గ్యాస్ సమస్యతో ప్రజలు సతమాతం

## -సమస్య పరిష్కరించాలని ఆర్ డి వొ గ్రీవెన్స్ లో వినతి



**పెద్దాపురం, మార్చి 30(ప్రభాత వార్త )**గ్యాస్ సిలిండర్ సమస్యతో ప్రజలు నానా అవస్థలు పడుతున్నారని సిపిఎం తెలియజేసింది. సిపిఎం పెద్దాపురం మండల కమిటీ ఆధ్వర్యంలో పెద్దాపురం ఆర్ డి వొ గ్రీవెన్స్ లో సమస్య పరిష్కరించాలని కోరారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి క్రాంతి కుమార్ మాట్లాడుతూ గ్యాస్ కు ఎక్కడ కొరత లేదని చెబుతున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గ్యాస్ కోసం ఏజెన్సీ ల చుట్టూ ఉన్న జనం కనపడడం లేదా అని ప్రశ్నించారు. బ్లాక్ మార్కెట్ ను నివారించాలని డిమాండ్ చేసారు. యుద్ధం పేరుతో కార్పొరేటలకు రాయితీలు ఇచ్చిన ప్రభుత్వం ప్రజలపైన భారలు మోపుతుందని అన్నారు. చిన్న చిన్న వ్యాపారాలు చేసుకునే వారిని కూడా ప్రభుత్వం గ్యాస్ ఇవ్వకుండా నానా ఇబ్బందులకు గురి చేస్తుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వ మనుగడకు ఆక్సిజన్ సమాకూరుస్తున్న టిడిపి గ్యాస్ అందరికి అందించే విదంగా ప్రభుత్వం పైన కూడా ఒత్తిడి చేయాలని డిమాండ్ చేసారు. కార్యక్రమం లో సిపిఎం నాయకులు కూనిరెడ్డి అప్పన్న, డి. సత్యనారాయణ, మహాపాతిన రాంబాబు, రొంగల సుబ్బలక్ష్మి, సిరిపురపు మరిడియ్య పాల్గొన్నారు.

## ప్రతిష్టాత్మకంగా పేదరిక నిర్మూలన దిశగా కూటమి ప్రభుత్వం



**ఏలేశ్వరం, మార్చి 30, (ప్రభుత్వ వార్త)** కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పేదరిక నిర్మూలన దిశగా చేపట్టిన పి 4 సంవత్సరం పూర్తయిన సందర్భంగా ఏలేశ్వరం మండల పరిషత్ కార్యాలయం వద్ద నియోజకవర్గస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి స్థానిక ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ, నియోజకవర్గ ప్రత్యేక అధికారి ఏ శ్రీనివాసరావు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన వెంటనే రాష్ట్రంలో పేదరికం నిర్మూలనే లక్ష్యంగా పబ్లిక్ ప్రైవేట్ పీపుల్ పార్టనర్ షిప్ పి 4 ద్వారా వాళ్ళ కుటుంబాలకు చేయూత ఇస్తున్నామని ఎమ్మెల్యే సత్యప్రభ తెలిపారు. ప్రత్తిపాడు నియోజకవర్గ వ్యాప్తంగా 11,420 బంగారు కుటుంబాలను గుర్తించడం జరిగిందని, ఆయా కుటుంబాలకి1858 మార్గదర్శకాలుగా ఉన్నారని తెలిపారు. ఈ మొదటి సంవత్సరంలో 6535 బంగారు కుటుంబాలను దత్తత తీసుకుని వారి పేదరిక నిర్మూలన దిశగా పనిచేస్తున్నామని ఆమె అన్నారు సామాజిక దృక్పథంతో పేదరిక నిర్మూలన తదితర అంశాలపై పనిచేస్తున్న ఏలేశ్వరం మండల పరిషత్ అధ్యక్షులు గొల్లపల్లి బుజ్జి, తదితరులను ఎమ్మెల్యే సత్యప్రభ స్థానిక నాయకులు నియోజకవర్గం సమక్షంలో ప్రత్యేక సన్మానం చేపట్టారు. కుటుంబాలు బాగుంటే గ్రామాలు బాగుంటాయని గ్రామాలు అభివృద్ధి చెందితే నియోజకవర్గం అభివృద్ధి పథంలో నడుస్తుందని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏలేశ్వరం మండల పరిషత్ అధ్యక్షులు గొల్లపల్లి బుజ్జి, జ్యోతుల పెదబాబు,కూటమి నాయకులు పెంటకోట మోహన్,బొదిరెడ్డి గోపి, అలమండ చలమయ్య, మూది నారాయణస్వామి,దనేకుల భద్రరావు, సూతి బూరయ్య, బ్యాంకు రాజు, అరక రాజు, మామిడి లలిత, వాగు రాజేష్, బస్సా ప్రసాద్, జిగటాపు సూరిబాబు, పలివెల శ్రీనివాస్, సిరిపురం శివ, పెంటకోట శ్రీధర్, నూకతాటి ఈశ్వరుడు, వనుం మంగ, పెంద్ర శ్రీను, ఎండగుడి నాగబాబు, రాయుడు చిన్న, శంఖాన్ని బాబ్జి, గంగిరెడ్ల మణికంఠ, ఏలేశ్వరం, ప్రత్తిపాడు, శంఖవరం ,రౌతులపూడి మండలాల అధికారులు తదితరులు పాల్గొన్నారు...

## పోలవరం జిల్లా కలెక్టర్ కే. దినేష్ కుమార్ గారిని మర్యాదపూర్వకంగా కలిసిన అడ్డతీగల ప్రభుత్వ వైద్యుల బృందం



**అడ్డతీగల, మార్చి 30, ప్రభాతవార్త** అడ్డతీగల ప్రభుత్వ ఆసుపత్రికి చెందిన వైద్యుల బృందం ఈరోజు పోలవరం జిల్లా కలెక్టర్ శ్రీ కే. దినేష్ కుమార్ గారిని కలెక్టరేట్లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వైద్యులు కలెక్టర్ గారికి పుష్పగుచ్ఛం అందజేసి ఆత్మీయ స్వాగతం పలికారు. కలెక్టర్తో జరిగిన ఈ సమావేశంలో వైద్యులు తమ ఆసుపత్రిలో స్థానిక ప్రజలకు అందుతున్న వైద్య సేవలను వివరించారు. ఏజెన్సీ ప్రాంత ప్రజలకు మరింత మెరుగైన వైద్యం అందించేందుకు తాము చేస్తున్న కృషిని తెలియజేశారు. వైద్యుల సేవలను అడిగి తెలుసుకున్న కలెక్టర్ గారు, ప్రజలకు అందుబాటులో ఉంటూ నాణ్యమైన వైద్య సేవలు అందించాలని ఈ సందర్భంగా సూచించారు.

# పాశర్లపూడిలంకలో శిలాఫలకం ధ్వంసం



**మామిడికుదురు.మార్చి 30(ప్రభాతవార్త)**పాశర్లపూడిలంక గ్రామంలోని లంక వంతెన సమీపంలో మంచినీటి ట్యాంకు శంకుస్థాపనకు సంబందించిన శిలాఫలాకాన్ని గుర్తు తెలియని వ్యక్తులు ధ్వసం చేశారు. దీనిపై పంచాయతీ కార్యదర్శి డి.సురేష్ సోమవారం నగరం పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈనెల 28వ.తేదీ రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు శిలాఫలకాన్ని ధ్వంసం చేసినట్టు ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ సంఘటనపై గ్రామ సర్పంచ్ తెలగారెడ్డి సూర్యప్రకాశరావు తీవ్రంగా ఖండిస్తూ దోషులపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామంలో సామాజిక అశాంతిని కలిగించేందుకే ఇటువంటి దుశ్చర్యలకు పాల్పడ్డారని ఆరోపించారు. 2022లో వైసీపీ ప్రభుత్వ హయ్యాంలో ఈ శంకుస్థాపన ఫలకం ఏర్పాటు చేశారు. దీన్ని ధ్వంసం చేయడంపై స్థానికులు తీవ్రంగా తప్పుపడుతూ దోషులను శిక్షించాలని కోరారు.

## పెద్దాపురం మరిడమ్మకు హుండీల ద్వారా రూ.7.20 లక్షల ఆదాయం



**పెద్దాపురం, మార్చి 30(ప్రభాత వార్త )** కోరిన కోర్కెలు తీర్చే ఇలవేల్పుగా పేరుందిన పెద్దాపురం మరిడమ్మ అమ్మవారి ఆలయానికి హుండీల ద్వారా 7,20,433 రూపాయలు ఆదాయం సమకూరినట్లు ఆలయ అసిస్టెంట్ కమిషనర్ కె విజయలక్ష్మి తెలిపారు. కాకినాడ 2025 డిసెంబర్ 24వ తేదీ నుంచి ఈ నెల 30వ తేదీ వరకు వరకు శ్రీ అమ్మవారి హుండీలను ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త చైర్మన్ చింతపల్లి శ్రీ హర్ష, కమిటీ సభ్యులు, పర్యవేక్షకులు వెంకటేశ్వర స్వామి దేవస్థానం ఈవో జగదీష్, గ్రామస్తులు,భక్తులు, భక్త మండలి సభ్యులు కొత్త వీరభద్రం, కోటి, గోవింద్ రాజు, శ్రీనివాస్ రావు ,శ్రీమతి కోరుకొండ పద్మావతి,ఆలయ సిబ్బంది, మరియు పోలీస్, వీఆర్ఓ, పెద్దాపురం వారి సమక్షంలో హుండీలను లెక్కించారు (95రోజులు మధ్య కాలమునకు) హుండీలు తెరువగా రూ 6,40,303/-లి అన్నదానం ద్వారా రూ 80,130 వెరసి రూ 7,20,433 ఆదాయం సమకూరినట్లు ఈవో విజయలక్ష్మి తెలిపారు.

# ఘనంగా సత్యలింగేశ్వరుని కళ్యాణం



**మామిడికుదురు.మార్చి 30(ప్రభాతవార్త)**పెదపట్నంలంక గ్రామంలో కొలువై ఉన్న శ్రీ ఉమా సత్యలింగేశ్వరస్వామి వారి కళ్యాణం ఆదివారం రాత్రి వైభవంగా జరిగింది. సన్నాయి వాయిద్యాలు, భక్తుల కోలాహలం నడుమ సత్యలింగేశ్వరుని కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. రకరకాల పుష్పాలతో అలంకరించిన మంటపంలో ఉమాదేవితో సత్యలింగేశ్వరుని కొలువు తీర్చారు. బ్రహ్మశ్రీ ఆదిరాజు రఘునాధ శర్మ,సూర్యకుమారి దంపతులు కర్తలుగా పాల్గొని కల్యాణ ఘట్టాన్ని సుమధురంగా జరిపించారు. జీలకర్ర బెల్లం తోపాటు మూడు ముళ్ల బంధం యొక్క విశిష్టతను అర్చకులు భక్తులకు వివరించారు. అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులు స్వామి,అమ్మవార్లను దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

# సోనియాగాంధీ సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి రావాలని కాంగ్రెస్ శ్రేణులు ప్రత్యేక పూజలు.



**రాజమహేంద్రవరం సిటీ ,మార్చి 30 (ప్రభాతవార్త).**ఏఐసీసీ మాజీ అధ్యక్షురాలు యూపీఏ మాజీ చైర్ పర్సన్ సోనియా గాంధీ సంపూర్ణ ఆరోగ్యంతో మళ్లీ తిరిగి కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాల్లో పాల్గొనాలని ఆ పార్టీ శ్రేణులు ఆకాంక్షించారు. ఆమె సంపూర్ణ ఆరోగ్యానికి రాజమండ్రి అర్బన్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బాలేపల్లి మురళీధర్ ఆధ్వర్యంలో స్థానిక గోదావరి గట్టున ఉన్న క్షేత్రపాలక వేణుగోపాల స్వామి ఆలయంలో సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆమెకు సంపూర్ణ ఆయురారోగ్యాలు కలగజేయాలని స్వామివారిని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజమండ్రి పార్లమెంట్ కోఆర్డినేటర్ పీకే విశ్వేశ్వర్ రెడ్డి పిసిసి కార్యదర్శి బెజవాడ రంగారావు దేవత సుధాకర్ కిషోర్ కుమార్ జైన్ మేడవరపు భద్రం దొర డాక్టర్ వీరభద్రరావు తదితరులు పాల్గొన్నారు.

## తప్పుడు పత్రాలతో నిబంధనలకు విరుద్ధంగా చర్చి నిర్మాణం

### -- జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన ఆశాజ్యోతి



**కాకినాడ రూరల్, మార్చి 30(ప్రభాత వార్త):,** కాకినాడ రూరల్ మండలం వాకలపూడి పంచాయతీ పరిధిలోని చర్చి పేటలో తప్పుడు పత్రాలతో నిబంధనలకు విరుద్ధంగా చర్చి నిర్మించారని రెడ్డి ఆశాజ్యోతి అనే మహిళ రెవెన్యూ డివిజనల్ అధికారి, జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. ఈ నిర్మాణంలో అనేక అక్రమాలు చోటుచేసుకున్నాయని, తప్పుడు పత్రాలను సమర్పించి అధికారులను తప్పుదోవ పట్టించారని ఆమె తన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఎ పి ఎస్ పి యూనియన్ చర్చికి సంబంధించి ఐదుగురు వ్యక్తులు (పి. దేవకుమార్, జి.వి. సాగర్, బి. శ్రీధర్, ఐ. సుదర్శన్, ప్రతాప్ కుమార్) చర్చి నిర్మాణం కోసం అనుమతులు పొందారు. అయితే, 300 చదరపు మీటర్ల కంటే ఎక్కువ విస్తీర్ణంలో చేసే నిర్మాణాలకు కాకినాడ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ అనుమతి తప్పనిసరి. కానీ, ప్లాన్ అనుమతి కోసం స్థలం విస్తీర్ణాన్ని 298.50 చదరపు మీటర్లుగా తక్కువ చేసి చూపి, నిబంధనలను అతిక్రమించారని ఫిర్యాదుదారు ఆరోపించారు. సదరు స్థలంలో కేవలం షెడ్డు నిర్మాణానికి మాత్రమే అనుమతి పొంది, ప్రస్తుతం అక్కడ అనధికారికంగా చర్చిని నిర్వహిస్తూ మత ప్రార్థనలు చేస్తున్నారని పేర్కొన్నారు. నిబంధనల ప్రకారం జిల్లా కలెక్టర్ అనుమతి లేకుండా చర్చి నిర్మాణం చేపట్టకూడదని గుర్తు చేశారు. చర్చి నిర్వాహకులుగా ఉన్న ఐదుగురు వ్యక్తులు గత 20 ఏళ్లుగా క్రైస్తవ మతంలో ఉంటూ చర్చి కార్యకలాపాలు నిర్వహిస్తున్నారని, అయినప్పటికీ వారు ఎస్సీ రిజర్వేషన్లు పొందుతూ ప్రభుత్వ ఉద్యోగాలు చేస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం క్రైస్తవ మతం స్వీకరించిన వారికి ఎస్సీ రిజర్వేషన్లు వర్తించవని, కావున వారి కుల ధ్రువీకరణ పత్రాలను 'బి.సి-సి' గా మార్చాలని కోరారు. సదరు నిర్మాణంలో కనీస 'ఫైర్ సేఫ్టీ' (అగ్నిమాపక భద్రత) నిబంధనలు పాటించడం లేదని ఆశాజ్యోతి ఆరోపించారు. తప్పుడు సమాచారంతో అనుమతులు పొందిన వ్యక్తులపై, అలాగే వారికి సహకరించిన అధికారులపై విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని ఆమె అధికారులను కోరారు.

# విశ్రాంత ఎంపీడీఓ మృతి



**మామిడికుదురు.మార్చి 30(ప్రభాతవార్త)**ఆదుర్రు గ్రామానికి చెందిన విశ్రాంత ఎంపీడీఓ గుబ్బల వెంకట సత్యనారాయణ (72)సోమవారం అనారోగ్యంతో మృతి చెందారు. గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న సత్యనారాయణ అమలాపురంలోని ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించారు. పంచాయతీరాజ్ శాఖలో జూనియర్ అసిస్టెంట్ గా జాయిన్ అయిన ఆయన సీనియర్ అసిస్టెంట్, సూపరింటెండెంట్,ఎంపీడీఓ గా బాధ్యతలు నిర్వహించారు. ఉద్యోగ విరమణ అనంతరం ఆదుర్రు గ్రామం నుంచి ఎంపీటీసీగా గెలుపొందారు. తద్వారా మండల పరిషత్ ఉపాధ్యక్షులుగా కూడా పనిచేశారు. సత్యనారాయణ మృతి పట్ల పలువురు సంతాపం వ్యక్తం చేశారు.

## గురుకులంలో ఐ. టి. డి. ఏ ద్వారా ఆర్వో ప్లాంటు ఏర్పాటు



**రాజవొమ్మంగి, మార్చి 30, ప్రభాతవార్త** రాజవొమ్మంగి గిరిజన సంక్షేమ గురుకుల బాలికొన్నత పాఠశాలలో విద్యార్థినులకు అత్యవసరమైన సురక్షిత త్రాగునీటి పథకాన్ని రంపచోడవరం ఐ. టి. డి. ఏ ద్వారా ఏర్పాటు చేయించడం జరిగిందని ప్రిన్సిపాల్ ఎస్. సత్యవేణి తెలిపారు. ఈ ఆర్వో ప్లాంట్ నిత్యం 500 లీటర్ల నీటిని శుద్ధి చేస్తుందన్నారు. సురక్షిత నీటి వల్ల అనారోగ్య సమస్యలు చాలా వరకూ తగ్గుతాయని ప్రిన్సిపాల్ అన్నారు. 485 మంది విద్యార్థినులు ఈ ఏడాది విద్యాభ్యాసం చేస్తున్నట్లు ఆమె తెలిపారు. ఈకార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ లక్ష్మీకామేశ్వరి, డిప్యూటీ వార్డెన్ ఫణిశ్రీ, ఏ. ఎన్. యం. రమణ, అద్యాపక సిబ్బంది పాల్గొన్నారు.

# పేదరికం లేని సమాజం కోసం జీరో ప్రావర్టీ పి4

## -ఎమ్మెల్యే నానాజీ



**కాకినాడ రూరల్, మార్చి 30 (ప్రభాతవార్త):**రాష్ట్రం లో కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జీరో ప్రావర్టీ పి 4 భవిష్యత్తు లో పేదరికం లేని సమాజం కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ వినూత్న కార్యక్రమం ప్రవేశ పెట్టారని స్థానిక ఎమ్మెల్యే నానాజీ అన్నారు. సోమవారం రూరల్ మండల ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి పసుపులేటి సతీష్ ఆధ్వర్యం లో ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్య అతిథిగా రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ హాజరయ్యారు. సమావేశం లో నానాజీ మాట్లాడుతూ. 'జీరో పావర్టీ' విజయవంతంగా ఏడాది పూర్తి చేసుకోవడం జరిగిందని, కాకినాడ రూరల్ నియోజకవర్గంలో ఈ పథకం అద్భుత ఫలితాలను ఇస్తోందన్నారు. 2025 ఉగాది పర్వదినాన 'స్వర్ణ ఆంధ్ర--2047' లక్ష్యంతో ప్రారంభమైన ఈ వినూత్న కార్యక్రమం ఇప్పుడు విజయవంతంగా ఏడాది పూర్తి చేసుకుంది. గత ఏడాది కాలంలో సాధించిన ప్రగతిని వెల్లడించారు. సమాజంలోని సంపన్న వర్గాలు (టాప్ 10శాతం) తమ వంతు బాధ్యతగా అట్టడుగున ఉన్న 20శాతం పేద కుటుంబాలను (బంగారు కుటుంబాలు) ఆదుకోవడమే ఈ విధానం యొక్క ప్రధాన ఉద్దేశ్యమని, ప్రభుత్వం కేవలం సమన్వయకర్తగా ఉంటూ ప్రజలు, ప్రైవేట్ సంస్థలను ఈ యజ్ఞంలో భాగస్వాములను చేస్తోందని ఆయన వివరించారు. గడిచిన ఏడాది కాలంలో కాకినాడ రూరల్ పరిధిలో సుమారు 12,348 'బంగారు కుటుంబాలను' అధికారులు గుర్తించగా, వారికి అండగా నిలిచేందుకు 2,788 మంది మార్గదర్శులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చారు. ఇప్పటికే 7,518 కుటుంబాలను దాతలు దత్తత తీసుకుని వారి ఉన్నతికి తోడ్పాటును అందిస్తున్నారు. సామాజిక సేవా కార్యక్రమాలు చేపడుతున్న కే టి సి విద్య సంస్థ అధినేత ప్రవీణ్ చక్రవర్తి ను ప్రత్యేకంగా అభినందించారు. కోరమాండల్ ఎరువుల కర్మాగారం, ఓ ఎన్ జి సి , టైకి , బయో డీజిల్ పలు పరిశ్రమలు ఆధ్వర్యంలో సి ఎస్ ఆర్ నిధులతో రూరల్ మండలం అభివృద్ధికి సహకరిస్తున్నారనీ నానాజీ పరిశ్రమల యాజమాన్యాన్ని ప్రశంసించారు. పి 4 జీరో ప్రాపర్టీ నిర్మూలన ఉద్యమం లో ప్రతి ఒక్కరూ భాగస్వామి కావాలని ఎమ్మెల్యే నానాజీ పిలుపునిచ్చారు. కార్యక్రమం లో ఆర్డీవో మల్లిబాబు, మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి, సత్యనారాయణ మూర్తి దంపతులు, జిల్లా టిడిపి కార్యదర్శి పెంకే శ్రీనివాస బాబా, బిజెపి నేత రాంబాల వెంకటేశ్వరరావు, పితాని లీలా,టీడీపీ రూరల్ నియోజకవర్గం కోకో ఆర్డినేటర్ కటకం శెట్టి బాబి, రాష్ట్ర ఖాదీ బండారు డైరెక్టర్ శ్రీరంగు శ్రీనివాస్, కరప మండలం ఎండిఓ శ్రీనివాస్, మాదరపు తాతాజీ, కోరమండల్ హెచ్ ఆర్ మేనేజర్ పద్మనాభం , పరిశ్రమల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యత ప్రమాణాలు పాటించాల్సిందే కమిషనర్ రాహుల్ మీనా.



**రాజమహేంద్రవరం సిటీ ,మార్చి 30,( ప్రభాతవార్త).**నగర పాలక సంస్థ చేపట్టే అభివృద్ధి పనుల్లో నిర్దేశిత నాణ్యత ప్రమాణాలు కాల పరిధి పాటించాలని నగరపాలక సంస్థ కమిషనర్ రాహుల్ మీనా స్పష్టం చేశారు. నగరంలోని తొమ్మిదవ వార్డులో మహాలక్ష్మి నగర్ మెయిన్ రోడ్డు శ్రీనివాస నగర్ లో పూర్తయిన ఆర్సిసి డ్రైన్లు నాణ్యతను ఇంజనీరింగ్ అధికారులతో కలిసి సోమవారం ఉదయం ఆయన పరిశీలించారు. నగర పాలక సంస్థ చేపట్టిన ప్రతి పనిలో నాణ్యతలో ఎలాంటి పరిస్థితుల్లో రాజీ పడకూడదని నిర్మాణ సమయంలోనే వార్డు సచివాలయ ఎమినిటీ కార్యదర్శులు ప్రతి దశలో పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. క్వాలిటీ కంట్రోల్ ఏజెన్సీ ప్రతినిధులు కూడా పనులను స్టేజిల వారిగా పరిశీలించి రిపోర్ట్ సిద్ధం చేయాలని ఎక్కడైనా లోపాలు గుర్తిస్తే తక్షణం తమ దృష్టికి తీసుకురావాలని చేసిన పనులకు సంబంధించిన బిల్లులను ఎప్పటికప్పుడు అప్లోడ్ చేయాలని కేటాయించిన నిధులు ఖర్చు చేయాలని అన్నారు అనంతరం వెంకటేశ్వర నగర్ లో పూర్తయిన రహదారి నాణ్యతను పరిశీలించారు. ఈయన పర్యటనలో ఎస్సీ రీటా, డి ఈ లోవరాజు ,ఏఈ దుర్గాప్రసాద్ ,ఇంజనీరింగ్ క్వాలిటీ కంట్రోల్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఉన్నత పాఠశాలలో ప్రపంచ జల దినోత్సవం



**మామిడికుదురు.మార్చి 30(ప్రభాతవార్త)**పాశర్లపూడిలంక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం ప్రపంచ జల దినోత్సవంలో భాగంగా ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. మండల జన విజ్ఞాన వేదిక కన్వీనర్ సూరిమేను శ్రీనివాసరావు జల సంరక్షణకు తీసుకోవలసిన చర్యలను విద్యార్థులకు వివరించారు. వర్షం నీటిని ఒడిసి పట్టుకుని భూగర్భ జలాలను పెంపొందించుకునే చర్యలపై అవగాహన కల్పించారు. ప్రధానోపాధ్యాయుడు ఆర్బీఎస్ రమాదేవి నేతృత్వంలో విద్యార్థులకు చిత్రలేఖనం పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందించారు.

# రాజధాని అంశంపై సీఎం తీరు హాస్యాస్పదం

## -బండారు బ్రదర్స్ టాక్స్" పేరుతో నియోజకవర్గంలో దోపిడీ-

## వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి




**రావులపాలెం, మార్చి 30 (ప్రభాతవార్త) :** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాజధాని విషయంలో తీసుకున్న తీర్మానం పిల్లలు పుట్టిన తర్వాత మళ్లీ పెళ్లి చూపులు చేసినట్లుగా ఉందని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు చిర్ల జగ్గిరెడ్డి విమర్శించారు. సోమవారం రావులపాలెంలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, అమరావతికి తాము వ్యతిరేకం కాదని, కానీ రాజధాని పేరుతో కూటమి ప్రభుత్వం చేస్తున్న అవినీతికే తమ వ్యతిరేకత అని స్పష్టం చేశారు. కొత్తపేట నియోజకవర్గంలో ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ఇసుక, మట్టి, మద్యం దుకాణాల్లో "బండారు బ్రదర్స్ టాక్స్" పేరుతో దోపిడీ జరుగుతోందని ఆరోపించారు. కూటమి ప్రభుత్వ అక్రమాలపై ప్రజల తరపున వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పోరాటం కొనసాగిస్తుందని హెచ్చరించారు.

## బాలల హక్కుల కమిషనర్ కు అభినందనలు తెలిపిన నాయకులు

**అయినవిల్లి మార్చి 30 ప్రభాతవార్త** మంగళగిరి లో బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ కార్యాలయంలో కమిషన్ చైర్మన్ గాఎన్నికైన వేటుకూరి సూర్యనారాయణ రాజు ను సోమవారం మాగం గ్రామంలో మర్యాదపూర్వకంగా అయినవిల్లి మండల నాయకులు కలిసి అభినందనలు తెలిపారు వీరిలోఅంబాజీపేట వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ చైర్మన్ చిట్టూరి శ్రీనివాస్ రాష్ట్రకార్యదర్శి మద్దాల సుబ్రహ్మణ్యేశ్వర రావు మండల పార్టీ అధ్యక్షులు వస్కా శ్యామ్ సుందర్ రాష్ట్ర క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ సయ్యపరాజు సత్తిబాబు రాజు మాజీ ఎం.పి.పి. సలాది పుల్లయ్య నాయుడు రాష్ట్ర విభిన్న ప్రతిభావంతుల కమిటీ కార్యదర్శి కళ్లేపల్లి వెంకట సుబ్బరాజు సొసైటీ అధ్యక్షులు వేటుకూరి రమేష్ రాజు నక్కా మహేష్ కోక్లస్టర్ తోటకూర నాగ జోష్ వర్మ బొబ్బిలి అయ్యప్ప తదితరులు

మరిన్ని వార్తలు 6లో

## పోలవరం జిల్లా అభివృద్ధికీ సహకరించండి... ఎమ్మెల్యే



**రంపచోడవరం, మార్చి 30, ప్రభాతవార్త** పోలవరం జిల్లా అభివృద్ధికి సహకరించాలని కలెక్టర్ దినేష్ కుమార్ ను రంపచోడవరం ఎమ్మెల్యే, రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటి చైర్ పర్సన్ మిరియాల శిరీషాదేవి కోరారు. రంపచోడవరం కలెక్టర్ కార్యాలయంలో సోమవారం ఆమె నూతనంగా బాధ్యతలు చేపట్టిన కలెక్టర్ దినేష్ కుమార్ ను మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్చం అందించారు. పలు సమస్యలు, ఆర్థికాభివృద్ధికి పలు పరిశ్రమలు ఏర్పాటు పై క్షుణ్ణంగా వివరించారు. రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యులు గొర్లె సునీత, రంపచోడవరం నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు మఠం విజయ్ భాస్కర్, అరకు పార్లమెంట్ ఉపాధ్యక్షులు అడబాల బాపిరాజు, బీజేపీ రాష్ట్ర కార్యదర్శి ఈరోజు స్వప్న కుమారి, తెదేపా సీనియర్ నాయకులు గణజాల తాతారావు పాల్గొన్నారు.

## గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పన వేగవంతం
### ఎమ్మెల్యే బండారు సత్యానందరావు




**రావులపాలెం, మార్చి 30 (ప్రభాతవార్త) :** కూటమి పాలనలో గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పన వేగవంతంగా కొనసాగుతోందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పేర్కొన్నారు. సోమవారం ఈతకోటలో రూ.1.62 కోట్లతో చేపట్టిన పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవం, శంకుస్థాపన కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. ఈతకోట పంచాయతీ పరిధిలో మహాత్మాగాంధీ జాతీయ ఉపాధిహామీ పథకం నిధులు రూ.50 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్లను, అలాగే రూ.30 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్లను ప్రారంభించారు. ఈతకోట నుంచి ముమ్మిడివరప్పాడు వరకు ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ నిధులు రూ.82 లక్షలతో చేపట్టిన బీటీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అనంతరం గ్రామంలో ఏర్పాటు చేసిన స్వచ్ఛరథాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే మాట్లాడుతూ, స్వచ్ఛ ఆంధ్ర -- స్వర్ణాంధ్ర లక్ష్య సాధనలో భాగంగా ప్రభుత్వం తీసుకొచ్చిన స్వచ్ఛరథాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. పారిశుద్ధ్యం నిర్వహణలో తడి చెత్త, పొడి చెత్త వేరు చేయడం కీలకమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్లాస్టిక్ తదితర వ్యర్థాలు అందజేసిన వారికి ఎమ్మెల్యే స్వయంగా నిత్యావసర వస్తువులు పంపిణీ చేశారు.

## గంగవరం మాజీ ఎంపిపికి అరుదైన గౌరవం



**రంపచోడవరం, మార్చి 30 ప్రభాతవార్త** పోలవరంజిల్లా రంపచోడవరం నియోజకవర్గం గంగవరం మండలానికి చెందిన మాజీ ఎంపీపీ డా.తీగల ప్రభ కు 44వ తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా అరుదైన గౌరవం దక్కింది. మంగళగిరి టీడీపీ పార్టీ రాష్ట్ర కార్యాలయంలో జరిగిన వేడుకల్లో పార్టీ జాతీయ అధ్యక్షులు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, రాష్ట్ర పార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనివాస్ సమక్షంలో వేదికపై ఆశీనులయ్యే అవకాశం ఆమెకు దక్కింది. ఈ సందర్భంగా డా. తీగల ప్రభ మాట్లాడుతూ, పార్టీ కష్టకాలం లో ఒక సీనియర్ కార్యకర్తగా పనిచేస్తూ "బాబు షురిటీ - భవిష్యత్ గ్యారంటీ, సూపర్ సిక్స్ పథకాలను ప్రజల్లోకి తీసుకొని వెళ్ళటంలో భాగంగా బూత్ లెవెల్, క్లస్టర్ లెవెల్ స్థాయిలో విస్తృతం గా పనిచేసినందుకు గాను, రాష్ట్రవ్యాప్తంగా 19 మంది సత్కారంలో తీగల ప్రభ కు అరుదైన గౌరవం విశేషం. టిడిపి పార్టీ రాష్ట్ర అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ డా.ఎన్టీఆర్ జ్ఞాపిక ను అందించి శాలువాకప్పి డా. ప్రభను సన్మానించారు.

## జమాల్ ఖాన్ చేతులమీదుగా పీఎం జన్మన్ గృహప్రవేశాలు ప్రారంభం




**మోతుగూడెం ప్రభాతవార్త మార్చి 30** పీఎం జన్మన్ పథకంలో భాగంగా ప్రభుత్వం పక్కా గృహాలకు పేదలకు అందించే దిశగా ఏర్పాటుచేసిన పీఎం జన్మన్ ద్వారా హౌసింగ్ కాలనీలు త్వరితగతిన పూర్తి చేసి పేదలకు అందించే కార్యక్రమంలో భాగంగా చింతూరు డివిజన్ పరిధిలో మొత్తం 183 హౌసింగ్ కాలనీలకు గాను 80 కాలనీలో పూర్తయినాయి మిగతా 33 పక్కా గృహాలు స్లాబ్ లెవల్ లో ఉండటంతో 70 బి ఎల్ స్టేజీలో ఉన్నాయి. సోమవారం ప్రభుత్వం ఆదేశానుసారం పక్కా గృహాలను సోమవారం నాడు జమాల్ ఖాన్ చేతులమీదుగా గృహప్రవేశలు కార్యక్రమం ప్రారంభోత్సవాన్ని చేసారు. ఈ సందర్భంగా మోతుగూడెం గ్రామంలో నైనా శాంతమ్మ అనే గృహిణి ఇంటిని చింతూరు డివిజన్ టిడిపి మండల అధ్యక్షులు జమాల్ ఖాన్ రిబ్బన్ కట్ చేసి లాంఛనంగా ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ ప్రధాన మంత్రి జన్మన్ పక్కా గృహాల పథకం దేశంలో ప్రతి ఒక్కరికి ఎంతో ఉపయోగకరంగా ఉందని దారిద్ర రేఖకు దిగువ ఉన్న వారందరూ గుర్తించి ప్రభుత్వం ఆదుకునే దిశగా జన్మన్ కార్యక్రమాన్ని ప్రారంభించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో పిసా కమిటీ సభ్యులు మోతుగూడెం ఎంపీటీసీ వేగినాగేశ్వరరావు ఇంజినీరింగ్ అసిస్టెంట్ హౌసింగ్ ఏఈ వర్క్ ఇన్స్పెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఇల్లు లేని పేదలు ఉండకూడదనే కూటమి లక్ష్యం.. ఎమ్మెల్యే గిడ్డి..



**అంబాజీపేట, మార్చి 30, (ప్రభాతవార్త):** రాష్ట్రంలో సొంత ఇల్లు లేని పేద ఉండకూడదనే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం పని చేస్తుందని, రాష్ట్రవ్యాప్తంగా 2.50 లక్షల గృహాలను పేదలకు అంకితం చేస్తున్నదని పి.గన్నవరం ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ తెలిపారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం 2.0లో భాగంగా మండలంలోని పుల్లేటికుర్రు గ్రామంలో నిర్మాణం పూర్తయిన మూడు గృహాలను ప్రారంభించి,లబ్ధిదారులకు సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పుల్లేటికుర్రు గ్రామపంచాయతీ పరిధిలో 69 గృహాలు నిర్మాణ దశలో ఉన్నాయని, నిర్మాణం పూర్తయిన మూడు గృహాలను లబ్ధిదారులకు అందజేశామన్నారు. పి.గన్నవరం నియోజకవర్గం నాలుగు మండలాలలో 4957 మంది లబ్ధిదారులను గుర్తించామని, ఏప్రిల్ లో గృహ నిర్మాణాలకు అనుమతులు లభిస్తాయన్నారు. ప్రస్తుతదశ నియోజకవర్గంలో 1367 గృహాలు పూర్తయ్యాయని, అయినవిల్లి మండలంలో 333, అంబాజీపేట 475, పి.గన్నవరం 385, మామిడికుదురు 174 గృహాలు పూర్తయ్యాయని, ఒక్కొ యూనిట్ కి రూ.2.39 లక్షలను నిర్ణయించడం జరిగిందని ఎమ్మెల్యే తెలిపారు. నూతన గృహ లబ్ధిదారులకి గృహప్రవేశానంతరం నూతన వస్త్రాలు,పూలు,పండ్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో గృహ నిర్మాణ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ కె.చంద్రశేఖర్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ డి.శ్రీనివాస్, తహసిల్దార్ బి.చినబాబు, ఎంపీడీవో బి.మమత, సర్పంచ్ ఇళ్ల బాలరాజు, ఎంపీపీ దొమ్మేటి వెంకటేశ్వరరావు, ఉపసర్పంచ్ వీరా రవి, కార్పొరేషన్ డైరెక్టర్ తీరినిడి వెంకటేశ్వరరావు, బొంతు పెదబాబు, మట్టపర్తి బాల భారతి, నియోజకవర్గ టీడీపీ కో-కన్వీనర్ దాసరి వీర వెంకట సత్యనారాయణ,మోకా ఆనంద సాగర్, సొసైటీ ఛైర్మన్ దొమ్మేటి సురేష్, అరిగెల సూరిబాబు, పొలమూరు పట్టాభి రాంబాబు,బోరుసు రాజా, గూడాల ఫణి, రవణం రాము, మైపాల తాతాజీ, కర్రీపాటి గోపి, నాగాబత్తుల సుబ్బారావు, జొన్నాడ మేరీ గ్రేస్, నేదునూరి కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

## పాముకాటుతో మహిళ మృతి



**ముమ్మిడివరం మార్చి 30 ప్రభాతవార్త** ముమ్మిడివరం మండలం లంకాఫ్ ఠాణేలంక గ్రామానికి చెందిన మహిళ పాముకాటుతో మృతిచెందింది..పులిదిండి గౌరీదేవి(32) తమ నివాసగృహం ఎదురుగా ఉన్న తోటలో పడిన కొబ్బరికాయ తీసేందుకు వెళ్లగా పాము గౌరీదేవి కాలుపై పలుమార్లు కాటువేసింది.. స్థానికులు వెంటనే ముమ్మిడివరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, చికిత్స అందించేలోపే మృతిచెందింది....గౌరీదేవి మృతితో గ్రామంలో విషాదం నెలకొంది.. మృతురాలుకి భర్త, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు..

## అభివృద్ధి సంక్షేమ పథకాలకు కూటమి పెద్ద పీట : జ్యోతుల



**గండేపల్లి మార్చి 30 (ప్రభాతవార్త):** కూటమి ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమ పథకాలకు పెద్దపీట వేస్తుందని జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అన్నారు. గండేపల్లి మండలం మల్లేపల్లి సచివాలయం, రైతు భరోసా కేంద్రాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలోనూ సిసి రోడ్ల నిర్మాణం చేపట్టడం జరుగుతుందని, అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలను అందేలాచూడాలని అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ మండల పార్టీ అధ్యక్షులు పోతుల మోహన రావు,అప్పలరాజు, సర్పంచ్ దొమ్మా శ్రీను, సొసైటీ అధ్యక్షులు దిడ్డి వెంకటరాజు, గ్రామ టిడిపి అధ్యక్షులు గోలిరెడ్డి భద్రరావు, వెలిది సుబ్రహ్మణ్యం, చింతపల్లి వీరభద్రరావు, ప్రభుత్వ అధికారులు,టిడిపి,జనసేన నాయకులు పాల్గొన్నారు.

## సంవత్సరం పూర్తి చేసుకున్న పి ఫోర్



**పి. గన్నవరం మండలం మార్చి 30 (ప్రభాత వార్త)** ధనవర్ష ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన పి4 యానివర్సరీ కార్యక్రమంలో పి. గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యులు గిడ్డి సత్యనారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరియు ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పి4 కార్యక్రమం విజయవంతంగా ఒక సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా అందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. అలాగే ఈ కార్యక్రమంలో మార్గదర్శకులుగా సేవలందిస్తున్న వారిని ప్రశంసించారు. ముఖ్యంగా తాటూరి శ్రీకాంత్ చిన్న వయసు నుంచే కష్టపడి చదువుకొని విదేశాలకు వెళ్లి, ఉన్నత ఆదాయం ఉన్నప్పటికీ తన స్వగ్రామానికి సేవ చేయాలనే ఉద్దేశంతో ప్రతిరోజు అన్నా క్యాంటీన్ నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు. అదేవిధంగా అకుల వెంకటరత్నం నాయుడు గంగలకుర్రు ఎంపీపీ స్కూల్ లో బాత్రూములు లేకపోవడంతో వాటిని నిర్మించి, స్కూల్ పరిసర ప్రాంతాలను అభివృద్ధి చేయడం గొప్ప సేవ అని అన్నారు. ఇంకా కె.యం. రావు పేదలకు ఉచితంగా మందులు అందించడం ద్వారా సమాజానికి సేవ చేస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమం నుండి ప్రేరణ పొందిన తెలుగుదేశం పార్టీ కో-కన్వీనర్ మోకా ఆనంద్ సాగర్ కూడా మార్గదర్శిగా చేరి పేదలకు సేవ చేయాలని ప్రణాళిక చేయడం అభినందనీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగస్వాములను చేసి వారి అభివృద్ధి కోసం కృషి చేస్తామని ఎమ్మెల్యే గారు తెలిపారు.

## గొల్లలగుంటలో ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం ప్రారంభించిన మండల టిడిపి అధ్యక్షులు జీనుమణి బాబు:



**జగ్గంపేట మార్చి 30 (ప్రభాతవార్త )** జగ్గంపేట మండలం గొల్లలగుంట గ్రామంలో ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం కింద మంజూరైన గ్రామానికి చెందిన గండికోట కృష్ణ అప్పలరాజు వెంకటలక్ష్మి దంపతుల గృహప్రవేశానికి జగ్గంపేట మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జీను మణి బాబు హాజరై గృహాన్ని ప్రారంభించి లబ్ధిదారులకు తాళాలు అందించారు. రాష్ట్రంలో చంద్రబాబు, జగ్గంపేట నియోజకవర్గంలో ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ సారధ్యంలో సొంత ఇంటి స్థలం ఉండి గృహాన్ని నిర్మించుకునే వారికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో అమలు చేస్తున్న ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకాన్ని జగంపేట మండలంలో సోమవారం ప్రారంభించుకుంటున్నామని రాష్ట్రవ్యాప్తంగా మూడు లక్షల గృహాలు గృహప్రవేశాలు చేయడం జరుగుతుందని ఇల్లు కట్టుకునే ప్రతి ఒక్కరికి రెండు లక్షల 50 వేల రూపాయలు ప్రభుత్వం రుణం అందిస్తుందని జీను మణిబాబు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఈఈ ఎల్ శ్రీనివాస్ , డి ఈ వి శ్రీనివాస్, ఏఈ డిశేఖర్, ఏఈ పీ లా మణికంత ,గ్రామ టిడిపి నాయకులు చింతాకల ఈశ్వరరావు, తిరుమల రాజు మురళి రాజు, శేఖర్ రాజు, రాయుడు గోవిందు, పెద్ద మురళి రాజు, గంజా శివ నారాయణ, రేగుళ్ల రమణ, సిహెచ్ రాజు, చిత్రపు బాబు, రాయుడు కాటమరాజు, గంజా సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగ పిల్లలకు గుర్తింపు ప్రతి అంగన్వాడీ కార్యకర్త గుర్తింపు ఇవ్వాలి...



**ఆత్రేయపురం, మార్చి, 30,(ప్రభాత వార్త )** దివ్యాంగులకు ఉన్న సంక్షేమ పథకాలపై పారా సిబిఆర్ కోఆర్డినేటర్ బదుగు మహిమా రావు ఆధ్వర్యంలో మండలంలోని లొల్ల, మెర్లపాలెం సెక్టర్ లు నందు సోమవారం ఐసిడిఎస్ సూపర్వైజర్ పద్మావతి , అరుంధతి సెక్టర్ అంగన్వాడీ కార్యకర్తలు శిక్షణ ఇవ్వడం జరిగిందని రిసోర్స్ పర్సన్,కోఆర్డినేటర్ బదుగు సుబ్బాయమ్మ అన్నారు.ఈ సందర్భంగా బదుగు మహిమారావు మాట్లాడుతూ, మూడు సంవత్సరాల లోపు అంగవైకల్యం గల పిల్లలను తొందరగా గుర్తించగల్గితే తగిన విధము గా చర్యలు తీసుకుని వికలాంగత్వ తీవ్రతను తగ్గించవచ్చని, ఏఏ రకాల వికలాంగత్వాలు ఉన్నాయి వాటిని ఎలా ఐడెంటిఫై చేయాలి అనేదానిమీద ట్రైనింగ్ ఇచ్చారు. రిసోర్స్ పర్సన్,కోఆర్డినేటర్ బదుగు సుబ్బాయమ్మ మాట్లాడుతూ దివ్యాంగులకు ఉన్నటువంటి సంక్షేమ పథకాలు, స్పెషల్ ఎడ్యుకేషన్, సమ్మేళితవిద్య, వైద్యం, పెన్షన్లు గురించి , 2016 దివ్యాంగుల చట్టం 21 రకాల అంగవైకల్యం గురించి మాట్లాడ్డం జరిగింది. ఐసిడిఎస్ సూపర్వైజర్ పద్మావతి మాట్లాడుతూ తెలియని చాలా విషయాలు ఈరోజు మా వాళ్లకు తెలియచేశారు. గ్రామాలకు వెళ్ళినప్పుడు మా వాళ్ళు తప్పకుండా గుర్తించి పిల్లల అభివృద్ధికి కృషి చేస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో 54 మంది అంగన్వాడీ కార్యకర్తలు, దివ్యాంగులు పాల్గొన్నారు.

## ఏపీడబ్ల్యూజేఎఫ్ కోనసీమ జిల్లా సహాయ కార్యదర్శిగా బొక్కా రాజు



**కాజులూరు మర్చి 30(ప్రభాత వార్త)** కాజులూరు మండలం ఆర్యవటం గ్రామానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ బొక్కా రాజు ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (ఎపి డబ్ల్యు జె ఎఫ్) డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా సహాయ కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈమేరకు ఆదివారం అమలాపురం కిమ్స్ ఆసుపత్రి ప్రాంగణంలో జరిగిన కోనసీమ మహాసభ సమావేశంలో రాజుని ఎన్నుకున్నారు. సేవా భావం, నాయకత్వ లక్షణాలు, జర్నలిస్టుల పట్ల ఉన్న నిబద్ధత కలిగిన రాజు గత కొన్నేళ్లుగా జర్నలిజం రంగంలో చురుకుగా పాల్గొంటూ, స్థానిక సమస్యలను వెలుగులోకి తీసుకురావడంలో కీలక పాత్ర పోషించారు. ఏపిడబ్ల్యూజేఎఫ్ వంటి ప్రతిష్టాత్మక సంఘంలో సహాయ కార్యదర్శిగా చురుగ్గా పాల్గొనే అవకాశం రావడం హర్షనియమని రాజు పేర్కొన్నారు. జిల్లా సహాయ కార్యదర్శి గా ఎన్నికైన రాజుని పలువురు సీనియర్ జర్నలిస్ట్ కాజులూరు మండలం జర్నలిస్ట్ యూనియన్ అసోసియేషన్ అధ్యక్షుడు చందాల బాబి, గౌరవ అధ్యక్షుడు తాడి వీర వెంకటరెడ్డి అభినందనలు తెలిపారు. కార్యదర్శి చెల్లుబోయిన రాంబాబు, కోశాధికారి వరదా వెంకటేశ్వరరావు ఉపాధ్యక్షులు పాలిక వీరబాబు, తుమ్మలపల్లి సత్తిబాబు జాయింట్ సెక్రెటరీ బుజ్జిరెడ్డి, కాదా గణేష్ కుమార్, గొల్లపల్లి గురు బాబు అంజి బాబు నాగేంద్ర కుమార్ ఓంకార్ త్రిమూర్తులు, ప్రత్యూష, అంజి తదితరులు అభినందించారు

## పి 4విధానంతో పేదలకు చేయుత



**తుని, మార్చి 30,( ప్రభాతవార్త )** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన పి ఫోర్ విధానంతో పేదలకు ఆర్థిక భద్రతకు భరోసా లభిస్తుందని కూటమి నేతలు అన్నారు. తుని మండల పరిషత్ కార్యాలయంలో పి ఫోర్ వార్షికోత్సవ కార్యక్రమం సోమవారం ఘనంగా నిర్వహించారు. తుని మండల అభివృద్ధి అధికారి జి.మరిడియ్య మాట్లాడుతూ తుని నియోజకవర్గ ప్రత్యేక అధికారి ఎన్. శ్రీధర్ ఆదేశాలమేరకు సివిఏపి బృందం సమన్వయంతో కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. మండల టిడిపి అధ్యక్షుడు చింతమనీడి అబ్బాయి, టిడిపి నేత యినుగంటి సత్యనారాయణ, సిటీ కేబుల్ ఎండి చోడిశెట్టి త్రిమూర్తిస్వామి, ఎంపీపీ బొప్పన రాము మాట్లాడుతూ రాష్ట్రంలో పేదరిక నిర్మూలనే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో పి ఫోర్ కార్యక్రమం యజ్ఞంలా జరుగుతుందన్నారు. కార్యక్రమంలో బంగారు కుటుంబాలకు అండగా నిలిచిన మార్గదర్శులను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎ. వెంకట్రావు,కూటమి నేతలు మోతుకూరు వెంకటేష్,కుసుమంచి సత్యనారాయణ, మళ్ల గణేష్, తుని, తొండంగి,కోటనందూరు మండలాలకు చెందిన అధికారులు,మార్గదర్శులు,తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ రాజ సూచన మేరకు అమృత్ 2.0 నిధులు



**ఏలేశ్వరం, మార్చి 30, (ప్రభాతవార్త)** ఏలేశ్వరం నగర పంచాయతీ...ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ రాజ సూచన మేరకు అమృత్ 2.0 నిధుల ద్వారా కాకినాడ మున్సిపల్ కార్పొరేషన్ మరియు 3 మున్సిపాలిటీలు (పెద్దాపురం, సామర్లకోట, పిఠాపురం)లో పనులు చేపట్టబడనున్నాయి. ఈ పనులకు సంబంధించి, ప్రధాన నీటి వనరుగా ఏలేరు రిజర్వాయర్‌ను ఎంపిక చేసి, కాకినాడ జిల్లాలోని సంబంధిత అర్బన్ లోకల్ బాడీస్ ( యు ఎల్ బి ఎస్) అన్నింటికీ రక్షిత మంచినీటి సరఫరా కల్పించుటకు ప్రభుత్వం నుండి ప్రతిపాదనలు ఆమోదించబడినవి మరియు పనులు ప్రారంభించుటకు సిద్ధంగా ఉన్నాయి. అదేవిధంగా, ఏఐఐబి నిధుల ద్వారా గొల్లప్రోలు మరియు ఏలేశ్వరం నగర పంచాయతీలలో కూడా ఏలేరు రిజర్వాయర్‌ను ప్రధాన నీటి వనరుగా తీసుకొని, నీటిని శుద్ధి చేసి, రెండు నగర పంచాయతీల పరిధిలోని ప్రతి ఇంటికి కులాయి ద్వారా మంచినీటి సరఫరా చేయబడును. ఈ నేపథ్యంలో, అమృత్ 2.0 పథకం మరియు ఏఐఐబి నిధుల ద్వారా కాకినాడ జిల్లాలోని 1 మున్సిపల్ కార్పొరేషన్, 3 మున్సిపాలిటీలు మరియు గొల్లప్రోలు, ఏలేశ్వరం నగర పంచాయతీలకు మంచినీటి సరఫరా ప్రాజెక్ట్ అమలు చేయుటకు స్థల పరిశీలన నిర్వహించబడింది. ఈ సందర్భంగా ఏలేరు రిజర్వాయర్ మరియు దానికి ఆనుకుని ఉన్న ప్రాంతాలను 13.00 ఎమ్ దియా ఇంటెక్ వెల్,32 ఎం.ఎల్.డి వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్ నిర్మాణం చేపట్టుటకు ముందుగా స్థలం పరిశీలించుటకు ఎ.రత్నాకర్ రెడ్డి, సూపరింటెండింగ్ ఇంజనీర్ (పబ్లిక్ హెల్త్), రాజమహేంద్రవరం, ఆర్.వి.స్ శేషగిరి రావు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (పబ్లిక్ హెల్త్), రాజమహేంద్రవరం, టి.బ్రహ్మతేజ, జిల్లా పబ్లిక్ హెల్త్ ఇంజనీర్, కాకినాడ వారు ఏలేశ్వరం విచ్చేశారు. అమృత్ 2.0 కాకినాడ జిల్లాలో ప్రాజెక్టు చేపట్టుటకు అంచనా విలువ 391.2 సి.ఆర్ ఏఐఐబి స్కీమ్ గొల్లప్రోలు మరియు ఏలేశ్వరం నగర పంచాయతీలో ప్రాజెక్టు చేపట్టుటకు అంచనా విలువ 141.74 సి.ఆర్

## ర్యాలి శ్రీ జగన్మోహినీ కేశవ స్వామిని దర్శించుకున్న జిల్లా దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ దంపతులు.



**ఆత్రేయపురం, మార్చి, 30,(ప్రభాత వార్త )** అతి పురాతన పుణ్యక్షేత్రం ర్యాలి శ్రీ జగన్మోహిని కేశవస్వామి, గోపాల స్వామి వారి ఆలయం ఆదివారం స్వామి వారి వార్షిక దివ్య కల్యాణోత్సవంలో బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అసిస్టెంట్ కమీషనరు, వి.సత్యనారాయణ, దంపతులు శ్రీ స్వామి వారిని దర్శించుకున్నారు వారికి ఆలయ అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. దర్శనం అనంతరం ఆలయ అర్చకులు వేదపండితులు వేద ఆశీర్వచనం అందించారు ఆలయ చైర్మన్ మెర్ల నాగేశ్వరరావు, ఆలయ కార్యనిర్వాహణాధికారి భాగవతుల వెంకటరమణ మూర్తి, జూనియర్ అసిస్టెంట్లు మేడిద శ్రీను, దత్తు, శ్రీ స్వామి వారి చిత్రపటం ప్రసాదాలను అందజేశారు. అనంతరం శ్రీ స్వామి వారి కల్యాణోత్సవాల సందర్భంగా వి.సత్యనారాయణ, సహాయ కమీషనరు, ఆనందోబ్రహ్మ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్న స్పిరిట్యూవల్ టాబ్లెట్స్ వారు, పేరిచర్ల అన్నపూర్ణ, ను సత్కరించారు.

## గద్దెకు మార్గదర్శి ప్రతిష్టాత్మక అవార్డు



**సీతానగరం, మార్చి 30, (ప్రభాతవార్త) :** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మార్గదర్శి బంగారు కుటుంబం స్వర్ణాంధ్ర ఏ2047లో భాగంగా రాజానగరం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు గద్దె వెంకటకృష్ణ చౌదరి (నల్లి) పీ4లో మార్గదర్శి ఉత్తమ పురస్కారం అందుకున్నారు. సోమవారం రాజానగరం శ్రీ కన్వెన్షన్ హాల్‌లో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ చేతుల మీదుగా ఈ అవార్డును అందుకున్నారు. తన స్వగ్రామమైన వంగలపూడిలో పలు పేద కుటుంబాలను దత్తత తీసుకుని, వారి జీవన ప్రమాణాలు మెరుగుపడేలా చేసిన కృషికి వెంకటకృష్ణకు ఈ గౌరవం దక్కింది. ఆయనకు ఈ అవార్డు రావడంపై కూటమి శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## సి.ఎం చే జీవితకాల సాఫల్య బహుమతి అందుకున్న బొల్లంరెడ్డి



**గండేపల్లి మార్చి 30(ప్రభాతవార్త):** తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా విజయవాడ మంగళగిరి ఆఫీసులో, తెలుగుదేశం పార్టీ వివిధ విభాగాల్లో ప్రతిభ కనబరిచిన వారికి రాష్ట్రస్థాయిలో 19 మంది ఎంపిక చేయడం జరిగింది. అందులో మన టిడిపి యాప్ ను సమర్థవంతంగా ఉన్నత స్థాయిలో ప్రమోట్ చేసినందుకు గాను కాకినాడ జిల్లా జగ్గంపేట నియోజకవర్గం గండేపల్లి గ్రామ టిడిపి అధ్యక్షులు బొల్లంరెడ్డి రామకృష్ణకు అరుదైన పురస్కారం లభించింది.జీవిత సాఫల్య బహుమతి లైఫ్ టైం అచీవ్మెంట్ అవార్డు తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా అందుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ 44 ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో నాకు ఇంతటి అరుదైన గౌరవాన్ని అందించిన ముఖ్యమంత్రి చంద్రబాబుకు, యువ మంత్రి నారా లోకేష్ కు, ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూకు, జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ కు రుణపడి ఉంటానన్నారు.

## ప్రజా సేవకుడు రామ్మోహన్ రావు కి సన్మానం



కె.గంగవరం, మార్చి 30,(ప్రభాతవార్త): కె.గంగవరం మండలం కూళ్ల గ్రామానికి చెందిన చిట్టూరి రామ్మోహన్ రావు కు అదే గ్రామానికి చెందిన అగ్నికుల క్షత్రియ సంఘం వారు ఆయన చేస్తున్న సేవలకు గాను సోమవారం ఉదయం సన్మానం చేశారు . జన్మనిచ్చిన తల్లిదండ్రుల మాట ప్రకారం పుట్టిన ఊరికి , నిరుపేద కుటుంబాలకు సహాయం చేయాలనే దృఢ సంకల్పంతో 36 సంవత్సరాల ఉపాధ్యాయుని వృత్తి పదవి విరమణ అనంతరం పలు కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. ఇందులో భాగంగా రూ.30 వేల తో కలవగట్లు బాగు చేయగా, హరిజన పేటలో సుమారు రూ.70 వేల తో రేకుల షెడ్డు,బల్లలు వేయించారు. నూతనంగా అగ్నికుల క్షత్రియులు ఎండకు ఎండి వానలో తడుస్తూ తమ వ్యాపారం చేసుకొనుటను చూసి సుమారు రూ.2 లక్షలతో షెడ్డు కట్టించి,కాంక్రీట్ ఫ్లోరింగ్ చేయించి, కూర్చుని చేపల వ్యాపారం చేసుకొనుటకు వీలుగా నాపరాయితో సౌకర్యవంతంగా తయారు చేయించారు. ఇందుకుగాను అగ్నికుల క్షత్రియులు అధిక సంఖ్యలో పాల్గొని భారీ స్థాయిలో సన్మాన సభ ఏర్పాటు చేశారు. విశ్రాంత ఉపాధ్యాయుడు చిట్టూరి రామ్మోహన్ రావు మాట్లాడుతూ మానవసేవే మాధవసేవ అని, మన చుట్టూ ఉన్న పేదవారికి సహాయం చేస్తే దేవుడికి సేవ చేసినంత గొప్ప ప్రతిఫలాన్ని ఇస్తుందని, సాధ్యమైనంతవరకు ఎవరికి ఉపకారమే తప్ప అపకారం చేయకూడదని కలసికట్టుగా ఉంటే అసాధ్యమైన పని కూడా సుసాధ్యం గా సాధించగలమని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో గ్రామ ప్రజలు , నాయకులు, గ్రామ పెద్దలు పాల్గొనగా వారికి కృతజ్ఞతలు తెలిపారు.


తూర్పుగోదావరి, కాకినాడ, పోలవరం.
డా.బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త

## గిరిజన విద్యార్థులకు వైద్యపరీక్షలు



**రాజవొమ్మంగి, మార్చి 30, ప్రభాతవార్త** లోదొడ్డి గ్రామ గిరిజన సంక్షేమ అశ్రమ పాఠశాలలో సోమవారం హెచ్. యం. కాకర సత్యనారాయణ ఆధ్వర్యంలో జడ్డంగి పి. హెచ్. సి. వైద్యాధికారిణి డా. పావని వైద్య పరీక్షలను నిర్వహించారు. 57 మంది గిరిజన విద్యార్థులకు బ్లడ్ గ్రూప్, హెచ్. బి. నిర్ధారణ పరీక్షలు, ఎత్తు, బరువు పరీక్షలను నిర్వహించారు. విద్యార్థుల్లో రక్తహీనత సమస్య లేదన్నారు. జలుబు, దగ్గు కు మందులను ఇచ్చామని డా. పావని అన్నారు. ఈకార్యక్రమంలో హెచ్. యం. కాకర సత్యనారాయణ, డా. పావని, హెచ్. వి. భూముల రమణమ్మ, యం. ఎల్. హెచ్. పి. భవాని, హెల్త్ అసిస్టెంట్ కంచెం శ్యామ్యూల్, ఎల్. టి. తమ్మారావు, ఏ. ఎన్. యం. కొండమ్మ, అంగన్వాడీ వర్కర్ బుటారి సత్యవేణి, ఆశ ఏసమ్మ, ఉపాధ్యాయులు సుధ, సాయి, దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

## ఊర్లకులపాడు గ్రామంలో గృహప్రవేశ కార్యక్రమం



**రాజవొమ్మంగి, మార్చి 30, ప్రభాతవార్త** మారేడుబాక పంచాయితీ ఊర్లకులపాడు గ్రామంలో సోమవారం సర్పంచ్ తొంటా ఆది రాజు అధ్యక్షతన ప్రభుత్వ పథక గృహ ప్రవేశ కార్యక్రమం ఏ. ఇ. అడపా శ్రీకాంత్ ఆధ్వర్యంలో జరిగింది. ఈసందర్భంగా మాజీ జడ్పీటీసీ కోసూరి బుజ్జిచిన్నాలమ్మ మాట్లాడుతూ గిరిజనుల సొంతింటి కల కూటమి ప్రభుత్వం నెరవేర్చిందని అన్నారు. ఈసందర్భంగా ఏ. ఇ. శ్రీకాంత్ మాట్లాడుతూ పి. యం. జన్ మన్ 2023- 24, 2024-25 సం. ల్లో 919 గృహాలు మంజూరయ్యి 178 పూర్తి కాగా, మిగతా గృహాలు వివిధ దశల్లో ఉన్నాయని అన్నారు. పి. యం. ఏ. వై. గ్రామీణ్ 2021- 22 సం. లో 272 ఇళ్ళు మంజూరు కాగా, 93 గృహాలు పూర్తి అయ్యాయని వెల్లడించారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ తొంటా ఆదిరాజు, మాజీ జడ్పీటీసీ కోసూరి బుజ్జి చిన్నాలమ్మ, వర్క్ ఇన్ స్పెక్టర్ శ్రీనివాస్, కూటమి నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## ఏలేశ్వరం ప్రభుత్వ హాస్పిటల్‌లో మజ్జిగ పంపిణీ



**ఏలేశ్వరం, మార్చి30, (ప్రభాతవార్త)** ఏలేశ్వరం కమ్యూనిటీ హెల్త్ సెంటర్లో వివేకానంద సేవా సమితి అధ్యక్షుడు మైరాల నాగేశ్వరరావు మరియు సిహెచ్సి చైర్మన్,మండల ఆర్యవైశ్యుల అధ్యక్షుడు వాగు రాజేష్ ఆధ్వర్యంలో సోమవారం రోగులకు మజ్జిగ పంపిణీ చేశారు.ముందుగా చైర్మన్ రాజేష్ రోగులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా చూడాలని సిబ్బందికి సూచించారు.ఈ సందర్భంగా రాజేష్ మీడియాతో మాట్లాడుతూ ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ ఆదేశాలతో పట్టణ యువ నాయకులు బోదిరెడ్డి గోపి,ముది నారాయణస్వామి సూచనల మేరకు ప్రతి సోమవారం హాస్పటల్లో మజ్జిగ పంపిణీ చేయడం జరుగుతుందని,ఈ వారం కాపుగంటి వెంకటసుబ్బయ్య జ్ఞాపకార్థంగా కుమారుడు కాపుగంటి మోహన్ కుటుంబ సభ్యుల ఆర్థిక సహకారంతో మజ్జిగ పంపిణీ చేయడం జరిగిందని అలాగే దాతలు ఎవరైనా ఉంటే ముందుకు వచ్చి హాస్పిటల్ అభివృద్ధికి మరింత కృషి చేయాలి అన్నారు.ఈ కార్యక్రమంలో గొల్లపూడి త్రిమూర్తులు,పాబోలు వినోద్,కాపుగంటి సంధ్య,సాయికుమార్,సాయి తేజ,చలంచర్ల నాగేశ్వరరావు,ఊర నానాజీ,దేవకి హరికృష్ణ,స్కూల్ చైర్మన్ శ్రీను,వాగు బద్రిష్,పులపర్తి శ్రీను,ఆస్పత్రి వైద్యులు సుప్రియ,శిరీష,సిబ్బంది ప్రమీల,చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

## దళిత సమస్యల పరిష్కారానికి ఐక్యంగా పోరాడుదాం నాగరత్నం



**కాట్రేనికోన మార్చి 30(ప్రభాతవార్త)** రాష్ట్రంలో ఇటీవల ఎస్సీలు ముఖ్యంగా మాలల పై అనేక దాడులు, దౌర్జన్యాలు,దారుణాలు చోటు చేసుకున్నాయని, మాలల పై వివక్షత చూపుతున్నారని రాష్ట్ర ప్రభుత్వం వాటిని ప్రోత్సహిస్తుందని మాజీ మంత్రి మోకా శ్రీ విష్ణు ప్రసాదరావు సతీమణి ,ఎం పి టి సి సభ్యురాలు,మోకా చంద్ర నాగరత్నం అన్నారు. సోమవారం ఆమె నివాసం వద్ద ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు.అంటరాని తనం అనే మహమ్మారిని మళ్ళీ వ్యాపింప జేస్తున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.ఇటీవల డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా పి. గన్నవరంమండలం కుందనాపల్లి గ్రామం లో ఒక దళిత మృతదేహాన్ని స్మశాన వాటిక కు తీసుకెళ్లే క్రమంలో అగ్రకులాల వారు అడ్డుకోవడం హేయమైన చర్య అని ఆమె అన్నారు. దళితులపై ముఖ్యంగా మాలలపైన ఎన్ని దాడులు జరిగినా ప్రభుత్వం కానీ, అధికారులు కానీ, ప్రజాప్రతినిధులు కానీ కనీసం స్పందించిన దాఖలాలు లేవని ఆమె అన్నారు.ఇటీవల భారత అత్యున్నత న్యాయస్థానం సుప్రీం కోర్టు ఎస్సీలను తుద ముట్టించాలానే లక్ష్యం తో రిజర్వేషన్లు అనే పదం లేకుండా చేయాలనే ఉద్దేశ్యం తో రాజ్యాంగం కల్పించిన హక్కుల ను కాలరాస్తూ ఎస్సీలు ఏ మతం లో కొనసాగాలి,ఏ దేవుడు ని కొలవాలి అని ఆంక్షలు పెట్టడం సరి కాదన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సనాతన ధర్మం అనే సాకుతో దళితులను అనగ ద్రొక్కటానికి అనేక దాడులు చేస్తున్నారని దళితులందరు పార్టీలకతీతంగా ఐకమత్యంతో ఏకమై పోరాటం చేయాలని అన్నారు. పోరాటం చేయడం ద్వారా మాత్రమే మన హక్కులను సాధించుకోవచ్చునని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఎప్పుడో చెప్పారని ఆమె తెలిపారు.

## పోలవరం జిల్లాలో పలువురు ఎస్ఐల బదిలీలు

**రంపచోడవరం మార్చి 30 ప్రభాతవార్త.** పోలవరం జిల్లాలో పలువురు ఎస్. ఐ లను బదిలీ చేస్తూ జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ ఉత్తర్వులు జారీ చేశారు. రంపచోడవరం ఎస్. ఐ వెంకటరావును రాజవోమ్మంగికి బదిలీ అయ్యారు విఆర్ పురం ఎస్ ఐ సంతోష్ కుమార్ ను చింతూరు కి, చింతూరు ఎస్ ఐ రమేష్ ను రంపచోడవరానికి, విఆర్ పురం ఎస్సైగా సాధిక్ ను బదిలీ చేశారు. రాజవొమ్మంగి ఎస్. ఐ. లతశ్రీ విధుల్లోకి చేరి 11 రోజులకే బదిలీ కావడం విశేషం.

## అంబాజీపేట ఎస్ఐగా సుభానీ

**అంబాజీపేట,మార్చి 30, (ప్రభాతవార్త):** అంబాజీపేట ఎస్ఐ గా షేక్ సుభానీ నియమితులయ్యారు.ఈ మేరకు డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎస్పి రాహుల్ మీనా సోమవారం ఆదేశాలు జారీ చేసారు. ఇంతవరకు సుభానీ జిల్లా ఎస్పి కార్యాలయంలో విఆర్ (వేకెన్సీ రిజెర్వ్ )లో ఉన్నారు. ఇదిలా వుండగా ఇంతవరకు అంబాజీపేట సబ్ ఇన్స్పెక్టర్ (ఎస్ఐ) గా పనిచేసిన కె. చిరంజీవిని విఆర్ లోకి పంపుతూ ఎస్పి మీనా ఆదేశాలు జారీ చేసారు.

## పేకాట శిబిరంపై పోలీసులు దాడి

**సీతానగరం, మార్చి 30, (ప్రభాతవార్త) :** సీతానగరం గ్రామ శివారులో సోమవారం పేకాట శిబిరంపై ఎస్సై బి.వినయ ప్రతాప్ సిబ్బందితో కలిసి దాడులు నిర్వహించారు. పేకాట ఆడుతున్న ఏడుగురు వ్యక్తులను అరెస్టు చేశారు. వారి వద్ద నుండి 5,120 నగదు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశామని ఎస్సై తెలిపారు. జూదం, కోడిపందాలు, పేకాట వంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

Print and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at 11-37, Morampudi, Rajamahendravaram-533 103. Phone : 2469407, 2469408. RNI No.64863/96, Editor : Damerla Sai Baba, Responsible for s election of News-under the PRB Act. Regd.: No.H/SD/337/09-11 Air Surcharge: Delhi : 40Ps